ఆదివారం 3-3-2024



సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 7.00

సంపుటి: 16
సంచిక: 342

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

సత్యమేవ జయతే

సాక్షి


WWW.SAKSHI.COM



'ఆర్థిక అసమానతలు తొలగకపోతే రాజకీయ స్వాతంత్ర్యానికి అర్థం లేదు'

పేజీలు: 14+4+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 7.00 సంపుటి: 16 సంచిక: 342

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATHAM | WARANGAL



బెంగాల్‌లో స్కీములన్నీ స్కాములే

స్కీములను స్కాములుగా మార్చడంలో మమతా బెనర్జీ ప్రభుత్వం మాస్టర్ డిగ్రీ సాధించిందని ప్రధాని మోదీ విమర్శించారు.

వివరాలు 6లో ▸



హాట్.. హాట్ సమ్మర్

ఈ ఏడాది వేసవి దడ పుట్టించనుంది. వడగాడ్పుల తీవ్రత ఎక్కువ రోజులు ఉంటుందని వాతావరణ శాఖ అంచనా.

వివరాలు 11లో ▸

ఇచ్చుకో.. దండుకో

డబ్బుతో రండి.. అధికారంలోకి వస్తే దండుకోండి

బడాబాబులకు టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు ఓపెన్ ఆఫర్

- రూ.కోట్లు ఇచ్చే ఎన్నారైలు, కాంట్రాక్టర్లు, రియల్టర్లు, వ్యాపారులకే టికెట్లలో పెద్దపీట
- పెమ్మసాని, వెనిగండ్ల రాము, అమిలినేని సురేంద్రబాబు, కాకర్ల సురేష్‌లకు రెడ్‌కార్పెట్
- అధికారంలోకి వస్తే ప్రజాధనాన్ని దోచుకునే వెసులుబాటు కల్పిస్తానంటూ బాబు భరోసా
- మరింతమందికి గాలం వేసేందుకు బాబు, చినబాబు రకరకాల పన్నాగాలు.. రాయ'బేరాలు'
- 'సిద్ధం' సభలు సూపర్ హిట్.. టీడీపీ- జనసేన సభ అట్టర్ ఫ్లాప్‌తో వెనుకంజ
- వైఎస్సార్‌సీపీ గెలుపు ఖాయమని టైమ్స్ నౌ, జీన్యూస్ వంటి దజనుకు పైగా సంస్థల సర్వేల్లో వెల్లడి
- ఓటమి భయంతో ముందుకురాని 'పెట్టుబడి'దారులు
- వారిలో ఉత్సాహం నింపేందుకే వైఎస్సార్‌సీపీ నుంచి బయటకు పోయినవారితో చేరికల తతంగం
- 2014లో భారీగా పెట్టుబడి పెట్టిన పొంగూరు నారాయణ.. ప్రతిఫలంగా ఎమ్మెల్సీని చేసి కేబినెట్లో కీలక మంత్రి పదవి కట్టబెట్టిన బాబు
- ఈసారి రూ.900 కోట్లు సమకూర్చిన వైనం



సాక్షి, అమరావతి: రాజకీయాలను పక్తు వ్యాపారంగా మార్చేసి.. ఓటుకు నోటు అలవాటు చేసిన పార్టీ ఇయర్స్ ఇండస్ట్రీ, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఇపుడు సొమ్ములున్న బడాబాబులకు రకరకాల ఆఫర్లతో సీట్లు ఎరవేస్తున్నారు. వందల కోట్లు పార్టీ ఫండ్‌గా ఇచ్చుకో.. అన్నీ కుదిరి అధికారంలోకి వస్తే దొరికినంత దోచుకో.. ఇదీ 'పెట్టుబడి'దారులకు చంద్రబాబు ఓపెన్ ఆఫర్. పార్టీ ఆవిర్భావం నుంచి టీడీపీని నమ్ముకుని పనిచేస్తున్న సీనియర్ నేతలను పక్కనపెట్టి.. సొమ్ములు సమకూర్చడానికి అంగీకరించిన ఎన్నారైలు, కాంట్రాక్టర్లు, రియల్టర్లు, వ్యాపారులకు అభ్యర్థుల ఎంపికలో పెద్దపీట వేస్తున్నారు. అధికారంలోకి వస్తే మంత్రివర్గంలోకి తీసుకుని కీలక మంత్రిత్వ శాఖను అప్పగిస్తానని కొందరికి.. భారీ ఎత్తున లాభాలు వచ్చే కాంట్రాక్టు పనులు, గనులు అప్పగిస్తానంటూ

మిగతా 8వ పేజీలో ▶

రొయ్య రైతుల 'ధర'హాసం

- దేశంలో మరెక్కడా లేని రీతిలో ఏపీ రైతులకు దక్కుతున్న ధరలు
- వంద కౌంట్ రొయ్యలకు నిర్దేశించిన ధర రూ.210
- కొనుగోలు చేస్తున్న ధర రూ.245
- గుజరాత్, తమిళనాడు రాష్ట్రాల్లో రూ.230, ఒడిశాలో రూ.210
- 30 కౌంట్‌కు నిర్దేశించినది రూ.380
- కొనుగోలు చేస్తున్న ధర రూ.470
- ఒడిశాలో రూ.370, గుజరాత్‌లో రూ.380, తమిళనాడులో రూ.430

2 లో

వారణాసి నుంచే మోదీ

బీజేపీ లోక్‌సభ ఎన్నికల సమరభేరి

- 195 మందితో తొలి జాబితా విడుదల
- గాంధీనగర్ నుంచి షా, లక్నో నుంచి రాజ్‌నాథ్
- మొత్తం 34 మంది కేంద్ర మంత్రులకు చోటు
- లోక్‌సభ బరిలో మాజీ సీఎం శివరాజ్‌సింగ్
- తెలంగాణలో 9 స్థానాలకు అభ్యర్థుల ప్రకటన
- జాబితాలో 28 మంది మహిళలకు చోటు
- 20 శాతం మంది సిట్టింగులకు మొండిచేయి
- కేంద్ర మంత్రి మీనాక్షీ లేఖి, హర్షవర్ధన్‌కు నో టికెట్
- వివాదాస్పద ఎంపీలు ప్రజ్ఞాసింగ్, బిధురికి కూడా..
- లేఖి స్థానంలో సుష్మా స్వరాజ్ కూతురు బాసురి

6 లో



ఏపీ బీజేపీ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు

- 14 లోక్‌సభ స్థానాల పరిధిలో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ పూర్తి
- ఒక్కో నియోజకవర్గం నుంచి ముగ్గురేసి ప్రతిపాదిత అభ్యర్థుల జాబితా సిద్ధం
- మిగిలిన 11 లోక్‌సభ స్థానాలపై ఆదివారం కొనసాగనున్న ఎంపిక ప్రక్రియ

3 లో

జగన్‌ను గెలిపించాలి.. జనం గెలవాలి

బీసీ కులాల ఆత్మీయ సమావేశం పిలుపు

బీసీలకు సీఎం జగన్ 70 శాతం పదవులు ఇచ్చారు: ఆర్.కృష్ణయ్య

సాహసోపేతంగా సామాజిక న్యాయం అమలు చేస్తున్నారు

సీఎం జగన్‌ను దేశం మొత్తం కీర్తిస్తోంది

సామాజిక న్యాయ విధాత సీఎం జగన్: ఎంపీ కేశినేని నాని



బీసీ కులాల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య. చిత్రంలో ఎంపీ కేశినేని నాని తదితరులు

సాక్షి, అమరావతి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించడం ద్వారా రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రవర్ణ పేదలు మళ్లీ గెలవాలని బీసీ కులాల ఆత్మీయ సమావేశం పిలుపునిచ్చింది. విజయవాడ గాంధీనగర్‌లోని ఓ ఫంక్షన్ హాలులో రాష్ట్రంలోని 139 బీసీ కులాలకు చెందిన సంఘాల ముఖ్య నేతల సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ 58 నెలల పాలనలో బీసీలకు జరిగిన ఆర్థిక, సామాజిక, రాజకీయ ప్రయోజనాలపై పలువురు వక్తలు మాట్లాడారు. రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. జనాభాలో 52 శాతంపైగా ఉన్న బీసీలకు కనీసం 50 శాతం పదవులు ఇవ్వాలని

మిగతా 8వ పేజీలో ▶



ఎడెక్స్‌తో ఒప్పందం రాష్ట్ర విద్యార్థులకు వరం

12 లో

సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఏయూ విద్యార్థులు

థ్యాంక్యూ సీఎం సార్... అంటూ ప్లకార్డుల ప్రదర్శన



ఇవిగో నవరత్నాల వెలుగులు

ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో నిర్విఘ్నంగా అమలు చేస్తున్న నవరత్న పథకాల ద్వారా కోట్లాది మంది జీవితాల్లో వెలుగు నిండింది. ఈ పథకాల వల్లే తాము ఆనందంగా జీవిస్తున్నామని ఊరూరా ప్రజలు సంతోషంగా చెబుతున్నారు. వారంతా ఏ విధంగా అభివృద్ధిపథం వైపు పయనిస్తున్నారో వారి మాటల్లోనే 'సాక్షి' మీ ముందుకు తెస్తోంది.

ఇంగ్లిష్‌ మీడియం కల నెరవేరింది



మాది నిరుపేద కుటుంబం. విజయనగరం జిల్లా తెర్లాం మండలం రంగప్పవలస గ్రామానికి చెందిన మాకు ఇద్దరు ఆడపిల్లలు. ఇద్దరినీ ఇంగ్లిష్‌ మీడియంలో బాగా చదివించాలని కలలు కన్నాం. కానీ మా ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే. భార్యాభర్తలు ఇద్దరం సంపాదించేది పూట గడవడానికే సరిపోయేది. దీంతో పిల్లలిద్దరినీ సొంత గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాం. గత టీడీపీ ప్రభుత్వంలో మా గ్రామంలోని పాఠశాల భవనం అధ్వానంగా ఉండేది. మధ్యాహ్న భోజనం కూడా సరిగ్గా ఉండేది కాదు. 2019లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన మనబడి నాడు–నేడు ద్వారా గ్రామంలోని ప్రాథమిక పాఠశాల రూపురేఖలే మారిపోయాయి. ఆ పాఠశాలలోనే ప్రస్తుతం మా పిల్లలు ఇంగ్లిష్‌ మీడియంలో చదువుతున్నారు. విద్యా కానుక ద్వారా పాఠ్య పుస్తకాలు, నోట్‌ పుస్తకాలు, యూనిఫాం, షూ, సాక్సులు, బెల్ట్, బ్యాగ్‌ ఉచితంగా అందుతున్నాయి. ఒక కుమార్తెకు అమ్మఒడి పథకం కింద ఏడాదికి రూ.15 వేలు చొప్పున అందుతోంది. జగనన్న గోరు ముద్ద పథకం కింద ప్రతి రోజూ పౌష్టికాహారం పెడుతున్నారు. నా భర్తకు రైతు భరోసా కింద ఏడాదికి రూ.13,500 చొప్పున జమవుతోంది. నాకు వైఎస్సార్‌ ఆసరా, సున్నా వడ్డీ పథకాల కింద ఏడాదికి రూ.4 వేలు వరకు వస్తున్నాయి. వీటన్నింటి కంటే మేము ఆశించిన విధంగా పిల్లలిద్దరినీ సొంత గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లిష్‌ మీడియంలో చదివించడం ఎంతో ఆనందంగా ఉంది.

– శనపతి సత్యవతి, రంగప్పవలస
(గొండేల సూర్యనారాయణ, విలేకరి, తెర్లాం)

నన్ను బతికించిన దేవుడు



బతుకుతెరువు కోసం 30 సంవత్సరాల క్రితం పొన్నూరు ప్రాంతంలోని మునుకుదురు నుంచి బాపట్ల జిల్లా కొల్లూరు మండలం అనంతవరం వలస వచ్చి ఇక్కడ స్థిరపడ్డాం. నాకు ముగ్గురు పిల్లలు. నా భర్త దానియేలు, పెద్ద కుమారుడితో కలిసి ఆకు తోటల్లో పనులు చేసుకుంటూ జీవనం కొనసాగించాం. పెద్ద కొడుకు, కూతురుకి కూడా పెళ్లిళ్లు చేశాం. కుటుంబం పెరగడంతో అద్దె ఇంట్లో జీవనం కష్టతరంగా మారింది. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇంటి స్థలం కోసం ఎన్నిసార్లు దరఖాస్తు చేసినా మాగోడు వినేవాళ్లే కరవయ్యారు. 2019లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక చిరకాల వాంఛగా ఉన్న ఇంటి స్థలాన్ని మాకు మంజూరు చేసింది. చేయూత పథకం కింద నాకు ఏడాదికి రూ.18,750 వంతున, ఆసరా కింద ఇప్పటి వరకు రూ.70 వేలు అందజేశారు. మా ఆయనకు గత సెప్టెంబర్‌ నుంచి వృద్ధాప్య పింఛను వస్తోంది. మా మనవరాలికి అమ్మ ఒడి పథకం కింద ఇప్పటి వరకు నాలుగు విడతలుగా రూ.60 వేలు ఇవ్వడంతో పాప చదువులకు ఎటువంటి ఇబ్బంది కలుగలేదు. విధి మాపై చిన్న చూపు చూడటంతో నాకు 2021లో క్యాన్సర్‌ వచ్చింది. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా గుంటూరులోని ఓ ప్రైవేటు వైద్యశాలలో ఒక్క రూపాయి ఖర్చు లేకుండా రూ.4 లక్షలు ఖర్చయ్యే ఆపరేషన్‌ ఉచితంగా చేయడంతోపాటు, ఆ సమయంలో పోషణ కోసం రూ.10 వేలు, 8 నెలల పాటు కీమోథెరపీ చేయించుకున్న సమయంలో నెలకు రూ. 5 వేలు చొప్పున, ప్రతి 6 నెలలకు ఇంజక్షన్‌ చేయించుకున్నపుడు రూ.5 వేలు చొప్పున నగదు ఇచ్చి ఆదుకున్నారు. మా ప్రాణాలు నిలబెట్టిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి మేము రుణపడి ఉంటాం.

– కూచిపూడి రాణి, అనంతవరం
(ఎం. ప్రతాప్, విలేకరి, కొల్లూరు)

కష్టాల నుంచి గట్టెక్కించారు



మాది నిరుపేద కుటుంబం. నేను, నా భర్త గోవిందప్ప కలిసి అనంతపురం జిల్లా కల్యాణదుర్గం మండలం ముదిగల్లు గ్రామంలో కూలి పనులు చేస్తే తప్ప కుటుంబం గడిచేది కాదు. టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో మాకు ఎలాంటి పథకాలూ అందలేదు. 2019లో వైఎస్సార్‌ కాంగ్రెస్‌ పార్టీ అధికారంలోకి వచ్చాక మా ఇంటి వద్దకు వలంటీర్‌ వచ్చి మా పేర్లు, ఆధార్, బ్యాంక్‌ అకౌంట్‌ వివరాలు తీసుకుని వెళ్లి కొద్దిరోజులకే మా ఆయనకు పింఛను వచ్చిందని, వేలి ముద్ర వేయాలని చెప్పాడు. పింఛను డబ్బుతో పాటు పాస్‌బుక్‌ ఇచ్చాడు. అలాగే నా భర్తకు రైతు భరోసా కింద రూ.13,500 చొప్పున ఏటా బ్యాంకు అకౌంట్లో జమయ్యింది. నేను మహిళా సంఘంలో సభ్యురాలిగా ఉన్నాను. వ్యక్తిగతంగా రూ.లక్ష రుణం తీసుకుని, చిన్నపాటి అవసరాలు తీర్చుకున్నాం. వైఎస్సార్‌ చేయూత కింద నాకు ప్రతి ఏటా రూ.18,750 చొప్పున అందింది. మా నలుగురు పిల్లలకు పెళ్లిళ్లయ్యాయి. వారంతా వేర్వేరుగా కాపురం ఉంటున్నారు. మరోసారి జగనే ముఖ్యమంత్రి కావాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా.

– లక్ష్మీదేవి, ముదిగల్లు
(ఈడుల శ్రీనివాసులు, విలేకరి, కళ్యాణదుర్గం)

పేదింటి ఆరోగ్యమే రాష్ట్ర సౌభాగ్యం

ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్య సేవల కల్పన ఇలా		
సంవత్సరం	లబ్ధిదారులు	నిధులు (రూ.కోట్లలో)
2019-2020	498902	1692.30
2020-2021	590859	1908.01
2021-2022	909764	2715.62
2022-2023	1186619	3335.39
2023-2024	1292175	3353.19
మొత్తం	4478319	13004.51

- దేశంలో సగటున కార్పొరేట్‌ ఆస్పత్రుల్లో బెడ్‌ ఛార్జీ రూ.50 వేలు
- ఐసీఆర్‌ఏ అధ్యయనంలో వెల్లడి
- రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ కింద రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం
- పేదలపై వైద్యం భారం పడకుండా సీఎం జగన్‌ ప్రభుత్వం భరోసా
- ఆరోగ్యశ్రీ కింద కార్పొరేట్‌ ఆస్పత్రుల్లో ఉచిత వైద్య సేవలు.. కొత్త వైద్య కళాశాలల ఏర్పాటు ద్వారా టెరిషరీ కేర్‌ అభివృద్ధి



ఒక ఇంటి ఆరోగ్యం వల్ల సమాజమే ఆరోగ్యవంతమవుతుంది. సమాజం బాగుంటే రాష్ట్రం సౌభాగ్యవంతమవుతుంది. మనిషి ఆరోగ్యంగా ఉంటే ఆలోచనలూ ఆరోగ్యవంతంగా ఉంటాయి. ఈ బృహత్తర ఆలోచనే సీఎం జగన్‌ను వైద్య రంగాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్దేలా చేయించింది. పేదలు వైద్యం కోసం అప్పలపాలు కాకూడదన్న లక్ష్యంతో వైద్య రంగంలో సరికొత్త విప్లవానికి బాటలు వేశారు. కార్పొరేట్‌ స్థాయి వైద్య సౌకర్యాలను రూపాయి ఖర్చు లేకుండా ప్రజలకు అందిస్తున్నారు. రాష్ట్రంలో 10,032 డాక్టర్‌ వైఎస్సార్‌ విలేజ్‌ హెల్త్‌ క్లినిక్స్‌ గ్రామీణ ఆరోగ్య సౌభాగ్యాన్ని ప్రసాదిస్తున్నాయి. ఇదే బాటలో పట్టణ ప్రాంతాల్లో అర్బన్‌ హెల్త్‌ క్లినిక్స్‌ చాలినన్ని మందులు, వైద్య పరీక్షలు, సరిపడా వైద్య సిబ్బందితో ఆత్మీయంగా వైద్య సేవలు అందిస్తున్నాయి. ఇవన్నీ ఒకెత్తయితే.. ఆరోగ్యశ్రీ ద్వారా రూ.25 లక్షల వరకు వైద్య సేవలను ఉచితంగా పొందే అద్భుత వరాన్ని సీఎం జగన్‌ మాత్రమే అందిస్తున్నారు. అందుకే ఇది పేదల పక్షపాత ప్రభుత్వం.

సాక్షి, అమరావతి: దేశ వ్యాప్తంగా రోజు రోజుకూ వైద్య ఖర్చులు పెరుగుతున్నాయి. దేశంలో సగటున కార్పొరేట్, ప్రైవేట్‌ ఆస్పత్రుల్లో సగటున బెడ్‌ చార్జీ రూ.50 వేల పైమాటే. అంత సొమ్ము వెచ్చించి పేదలు, దిగువ మధ్యతరగతి ప్రజలు వైద్యం పొందాలంటే సాధ్యమయ్యే పనేనా? కానీ ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఏకంగా రూ.25 లక్షల వరకు ప్రభుత్వం వైద్య ఖర్చు భరిస్తోంది. దేశంలో సగటున బెడ్‌ ఛార్జ్‌ రూ.50 వేలు అవుతుందనే అంశాన్ని ఇటీవల ఇన్వెస్ట్‌మెంట్‌ ఇన్ఫర్మేషన్, క్రెడిట్‌ ర్యాంకింగ్‌ ఏజెన్సీ (ఐసీఆర్‌ఏ) ఓ అధ్యయనంలో వెల్లడించింది. తొమ్మిది ప్రముఖ ప్రైవేట్ ఆస్పత్రుల్లో రెవెన్యూపై ఐసీఆర్‌ఏ అధ్యయనం చేపట్టింది. ఈ క్రమంలో నిరుపేద, మధ్యతరగతి కుటుంబాల ప్రజలు జబ్బు చేసి ప్రైవేట్‌ ఆస్పత్రుల్లో చికిత్సలు చేయించుకోవాలంటే అప్పుల పాలవ్వక తప్పదు. అప్పులు పుట్టని పరిస్థితుల్లో దేవుడిపై భారం వేసి కాలం వెళ్లదీయాల్సిన దుస్థితి నెలకొంటోంది. ఏపీలో పేద, మధ్య తరగతి కుటుంబాలను సీఎం జగన్‌ ప్రభుత్వం కొండంత అండగా ఉంటోంది. ఈ వర్గాలు వైద్య పరంగా ఏ ఇబ్బంది ఎదుర్కోకుండా వారి ఆరోగ్యాలకు భరోసాగా ఉంటోంది. దురదృష్టవశాత్తు ఏదైనా జబ్బు చేసినా ఇటు ప్రభుత్వాస్పత్రుల్లో, అటు ప్రైవేట్‌లో పూర్తి ఉచితంగా వైద్య సేవలు అందించి బడుగు బలహీనవర్గాలు ఆర్థికంగా చిన్నాభిన్నం కాకుండా కాపాడుతోంది.

టెరిషరీ కేర్‌ అభివృద్ధితో రెట్టింపు భరోసా

ఓ వైపు ఆరోగ్యశ్రీ ద్వారా పూర్తి ఉచితంగా వైద్య భరోసా కల్పిస్తూనే.. మరోవైపు ప్రభుత్వ వైద్య రంగంలో వైద్య సదుపాయాలను బలోపేతం చేసే కార్యక్రమాన్నీ సీఎం జగన్‌ చేపట్టారు. వైద్య రంగంలో కీలకమైన టెరిషరీ కేర్‌పై ప్రత్యేక దృష్టి పెట్టారు. టెరిషరీ కేర్‌లో పేదలకు ఆధారమైన పెద్దాస్పత్రుల్లో మానవ వనరులను పూర్తి స్థాయిలో సమకూర్చడంతో పాటు, అధునాతన వైద్య పరికరాలను అందుబాటులోకి తెచ్చారు. రాష్ట్రంలోని 26 జిల్లాలకు ప్రభుత్వ రంగంలో సూపర్‌ స్పెషాలిటీ వైద్య సేవలను చేరువ చేస్తూ రూ.8 వేల కోట్లకు పైగా నిధులతో 17 కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. వీటిలో 5 కాలేజీలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. కొత్త వైద్య కళాశాలల ఏర్పాటు నేపథ్యంలో అప్పటి వరకూ జిల్లా, ఏరియా ఆస్పత్రులు ఉన్న చోట నిపుణులైన వైద్యులతో బోధనాస్పత్రులు అందుబాటులోకి వస్తున్నాయి. ఒక్కో బోధనాస్పత్రిలో 600 వరకూ పడకలు అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటికే 10 చోట్ల కొత్తగా బోధనాస్పత్రులు కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. మిగిలిన ఏడు చోట్ల వచ్చే ఏడాది బోధనాస్పత్రులు అందుబాటులోకి రానున్నాయి. కిడ్నీ, గుండె, క్యాన్సర్‌ సహా ఇతర సూపర్‌ స్పెషాలిటీ వైద్య సేవలు పేదలకు చేరువ అవుతున్నాయి.

95 శాతం కుటుంబాలకు ఆరోగ్యశ్రీ 'రక్ష'

దేశంలో ఏ రాష్ట్రంలో లేనట్టుగా ఏపీలో ఏకంగా 95 శాతం కుటుంబాలకు సీఎం జగన్‌ ప్రభుత్వం వైఎస్సార్‌ ఆరోగ్యశ్రీ పథకాన్ని వర్తింపజేస్తోంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.5 లక్షల లోపు వార్షికాదాయం ఉన్న కుటుంబాలన్నింటినీ పథకం పరిధిలోకి తెచ్చారు. రాష్ట్రంలోని నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలన్నింటికి పథకం రక్షణగా నిలుస్తోంది. ఏకంగా రూ.25 లక్షల వరకూ విలువైన వైద్య సేవలను పూర్తి ఉచితంగా ప్రభుత్వం లబ్ధిదారులకు అందిస్తోంది. రాష్ట్రంతో పాటు, హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి నగరాల్లోని 2,331 నెట్‌వర్క్‌ ఆస్పత్రుల్లో 3,257 ప్రొసీజర్లలో లబ్ధిదారులకు ఉచిత వైద్య సేవలు అందుతున్నాయి. అన్ని రకాల క్యాన్సర్‌లతో పాటు, గుండె మార్పిడి, కార్డియాలజీ, న్యూరో సంబంధిత ఖరీదైన చికిత్సలన్నీ పథకం పరిధిలో ఉంటున్నాయి. 2019 నుంచి ఇప్పటి వరకూ 44,78,319 మందికి ఏకంగా రూ.13 వేల కోట్ల విలువైన వైద్యాన్ని పూర్తి ఉచితంగా ప్రభుత్వం అందించింది. ఇక్కడితో ఆగకుండా చికిత్స అనంతరం బాధితులకు అండగా నిలుస్తూ వైఎస్సార్‌ ఆరోగ్య ఆసరా కింద విశ్రాంత సమయానికి భృతి రూపంలో ఆర్థికంగా చేయూతగా నిలుస్తున్నారు. ఇప్పటి వరకూ 23 లక్షల మంది రోగులకు ఏకంగా రూ.1366 కోట్ల మేర సాయాన్ని అందించారు.

గతంలో ఎన్నడూ ఎక్కడా లేనంతగా లబ్ధి



ప్రస్తుతం నిరుపేద, సామాన్య కుటుంబాలకు చెందిన ప్రజలు చేతి నుంచి డబ్బు పెట్టి వైద్యం చేయించుకోవాలంటే సాధ్యపడని పరిస్థితి. దురదృష్టవశాత్తూ క్యాన్సర్, గుండె సంబంధిత జబ్బుల బారిన పడితే ప్రైవేట్‌ ఆస్పత్రుల్లో రూ.లక్షల్లో డబ్బు కట్టాల్సిందే. ఈ పరిస్థితుల్లో గతంలో ఎన్నడూ లేనట్టుగా రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ సేవలు విస్తరించి ప్రజలకు భరోసాగా నిలవడం శుభపరిణామం. గతంలో కేవలం రేషన్‌ కార్డులు ఉన్న వాళ్లు మాత్రమే ఆరోగ్యశ్రీ ద్వారా లబ్ధి పొందేవారు. రేషన్‌ కార్డు లేని మధ్యతరగతి కుటుంబాలు వైద్యానికి చేతి నుంచి డబ్బు ఖర్చు పెట్టుకోవాల్సిన పరిస్థితి. ఇప్పుడు మధ్యతరగతి ప్రజలకూ ఉచితంగా వైద్యం లభించడం గొప్ప మార్పు.

– డాక్టర్‌ అంబటి నాగ రాధాకృష్ణ యాదవ్, విజయవాడ

'మహిళా సమ్మాన్‌ సేవింగ్స్‌'లో ఏపీ సత్తా

- 1.35 లక్షల ఖాతాలతో ఐదో స్థానంలో రాష్ట్రం
- దేశంలో మొత్తం 24.13 లక్షల మహిళా సమ్మాన్‌ సేవింగ్‌ ఖాతాలు
- మహిళలు, బాలికల కోసం 2023–24 బడ్జెట్‌లో ప్రకటించిన కేంద్రం
- కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడి

దేశంలో అత్యధిక ఖాతాలు గల రాష్ట్రాలు..	
రాష్ట్రం పేరు	మహిళా సమ్మాన్‌ సేవింగ్‌ ఖాతాల సంఖ్య
మహారాష్ట్ర	4,88,300
తమిళనాడు	3,82,000
ఒడిశా	2,84,800
కర్ణాటక	1,81,300
ఆంధ్రప్రదేశ్‌	1,35,400
రాజస్థాన్‌	1,31,500
పశ్చిమబెంగాల్‌	1,26,200

సాక్షి, అమరావతి: మహిళా సమ్మాన్‌ సేవింగ్స్‌ ఖాతాల్లో ఆంధ్రప్రదేశ్‌ దేశంలోనే ఐదో స్థానంలో ఉంది. మొదటి నాలుగు స్థానాల్లో మహారాష్ట్ర, తమిళనాడు, ఒడిశా, కర్నాటక రాష్ట్రాలున్నాయి. ఈ విషయాన్ని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఆజాదీ కా అమృత్‌ మహోత్సవ్‌ జ్ఞాపకార్థం మహిళా సమ్మాన్‌ సేవింగ్స్‌ సర్టిఫికెట్‌ పథకాన్ని 2023–24 బడ్జెట్‌ ప్రసంగంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ ప్రకటించిన విషయం తెలిసిందే. మహిళలు, బాలికల కోసం కొత్తగా ప్రవేశపెట్టిన చిన్న పొదుపు పథకం ఇది. పోస్టాఫీసులతో పాటు నిర్దేశించిన బ్యాంకుల్లో మహిళా సమ్మాన్‌ సేవింగ్‌ సర్టిఫికెట్లను జారీ చేస్తారు. ఈ ఏడాది జనవరి నెలాఖరు నాటికి దేశ వ్యాప్తంగా 24,13,500 మహిళా సమ్మాన్‌ సేవింగ్‌ సర్టిఫికెట్‌ ఖతాలుండగా.. ఏపీ 1.35 లక్షల ఖాతాలతో దేశంలోనే ఐదో స్థానంలో ఉంది. మహిళా సేవింగ్‌ సర్టిఫికెట్‌ అనేది ఏప్రిల్‌ 2023 నుంచి మార్చి 2025 వరకు రెండేళ్ల పాటు అందుబాటులో ఉంటుంది. స్థిరంగా రెండేళ్ల పాటు మహిళలు, బాలికల పేర్న గరిష్టంగా రూ.2 లక్షల వరకు డిపాజిట్‌ సౌకర్యాన్ని అందిస్తుంది. మహిళా సమ్మాన్‌ సేవింగ్స్‌ డిపాజిట్లపై 7.5 శాతం వడ్డీ వస్తుంది. ఇది కేంద్ర ప్రభుత్వ మద్దతుతో కూడిన చిన్న పొదుపు పథకం అయినందున దీనికి ఎలాంటి క్రెడిట్‌ రిస్క్‌ ఉండదని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పేర్కొంది. దీనిని ఆడపిల్ల లేదా మహిళల పేర్న మాత్రమే చేస్తారు. ప్రస్తుతం ఉన్న ఖాతా తెరిచినప్పటి నుంచి కనీసం మూడు నెలల తర్వాత ఒక మహిళ లేదా ఆడపిల్ల సంరక్షకుడు రెండో మహిళా సమ్మాన్‌ సేవింగ్స్‌ సర్టిఫికెట్‌ ఖాతాను తెరవొచ్చని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. దీని మెచ్యూరిటీ వ్యవధి రెండేళ్లు. అంటే ఖాతా తెరిచిన తేదీ నుంచి రెండేళ్ల తర్వాత ఖాతాదారుడికి మెచ్యూరిటీ మొత్తం చెల్లిస్తారు. ఆదాయపు పన్ను మినహాయింపు వర్తిస్తుంది. ఖాతా తెరిచిన తేదీ నుంచి ఏడాది తర్వాత ఖాతా బ్యాలెన్స్‌లో 40 శాతం వరకు విత్‌డ్రా చేసుకునే వెసులు బాటు ఉంది.


ప్రయోజనాలు..

మహిళా సమ్మాన్‌ సేవింగ్స్‌ సర్టిఫికెట్‌ ఖాతాలో రూ.2,00,000 పెట్టుబడి పెడితే ఏడాదికి 7.5 శాతం వడ్డీ పొందుతారు. మొదటి సంవత్సరంలో, అసలు మొత్తంపై రూ.15,000 వడ్డీని పొందుతారు. రెండో సంవత్సరంలో రూ.16,125 వడ్డీని పొందుతారు.

నెల్లూరు పార్లమెంట్‌ రీజినల్‌ కోఆర్డినేటర్‌గా విజయసాయిరెడ్డి

ఐదు పార్లమెంట్‌ నియోజకవర్గాల రీజినల్‌ కోఆర్డినేటర్‌గా ఆళ్ల అయోధ్యరామిరెడ్డి


విజయసాయిరెడ్డి


అయోధ్యరామిరెడ్డి

సాక్షి, అమరావతి: వైఎస్సార్‌ కాంగ్రెస్‌ పార్టీ నెల్లూరు పార్లమెంట్‌ రీజినల్‌ కోఆర్డినేటర్‌గా ఆ పార్టీ పార్లమెంటరీ నేత వి.విజయసాయిరెడ్డి నియమితులయ్యారు. ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల ప్రకారం నియోజకవర్గాల బాధ్యతలు నిర్ణయించినట్లు వైఎస్సార్‌ కాంగ్రెస్‌ పార్టీ కేంద్ర కార్యాలయం శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఆళ్ల అయోధ్యరామిరెడ్డికి విజయవాడ, మచిలీపట్నం, బాపట్ల, గుంటూరు, నరసరావుపేట పార్లమెంట్‌ నియోజకవర్గాల రీజినల్‌ కోఆర్డినేటర్‌గా బాధ్యతలు అప్పగించినట్లు పేర్కొంది.

రొయ్యి రైతుల 'ధర'హాసం

దేశంలో మరెక్కడా లేని రీతిలో ఏపీ రైతులకు దక్కుతున్న ధరలు



వివిధ రాష్ట్రాల్లో కౌంట్‌ ధరలిలా.. (కిలోకు రూపాయల్లో)					
కౌంట్‌	ప్రభుత్వం నిర్దేశించిన ధర	ఏపీలో ధర	ఒడిశాలో ధర	తమిళనాడులో ధర	గుజరాత్‌లో ధర
30	380	470	370	430	380
40	340	405	300	390	330
50	290	350	280	340	300
60	270	305	260	290	280
70	250	285	255	275	270
80	240	265	235	250	260
90	220	255	220	240	250
100	210	245	210	230	230

సాక్షి, అమరావతి: ఏపీలో 100 కౌంట్‌ రొయ్యలకు ప్రభుత్వం నిర్దేశించిన ధర కిలో రూ.210. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రాసెసింగ్‌ యూనిట్లు చెల్లిస్తున్న ధర రూ.245. ఇదే కౌంట్‌ రొయ్యలను గుజరాత్, తమిళనాడులో రూ.230కు కొనుగోలు చేస్తుండగా.. ఒడిశాలో రూ.210కు మించి కొనడం లేదు. 30 కౌంట్‌ రొయ్యలకు ఏపీ ప్రభుత్వం నిర్దేశించిన ధర రూ.380 కాగా.. ప్రాసెసింగ్‌ ఆపరేటర్లు కొనుగోలు చేస్తున్న ధర రూ.470. ఇదే కౌంట్‌ రొయ్యలను ఒడిశాలో రూ.370, గుజరాత్‌లో రూ.380, తమిళనాడులో రూ.430కు కొనుగోలు చేస్తున్నారు. ఏపీలో దక్కుతున్న గిట్టుబాటు ధర దేశంలో మరే రాష్ట్రంలోనూ రొయ్యల రైతులకు దక్కడం లేదు. ఆక్వా రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో చేస్తున్న కృషే ఇందుకు ప్రధాన కారణమని ఆక్వా రైతులే చెబుతున్నారు.

ఫలించిన ప్రభుత్వ చర్యలు

ఆక్వా జోన్‌ పరిధిలో 10 ఎకరాల్లోపు విస్తీర్ణంలో చెరువులు కలిగిన ప్రతి రైతుకూ యూనిట్‌ విద్యుత్‌ రూ.1.50కే సబ్సిడీపై ప్రభుత్వం అందిస్తోంది. నాణ్యమైన సీడ్, ఫీడ్‌ అందిస్తూ.. పంట చేతికొచ్చే సమయంలో గిట్టుబాటు ధర కల్పన కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయి. సంక్షోభ సమయంలో ఏ ఒక్క రైతు ఆర్థికంగా నష్టపోకూడదన్న సంకల్పంతో మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బొత్స సత్యనారాయణ, సీదిరి అప్పలరాజు, అప్సడా కో–వైస్‌ చైర్మన్‌ వడ్డి రఘురామ్‌తో ఏర్పాటు చేసిన ఆక్వా సాధికారత కమిటీ ప్రతి నెలా సమావేశమవుతూ రైతులకు ఏ మాత్రం నష్టం కలుగకుండా క్షేత్ర స్థాయిలో పరిస్థితులకు అనుగుణంగా స్పందిస్తోంది. ప్రభుత్వం నిర్దేశించిన ధరలు, మార్కెట్‌లో కొనుగోలు చేస్తున్న ధరలను సమీక్షిస్తూ ప్రతి రైతుకు మద్దతు ధర దక్కేలా యంత్రాంగానికి దిశా నిర్దేశం చేస్తోంది. మరోవైపు అప్సడా ఆధ్వర్యంలో ప్రతి 15 రోజులకు ఒకసారి రైతులతో పాటు ప్రాసెసింగ్‌ ఆపరేటర్లు, ఎగుమతిదారులతో సమావేశాలు నిర్వహిస్తూ అంతర్జాతీయంగా ధరలు పతనమైన సందర్భంలో కూడా స్థానికంగా ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటోంది. ఆక్వా రైతు సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా టోల్‌ ఫ్రీ నంబర్‌తో కాల్‌ సెంటర్‌ను సైతం ఏర్పాటు చేసింది. ఇలా అడుగడుగునా ప్రభుత్వం అండగా నిలుస్తుండడంతో రాష్ట్రంలో ఆక్వా రైతులకు అన్ని విధాలుగా భరోసా లభిస్తోంది.

మంచి ధర వస్తోంది



ఆక్వా రైతులకు మంచి ధర లభిస్తోంది. ప్రభుత్వం నిర్దేశించిన ధర కంటే ఎక్కువ ధర చెల్లిస్తున్నారు. పొరుగు రాష్ట్రాల కంటే మిన్నగా ఏపీ రైతులకు గిట్టుబాటు ధర దక్కుతోంది. గడచిన ఐదేళ్లలో ఆక్వా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలుగా అండగా నిలిచింది.

– వత్సవాయి లక్ష్మీకుమార్‌రాజా, ఆక్వా రైతు, అరిపిరాల, కృష్ణా జిల్లా

ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం



సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి 10 రోజులకు ఒకసారి రొయ్యల ధరలను సమీక్షిస్తున్నాం. మార్కెట్‌లో హెచ్చుతగ్గులను గమనిస్తూ ప్రభుత్వం నిర్దేశించిన ధర రైతులకు దక్కేలా చూస్తున్నాం. ఈ నాలుగేళ్లలో ఏ ఒక్క ఆక్వా రైతు నష్టపోకుండా ప్రభుత్వం అన్నివిధాలుగా తోడుగా నిలిచింది. మూడుసార్లు పెంచిన ఫీడ్‌ ధరలను కంపెనీలు ఉపసంహరింపజేశాం. నాణ్యమైన సీడ్, ఫీడ్‌ అందేలా ఎప్పటికప్పుడు కృషి చేస్తున్నాం.

– వడ్డి రఘురామ్, కో–వైస్‌ చైర్మన్, అప్సడా

ఏపీలో మేజర్‌ ప్రాజెక్టుల్ని జాతికి అంకితం చేసిన మోదీ

- విశాఖ రిఫైనరీలో మూడు ప్రాజెక్టుల్ని వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని
- నాగాయలంక ఫీల్డ్‌ ఫేజ్‌–1 ప్రారంభం
- పెట్రోలియం అండ్‌ ఎనర్జీ యూనివర్సిటీకి భూమిపూజ


సబ్బవరం సమీపంలో ప్రధాని మోదీ వర్చువల్‌గా పూజ చేసిన పెట్రో వర్సిటీ

మల్కాపురం (విశాఖ పశ్చిమ)/నాగాయలంక/సబ్బవరం: హెచ్‌పీసీఎల్‌ (విశాఖ రిఫైనరీ)లో సుమారు రూ.26 వేల కోట్లతో జరుగుతున్న విస్తరణ పనులలో మూడు ప్రాజెక్ట్‌లను (విశాఖ రిఫైనరీ మోడరనైజేషన్‌ ప్రాజెక్ట్స్‌) ప్రధాని నరేంద్ర మోదీ శనివారం జాతికి అంకితం చేశారు. బిహార్‌లోని పాట్నా నుంచి హెచ్‌పీసీఎల్‌లో సీడీయూ–4, రఫ్, ఎఫ్‌సీయూహెచ్‌ యూనిట్లను ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. కార్యక్రమంలో జాయింట్‌ కలెక్టర్‌ మయూర్‌ అశోక్, హెచ్‌పీసీఎల్‌ ఈడీ రతన్‌ రాజ్, పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు, హెచ్‌పీసీఎల్‌ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రస్తుతం హెచ్‌పీసీఎల్‌ చమురు ఉత్పత్తుల శాతం పెరుగుదలతోపాటు చమురును మరింత పరిశుభ్రంగా వినియోగదారులకు అందించేందుకు ఈ మూడు ప్రాజెక్ట్‌లు కీలక పాత్ర పోషిస్తాయని అధికారులు తెలిపారు.

నాగాయలంక ఫీల్డ్‌ ఫేజ్‌–2 అభివృద్ధి ప్రాజెక్ట్‌ ఆరంభం

కృష్ణా జిల్లా నాగాయలంక మండలం వక్కపట్లవారిపాలెం సమీపంలో ఓఎన్‌జీసీ ఇటీవల పూర్తి చేసిన నాగాయలంక ఫీల్డ్‌ ఫేజ్‌–2 ప్రాజెక్ట్‌ను ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభించి జాతికి అంకితం చేశారు. 54.466 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న నాగాయలంక జేవీ ఫీల్డ్‌ను ఓఎన్‌జీసీ, వేదాంత లిమిటెడ్‌ యాజమాన్యంలో పూర్తి చేశారు. సంస్థ ఈడీ అసెట్‌ మేనేజర్‌ శాంతనుదాస్, వక్కపట్లవారిపాలెం సర్పంచ్‌ అంబటి శ్యామ్‌ప్రసాద్, నంగేగడ్డ సర్పంచ్‌ లంకమ్మ పాల్గొన్నారు. కాగా.. అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం వంగలిలో ఇండియన్‌ ఇన్‌స్టిట్యూట్‌ ఆఫ్‌ పెట్రోలియం అండ్‌ ఎనర్జీ (ఐఐపీఈ) యూనివర్సిటీ నిర్మాణానికి ప్రధాని మోదీ వర్చువల్‌ విధానంలో భూమి పూజ చేశారు. రూ.855 కోట్లతో 201 ఎకరాల్లో యూనివర్సిటీని నిర్మించనున్నట్టు వర్సిటీ ఇన్‌చార్జ్‌ డైరెక్టర్‌ విజయ కుమార్‌ తెలిపారు. ఈ వర్సిటీ ప్రపంచంలోనే ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు. యూనివర్సిటీ డైరెక్టర్‌ డాక్టర్‌ సాలివాహన్, వ్యవస్థాపక డైరెక్టర్‌ వీఎస్‌ఆర్‌కే ప్రసాద్, సీపీడబ్ల్యూ డీడీజీ శిషర్‌ బన్సాల్, రిజిస్ట్రార్‌ రాంపాల్‌ దివేది, వంగలి సర్పంచ్‌ ఆకుల శ్రీహేమ తదితరులు పాల్గొన్నారు.

ఎప్పటికప్పుడు వెబ్‌ల్యాండ్‌లో మార్పులు చేయాలి

కలెక్టర్లకు సీసీఎల్‌ఏ ఆదేశం

సాక్షి, అమరావతి: కోర్టులు, క్వాసీ జ్యుడీషియల్‌(ట్రిబ్యునళ్లు వంటివి) అథారిటీలిచ్చే ఆదేశాలకనుగుణంగా వెబ్‌ల్యాండ్‌లో ఎప్పటికప్పుడు మార్పులు చేయాలని జిల్లాల కలెక్టర్లకు భూ పరిపాలన ప్రధాన కమిషనర్‌ సాయిప్రసాద్‌ ఆదేశాలిచ్చారు. ఈ మేరకు శనివారం ఒక సర్క్యులర్‌ ఇచ్చారు. ట్రిబ్యునళ్లు, కోర్టులు ఆదేశాలిచ్చిన కేసులకు సంబంధించిన మార్పులను జేసీ లాగిన్ల ద్వారా చేయాలన్నారు. 22ఏలోని భూములకు సంబంధించిన ఆదేశాలతో పాటు జేసీలు ఇచ్చిన ఆర్‌ఓఆర్‌కి సంబంధించిన ఆర్డర్లు, సీసీఎల్‌ఏ అప్పీల్స్‌ కమిషనర్‌ ఆదేశాలకనుగుణంగా మార్పులు చేయాలని స్పష్టం చేశారు.



..ఇంకా నయం! మీ మీద ఒట్టేసి చెప్పలేదు.. సంతోషం!

క్లుప్తంగా...

మార్గదర్శి బాధితులు సంఘాన్ని సంప్రదించండి

సంఘ అధ్యక్షుడు శ్రీనివాస్

సాక్షి, అమరావతి: మార్గదర్శి చిట్‌ఫండ్ వల్ల నష్టపోయిన బాధితులకు అండగా ఉంటామని మార్గదర్శి బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది ముష్టి శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మార్గదర్శి చిట్‌ఫండ్ బాధితులు తమ సంఘాన్ని సంప్రదించి సహాయ, సహకారాలు పొందాలని సూచించారు.

హైదరాబాద్‌ను రాజధానిగా కొనసాగించాలంటూ పిల్

మరో పదేళ్లపాటు ఉమ్మడి రాజధానిగా కొనసాగేలా ఆదేశించాలంటూ హైకోర్టుకు వినతి

సాక్షి, అమరావతి: హైదరాబాద్‌ను మరో పదేళ్ల పాటు ఉమ్మడి రాజధానిగా కొనసాగించేందుకు చట్ట సవరణ చేసేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలైంది. ఇరు రాష్ట్రాల మధ్య ఇప్పటివరకు పూర్తిస్థాయిలో ఆస్తుల, అప్పుల విభజన పూర్తి కాలేదని, అందువల్ల హైదరాబాద్‌ను మరో పదేళ్ల వరకు ఉమ్మడి రాజధానిగా కొనసాగించాల్సిన అవసరం ఉందంటూ కృష్ణా జిల్లాకు చెందిన ప్రజా సంక్షేమ సేవా సంఘం కార్యదర్శి పొదిలి అనిల్ కుమార్ ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. ఏపీ పునర్విభజన చట్ట నిబంధనలను కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు అమలు చేయకపోవడాన్ని రాజ్యాంగ విరుద్ధంగా, చట్ట విరుద్ధంగా కూడా ప్రకటించాలని ఆయన కోర్టును కోరారు. ఈ వ్యాజ్యంలో కేంద్ర హోం శాఖ కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పరిశ్రమలు, వాణిజ్య పన్నుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఆర్థిక శాఖ కార్యదర్శి, సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి తదితరులను ప్రతివాదులుగా పేర్కొన్నారు. ఈ వ్యాజ్యంపై వచ్చే వారం సీజే నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపే అవకాశం ఉంది.

ప్రభుత్వంపై దుష్ప్రచారాన్ని ఉద్యోగులు ఖండించాలి

ఏపీజీఈఎఫ్ చైర్మన్ వెంకట రామిరెడ్డి



అమలాపురం రూరల్: గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించాలని, ఎల్లో మీడియా చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండించాలని ఉద్యోగులకు ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్(ఏపీజీఈఎఫ్) చైర్మన్ కాకర్ల వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో శనివారం జరిగిన గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఐదేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించడానికి ఏపీజీఈఎఫ్ ఆధ్వర్యాన 'మన ప్రభుత్వం–మన ప్రగతి' కార్యక్రమం ప్రారంభించామని తెలిపారు. ఈ నెల 10న అమలాపురం నుంచి 'మన ప్రభుత్వం–మన ప్రగతి' ర్యాలీ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇందులో అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొని ప్రభుత్వ అభివృద్ధిపై ప్రచారం చేస్తారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే 1.30 లక్షల మంది సచివాలయ ఉద్యోగులను నియమించిందని చెప్పారు. అయినప్పటికీ రాష్ట్రంలో ఉద్యోగ నియామకాలు చేపట్టలేదంటూ ప్రభుత్వంపై కొన్ని పత్రికలు, చానెళ్లు అసత్య ప్రచారం చేస్తున్నాయని, ఈ దుష్ప్రచారాన్ని ఉద్యోగులు తిప్పికొట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి బత్తుల అంకమ్మరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ విప్పర్తి నిఖిల్‌కృష్ణ, కాకినాడ జిల్లా జనరల్ సెక్రెటరీ దారపురెడ్డి తాతాజీరావు తదితరులు పాల్గొన్నారు.

వైట్ కాలర్ క్రిమినల్ ప్రత్తిపాటి

మల్లెల రాజేష్‌నాయుడు



చిలకలూరిపేట: తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఐదు శాఖల మంత్రిగా పని చేసిన ప్రత్తిపాటి పుల్లారావు అధికారాన్ని అడ్డుపెట్టుకుని వైట్ కాలర్ క్రిమినల్‌గా అవతరించారని వైఎస్సార్‌సీపీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాజకీయ కక్షతో అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ప్రత్తిపాటి, టీడీపీ నేతలు ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేయడంపై రాజేష్ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం జగన్ దిష్టి బొమ్మను దహనం చేయడాన్ని ఖండించారు. అధికారాన్ని అడ్డు పెట్టుకుని హత్యా రాజకీయాలు, కుంభకోణాలకు ప్రత్తిపాటి పాల్పడిన విషయం వాస్తవం కాదా... అంటూ ప్రశ్నించారు. సీసీఐ కొనుగోళ్లలో కుంభకోణం వెలుగు చూడటం, అగ్రిగోల్డ్ వ్యవహారంలో స్వయంగా భూముల్ని రాయించుకోవడం రాష్ట్రమంతటా తెలుసన్నారు. అవెక్సా కార్పొరేషన్‌కు టీడీపీ ప్రభుత్వం అడ్డగోలుగా కాంట్రాక్టులు కట్టబెట్టిందని విమర్శించారు. దేశవ్యాప్తంగా అక్రమంగా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొందిన కంపెనీలపై డీజీజీఐ విచారణ చేయడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చిందన్నారు. అవెక్సా కంపెనీ అక్రమంగా ఐటీసీ పొందిందని వెల్లడికావడంతో ఆ కంపెనీకి డీజీజీఐ రూ.16 కోట్ల జరిమానా విధించిందన్నారు. అవినీతిని నిగ్గుతేల్చి అందులో ప్రమేయం ఉన్న ప్రత్తిపాటి పుల్లారావు కుటుంబ సభ్యులను అరెస్టు చేసిందని చెప్పారు.

పథకం ప్రకారమే మాపై దుష్ప్రచారం

వైఎస్ వివేకా హత్య కేసును మొదటి నుంచి తప్పుదోవ పట్టిస్తున్నారు

- మెడికల్ క్యాంప్‌నకు వెళ్తే నాపై కూడా ఆరోపణలు చేశారు
- సెంట్రల్ జైల్లో బెదిరిస్తే రెడ్ హ్యాండెడ్‌గా దొరికినట్లే
- నేను బెదిరించి ఉంటే దస్తగిరి జడ్జికి ఫిర్యాదు చేసి ఉండొచ్చు కదా..
- మా నాన్న శివశంకర్‌రెడ్డి బెయిల్ పిటిషన్ వేయగానే ఏదోక కట్టుకథ అల్లుతున్నారు
- నాడు సీబీఐ వాహన డ్రైవర్‌ను బెదిరించారని ఆరోపణలు
- నర్రెడ్డి సునీత డైరెక్షన్‌లో అప్రూవర్ దస్తగిరి యాక్షన్ చేస్తున్నాడు
- హైకోర్టులో నా తండ్రి బెయిల్ పిటిషన్‌ను అడ్డుకోవడానికే ఇదంతా
- వైఎస్ వివేకా కేసులో మోస్ట్ ఎఫెక్టెడ్ ఫ్యామిలీ మాదే
- మా నాన్న చేయని తప్పునకు జైలులో ఉన్నారు
- మీడియాతో దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి తనయుడు డాక్టర్ దేవిరెడ్డి చైతన్యరెడ్డి



సాక్షి ప్రతినిధి, కడప: 'మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో మొదటి నుంచి పథకం ప్రకారం మాపై దుష్ప్రచారం చేస్తున్నారు. చిన్న ఆధారం దొరికితే దానిచుట్టూ కట్టుకథ అల్లుతున్నారు. అలాంటి కట్టుకథే ఈ కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరిని జైలుకెళ్లి బెదిరించానని చెప్పడం'.. అని వైఎస్సార్‌సీపీ నేత దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి తనయుడు డాక్టర్ దేవిరెడ్డి చైతన్యరెడ్డి అన్నారు. వైఎస్సార్ జిల్లా కేంద్రం కడపలోని శంకర్ ఆసుపత్రిలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తాను జైలుకెళ్లి దస్తగిరిని బెదిరించానని, రూ.20 కోట్లు ఆఫర్ ఇచ్చామని చెబుతున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవంలేదన్నారు. కడప సెంట్రల్ జైలులో మెడికల్ క్యాంపు నవంబరులో నిర్వహించారని.. అది అంతకు మూడు నెలల ముందు ఖరారైందన్నారు. క్యాంపు ప్రారంభం నుంచి జైలు సూపరింటెండెంట్, డిప్యూటీ సూపరింటెండెంట్, పది మంది జైలు అధికారులు తమతోనే ఉన్నారని, సహచర వైద్యులు ఖైదీల ఆరోగ్య సమస్యలు తెలుసుకుని చికిత్స అందించాక తాము బయటికి వచ్చేశామన్నారు. దీన్ని ఆసరాగా తీసుకుని ఓ పెద్ద కట్టుకథ అల్లారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..

సెంట్రల్ జైలులో అడుగడుగునా సీసీ కెమెరాలు ఉంటాయి. జైలు అధికారులు ఉంటారు.. అంత పటిష్ట రక్షణ ఉన్న ప్రాంతంలోకి బుద్ధి ఉన్నవారు ఎవరైనా వెళ్లి బెదిరిస్తారా? అలాచేస్తే రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోరా? వెంటనే ఫిర్యాదుచేస్తే సీసీ ఫుటేజీ ఆధారంగా చర్యలు తీసుకుంటారు కదా.. నేను నిజంగానే బెదిరించి ఉంటే దస్తగిరి అప్పుడే జైలు అధికారులకుగానీ, జిల్లా లీగల్ సెల్ అథారిటీ వారికిగానీ, ఎందుకు ఫిర్యాదు చేయలేదు? రిమాండ్ ఖైదీగా పలుమార్లు కోర్టుకు హాజరైన దస్తగిరి న్యాయమూర్తులకు ఎందుకు ఫిర్యాదు చేయలేదు? మూడునెలల తర్వాత మీడియా ముందుకు రావడమేమిటి? ఇంకొన్నినెలలు గడిస్తే సీసీ ఫుటేజీ దొరకదని పక్కా క్రిమినల్ మైండ్‌తో ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారు.

బెయిల్ పిటిషన్ వేయగానే..

ఇక ఈ దుష్ప్రచారం చేయడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉంది. మా నాన్న దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి బెయిల్ పిటిషన్ వేయగానే తెరపైకి కట్టుకథలు వస్తున్నాయి. గతంలో కూడా ఇలాగే సీబీఐ అధికారి డ్రైవర్‌ను బెదిరించినట్లు కుట్ర చేశారు. పోలీసు అధికారులు విచారిస్తే అలాంటి ఘటన ఎక్కడా చోటుచేసుకోలేదన్నారు. ప్రస్తుతం హైకోర్టులో బెయిల్ పిటిషన్ నడుస్తున్నందున దాన్ని అడ్డుకోవడానికే ఇలా కొత్త కారణాలు సృష్టిస్తున్నారు. దస్తగిరి ఏదో ఒక ఆరోపణ చేయడం, ఆ వెంటనే నర్రెడ్డి సునీత కోర్టులో అఫిడవిట్ వేయడం క్రమం తప్పకుండా జరుగుతోంది. నర్రెడ్డి సునీత డైరెక్షన్‌లో అప్రూవర్ దస్తగిరి యాక్షన్ చేస్తున్నాడు. ఏకంగా ఎంపీ, సీఎం స్థాయి వారిని కూడా టార్గెట్ చేసి మాట్లాడుతున్నాడంటే అతని దురుద్దేశం అర్థమవుతోంది కదా.

అప్రూవర్‌గా మారడమే వింత..

నిజానికి.. నేరానికి పాల్పడిన వ్యక్తి అప్రూవర్‌గా మారడం భారత న్యాయవ్యవస్థలో తొలిసారి ఈ కేసులోనే చోటుచేసుకుంది. తాను చేసింది తప్పు అని పశ్చాత్తాపం పడినప్పుడే ఒక వ్యక్తి అప్రూవర్‌గా మారతాడు. కానీ, కేసులో తనకెలాంటి సంబంధంలేదని దస్తగిరి ముందే ముందస్తు బెయిల్‌కు దరఖాస్తు చేశాడు. అందుకు నర్రెడ్డి సునీతగానీ, సీబీఐ వారుగానీ అభ్యంతరం చెప్పలేదు. ముందస్తు బెయిల్ వచ్చిన వెంటనే దస్తగిరి అప్రూవర్‌గా మారిపోయాడు. కానీ, వాస్తవాలు పరిశీలిస్తే.. అంతకుముందు ఆగస్టులోనే వివేకానందరెడ్డిని నరికి చంపామని మీడియాతో దస్తగిరి మాట్లాడుతాడు.. ముందస్తు బెయిల్ పిటిషన్‌లో తనకేమి తెలీదని కోర్టుకు చెబుతాడు.. అయినప్పటికీ నర్రెడ్డి సునీత అభ్యంతరం చెప్పరు. దీన్నిబట్టి.. సీబీఐ, సునీత, దస్తగిరి మధ్య కుదిరిన ఒప్పందం మేరకే ఆరోపణలు చేస్తున్నారని అర్థమవుతోంది. హత్యచేసిన వ్యక్తి అప్రూవర్‌గా మారడం సరైంది కాదని మేం పిటిషన్ వేస్తే సుప్రీంకోర్టు సైతం అంగీకరించింది. కరెక్ట్ పర్సన్ వచ్చి ఈ పిటిషన్ వేయాలని జడ్జి అభిప్రాయపడ్డారు. సునీత, దస్తగిరి చాలా క్లోజ్ ఫ్రెండ్స్ కావడంవల్లే దానిని కోర్టు దృష్టికి తీసుకెళ్లడంలేదు. ఇంత ఘోరంగా ఈ హత్య కేసులో నర్రెడ్డి సునీత, దస్తగిరి కుమ్మక్కై వ్యవహరిస్తున్నారు.

రంగన్న ప్రత్యక్ష సాక్షిగా ఉన్నా..

ఇక వాచ్‌మన్ రంగన్న ప్రత్యక్ష సాక్షిగా స్టేట్‌మెంట్ ఇచ్చాడు. నలుగురిని గుర్తుపట్టి వారి పేర్లు చెప్పాడు. అయినప్పటికీ నలుగురిలో ఒకరిని అప్రూవర్‌గా తీసుకొస్తారు. ఇదంతా ప్రణాళికబద్ధంగా చేస్తున్నారని ఇట్టే అర్థమవుతుంది. హత్యలో స్వయంగా పాల్గొన్నానని చెప్పిన దస్తగిరి ముందస్తు బెయిల్ కోసం కోర్టుకెళ్తే సీబీఐ నో అబ్జెక్షన్ చెబుతోంది. కోర్టులో ఎవరు బెయిల్ పిటిషన్ వేసినా ఇంప్లీడ్ అయ్యే నర్రెడ్డి సునీత, దస్తగిరి ముందస్తు బెయిల్‌పట్ల మౌనం వహిస్తుంది. అప్రూవర్ ముసుగులో అత్యున్నతస్థాయి కోర్టును కూడా తప్పుదారి పట్టిస్తున్నారు.

వాస్తవాలకు మసిబూసి..

మరోవైపు.. ఘటన స్థలంలో లెటర్ ఉందని పీఏ కృష్ణారెడ్డి చదివి వినిపిస్తే దాచిపెట్టమని వారే చెబుతారు. రక్తగాయాలు ఉన్నాయని చెప్పినా, హార్ట్ అటాక్ కారణంగా కింద పడినప్పుడు దెబ్బలు తగిలి ఉంటాయని ఊహించామని ఆమె చెబుతోంది. అసలు హార్ట్‌అటాక్ అనే ప్రచారం నర్రెడ్డి సునీత కుటుంబం నుంచే మొదలైంది. అలాగే, వివేకానందరెడ్డి గుండెపోటుతో చనిపోయారని మాజీమంత్రి ఆదినారాయణరెడ్డి మొదట మీడియా ముందుకొచ్చి చెబుతారు. మరోవైపు.. హత్యచేసిన వ్యక్తులు పరారీ కాకుండా డాక్యుమెంట్ల కోసం వెతికామని దస్తగిరి స్వయంగా వెల్లడించాడు. వీటన్నింటినీ నిగ్గు తేల్చాల్సిందిగా నర్రెడ్డి సునీత కోరకపోవడంలోనే అసలు కుట్ర దాగి ఉంది.

చివరి ఛార్జిషీట్ దాఖలుచేసి ఏడు నెలలవుతున్నా..

ఈ కేసు చివరి ఛార్జిషీట్ దాఖలుచేసి ఏడు నెలలవుతోంది. మోస్ట్ ఎఫెక్టెడ్‌గా ఉన్న మా కుటుంబం ఏనాడు మీడియా ముందుకురాలేదు. ఇప్పుడు బెయిల్ పిటిషన్ కోర్టులో ఉండగా, కొత్తగా నాపై దుష్ప్రచారం చేస్తున్నారు కాబట్టే రావాల్సి వచ్చింది. మరోవైపు.. నర్రెడ్డి సునీత గూగుల్ టేకౌట్ గురించి, ఎంపీ వాట్సాప్ గురించి చెబుతోంది. నెట్ ఆన్‌లో ఉంటే వాట్సాప్ ఆటోమేటిక్‌గా యాక్టివ్‌గా ఉంటుంది కదా.. ముందు గూగుల్ టేకౌట్ పేరుతో మభ్యపెడుతూ వచ్చారు. తర్వాత పొరపాటు పడ్డామని స్వయంగా సీబీఐ కోర్టుకు విన్నవించారు. గూగుల్ టేకౌట్ అనేది కిలోమీటర్ పరిధిలో ఉంటుందన్న వాస్తవాన్ని విస్మరించి దుష్ప్రచారం చేశారు. ఎంపీ కాకముందు, రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి వైఎస్ అవినాష్‌రెడ్డి, మా నాన్న ఇద్దరూ ప్రతిరోజు కలిసి తిరగడమే కాక నిత్యం ఫోన్‌లో టచ్‌లో ఉంటారు. ఆ రోజు మాత్రమే ఫోన్‌లో మాట్లాడినట్లు చెప్పుకొస్తున్నారు. అసలు.. వివేకా హత్యతో అవినాష్‌రెడ్డి కుటుంబానికి, మా కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదు. కాకపోతే పథకం ప్రకారం పన్నిన కుట్రలో ఇరుక్కున్నాం. చెయ్యని తప్పుకు మా నాన్న జైల్లో ఉన్నారు.

సిద్ధం సభకు సర్వం సమాయత్తం

- వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత వి.విజయసాయిరెడ్డి వెల్లడి
- 10న మేదరమెట్లలో జరిగే సిద్ధం సభకు 15 లక్షల మంది హాజరవుతారు
- 100 ఎకరాల్లో సభ.. అవసరాన్ని బట్టి మరో 100 ఎకరాలు సిద్ధం
- గత మూడు సభలతో 175 సీట్లు గెలుస్తామనే నమ్మకం జనానికి కలిగింది



సిద్ధం–4 సభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీ విజయసాయిరెడ్డి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు

ఒంగోలు: ఈనెల 10న ప్రకాశం జిల్లా మేదరమెట్ల సమీపంలో నిర్వహించనున్న సిద్ధం సభకు సర్వం సమాయత్తంగా ఉన్నామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత, గుంటూరు, బాపట్ల జిల్లాల పార్టీ కోఆర్డినేటర్ వి.విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఒంగోలులోని వీకేబీ రెస్టారెంట్ కాన్ఫరెన్స్‌హాలులో సిద్ధం నాలుగో సభ పోస్టర్‌ను, 'మా నమ్మకం నువ్వే జగనన్న' పాటను రీజినల్ కోఆర్డినేటర్, ఒంగోలు పార్లమెంట్ సమన్వయకర్త చెవిరెడ్డి భాస్కరరెడ్డి, మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డితోపాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో కలిసి ఆయన శనివారం ఆవిష్కరించారు. అనంతరం విజయసాయిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. భీమిలి, ఏలూరు, రాప్తాడులలో నిర్వహించిన సిద్ధం సభలు విజయవంతమయ్యాయని చెప్పారు. ఈ నెల 10వ తేదీన మేదరమెట్ల వద్ద నిర్వహించే సిద్ధం సభలో ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తారన్నారు. ఈ నాలుగు సంవత్సరాల పది నెలల కాలంలో బడుగు బలహీన వర్గాలు, పేదలు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల అభివృద్ధికి, రాజకీయంగా, సామాజికంగా వారి అభ్యున్నతికి చేసిన కృషిని వివరిస్తారన్నారు. అంతేకాకుండా రాబోయే ఎన్నికలకు సంబంధించిన మేనిఫెస్టోలో పొందుపరచబోయే అంశాలను వివరిస్తారని చెప్పారు.

15 లక్షల మందికిపైగా హాజరవుతారు

నాలుగో సిద్ధం సభకు గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల నుంచి 15 లక్షల మందికిపైగా హాజరవుతారని అంచనా వేస్తున్నామన్నారు. 100 ఎకరాల్లో సభా ప్రాంగణం సిద్ధం చేస్తున్నామని, అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని మరో వంద ఎకరాలను కూడా సిద్ధం చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. తొలి సిద్ధం సభకు, ప్రస్తుత సభలకు మధ్య సర్వేల ద్వారా పరిశీలిస్తే పార్టీ గ్రాఫ్ విపరీతంగా పెరిగిందన్నారు. దీనిని బట్టి 175కి 175 అసెంబ్లీ స్థానాలు, 25కు 25 పార్లమెంట్ స్థానాల గెలుపు అతిశయోక్తి కాదని ప్రజలు నమ్ముతున్నారని చెప్పారు. ఈ సభ అనంతరం సాధ్యమైనన్ని ఎక్కువ నియోజకవర్గాల్లో సీఎం వైఎస్ జగన్ ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొంటారన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, సమన్వయకర్తలు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, పరిశీలకులు అందరితో సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. సభకు వచ్చే ప్రతి ఒక్కరికీ ఆహారం, తాగునీరు, మౌలిక సౌకర్యాలు, వారు తిరిగి వెళ్లేందుకు రవాణా సౌకర్యం అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ఒక్కొక్కరికి ఒక్కో కార్యక్రమాన్ని అప్పజెప్పడం ద్వారా కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా చర్యలు చేపట్టామన్నారు. వాహనాల పార్కింగ్, వాటి నిర్వహణ బాధ్యతలను విజయనగరం జిల్లా జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, సభా ప్రాంగణం ఏర్పాట్లను ఎమ్మెల్సీ తలశిల రఘురాం పర్యవేక్షిస్తారన్నారు. గత ప్రభుత్వాల పాలనతో పోల్చిచూసుకుంటే బీసీల అభివృద్ధికి ఎవరు పాటుపడుతున్నారో ప్రతి ఒక్కరికీ అర్థమవుతోందని, ఈ నేపథ్యంలోనే బీసీలంతా వైఎస్సార్‌సీపీ వైపు ఉన్నారన్నారు. బీసీల అభివృద్ధి కాంక్షిస్తూ అటు పార్లమెంట్, ఇటు శాసనసభలో వారికి ఇస్తున్న ప్రాధాన్యత కూడా ఇందుకు నిదర్శనంగా ఉందన్నారు.

విజయవంతానికి కృషి చేస్తాం: బాలినేని

స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 12 నియోజకవర్గాల నుంచి భారీగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్‌సీపీ అభిమానులు హాజరయ్యేలా చర్యలు చేపడతామన్నారు. తెలుగుదేశం పార్టీ, జనసేన రెండూ కలిసినా వైఎస్సార్‌సీపీకి వచ్చిన నష్టం ఏమీలేదన్నారు. పార్టీలోని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషిచేయాలన్నారు. అంతకు ముందు విజయసాయిరెడ్డి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, పరిశీలకులు, సమన్వయకర్తలతో భేటీ అయ్యారు. సిద్ధం సభకు సంబంధించి నాయకుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు. తనను నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించినందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు డాక్టర్ ఆదిమూలపు సురేష్, మేరుగు నాగార్జున, అంబటి రాంబాబు, కాకాణి గోవర్ధన్‌రెడ్డి, తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి, నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకరరెడ్డి, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, బీదా మస్తాన్‌రావు, మాజీమంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, ఎమ్మెల్సీలు పోతుల సునీత, తలశిల రఘురాం, తూమాటి మాధవరావు, శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్, కుందూరు నాగార్జునరెడ్డి, అన్నా రాంబాబు, మేకపాటి విక్రమ్‌రెడ్డి, దర్శి ఇన్‌చార్జి బూచేపల్లి శివప్రసాదరెడ్డి, చీరాల ఇన్‌చార్జి కరణం వెంకటేష్, వేమూరు ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు, అద్దంకి ఇన్‌చార్జి పాణెం హనిమిరెడ్డి, తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ విభాగం ప్రభుత్వ సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగన్ వైపే కాపులు

మంత్రి అంబటి రాంబాబు

ఒంగోలు: నీచ, నికృష్ట రాజకీయాలు చేసే చంద్రబాబు టీడీపీతో జనసేన పొత్తు పెట్టుకోవడాన్ని కాపులు జీర్ణించుకోలేకపోతున్నారని నీటిపారుదల శాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. పవన్‌కళ్యాణ్ సీఎం కావాలన్న వారి ఆకాంక్ష ఎప్పటికీ నెరవేరే అవకాశం లేకపోవడంతో వారంతా సీఎం వైఎస్ జగన్ వైపు వస్తున్నారని తెలిపారు. స్థానిక వీకేబీ రెస్టారెంట్‌లో శనివారం నిర్వహించిన 'సిద్ధం' పోస్టర్ ఆవిష్కరణ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సిద్ధం 1, సిద్ధం 2, సిద్ధం 3తో కాపులకు పూర్తిగా అవగాహన వచ్చిందని, ఈ నెల 10న జరిగే సిద్ధం నాలుగో సభతో తెలుగుదేశం, జనసేన పార్టీలు ఖాళీ అయి శ్రీమత్ రామాయణ గోవిందో హరి... అనే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విశేష ప్రజాదరణ లభిస్తుంటే పోటీ సభలు అంటూ టీడీపీ, జనసేన సంయుక్తంగా నిర్వహించిన జెండా సభకు జనం రాక వెలవెలబోయిందని చెప్పారు. జనం అండతో జగనే మళ్లీ ముఖ్యమంత్రి కాబోతున్నారని తెలిపారు. 175 నియోజకవర్గాల్లోనూ వైఎస్సార్‌సీపీ జెండా ఎగరడం ఖాయమని, ఇప్పటికే జనసేనను నమ్ముకుని 24 సీట్లకే పార్టీ పరిమితం కావడంతో జీర్ణించుకోలేక అనేకమంది ఆ పార్టీని వీడేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఇప్పటికే హరిరామజోగయ్య కుమారుడు సూర్యప్రకాష్ వైఎస్సార్‌సీపీలో చేరారని, త్వరలోనే ఇంకా భారీస్థాయిలో జనసేనకు గుడ్‌బై చెప్పనున్నారని వివరించారు. పవన్‌కళ్యాణ్ తనను నమ్ముకున్న వారికోసం కాకుండా చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయడానికే పార్టీ పెట్టినట్లుగా ప్రతి ఒక్కరికీ అర్థమవుతుందని అంబటి రాంబాబు ఎద్దేవా చేశారు.

ప్రత్తిపాటి శరత్ అవినీతికి పక్కా ఆధారాలు

- ఆయనపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి అరెస్టు చేశాం
- ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ టి.కె.రాణా వెల్లడి
- అక్రమార్జన కోసం షెల్ కంపెనీలు సృష్టించారు
- నకిలీ బిల్లులతో ప్రభుత్వ ఖజానాకు గండికొట్టారు
- అక్రమార్జనలో ఎక్కువ శాతం శరత్‌కే దక్కింది
- న్యాయమూర్తి ఆయనకు జ్యుడీషియల్ రిమాండ్ విధించారు

సాక్షి ప్రతినిధి, విజయవాడ: నకిలీ కంపెనీ పేరు మీద ఫోర్జరీ ఇన్వాయిస్‌లు సృష్టించి ప్రభుత్వ ధనాన్ని అక్రమంగా పొందిన ప్రత్తిపాటి శరత్‌పై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు విజయవాడ పోలీస్ కమిషనర్ టి.కె.రాణా శనివారం తెలిపారు. టీడీపీ నేత ప్రత్తిపాటి పుల్లారావు తనయుడు శరత్ చేసిన ఈ కుంభకోణంపై వారం క్రితం రాష్ట్ర రెవెన్యూ ఇంటెలిజెన్స్ మాచవరం పోలీసులకు ఫిర్యాదు చేస్తే.. ఈ అవినీతి బాగోతంపై పోలీసులు 420, 409, 467, 471, 477ఏ, 120(బీ) రెడ్‌విత్ 34 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదు ప్రకారం అవెక్సా అనే వ్యాపార సంస్థ అక్రమంగా ఫోర్జరీ ఇన్వాయిస్‌లు పెట్టి ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) పొందిందని నిర్ధారణకు వచ్చి డైరెక్టర్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ విచారణ చేపట్టినట్లు తెలిపారు. విచారణలో భాగంగా అవెక్సా సంస్థ 12 షెల్ కంపెనీల ద్వారా రూ. 49.46 కోట్లు లావాదేవీలు చేసినట్లుగా బిల్స్ సృష్టించి రూ. 8 కోట్లు ఐటీసీ క్లెయిమ్ చేసి ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టిందని తేలిందన్నారు. ఈ అక్రమాలపై దర్యాప్తు చేసి సుమారుగా రూ. 16 కోట్ల జరిమానాను ప్రతిపాదిస్తూ షోకాజ్ కమ్ డిమాండ్ నోటీసును జారీ చేశారని పేర్కొన్నారు.

పనులు చేయకుండానే బిల్లులు

అవెక్సా కంపెనీ ప్రస్తుత, మాజీ డైరెక్టర్లు కలిసి చేసిన అక్రమాలపై దర్యాప్తులో అమరావతిలోని ఉద్దండరాయునిపాలెం నుంచి నిడమర్రు వరకు ఎస్9 రోడ్డు నిర్మాణ బాగోతం వెలుగు చూసిందన్నారు. ఏపీసీఆర్‌డీఏ నుంచి కాంట్రాక్టు పొందిన బీఆర్ఎస్ ఇన్‌ఫ్రా ఇండియా ప్రైవేట్ నుంచి అవెక్సా కంపెనీ వర్క్ ఆర్డర్ తీసుకుని రూ. 26 కోట్ల వరకు ఏవిధమైన పనులు చేయకుండానే బిల్లులు సమర్పించి రూ. 2 కోట్ల ఐటీసీ క్లెయిమ్స్ చేసినట్లు తేలిందన్నారు. మళ్లీ అదే సంస్థ నుంచి అనధికార కాంట్రాక్ట్ పొందినట్లుగా చూపించి అవెక్సా కంపెనీ క్వాహిష్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్, నోయిడా ఇస్పాట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్రశాంత్ ఇండియా కార్పొరేషన్, గోల్డ్ ఫోనిక్స్ ఐరన్ అండ్ స్టీల్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా రూ. 17,70,41,313 విలువైన వస్తువులు, వస్తుసేవలను పొందినట్లుగా గుర్తించడం జరిగిందన్నారు. దీని ద్వారా రూ. 2,70,35,963 ఐటీసీ కింద క్లెయిమ్ చేసుకుని ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టినట్లు దర్యాప్తులో గుర్తించామన్నారు. డీజీజీఐ పరిశోధనలో పైనాలుగు సంస్థలు ఏపీ వెలుపల జీఎస్టీ డిపార్ట్‌మెంట్‌లో నమోదు చేయడం జరిగిందని, ఆ కంపెనీలు అవెక్సా కంపెనీకి ఎలాంటి వస్తువులు, వస్తుసేవలను అందించలేదని, అవి కేవలం కల్పిత కంపెనీలేనని డీజీజీఐ గుర్తించినట్లు తెలిపారు.

శరత్‌దే క్రియాశీలక పాత్ర

అవెక్సా కంపెనీ బ్యాంక్ ఖాతా నుంచి ఎల్లో స్టోన్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్లు ప్రత్తిపాటి స్వాతి, ప్రత్తిపాటి వెంకాయమ్మ, ప్రత్తిపాటి ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ అదనపు డైరెక్టర్లు ప్రత్తిపాటి స్వాతి, ప్రత్తిపాటి శరత్, ప్రత్తిపాటి వెంకాయమ్మ కంపెనీలకు, ఒకరి నుంచి మరొకరికి రూ. 10 కోట్లకు పైగా లావాదేవీలు జరిగినట్లు గుర్తించామన్నారు. అయితే ఈ కంపెనీల నుంచి సంబంధిత ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ ఏదీ తీసుకోలేదని, దీనివల్ల ఈ ఫండ్ బదిలీతో ఎలాంటి వస్తువులు, వస్తు సేవలు కొనుగోలు చేయలేదని తెలిసిందన్నారు. అక్రమ లాభార్జనకు పాల్పడిన అవెక్సా కంపెనీ మాజీ డైరెక్టర్.. సదరు కంపెనీ కార్యకలాపాలలో క్రియాశీలకంగా వ్యవహరించి అక్రమ లాభార్జనలో ఎక్కువ భాగం పొందినట్లు గుర్తించి ప్రత్తిపాటి శరత్‌ను మాచవరం పోలీసులు అరెస్ట్ చేసి గత నెల 29న న్యాయమూర్తి ముందు హాజరుపర్చినట్లు చెప్పారు. నిందితుడు శరత్‌కు విజయవాడ ఒకటో అదనపు చీఫ్ మేజిస్ట్రేట్ జ్యుడీషియల్ రిమాండ్ విధించినట్లు చెప్పారు. ప్రభుత్వ ధనాన్ని కాంట్రాక్టర్ల రూపంలో ఎటువంటి వస్తువులు, వస్తు సేవలు అందించకుండా, లేని జీరో కంపెనీల ద్వారా తప్పుడు ఇన్వాయిస్‌లు సృష్టించి రూ. కోట్ల ప్రభుత్వ ధనాన్ని దారి మళ్లించినట్లు తేలిందన్నారు.

నాలుగు కల్పిత సంస్థలు సృష్టి

జాక్సన్ ఎమినెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ నుంచి అమరావతిలోని ఎన్6 రోడ్డు ఎలివేటెడ్ కారిడార్‌లో ప్యాకేజీ నంబర్ 17 కింద పనులకుగానూ అవెక్సా సంస్థ నాలుగు కల్పిత సంస్థలు (తానీషా ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్, రోలాన్ ప్రాజెక్ట్స్, అన్నాల్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ లిమిటెడ్, ఆల్‌వేస్ టౌన్ ప్లానర్స్ ప్రైవేట్ లిమిటెడ్)తో ఒప్పందం కుదుర్చుకుని, ఈ నాలుగు కంపెనీలతో కలిసి రూ. 21,93,08,317 నకిలీ బిల్స్‌తో నిధులు బదిలీ చేసిందన్నారు. దీని ద్వారా రూ. 2,62,56,750 ఐటీసీ కింద సొమ్మును అక్రమంగా క్లెయిమ్ చేసి ప్రభుత్వ ఖజానాకు నష్టం చేకూర్చినట్లు తెలిపారు. ఆ నాలుగు కల్పిత సంస్థలు అవెక్సా కంపెనీకి ఎలాంటి వస్తువులు, వస్తు సేవలు అందించలేదని, కేవలం కల్పిత కంపెనీలేనని తేలిందన్నారు. అవెక్సా కంపెనీకి ప్రస్తుత డైరెక్టర్‌గా ఉన్న కుర్ర జోగేశ్వరరావు డీజీజీఐ వద్ద ఈ మోసాన్ని అంగీకరించినట్లు చెప్పారు. నకిలీ పత్రాలకు జీఎస్టీ రిటర్న్స్ జమ చేసి ఆర్థిక నేరాలకు పాల్పడినట్లు డీజీజీఐ ముందు ఒప్పుకుని స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు తెలిపారు.

బీజేపీ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు

- 14 లోక్‌సభ స్థానాల పరిధిలో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ పూర్తి
- ఒక్కో నియోజకవర్గం నుంచి ముగ్గురు చొప్పున ప్రతిపాదిత అభ్యర్థుల జాబితా సిద్ధం
- మిగిలిన 11 లోక్‌సభ స్థానాల పరిధిలోని అభ్యర్థుల ఎంపికపై నేడు కొనసాగనున్న ఎంపిక ప్రక్రియ

సాక్షి, అమరావతి: రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలోని 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపిక ప్రక్రియకు బీజేపీ శ్రీకారం చుట్టింది. ఇందుకోసం జాతీయ నాయకత్వం సూచనల మేరకు కేంద్ర పార్టీ సహ సంఘటనా కార్యదర్శి శివ ప్రకాష్ ప్రత్యేకంగా ఢిల్లీ నుంచి విజయవాడకు వచ్చారు. ఆయన శనివారం జిల్లాల వారీగా పార్టీ అధ్యక్షులు, ఇతర ముఖ్య నేతలతో వేర్వేరుగా సమావేశమై, ఆ జిల్లాలోని ప్రతి అసెంబ్లీ, లోక్‌సభ స్థానం కోసం ముగ్గురు చొప్పున ప్రతిపాదిత అభ్యర్థుల జాబితాలను తీసుకున్నారు. ఆ జాబితాలోనూ మొదటి, రెండు, మూడవ ప్రాధాన్యతగా ఏ నేతల పేర్లను ఆయా జిల్లా కమిటీలు సూచిస్తున్నాయో అడిగి తెలుసుకుని మరీ జాబితాను సిద్ధం చేసుకున్నారు. అదేవిధంగా శివప్రకాష్‌తోపాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజు, రాష్ట్ర సంఘటనా కార్యదర్శి మధుకర్‌లతో కూడిన కమిటీ విజయవాడలోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో జిల్లాల వారీగా పార్టీ నేతలతో ఈ సమావేశాలు నిర్వహించింది. తొలి రోజు రాయలసీమ నాలుగు జిల్లాల పరిధిలోని 8 లోక్‌సభ స్థానాలు, ఉత్తరాంధ్ర జిల్లాల పరిధిలోని 5 లోక్‌సభ స్థానాలతో పాటు నరసరావుపేటతో కలిపి మొత్తం 14 లోక్‌సభ స్థానాలు, వాటి పరిధిలోని 98 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీకి సంబంధించి ముగ్గురు చొప్పున ప్రతిపాదిత అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ పూర్తయిందని తెలిసింది. మిగిలిన 11 లోక్‌సభ స్థానాలు, వాటి పరిధిలోని అసెంబ్లీ స్థానాలకు ఈ తరహాలోనే ముగ్గురు చొప్పున ప్రతిపాదిత అభ్యర్థుల జాబితాలను సిద్ధం చేసేందుకు ఆదివారం ఆయా జిల్లాల నాయకులతో సమావేశాలు కొనసాగనున్నాయి. కాగా, ఈ సమావేశాల్లో పొత్తులకు సంబంధించి ఎలాంటి చర్చ జరగలేదని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ర శివన్నారాయణ చెప్పారు. రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ పొత్తుల వ్యవహారం ఏదైనా ఉంటే పార్టీ అధిష్టానం చూసుకుంటుందని స్పష్టం చేశారు.



"ఆయన లోకములో ఉండెను, లోక మాయన మూలముగా కలిగెను గాని లోకమాయనను తెలిసికొనలేదు.
- క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు మాఘ మాసం, **తిథి:** బ.అష్టమి రా.3.33 వరకు తదుపరి నవమి, **నక్షత్రం:** అనూరాధ ఉ.11.17 వరకు తదుపరి జ్యేష్ఠ, **వర్జ్యం:** సా.4.58 నుండి 6.34 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.33 నుండి 5.21 వరకు, **అమృతఘడియలు:** రా.2.40 నుండి 3.44 వరకు.

సూర్యోదయం : 6.21
సూర్యాస్తమయం : 6.03
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

నితిన్ గడ్కరీ (కేంద్ర మంత్రి)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

రోడ్లు, హైవేలు, ఫ్లైఓవర్‌లను కట్టటానికి ఇసుక, సిమెంటు, కంకరను డ్రమ్ మిక్సర్‌లో పొర్లించినట్లు... మన మనసులోని మాటల్ని ఇన్ని నీళ్లు, ఇంత కాంక్రీట్, గుండ్రంగా ఇన్ని తిప్పళ్లు అని లెక్కేసి నోటి నుంచి బయటికి దొర్లించలేం.

మాట్లాడేందుకు స్వేచ్ఛ లేకుంటే అది మాట ఎలా అవుతుంది? మనం మనిషి ఎలా అవుతాం?! వేదికను అలంకరించిన పెద్దలందరికీ నమస్కారాలు అంటూ, ఆ వెంటనే ధన్యవాద సమర్పణ చేసి దిగిపోవలసిన అగత్యం కన్నా... ఎక్కడైనా ధ్యాన మందిరంలో కూర్చోవటమో, ఇంట్లో మౌనవ్రతం పాటించటమో నయం కదా?!

ఇవన్నీ నా మనసులోని మాటలు. ఏడాదిన్నరగా నేను బయటికి బాహాటంగా ఏమీ మాట్లాడ్డం లేదు. బుద్ధి ఉపయోగించకుండా పని చేసే వారినైనా ఆఫీస్‌లు క్షమిస్తాయి కానీ స్వేచ్ఛగా మాట్లాడేవారిని – వాళ్లెంత పని వాళ్లయినా – అస్సలు భరించలేవు. రాజకీయ పార్టీలు కూడా ఆఫీస్‌ల వంటివే!



ఏడాదిన్నర క్రితం –

"గడ్కరీ ఎక్కువ మాట్లాడుతున్నారు గమనించారా?!" అని నాగపూర్‌లోని హెగ్డేవార్ భవన్ నుంచి ఢిల్లీకి వర్తమానం అందగానే మోదీజీ గానీ, అమిత్ షా గానీ, జె.పి. నడ్డా గానీ నేరుగా నన్నేమీ హెచ్చరించలేదు. మాట మాత్రం చెప్పకుండా పార్టీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీలోంచి, పార్టీ పార్లమెంటరీ బోర్డ్ లోంచి నా పేరు తొలగించారు! పాత వాళ్లంతా అలాగే ఉన్నారు. నేనొక్కడిని లేను!

నేను మాట్లాడింది కూడా పెద్దగా ఏం లేదు. ఎవరైనా పిలిస్తే వెళ్లి మాట్లాడతాం కదా, అలా మాట్లాడిందే! "నెల నెలా ఫస్ట్‌కే జీతాలు వచ్చేస్తే ఎవరికీ టైమ్ వాల్యూ తెలీదు" అన్నాను. అదీ నవ్వుతూ అన్నాను. "రోడ్ల మెయింటెనెన్స్ ఎప్పుడూ జరుగుతూనే ఉండాలి. అలా జరుగుతూ ఉంటేనే – పబ్లిక్‌కి ఎలా ఉన్నా – పొలిటీషియన్‌లకు, కాంట్రాక్టర్‌లకు, అధికారులకు శాటిస్‌ఫాక్షన్‌గా ఉంటుంది" అన్నాను. అది కూడా నవ్వుతూనే!

మాట అర్థం కాకున్నా ఏం కాదు, నవ్వు అర్థం కాకపోతేనే మాటకు వేరే అర్థం వచ్చేస్తుంది. నేను మాట్లాడిన ఆ రెండు ముక్కలూ నాగపూర్ హెడ్ క్వార్టర్స్‌కి బాగా ఎక్కువ మాట్లాడినట్లు అనిపించినట్లుంది! "కొంచెం చూడండి" అని ఢిల్లీకి ఆదేశాలు పంపింది. రెండు టెర్మ్‌లుగా నేను రోడ్లు, హైవేలకు మంత్రిగా ఉంటున్నానని కూడా చూడకుండా... ముఖ్యమైన చోటు ఎక్కడెక్కడ ఉందో అక్కడక్కడి నుంచి మోదీజీ నా పేరు తీసేయించారు!

"పార్టీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ నుంచి ఆ రోజు మిమ్మల్ని తొలగించకుండా ఉంచవలసింది.." అని శుక్రవారం తెల్లవారుజామున ఐదింటికి కమిటీ సభ్యులొకరు ఫోన్ చేశారు!

"ఎందుకని అలా అనిపిస్తోంది మీకు?!" అని అడిగాను.

"బీజేపీకి 370 సీట్లు, ఎన్డీయేకి 400 సీట్లు వచ్చేలా అభ్యర్థుల్ని ఖరారు చేద్దామని కూర్చున్నారు మోదీజీ. గురువారం మొదలైన మీటింగ్ ఇదిగో ఇప్పటికి పూర్తయింది. కమిటీలో మీరు కూడా ఉండుంటే ఇంత టైమ్ పట్టేది కాదని నా ఉద్దేశం..." అన్నారు ఆ 'ఒకరు' అలసటగా ఫోన్‌లోనే నిట్టూరుస్తూ!!

నవ్వాన్నేను.

"మనం ఎవర్ని నిలబెట్టినా... 'ఎవరు నిలబెట్టారు?' అని చూస్తారు తప్ప, 'ఎవరిని నిలబెట్టారు?' అని చూడరు" అన్నాను... 'టైమ్ పట్టటం', 'కమిటీలో నేను కూడా ఉండటం' అనే టాపిక్‌లోకి వెళ్లే ప్రమాదం లేకుండా!

"అవునా..." అని నవ్వి, నాదొక చిన్న రిక్వెస్ట్ గడ్కరీజీ..." అన్నారు ఆయన.

"చెప్పండి" అన్నాను.

"నేనిలా మీకు ఫోన్ చేసి, 'కమిటీలో మీరు కూడా ఉంటే బాగుండేది' అన్నట్లు... ఎవరికీ తెలియకూడదని కోరుకుంటున్నాను..." అన్నారాయన!!

ఇక పూటకో ప్యాకేజీ స్టార్!



జనతంత్రం

వర్ధెల్లి మురళి



ఎన్నికల ప్రచారం కోసం వైసీపీ శిబిరం రూపొందించిన ఒక పాట బాగా పాపులరయింది. 'జెండలు జతకట్టడమే మీ ఎజెండా... జనం గుండెల గుడి కట్టడమే జగన్ ఎజెండా' అనే పల్లవితో పాట మొదలవుతుంది. 'నల్లగొండ గద్దర్'గా పేరు గాంచిన నర్సిరెడ్డి గొంతుక ఈ పాటకు ప్రాణం పోసింది. వైసీపీ అభిమానులకు సంబంధించిన ఏ ఫంక్షన్ జరిగినా, ఏ పెళ్లి వేడుక జరిగినా ఈ పాటకు స్టెప్స్ వేయడం ఓ కార్యక్రమంగా మారింది. నాలుగు పార్టీలను కూడగట్టి అతుకుల బొంత అలయెన్స్‌లను కుట్టుకోవడం తప్ప ప్రజా సంబంధమైన ఎజెండా ప్రతిపక్షాలకు లేనేలేదని ఈ పాట ఎద్దేవా చేస్తుంది. అదే సందర్భంలో ప్రజలకు అండదండగా నిలబడుతూ వారి ఆదరణను జగన్ చూరగొంటున్నారనేది ఈ పల్లవి భావన.

ఈ అభిప్రాయాన్ని ప్రతిపక్ష శిబిరం కూడా నిర్ధారిస్తున్నది. తాడేపల్లిగూడెం సమీపాన మొన్న తెలుగుదేశం–జనసేన పార్టీలు ఉమ్మడిగా జరిపిన సభకు కూడా 'జెండా' అనే నామకరణాన్నే కూటమి వారు ఎంపిక చేసుకున్నారు. 'తెలుగు–జన విజయకేతన' జెండా అనే పేరుతో వేదికను అలంకరించారు. 'తెలుగు జన' అనే రెండు పదాలు రెండు పార్టీ పేర్లకు గుర్తనేది కవి హృదయం. కేతనం అన్నా కూడా జెండా అనే అర్థం. మరి కేతన జెండా అంటే? నొక్కి చెప్పడం కావచ్చు. లేదా ఒకరిది కేతనం, ఒకరిది జెండా అని కావచ్చు. అర్థం ఏమైనప్పటికీ 'జెండాలు జతకట్టడమే మా ఎజెండా' అని వారు కూడా నర్సిరెడ్డి పాటకు కోరస్ పాడినట్టు కనిపించింది. రెండు పార్టీల అగ్రనాయకులిద్దరూ ఒకరి జెండా కర్రను మరొకరు చేత పుచ్చుకొని అటూ ఇటూ ఊపుతూ కార్యక్రమాన్ని లయబద్ధం చేశారు. మూడో జెండాను కూడా ఊపడానికి చాలాకాలం ఎదురు చూశారు కానీ ఎందుకో బీజేపీ వాళ్లు కనికరించలేదు.

సభలో ప్రజలు కూర్చోవడానికి కేటాయించిన పదిహేను ఎకరాల్లోకి ఆరు లక్షలమందిని సమీకరిద్దామని సంకల్పం చెప్పుకున్నారు. పదిహేను ఎకరాల్లో ఆరు లక్షల మంది ఎలా కూర్చుంటారని ప్రశ్నించవద్దు. అగస్త్య మహాముని సప్త సముద్రాలను పుక్కిట పట్టలేదా? అలాంటి విద్యనే ప్రదర్శించి వుండేవాళ్లం, కానీ ఆర్టీసీ సహకరించనందు వల్ల అంతమంది రాలేదని సర్ది చెప్పుకున్నారు. టార్గెట్‌లో పదోవంతు మందిని సమీకరించగలిగినందుకు యెల్లో మీడియా ఆ పార్టీలను అభినందనల్లో ముంచెత్తింది. వచ్చే ఎన్నికల్లో ఈ కూటమి పదోవంతు సీట్లు గెలిచినా కూడా యెల్లో మీడియా అభినందిస్తుందేమో చూడాలి. జనసమీకరణ దృష్ట్యా చూస్తే 'సిద్ధం' సభలు గోదావరి ప్రవాహాలైతే 'తెలుగు జన' సభ పిల్లవాగులా తోచింది. ఎన్ని పిల్లవాగులైతే ఒక గోదావరి కావాలి? ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ జన సామాన్యంలో వైసీపీ ప్రభావాన్ని గోదావరితో పోల్చితే ఈ రెండు పార్టీలను పిల్లవాగుతో పోల్చాలి. ఇది నేటి యథార్థ దృశ్యం.

ఈ దృశ్యాన్ని సరిగ్గా అంచనా వేయడానికి కష్టపడి సర్వేలు కూడా చేయనవసరం లేదు. రాష్ట్రంలో అక్కడక్కడా పర్యటిస్తూ జనంతో ముచ్చటిస్తే చాలు నాడి తెలిసిపోతున్నది. పేద వర్గాల ప్రజలు వైఎస్ జగన్ ప్రభుత్వం వెనుక సమీకృతమైన దృశ్యం స్పష్టంగా కనిపిస్తున్నది. ఈ అయిదేళ్లలో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయని, వారి జీవితాలు స్పష్టమైన మార్పుకు లోనయ్యాయని ఈ ప్రాంత మేధావులు చెబుతున్నారు. ఈ మార్పు పట్ల మధ్య తరగతి మేధావి వర్గం కూడా హర్షం వ్యక్తం చేస్తున్నది. ఇటువంటి మార్పుకోసమే గదా... పేద ధనిక తేడా లేకుండా అందరికీ సమానావకాశాలు లభ్యం కావాలన్న ఆశయంతోనే కదా... చరిత్రలో ఎన్నో పోరాటాలు జరిగిందీ, ఎన్నో విప్లవాలు చెలరేగిందీ! అటువంటి విప్లవం నిశ్శబ్దంగా ఇప్పుడు పేదవాడల్లోకి ప్రవేశిస్తున్నది. ఈ అద్భుతాన్ని కులమతాలకు అతీతంగా అభ్యుదయ కాముకులందరూ నిండు మనసుతో స్వాగతిస్తున్నారు. ఇందుకు కారణమైన జగన్ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నారు.

ఇటీవలి కాలంలో ఒక డజన్‌కు పైగా స్వతంత్ర సర్వేలు బయటకు వచ్చాయి. వాళ్లంతా వైసీపీ గెలుస్తుందని చెప్పారు. కానీ వారి శాంపిల్ సైజ్ పరిమితుల వల్ల జనంలో జగన్‌మోహన్ రెడ్డికి ఉన్న మద్దతును పూర్తిగా అంచనా వేయలేకపోతున్నామనే అభిప్రాయం సర్వే సంస్థల్లో పని చేసే వారిలోనే ఉన్నది. వైసీపీకి పురుష ఓటర్లలో ఉన్న ఆధిక్యత కంటే మహిళా ఓటర్లలో ఎక్కువ ఆధిక్యత కనిపిస్తున్నది. ఇది అన్ని సర్వేల్లో వ్యక్తమైంది. రాష్ట్రంలో పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్ల సంఖ్య ఎక్కువ. కానీ సర్వే సంస్థల శాంపిల్స్‌లో చాలావరకు పురుష ఓటర్లే

ఇటీవలి కాలంలో ఒక డజన్‌కు పైగా స్వతంత్ర సర్వేలు బయటకు వచ్చాయి. వాళ్లంతా వైసీపీ గెలుస్తుందని చెప్పారు. కానీ వారి శాంపిల్ సైజ్ పరిమితుల వల్ల జనంలో జగన్‌మోహన్ రెడ్డికి ఉన్న మద్దతును పూర్తిగా అంచనా వేయలేకపోతున్నామనే అభిప్రాయం సర్వే సంస్థల్లో పని చేసే వారిలోనే ఉన్నది. వైసీపీకి పురుష ఓటర్లలో ఉన్న ఆధిక్యత కంటే మహిళా ఓటర్లలో ఎక్కువ ఆధిక్యత కనిపిస్తున్నది. ఇది అన్ని సర్వేల్లో వ్యక్తమైంది. రాష్ట్రంలో పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్ల సంఖ్య ఎక్కువ. కానీ సర్వే సంస్థల శాంపిల్స్‌లో చాలావరకు పురుష ఓటర్లే ఎక్కువగా ఉంటున్నారు. శాంపిల్స్ జనాభా ప్రాతిపదిక మీద, వర్గాల నిష్పత్తి ప్రకారం కచ్చితంగా లెక్కగట్టి తీసుకోగలిగితే వైసీపీకి ఉన్న ఆధిక్యతను సరిగ్గా అర్థం చేసుకోగలుగుతాము. ఒక ప్రతిష్ఠాత్మకమైన జాతీయ సంస్థ తరఫున సర్వే పర్యవేక్షణకు వచ్చిన ఒక కీలక వ్యక్తి అంచనా ప్రకారం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోనూ, వైసీపీ ఓటు షేర్ 50 శాతానికి పైగానే ఉన్నది. వందకు పైగా నియోజక వర్గాల్లో 55 శాతం కంటే ఎక్కువ ఓటర్ల మద్దతు వైసీపీకి లభించే అవకాశం ఉన్నదని కూడా ఆయన చెప్పారు. మొత్తం 25 పార్లమెంట్ సీట్లూ వైసీపీకే దక్కుతాయని, అసెంబ్లీ సీట్లు కూడా గతం కంటే ఒక్కటి కూడా తగ్గబోదనీ ఆయన పూర్తి విశ్వాసంతో ఉన్నారు.

ఈ అయిదేళ్లలో జగన్ ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాలను ప్రజలు సంపూర్ణంగా ఆమోదిస్తున్నారు. ఈ ప్రభుత్వం కొనసాగితేనే పేదవర్గాల నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని జనం నమ్ముతున్నారు కనుకనే క్షేత్ర స్థాయిలో వైసీపీ పటిష్ఠంగా ఉన్నది. మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు జనంలో ఇటువంటి విశ్వాసాన్ని కలిగించలేకపోయారు.

ఎక్కువగా ఉంటున్నారు. శాంపిల్స్ జనాభా ప్రాతిపదిక మీద, వర్గాల నిష్పత్తి ప్రకారం కచ్చితంగా లెక్కగట్టి తీసుకోగలిగితే వైసీపీకి ఉన్న ఆధిక్యతను సరిగ్గా అర్థం చేసుకోగలుగుతాము. ఒక ప్రతిష్ఠాత్మకమైన జాతీయ సంస్థ తరఫున సర్వే పర్యవేక్షణకు వచ్చిన ఒక కీలక వ్యక్తి అంచనా ప్రకారం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోనూ, వైసీపీ ఓటు షేర్ 50 శాతానికి పైగానే ఉన్నది. వందకు పైగా నియోజక వర్గాల్లో 55 శాతం కంటే ఎక్కువ ఓటర్ల మద్దతు వైసీపీకి లభించే అవకాశం ఉన్నదని కూడా ఆయన చెప్పారు. మొత్తం 25 పార్లమెంట్ సీట్లూ వైసీపీకే దక్కుతాయనీ, అసెంబ్లీ సీట్లు కూడా గతం కంటే ఒక్కటి కూడా తగ్గబోదనీ ఆయన పూర్తి విశ్వాసంతో ఉన్నారు.

ఈ అయిదేళ్లలో జగన్ ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాలను ప్రజలు సంపూర్ణంగా ఆమోదిస్తున్నారు. ఈ ప్రభుత్వం కొనసాగితేనే పేదవర్గాల నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని జనం నమ్ముతున్నారు కనుకనే క్షేత్ర స్థాయిలో వైసీపీ పటిష్ఠంగా ఉన్నది. మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు జనంలో ఇటువంటి విశ్వాసాన్ని కలిగించలేకపోయారు. కిందటిసారి గెలిచినప్పుడు హామీలను అమలు చేయలేక మేనిఫెస్టోను మార్కెట్ నుంచి కనుమరుగు చేయడం కూడా ప్రజల మనోఫలకం నుంచి చెరిగిపోలేదు. రెండు ప్రభుత్వాలనూ జనం బేరీజు వేసుకుంటున్నారు. సహజంగానే మార్కులు జగన్ ప్రభుత్వానికే పడుతున్నాయి. తమ జీవితాల్లో వెలుగులు పూయించి, బిడ్డల భవిష్యత్తు మీద కొండంత విశ్వాసాన్ని నింపుతున్న జగన్‌మోహన్‌రెడ్డికి వ్యతిరేకంగా ఎందుకు ఓటేయాలని జనసామాన్యం ప్రశ్నిస్తున్నారు. ఇదిగో ఈ సింపుల్ లాజిక్ వచ్చే ఎన్నికల్లో మరో సునామీని సృష్టించబోతున్నది.

జనం గుండెల్లో గుడి కట్టుకోవడానికి చంద్రబాబుకు అవకాశం లేదు. ఆయనకో జీవితకాలం ఆలస్యమైపోయింది. అందుకే జెండాలు జతకట్టుకుంటున్నారు. జగన్ ప్రభుత్వం మీద అపోహలు సృష్టించడానికి, దుమ్మెత్తిపోయడానికి రకరకాల కుట్రలకు తెరతీస్తున్నారు. యెల్లో మీడియా ప్రాపగాండా సరిపోవడం లేదని సరికొత్త ప్యాకేజీ స్టార్లను ప్రయోగిస్తున్నారు. ప్రవాహంలో కొట్టుకుపోయేవాడు కనిపించిన ప్రతి గడ్డిపోచ మీద కూడా ఆశ పెట్టుకుంటాడు. ఇప్పుడు చంద్రబాబు పరిస్థితి సరిగ్గా అదే! జగన్ ప్రభుత్వం మీద బురద జల్లడానికి వివిధ టాస్క్‌లను తెలుగుదేశం డిజైన్ చేసింది. ఒక్కో టాస్క్‌కు ఒక్కో ప్యాకేజి స్టార్. వాళ్లందరికీ వెలకట్టాలి. ఎన్నికల్లో వెదజల్లాలి. అందుకు డబ్బు కావాలి. సొంత ముల్లెను విప్పడానికి ఇంట్లో వాళ్లు చస్తే ఒప్పుకోరు.

అందుకని పెత్తందారీ మనస్తత్వం కలిగిన డబ్బున్న వారి మీద వలలు విసిరారు. బాబు గెలిస్తే ఇష్టారాజ్యంగా దండుకోవచ్చన్న కక్కుర్తితో చాలామంది రంగంలోకి దిగినట్టు సమాచారం. ఇప్పటికే మాజీ మంత్రి నారాయణ, అధిక వడ్డీల పేరుతో 650 కోట్లు సేకరించి ఎన్నికల గమ్యస్థానాలకు చేర్చారని వినిపించింది. గుంటూరు నుంచి లోక్‌సభకు పోటీ చేస్తాడని భావిస్తున్న ఒకాయన 800 కోట్లను ఇప్పటికే సిద్ధం చేశాడట. వాటిని గమ్యస్థానాలకు చేర్చడమెట్లా అని మల్లగుల్లాలు పడుతున్నట్టు సమాచారం. ఇటువంటి పెత్తందార్లు గెలిస్తే రేపు పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవాల్సిందే!

పవన్ కల్యాణ్‌కు వైసీపీ వాళ్లు 'ప్యాకేజి స్టార్' అనే టైటిల్‌ను తగిలించారు. ఈ మాట అన్నందుకు ఆయనకు చాలా కోపం వచ్చింది. ఒక సభలోనైతే ఈ ఆరోపణపై పాదరక్షలను సంధించారు. కానీ ఆయన పార్టీ పెట్టిన దగ్గర నుంచీ చంద్రబాబు ప్రయోజనాల కోసమే పనిచేస్తున్నట్టు కనిపిస్తున్నది. మొన్నటి తెలుగు – జనసభలోనైతే తనను తాను అవమానించుకొని, తన పార్టీనీ తానే అవమానించి చంద్రబాబుకు జైకొట్టారు. ఈ విపరీత ప్రవర్తనకు జనసైనికులే విస్తుపోతున్నారు. తాను స్వతంత్రంగా నిలబడి తన పార్టీ ప్రయోజనాలకు అనుగుణంగా తెలుగుదేశంతో బేరమాడి ఉంటే పవన్ కల్యాణ్ తనపై పడ్డ మచ్చను తొలగించుకోగలిగి ఉండేవాడు. కానీ అవకాశాన్ని ఆయన జారవిడుచుకున్నాడు. ఇంకోసారి ఆరోపణలపై విరుచుకుపడే నైతిక బలాన్ని ఆయన కోల్పోయాడు.

జగన్ ప్రభుత్వం మీద బురద జల్లడానికి వివిధ టాస్క్‌లను తెలుగుదేశం డిజైన్ చేసింది. ఒక్కో టాస్క్‌కు ఒక్కో ప్యాకేజి స్టార్. వాళ్లందరికీ వెలకట్టాలి. ఎన్నికల్లో వెదజల్లాలి. అందుకు డబ్బు కావాలి. సొంత ముల్లెను విప్పడానికి ఇంట్లో వాళ్లు చస్తే ఒప్పుకోరు.

అందుకని పెత్తందారీ మనస్తత్వం కలిగిన డబ్బున్న వారి మీద వలలు విసిరారు. బాబు గెలిస్తే ఇష్టారాజ్యంగా దండుకోవచ్చన్న కక్కుర్తితో చాలామంది రంగంలోకి దిగినట్టు సమాచారం. ఇప్పటికే మాజీ మంత్రి నారాయణ, అధిక వడ్డీల పేరుతో 650 కోట్లు సేకరించి ఎన్నికల గమ్యస్థానాలకు చేర్చారని వినిపించింది. గుంటూరు నుంచి లోక్‌సభకు పోటీ చేస్తాడని భావిస్తున్న ఒకాయన 800 కోట్లను ఇప్పటికే సిద్ధం చేశాడట. వాటిని గమ్యస్థానాలకు చేర్చడమెట్లా అని మల్లగుల్లాలు పడుతున్నట్టు సమాచారం. ఇటువంటి పెత్తందార్లు గెలిస్తే రేపు పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవాల్సిందే!

తెలంగాణ తన మెట్టినిల్లనీ, కర్మభూమనీ నమ్మబలికిన షర్మిల హఠాత్తుగా ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించడం వెనుక చక్రం తిప్పింది ఎవరు? డీకే శివకుమార్ ద్వారా ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలతో రాయబారం నడిపిందెవరు? షర్మిల పర్యటనల కోసం విమాన సౌకర్యాల కల్పన వెనుక నున్న అజ్ఞాతవ్యక్తి ఎవరు? వైఎస్ జగన్ వ్యతిరేక శక్తులతో ఆమెకు సమన్వయాన్ని ఏర్పాటుచేసిన వారెవరు? ఆమె ఉపన్యాసాల్లో చెప్పవలసిన అంశాలను, జగన్‌పై చేయాల్సిన ఆరోపణలను అందిస్తున్నదెవరు? ఆమె సభలకు కమ్యూనిస్టు నాయకులను కూడా జతచేసి పంపిస్తున్న వారెవరు? ఈ ప్రశ్నలకు సమాధానం ఆంధ్రప్రదేశ్‌లో చిన్నపిల్లాడికి కూడా తెలుసు!

చంద్రబాబు విజయావకాశాలు రోజురోజుకూ కొడిగట్టిపోతున్న స్థితిలో ఇప్పుడు నర్రెడ్డి సునీత ముసుగును తొలగించారు. జగన్‌మోహన్‌రెడ్డిని ఓడించాలని పిలుపునిస్తూ చంద్రబాబు మహానుభావుడని ఆమె సర్టిఫికేట్ ఇచ్చేశారు. గతంలో తన తండ్రి హత్యకు ఆదినారాయణరెడ్డి, బీటెక్ రవిలే కారణమని చెప్పిన సునీత ఇలా 'చంద్ర'ముఖిలా ఎందుకు మారిపోయారు. తన తండ్రికి రెండో వివాహం ద్వారా కలిగిన కుమారునికి ఆస్తిలో హక్కు దక్కకుండా చేయవలసిన అవసరం ఎవరికి ఉన్నది? వివేకా రక్తపు మడుగులో ఉన్న ఫోటోలను పీఏ కృష్ణారెడ్డి పంపించింది సునీత దంపతులకే గదా! అయినా గుండెపోటు థియరీని ఆమె భర్త రాజశేఖరరెడ్డి, ఆయన సోదరుడు శివప్రకాశ్‌రెడ్డి ఎందుకు ప్రచారంలో పెట్టినట్టు? హత్య సమయంలో ఇంట్లో ఉన్న వ్యక్తులు ఆమె భర్తకూ, ఆయన సోదరుడికీ సన్నిహితులన్న విషయం అందరికీ తెలుసు. అప్పుడు చూపుడు వేలు ఎటువైపు చూపెడుతుంది?

హంతకులు వివేకాతో లేఖ రాయించిన విషయాన్ని గోప్యంగా ఉంచాలని సునీత ఎందుకు ఆదేశించినట్టు? హత్య తరువాత హంతకులు వివేకా రెండో భార్యకు రాసిన ఆస్తి పత్రాలను తస్కరించే అవకాశం ఎవరికి ఉన్నది? అసలు దోషులను రక్షించి పరులపై నింద వేయవలసిన అవసరం ఎవరికి ఉన్నది? వారి అవసరంతో రాజకీయ ప్రయోజనం ముడిపడి ఉన్న పెద్దమనిషి ఎవరు? ఇప్పుడు సునీతను 'చంద్ర' ముఖిగా మార్చి చిలక పలుకులు చెప్పిస్తున్న నాయకుడెవరు? ఈ ప్రశ్నలకు సమాధానాలు కూడా రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. ఇటీవల ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌పై ఆరోపణలు చేసి ప్రభుత్వానికి అప్రతిష్ఠ తెచ్చేలా వ్యవహరించిన హనుమ విహారి వెనుక కూడా ప్యాకేజీ ట్రాప్ ఉన్నదనే విషయం వెలుగులోకి వస్తున్నది. ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ ఇంకెంతమంది ప్యాకేజీ స్టార్స్ రంగంలోకి వస్తారో చూడాలి. ప్యాకేజీ దండగే తప్ప ఇటువంటి ప్రయోగాలకు విలువ ఉంటుందా? పండగలప్పుడు వచ్చిపోయే పిట్టల దొరల ప్రగల్భాలకు జనం నవ్వుకుంటారు తప్ప సీరియస్‌గా తీసుకుంటారా?

vardhelli1959@gmail.com

యూరప్ దేశాల వ్యవసాయ సంక్షోభం వెనక...

విశ్లేషణ



బొల్లిముంత సాంబశివరావు

సామ్రాజ్యవాద యుద్ధాలు, పెట్టుబడిదారీ విధానం వలన ఆ యా దేశాల్లో సంక్షోభాలు ఏర్పడతాయన్న దానికి నేటి యూరప్ దేశాల్లో రైతుల ఆందోళనలే నిదర్శనం. రెండు ప్రపంచ యుద్ధాల వలన సామ్రాజ్యవాద దేశాలతో పాటు, ఆ కూటముల్లో ఉన్న దేశాల ప్రజలు తీవ్ర సంక్షోభానికి గురయ్యారు. నేటి ఉక్రెయిన్ – రష్యా యుద్ధం వలన రష్యాతో పాటు యూరోపియన్ యూనియన్ (ఈయూ) దేశాలూ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి.

ఈయూ దేశాల రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల్లో ప్రధానమైనవి – పంటలకు న్యాయమైన ధరలూ, వాటి విక్రయాలూ! రష్యా యుద్ధం ఫలితంగా ఉక్రెయిన్ నుంచి ఆహార ధాన్యాల ఎగుమతులు చాలా దేశాలకు ఆగిపోయిన సందర్భంలో అమెరికా సూచనల మేరకు యూరప్ దేశాలు ఉక్రెయిన్ నుంచి పెద్దయెత్తున చౌకగా ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకొంటున్నాయి. ఈ నేపథ్యంలో స్థానిక రైతాంగం వ్యవసాయ ఉత్పత్తుల ధరలు పడిపోయి నష్టాలను ఎదుర్కొంటున్నాయి. ఆహార దిగుమతులతో పాటు ఈయూ పర్యావరణ నిబంధనలు రైతాంగంలో తీవ్ర వ్యతిరేకత రేకెత్తించాయి. పర్యావరణ పరిరక్షణకు ప్రతి రైతు 4 శాతం సాగు భూమిని శాశ్వతంగా ఖాళీగా వదిలివేయాలన్న నిబంధన యూరప్ దేశాలన్నీ అమలు చేస్తున్నాయి. ఇంతే కాకుండా ప్రతి ఏడాదీ పంట మార్పిడి తప్పనిసరి చేశాయి. సాగు అవసరాలకు వినియోగిస్తున్న పెట్రోల్, డీజిళ్లపై ఇస్తున్న సబ్సిడీ ఎత్తి వేయాలని ఈయూ నిర్ణయం తీసుకుంది. ఫలితంగా రైతాంగం సాగు వ్యయం విపరీతంగా పెరుగుతుందని తీవ్ర ఆందోళన చెందుతున్నారు. యూరప్‌లో అతి పెద్ద వ్యవసాయ ఉత్పత్తిదారులైన జర్మనీ, ఫ్రాన్స్ రైతాంగం తమ పాలకుల విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. పోర్చుగల్ నుంచి చౌకగా వచ్చి పడుతున్న వ్యవసాయ ఉత్పత్తులు తమ పుట్టి ముంచుతాయని స్పెయిన్ రైతాంగం భయపడుతున్నది.

కొద్ది సంవత్సరాలుగా ఈయూ దేశాల్లో వాతావరణ పరిస్థితులు సేద్యానికి అనుకూలంగా లేవు. నదుల్లో నీటిమట్టం తగ్గి సేద్యానికి నీటి లభ్యత తగ్గింది. ఫలితంగా రైతాంగం తీవ్ర ఒడుదొడుకులకు లోనవుతున్నారు. నెదర్లాండ్స్‌లో 'వాల్' నది నీటిమట్టం గణనీయంగా పడిపోయింది. స్పెయిన్ ప్రధాన నదుల్లో ఒకటైన 'గ్వాదల్ క్విలిర్' నదిలో సాధారణ నీటి మట్టంలో నాలుగవ వంతు నీరు మాత్రమే ఉంది. స్పెయిన్‌లో వ్యవసాయం విస్తృతంగా ఉండటంతో నీటి అవసరాలు ఎక్కువగా ఉన్నాయి. ఇటలీ లోనూ నీటి లభ్యత తగ్గింది. ఇదే



సమయంలో ఇతర దేశాల నుంచి పాలకులు దిగుమతులు పెంచడంతో వ్యవసాయ ఉత్పత్తుల ధరలు వేగంగా క్షీణిస్తూ వస్తున్నాయి. దీంతో రైతులు అప్పుల్లో కూరుకు పోతున్నారు. ఫ్రాన్స్‌లో 10 నుంచి 15 శాతం పొలాలపై ఒక బిలియన్ యూరోలకు మించి రుణాలు ఉండటంతో రైతులు దివాళా స్థితిలో ఉన్నారని ఆ దేశ వ్యవసాయ శాఖ మంత్రే అంచనా వేశారు. పాల ధరల పతనంపై 28 దేశాల వ్యవసాయ మంత్రుల సమావేశం ప్రధానంగా చర్చించింది. ఈయూ దేశాల రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈక్రింది డిమాండ్లకై రైతాంగం ఆందోళన బాట పట్టారు.

ఆహారోత్పత్తుల దిగుమతులను ఈయూ అరికట్టాలి. ఉక్రెయిన్ ఆహారోత్పత్తులను ఆసియా దేశాలకు మళ్లించేలా చేయాలి. ఉక్రెయిన్ నుంచి పౌల్ట్రీ, గుడ్లు, చక్కెర దిగుమతులు నిలిపి వేయాలి. సాగుపై ప్రభుత్వ పరంగా పన్నుల భారాన్ని తగ్గించాలి. 4 శాతం భూమిని ఖాళీగా వదలాలన్న నిబంధన ఎత్తివేయాలి. పర్యావరణ నిబంధనలు సడలించాలి. పెట్రోల్, డీజిళ్లపై సాగు సబ్సిడీలను కొనసాగించాలి. పంటల బీమా పథకం ప్రీమియం పెంచరాదు. నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి వంటి అనేక డిమాండ్లతో జర్మనీ, ఫ్రాన్స్, ఇటలీ, బెల్జియం, పోలెండ్, స్పెయిన్, రుమేనియా, హంగరీ, గ్రీస్, పోర్చుగల్, స్లొవేకియా, లిథువేనియా, బల్గేరియా దేశాల్లో రైతులు ఆందోళన బాట పట్టారు.

జర్మనీలో అధిక ఇంధన ధరలకు వ్యతిరేకంగా వారం రోజుల నిరసన కార్యక్రమంలో తమ ట్రాక్టర్లతో 10వేల మంది రైతులు సెంట్రల్ బెర్లిన్ వీధుల్లోకి వచ్చి ఆర్థిక మంత్రి క్రిష్టియన్ విండన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఫిబ్రవరి 2న ఉక్రెయిన్‌కు తాజాగా నిధులు మంజూరు చేయడానికి ఈయూ నాయకులు సమావేశం నిర్వహించగా బెల్జియం పార్లమెంట్ ఆవరణ వెలుపల వందలాది మంది రైతులు నిరసన తెలియచేశారు. గ్రీస్‌లో రెండవ అతిపెద్ద నగరమైన థెస్సులోనికి రైతులు ట్రాక్టర్లతో కవాతు తొక్కారు. ఫ్రాన్స్‌లో నిరసన తెలుపుతున్న రైతులు ప్యారిస్ వెలుపల, లియోన్, టౌలేస్ నగరాల్లో రోడ్లను బ్లాక్ చేశారు. యూరప్ దేశాల పాలకులకు వ్యతిరేకంగా రైతాంగ ఆందోళనకు మద్దతుగా 73 శాతం ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇది ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్‌కూ ఇతర దేశాల పాలకులకూ తీవ్ర ఆందోళన కలిగించింది. ఫలితంగా యూరప్ వ్యవసాయ సంక్షోభ నివారణ కోసమంటూ ఈయూ 500 మిలియన్ల యూరోలను విడుదల చేసింది.

యుద్ధాలకు, ఆర్థిక, రాజకీయ, వ్యవసాయ సంక్షోభాలకు సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ విధానమే కారణం. రెండు ప్రపంచ యుద్ధాలు దీన్నే రుజువు చేశాయి. పెట్టుబడిదారీ వ్యవసాయం కూడా సంక్షోభానికి మినహాయింపు కాదనీ, అమెరికా ప్రపంచ ఆధిపత్య వ్యూహాత్మక విధానం వలన పెట్టుబడిదారీ దేశాలు కూడా సంక్షోభానికి గురౌతున్నాయనీ గ్రహించాలి.

వ్యాసకర్త రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రైతుకూలీ సంఘం (ఏపీ) । 98859 83526

భయ సందేహాలు వద్దు!

మహనీయులు బోధించే వివిధ యోగాలనూ, సాధనలనూ ఆచరించగోరే మామూలు మనిషిని సాధారణంగా ఒక సందేహం వెనక్కు లాగుతుంది. 'ఈ రోజు ఉత్సాహంగా దీన్ని ఆరంభించినా, అతి చంచలమైన నా బుద్ధి దీన్ని చివరి వరకూ సాగనిస్తుందా? తీరా ఆరంభించి, మధ్యలో వదిలేస్తే అప్పటి వరకూ చేసిందంతా వ్యర్థమైపోతుంది కదా!' అని. మరొక భయం కూడా. ఈ మంత్ర తంత్ర ధ్యాన యోగ ఆచరణలు కొన్ని సగంలో మానేస్తే, వికటించి కీడు చేసే ప్రమాదం ఉంటుందని! అలా ఆచరణ లోపాల వల్ల కలిగే కీడును 'ప్రత్యవాయం' అంటారు.



జ్యోతిర్మయం

ఏ ప్రత్యవాయమూ లేని ఒక మార్గాన్ని భగవద్గీత చెప్తుంది. అది నిష్కామకర్మ యోగం. 'కర్మ చేయడం వరకే నాకు అధికారం. దానికి ఫలానా ఫలం కలగాలని కోరే అధికారం నాకు లేదు' అన్న ఎరుకతో, 'జయాపజయాలు, సాఫల్య వైఫల్యాల మీద దృష్టి లేకుండా నీ ధర్మమేదో చిత్త శుద్ధితో నువ్వు చేయి. ధ్యాసంతా సవ్యంగా కర్మ చేయడం మీదే ఉంచు. అప్పుడు ఆ కర్మఫలం నీకు చుట్టుకోదు. దానివల్ల నీకు ఎలాంటి పాపమూ కలగదు' అన్నాడు శ్రీకృష్ణుడు గీతలో. శ్రీకృష్ణుడే నిష్కామ కర్మపరులైన వాళ్ళందరికీ ఒక ముఖ్యమైన హామీ ఇచ్చాడు. 'న ఇహ అభిక్రమ నాశః అస్తి.' ఈ యోగంలో, చేసిన కృషికి నాశం ఉండదు. అనుకొన్నట్టుగా ఆచరణ తుదిదాకా సాగకపోయినా, ఆరంభించినప్పటి నుంచి ఆపేసేవరకూ చేసిన కృషికి దానికి తగ్గ ఫలితం లభిస్తుంది. 'ప్రత్యవాయః న విద్యతే!' మధ్యలో ఆపడంవల్ల ఈ సాధన వికటించడం, కీడు చేయడం అనే ప్రమాదం లేనేలేదు.

అంతే కాదు, ఈ ధర్మం స్వల్పంగా ఆచరించినా, ఇది సంసార సాగర మహాభయం నుంచి కాపాడుతుంది. కారణం? ఫలం మీద దృష్టి ఉన్న వాడి బుద్ధి పరిపరి విధాల పరుగెత్తుతుంది. 'కార్యం ఫలించదేమో? ఇది సరయిన మార్గమో కాదో? మోతాదు ఎక్కువ తక్కువలున్నాయేమో? ఎంత సమయం పడుతుందో? విఘ్నాలు కలుగుతాయేమో? సాటివాళ్లు ఏం చేస్తున్నారో?' – ఇలా ఎన్నెన్నో శంకలు వేధిస్తాయి. సాఫల్యం సంగతి వదిలి, చేసే పని మీదే ధ్యాస ఉంచితే, బుద్ధి ఏకాగ్రంగా, నిశ్చితంగా ఉంటుంది. కనక మనసు నిశ్చింతగా ఉంటుంది.

– ఎం. మారుతి శాస్త్రి

ఫ్యామిలీ డాక్టర్ విధానం భేష్

రాష్ట్ర ప్రభుత్వానికి ప్రపంచ బ్యాంకు గ్రూపు అండ్ ఆర్టీఐ ప్రశంస

ఈ విధానం ప్రజలకు ఆరోగ్య భద్రతనిస్తోందంటూ అభినందనలు



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ప్రజల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రపంచ బ్యాంకు గ్రూపు అండ్ రీసెర్చ్ ట్రయాంగిల్ ఇనిస్టిట్యూట్(ఆర్టీఐ) ప్రశంసించింది. ఈ ఫ్యామిలీ డాక్టర్ విధానం అమలవుతున్న తీరు, దాని వల్ల ప్రజలకు కలుగుతున్న ఆరోగ్య ప్రయోజనాలపై ఆ సంస్థ రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో అధ్యయనం నిర్వహించింది. ఆ అధ్యయనం వివరాలను శనివారం ఢిల్లీ నుంచి వీడియో సమావేశం ద్వారా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కేఎస్ జవహర్‌రెడ్డికి వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు వివరించారు. రాష్ట్రంలో ఫ్యామిలీ డాక్టర్ విధానం ప్రజల ఆరోగ్య భద్రతకు ఒక భరోసాను ఇవ్వనుందని ప్రపంచ బ్యాంకు గ్రూపు ప్రతినిధి అమిత్, ఆర్టీఐ ప్రతినిధి సత్య చెప్పారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం అమల్లోకి రాక ముందు అనంతర పరిస్థితులపై ఈ సంస్థ అధ్యయనం చేసి మందుల వినియోగం, రోగ నిర్ధారణ పరీక్షల సేవల పెరుగుదలను పరిశీలించింది. ఈ విధానం వచ్చాక పీహెచ్‌సీ, వీహెచ్‌సీల కంటే ఫ్యామిలీ డాక్టర్ వద్ద వ్యాధి నిర్ధారణ పరీక్షలు, షుగర్ వ్యాధి, హైపర్ టెన్షన్ పరీక్షలు అధికంగా జరుగుతున్నట్టు తెలిపింది. ఇంకా ఈ కార్యక్రమం మరింత విజయవంతంగా నిర్వహించేందుకు ఈ సంస్థ ప్రభుత్వానికి పలు సూచనలిచ్చింది. అనంతరం సీఎస్ జవహర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ విధానంతో పాటు, మండలానికి రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గ్రామ స్థాయిలో విలేజ్ హెల్త్ క్లినిక్‌లు వంటి అనేక కీలక చర్యలు చేపట్టిందని చెప్పారు. దీనివల్ల రానున్న రోజుల్లో ఆరోగ్య శ్రీ భారం చాలా వరకూ తగ్గనుందని ఆశిస్తున్నట్టు తెలిపారు. మహిళలు, బాలికల్లో పౌష్టికాహార లోప నివారణ, రక్త హీనత నివారణ వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. సమావేశంలో వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ జె.నివాస్, ఆర్టీఐ సంస్థ ప్రతినిధులు డా.జామి, డా.గురురాజ్ తదితరులున్నారు.

భృంగి వాహనంపై ఆది దంపతులు



శ్రీశైలం టెంపుల్: శ్రీశైలం మహాక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. రెండవ రోజు శనివారం భృంగి వాహనంపై ఆది దంపతులు విహరించారు. తొలుత ఆలయ ప్రాంగణంలోని అలంకార మండపంలో భృంగి వాహనాన్ని సుగంధ పుష్పాలతో అలంకరించారు. అనంతరం శ్రీభ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఉత్సవ మూర్తులను ఆశీనులను చేసి, ఉభయ దేవాలయాల అర్చకులు, వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ రాజగోపురం నుంచి ఆలయ వెలుపల గంగాధర మండపం వరకు తోడ్కొనివచ్చి విశేష హారతులు ఇచ్చారు. గంగాధర మండపం నుంచి నందిమండపం, అక్కడి నుంచి వీరభద్రస్వామి ఆలయం వరకు గ్రామోత్సవం సాగింది. భృంగి వాహనంపై తరలివచ్చిన శ్రీభ్రమరాంబ సమేత శ్రీశైలేశుడిని భక్తులు దర్శించుకుని కర్పూర నీరాజనాలు సమర్పించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడోరోజు ఆదివారం హంస వాహనంపై స్వామి వారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. శ్రీదుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం తరపున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు.

7న 'ప్రసాద్' స్కీమ్ పనులకు శంకుస్థాపన

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామి దేవస్థానంలో రూ.54 కోట్లతో జరగనున్న 'ప్రసాద్' స్కీమ్ పనులకు ఈనెల 7న ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు సింహగిరిపై శనివారం రాష్ట్ర దేవదాయశాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ, టూరిజంశాఖ ఇంజనీరింగ్ అధికారులు, సింహాచలం దేవస్థానం అధికారులు ఏర్పాట్లపై చర్చించారు. ఈ పనులను చందనోత్సవంలోపు పూర్తిచేసేలా చూడాలని దేవదాయశాఖ కమిషనర్ ఆదేశించారు. దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి, ఈఈ రాంబాబు, టూరిజం సీఈ సత్యనారాయణమూర్తి, ఈఈ రమణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆయన శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామిని దర్శించుకున్నారు. ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని, శేషవస్త్రాన్ని ఆయనకు అందజేశారు.

దొంగనోట్ల చలామణిలో ఇద్దరి అరెస్టు

- రూ.15.50 లక్షల విలువైన నకిలీ కరెన్సీ స్వాధీనం
- పరారీలో ప్రధాన నిందితుడు



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ గోవిందరావు

విజయనగరం క్రైమ్: గుట్టు చప్పుడు కాకుండా దొంగనోట్ల చలామణికి పాల్పడుతున్న ఇద్దరు నిందితులను విజయనగరం జిల్లా టూటౌన్ పోలీసులు శనివారం అరెస్టు చేసి రూ.15 లక్షల దొంగనోట్లను స్వాధీనం చేసుకున్నారు. విజయనగరం డీఎస్పీ ఆర్.గోవిందరావు వివరాలు వెల్లడించారు. టూటౌన్ సీఐ కోరాడ రామారావుకు అందిన పక్కా సమాచారంతో ఎస్ఐ దుర్గాప్రసాద్, సిబ్బందితో కలిసి పట్టణంలోని గుమ్చీ ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడ అనుమానాస్పదంగా సంచరిస్తున్న విజయనగరానికి చెందిన బంగారి చక్రధర్ అలియాస్ చక్రి, దత్తిరాజేరు మండలం గడసం గ్రామానికి చెందిన రాజాన విష్ణును అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి భారీగా నకిలీ రూ.500 నోట్లను స్వాధీనం చేసుకున్నారు. వారిని విచారణ చేయగా, తమకు ఈ నోట్లను చెలామణి చేసేందుకు ఒడిశా రాష్ట్రం జాజ్‌పూర్ జిల్లా చెంచునారా గ్రామానికి చెందిన చంద్రమణిపాల్ అనే వ్యక్తి విజయనగరం రైల్వేస్టేషన్ వద్ద రూ.15 లక్షల 50వేల విలువైన నకిలీ రూ.500 నోట్లు ఇచ్చాడని, దీనికి ప్రతిగా తాము రూ. 3 లక్షల ఒరిజినల్ నోట్లను చంద్రమణిపాల్‌కు చెల్లించామని తెలిపారు. కాగా, చక్రధర్‌పై ఇప్పటికే వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో పోక్సో కేసులతో పాటు రౌడీషీట్, ఉమెన్ ట్రాఫికింగ్ కేసులున్నాయి. పరారీలో ఉన్న ప్రధాన సూత్రధారి చంద్రమణిపాల్‌ను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాన్ని నియమించామని, అతడిని పట్టుకుంటే దొంగనోట్ల ముద్రణ తదితర వివరాలన్నీ వెల్లడవుతాయని డీఎస్పీ తెలిపారు.

తిరుమలలో 'వేసవి' ఏర్పాట్లు విస్తృతం

- ఏప్రిల్ నుంచి జూలై వరకు పెరగనున్న భక్తుల రద్దీ
- డయల్ యువర్ ఈవోలో ఏవీ ధర్మారెడ్డి



తిరుమల: వేసవి సెలవుల్లో తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నామని టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో శనివారం డయల్ యువర్ ఈవో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో ధర్మారెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ నుంచి జూలై వరకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని తెలిపారు. అందువల్ల సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ వీఐపీ బ్రేక్, శ్రీవాణి, టూరిజం కోటా, వర్చువల్ సేవలు, రూ.300 దర్శన టికెట్లు తగ్గించామని చెప్పారు. తిరుమలలో సుమారు 7,500 గదులు ఉన్నాయని, వీటిలో 85 శాతం గదులు సామాన్య భక్తుల కోసమే కేటాయిస్తున్నామన్నారు. ఎస్వీ వేద విశ్వవిద్యాలయంలో ఈ నెల 20న అమలక ఏకాదశి, 25న లక్ష్మీ జయంతి, ఏప్రిల్ 2న శీతలాష్టమి పూజ నిర్వహిస్తామని తెలిపారు. అలాగే శ్రీనివాసమంగాపురంలోని శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం, తిరుపతిలోని శ్రీకపిలేశ్వరస్వామి ఆలయం, హైదరాబాద్ జూబ్లీహిల్స్ శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం, తొండమాన్పురంలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం, తరిగొండలోని శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఈ నెలలో బ్రహ్మోత్సవాలు జరుగుతాయని వివరించారు. శ్రీపద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో 12 గుండె మార్పిడి ఆపరేషన్లు, 2,485 గుండె ఆపరేషన్లు చేసిన వైద్య బృందాన్ని అభినందించారు. అలాగే స్విమ్స్‌కు అనుబంధంగా ఉన్న శ్రీపద్మావతి జనరల్ ఆస్పత్రిలో ఈ నెల ఒకటి నుంచి గైనకాలజీ, ఒబెస్ట్రిక్స్, పీడియాట్రిక్స్, ఆప్తమాలజీ, ఇఎన్‌టి, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ విభాగాల్లో నగదు రహిత వైద్యసేవలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు.

నేటి నుంచి శ్రీకాళహస్తిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

శ్రీకాళహస్తి (తిరుపతి జిల్లా): దక్షిణ కైలాసంగా ప్రసిద్ధి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. 3న భక్త కన్నప్ప ధ్వజారోహణం, 4న స్వామివారి ధ్వజారోహణం, 8న మహాశివరాత్రి, అదేరోజు రాత్రి స్వామివారికి ఇష్టమైన నందివాహన సేవ ఉంటుంది. 9న ఉదయం రథోత్సవం, రాత్రి నారద పుష్కరిణిలో తెప్పోత్సవం జరుగుతాయి. 10న స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవం, 12న కైలాసగిరి ప్రదక్షిణ, 14న పల్లకీ సేవ ఉంటుంది. ఈ నెల 16న శాంతి అభిషేకాలతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

అమెరికా అబ్బాయి.. పలమనేరు అమ్మాయి

హిందూ సంప్రదాయంలో వివాహం చేసుకుని ఒక్కటైన జంట



చిత్తూరు జిల్లా పలమనేరు పట్టణంలోని ఓ కళ్యాణ మండపంలో అమెరికా అబ్బాయి, పలమనేరు అమ్మాయి హిందూ సంప్రదాయంలో వివాహం చేసుకుని పెద్దల సమక్షంలో ఒక్కటయ్యారు. స్థానిక సాయినగర్‌కు చెందిన భాస్కర్, సుమలతరెడ్డి కుమార్తె రేవూరి మీనా నాలుగేళ్లుగా అమెరికాలోని మిచిగాన్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తోంది. అదే కంపెనీలో పని చేస్తున్న అదే రాష్ట్రం వాటర్‌పోర్ట్ టౌన్‌కు చెందిన బ్రాడ్లీ టెర్రీతో పరిచయం కాస్త ప్రేమగా మారింది. ఈ విషయాన్ని ఇరువురు తల్లిదండ్రులకు తెలుపడంతో వీరి పెళ్లికి పెద్దలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీంతో శుక్రవారం ఇక్కడి కళ్యాణ మండపంలో వీరి వివాహం హిందూ సాంప్రదాయం మేరకు ఘనంగా జరిగింది. బంధువులు హాజరై నూతన జంటను ఆశీర్వాదించారు.

– పలమనేరు(చిత్తూరు జిల్లా)

శ్రీవారి సేవలో హైకోర్టు న్యాయమూర్తి, కేంద్ర సహాయ మంత్రి



ఆలయం వెలుపల జస్టిస్ గోపాలకృష్ణారావు(మధ్యలో)

తిరుమల: తిరుమల శ్రీవారిని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాలకృష్ణారావు, కేంద్ర సమాచార, ప్రసారశాఖ సహాయ మంత్రి ఎల్.మురుగన్ శనివారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనాలు పలుకగా.. టీటీడీ అధికారులు లడ్డూ ప్రసాదాలతో ఘనంగా సత్కరించారు. శ్రీవారిని దర్శించుకున్నవారిలో రాష్ట్ర మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లకు అవగాహన సదస్సు



అడ్వకేట్ జనరల్ శ్రీరామ్ నుంచి అవార్డు అందుకుంటున్న గాయత్రి దేవి

పట్నంబజారు(గుంటూరుఈస్ట్): ఏపీ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ సదస్సు గుంటూరులోని మెడికల్ కళాశాల ఆవరణలోని జింఖానా ఆడిటోరియంలో శనివారం జరిగింది. ఇటీవల కేంద్రం నూతనంగా తీసుకొచ్చిన బీపీసీ, పీఆర్సీసీతో పాటు పలు చట్టాలకు సంబంధించి పబ్లిక్ ప్రాసిక్యూటర్ల(పీపీ)కు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. దీన్లో భాగంగా ఆయా చట్టాలకు సంబంధించిన నిపుణులతో శిక్షణ తరగతులు నిర్వహించారు. అనంతరం పలు కేసుల్లో ప్రతిభ చాటిన పలువురు పీపీలకు ఉత్తమ సేవా అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ జనరల్ శ్రీరామ్, ప్రాసిక్యూషన్ ఆఫ్ డైరెక్టర్ జె.సుదర్శన్‌రెడ్డి, రాష్ట్రంలోని పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పాల్గొన్నారు.


అంతలోనే విషాదం: ఉత్తమ సేవ అవార్డు తీసుకునేందుకు విశాఖ నుంచి వచ్చిన జె.గాయత్రిదేవి తీవ్ర గుండె నొప్పితో కుప్పకూలిపోయారు. విశాఖలోని 4వ ఏసీఎంఎం అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా విధులు నిర్వహించే గాయత్రిదేవి అవార్డు అందుకుని తన సీటులో కూర్చోగానే ఛాతీలో నొప్పితో బాధపడ్డారు. సహచర న్యాయవాదులు ఆమెను స్థానిక హాస్పిటల్‌కు తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆమె అప్పటికే మరణించినట్లు ధ్రువీకరించారు. పీపీలు, ఏపీపీలు దగ్గరుండి ఆమె భౌతిక కాయాన్ని అంబులెన్స్‌లో స్వస్థలం విశాఖకు తరలించారు. గాయత్రి దేవికి భర్త శివకుమార్, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. విషయం తెలుసుకున్న ఆమె కుటుంబ సభ్యులు శోక సముద్రంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా గుంటూరు న్యాయవాదులు ఆమెకు నివాళులర్పించారు.

రాకాసి అల మింగేసింది!

మహాబలిపురం వద్ద సముద్రంలో కొట్టుకుపోయిన 10 మంది ఏపీ విద్యార్థులు

ఐదుగుర్ని రక్షించిన జాలర్లు

ఒకరి మృతదేహం లభ్యం.. మరో నలుగురు గల్లంతు



విజయ్ మృతదేహం

సాక్షి, చెన్నై: విహార యాత్ర కోసం మహాబలిపురం వచ్చిన చిత్తూరు, అనంతపురం జిల్లాలకు చెందిన 10 మంది విద్యార్థుల్ని అలలు చుట్టుముట్టాయి. అప్రమత్తమైన జాలర్లు అతికష్టంపై ఐదుగుర్ని రక్షించగా.. ఓ విద్యార్థి మరణించాడు. మరో నలుగురి జాడ కానరావడం లేదు. వీరు జీవించి ఉండే అవకాశాలు లేని దృష్ట్యా, మృతదేహాల కోసం గాలిస్తున్నారు. వివరాలివీ.. చిత్తూరు జిల్లా పలమనేరులోని ఎస్వీసీఆర్ ప్రభుత్వ కళాశాలకు చెందిన 11 మంది విద్యార్థులతోపాటు ఏడుగురు విద్యార్థినులు, అనంతపురం జిల్లా బోయరెడ్డిపల్లిలోని పెన్నా కాలేజ్ ఆఫ్ సిమెంట్ సైన్సెస్‌కు చెందిన మరో 22 మంది విద్యార్థులు, నలుగురు అధ్యాపకులు శనివారం వేర్వేరుగా మహాబలిపురం వచ్చారు. వీరిలో ఓ బృందం విద్యార్థులు మహాబలిపురం శిల్ప సంపదను వీక్షించేందుకు వెళ్లగా.. మరో బృందం విద్యార్థులు సీ షోర్ టెంపుల్ వద్ద ఉదయం 8.30 సమయంలో సముద్ర స్నానానికి వెళ్లారు. రాకాసి అల 10 మంది విద్యార్థుల్ని చుట్టుముట్టగా వారంతా కొట్టుకుపోయారు. భారీ అల విద్యార్థుల్ని లాక్కెళ్తుండటంతో ఒడ్డున గల సహచర విద్యార్థులు, సందర్శకులు కేకలు పెట్టారు. అక్కడే ఉన్న జాలర్లు తక్షణం ఆ విద్యార్థులను రక్షించే ప్రయత్నం చేశారు. అతికష్టంపై నలుగురిని ఒడ్డుకు తెచ్చారు. ప్రథమ చికిత్సతో వీరంతా కోలుకున్నారు. అనంతరం మరో ఇద్దరు విద్యార్థులను ఒడ్డుకు చేర్చగా.. వారిలో ఎస్వీసీఆర్ కళాశాల విద్యార్థి విజయ్ (18) మరణించాడు. కార్తీక్ అనే విద్యార్థిని ఆస్పత్రికి తరలించగా.. కోలుకున్నాడు. 10 మందిలో ఐదుగురు ప్రాణాలతో బయటపడగా.. ఓ విద్యార్థి మరణించాడు. మిగిలిన నలుగురు గల్లంతయ్యారు. వీరి జాడ కోసం అగ్నిమాపక సిబ్బంది, గజ ఈతగాళ్లు, కోస్టుగార్డు, జాలర్లు తీవ్రంగా గాలిస్తున్నారు. తమతో వచ్చిన విద్యార్థులు గల్లంతవడంతో సహచర విద్యార్థులు, విద్యార్థినులు కన్నీటి పర్యంతమయ్యారు. గల్లంతైన వారిలో పెన్నా కళాశాలకు చెందిన చిక్కం శేషారెడ్డి, యతిరాజ్, చిత్తూరు ఎస్వీసీఆర్ కళాశాలకు చెందిన మోనీష్, పార్థీ ఉన్నారు. మహాబలిపురం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వారణాసి నుంచే... మళ్లీ మోదీ

బీజేపీ లోక్‌సభ ఎన్నికల సమరభేరి

195 మందితో తొలి జాబితా విడుదల

గాంధీనగర్ నుంచి షా, లక్నో నుంచి రాజ్‌నాథ్

- మొత్తం 34 మంది కేంద్ర మంత్రులకు చోటు
- లోక్‌సభ బరిలో మాజీ సీఎం శివరాజ్‌సింగ్
- తెలంగాణలో 9 స్థానాలకు అభ్యర్థుల ప్రకటన
- జాబితాలో 28 మంది మహిళలకు చోటు
- 20 శాతం మంది సిట్టింగులకు మొండిచేయి
- కేంద్ర మంత్రి మీనాక్షీ లేఖి, హర్షవర్ధన్‌కు నో టికెట్
- వివాదాస్పద ఎంపీలు ప్రజ్ఞాసింగ్, బిధురికి కూడా
- లేఖి స్థానంలో సుష్మా స్వరాజ్ కూతురు బాసురి


మీనాక్షీ లేఖి


బాసురీ స్వరాజ్

సాక్షి, న్యూఢిల్లీ: అధికార బీజేపీ లోక్‌సభ సమర శంఖం పూరించింది. విపక్ష ఇండియా కూటమి ఇంకా పొత్తుల ఖరారు ప్రయత్నాల్లో ఉండగానే, ఎన్నికల షెడ్యూలైనా రాకముందే ఏకంగా 195 మంది అభ్యర్థులతో తొలి జాబితా విడుదల చేసింది! ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో శనివారం సాయంత్రం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డే ఈ మేరకు మీడియాకు వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి నుంచి వరుసగా మూడోసారి పోటీ చేయనున్నారు. ఈసారి మరింత బంపర్ మెజారిటీతో ఆయన ఘనవిజయం సాధిస్తారని తావ్డే ధీమా వెలిబుచ్చారు. పలు రాష్ట్రాల్లో మరింతగా చొచ్చుకుపోయి ఎన్డీఏ కూటమిని ఇంకా బలోపేతం చేయడమే లక్ష్యంగా జాబితాను రూపొందించినట్టు ఆయన వెల్లడించారు. ఇక గుజరాత్‌లోని గాంధీనగర్ నుంచి కేంద్ర హోం మంత్రి అమిత్ షా, లక్నో నుంచి రాజ్‌నాథ్ సింగ్, రాజస్థాన్‌లోని కోటా నుంచి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా బరిలో దిగుతున్నారు. యూపీలో కాంగ్రెస్ కంచుకోట అమేథీలో 2019లో ఆ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీని మట్టికరిపించి సంచలనం సృష్టించిన కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ మరోసారి అక్కడి నుంచే పోటీ చేయబోతున్నారు. అప్పట్లో రెండుచోట్ల పోటీ చేసిన రాహుల్ వాయనాడ్ నుంచి నెగ్గారు.

తొలి జాబితాలో 34 మంది కేంద్ర మంత్రులకు చోటు దక్కింది. మన్సుఖ్ మాండవీయ (పోరుబందర్), భూపేందర్ యాదవ్ (ఆళ్వార్), శర్బానంద సోనోవాల్ (దిబ్రూగఢ్), గజేంద్రసింగ్ షెకావత్ (జోధ్‌పూర్), అర్జున్ రామ్ మేఘ్వాల్ (బికనేర్), జి.కిషన్‌రెడ్డి (సికింద్రాబాద్), కిరణ్ రిజిజు (అరుణాచల్ వెస్ట్), రాజీవ్ చంద్రశేఖర్ (తిరువనంతపురం), అర్జున్ ముండా (కుంతీ), జ్యోతిరాదిత్య సింధియా (గుణ) తదితరులు వీరిలో ఉన్నారు. టికెట్ దక్కిన మంత్రుల్లో ఏడుగురు రాజ్యసభ సభ్యులు కావడం విశేషం. తొలి జాబితాలోనే ఏకంగా మూడో వంతుకు పైగా స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడం ద్వారా బీజేపీ దూకుడు కనబరచడమే గాక కాంగ్రెస్ సారథ్యంలోని ఇండియా కూటమిని తీవ్ర ఒత్తిడిలోకి నెట్టిందని పరిశీలకులు భావిస్తున్నారు.

ఢిల్లీలో నలుగురి మార్పు

దేశ రాజధాని ఢిల్లీని ఈసారి బీజేపీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. అక్కడి ఏడు లోక్‌సభ స్థానాల్లో ఆమ్ ఆద్మీ పార్టీకి ఈసారి కూడా ఏ అవకాశమూ ఇవ్వొద్దని పట్టుదలగా ఉంది. ఈ నేపథ్యంలో తొలి జాబితాలో భాగంగా ఢిల్లీలో ప్రకటించిన ఐదు స్థానాల్లో ఏకంగా నాలుగింట సిట్టింగులను పక్కన పెట్టడం విశేషం! వారిలో విదేశాంగ శాఖ సహాయ మంత్రి మీనాక్షి లేఖి, కేంద్ర మాజీ మంత్రి హర్షవర్ధన్, పరేశ్ వర్మతో పాటు బీఎస్పీ ఎంపీపై మతపరమైన వ్యాఖ్యలతో పెను వివాదానికి తెర తీసిన రమేశ్ బిధూరి ఉన్నారు. మనోజ్ తివారీ మాత్రమే ఈశాన్య ఢిల్లీ నుంచి మళ్లీ బరిలో దిగుతున్నారు. న్యూఢిల్లీ స్థానం నుంచి లేఖి బదులుగా దివంగత కేంద్ర మంత్రి సుష్మా స్వరాజ్ కూతురు బాసురీ పోటీ చేయనుండటం విశేషం. ఇక భోపాల్ నుంచి వివాదాస్పద ఎంపీ సాధ్వీ ప్రజ్ఞా ఠాకూర్‌లకు మొండి చేయి చూపారు. ఆమె స్థానంలో అలోక్ శర్మకు చాన్స్ దక్కింది. మరో కేంద్ర మంత్రి రామేశ్వర్ తేలీకి కూడా టికెట్ దక్కలేదు.

పుష్కలంగా గ్లామర్

సినీ నటులకు తొలి జాబితాలో బాగానే చోటు దక్కింది. భోజ్‌పురి గాయకుడు, నటుడు పవన్ సింగ్ పశ్చిమ బెంగాల్లోని అసన్‌సోల్ నుంచి బరిలో దిగుతున్నారు. సిట్టింగులు హేమ మాలిని (మథుర), రవికిషన్, మహేశ్‌శర్మ, బఘేల్, సాక్షి మహారాజ్‌కు చాన్స్ దక్కింది.

ఇద్దరు మాజీ సీఎంలు

బీజేపీ తొలి జాబితాలో ఇద్దరు మాజీ సీఎంలు న్నారు. మధ్యప్రదేశ్ మాజీ సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్ విదిశ స్థానం నుంచి లోక్‌సభ బరిలో దిగుతున్నారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ ఘనవిజయం సాధించినా అధినాయకత్వం ఆయన్ను సీఎంగా కొనసాగించలేదు. ఇక త్రిపుర మాజీ సీఎం బిప్లవ్‌దేవ్ త్రిపుర వెస్ట్ నుంచి బరిలో ఉన్నారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రాకు ఖేరి నుంచి మళ్లీ అవకాశమివ్వడం విశేషం. ఆయన కుమారుడు ఆశిష్‌పై 2021లో యూపీలోని లఖీంపూర్ ఖేరీలో రైతులపైకి కారు పోనిచ్చి నలుగురిని పొట్టన పెట్టుకున్నారంటూ ఆరోపణలున్నాయి.

యూపీ నుంచి 51 మంది

బీజేపీకి అత్యంతకీలకమైన ఉత్తరప్రదేశ్‌కు తొలి జాబితాలో అగ్రతాంబూలం దక్కింది. 195లో యూపీ నుంచి 51 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. 2019లో యూపీలో 80 సీట్లకు గాను బీజేపీ 62 చోట్ల నెగ్గింది. మధ్యప్రదేశ్‌లో 24, పశ్చిమ బెంగాల్‌లో 20, గుజరాత్, రాజస్తాన్ల నుంచి 15 చొప్పున, కేరళ నుంచి 12, అసోం, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ నుంచి 11 చొప్పున, తెలంగాణ నుంచి 9, ఢిల్లీ నుంచి 5, ఉత్తరాఖండ్ నుంచి 3, అరుణాచల్‌ప్రదేశ్, జమ్మూ కశ్మీర్ నుంచి రెండేసి సీట్లతో పాటు గోవా, త్రిపుర, అండమాన్ నికోబార్ దీవులు, డామన్ డయ్యూ స్థానాలకు కూడా అభ్యర్థుల వెల్లడి జరిగింది. 195 మందిలో 28 మంది మహిళలు, 57 మంది ఓబీసీలు, 27 మంది ఎస్సీలు, 18 మంది ఎస్టీలకు స్థానం లభించింది. 47 స్థానాల్లో 50 ఏళ్ల లోపువారికి అవకాశం కల్పించారు.

సుదీర్ఘ చర్చల తర్వాతే...

తొలి జాబితా రూపకల్పన కోసం బీజేపీ భారీ కసరత్తే చేసింది. ప్రకటనకు ముందు గురువారం రాత్రి పొద్దుపోయేదాకా మోదీ సారథ్యంలో అగ్ర నాయకత్వం సుదీర్ఘంగా చర్చోపచర్చలు జరిపింది. సిట్టింగుల పనితీరుపై నిశిత పరిశీలన, కొంతకాలంగా జరిపిన పలు లోతైన సర్వేలతో పాటు నమో యాప్ తదితర వివరాల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక జరిగినట్టు చెబుతున్నారు. తొలి జాబితాలో ప్రకటించిన 195 స్థానాల్లో 155 చోట్ల 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ నెగ్గింది. ఆ 155 మంది సిట్టింగుల్లో ఏకంగా 20 శాతం మందికి ఈసారి టికెట్లివ్వకపోవడం విశేషం! ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో సొంతంగా 370కి పైగా, ఎన్డీఏ కూటమి 400 పై చిలుకు స్థానాల్లో నెగ్గాలని బీజేపీ లక్ష్యంగా నిర్దేశించుకుంది. 2019 ఎన్నికల్లో బీజేపీ 303 సీట్లు గెలుచుకుంది.

చిరుత నవ్వింది!



చిరుతలు దుమ్ము రేపుతున్నాయి. దేశమంతటా యమా స్పీడుతో దూసుకెళ్తున్నాయి. గత నాలుగేళ్లలో దేశవ్యాప్తంగా చిరుతల సంఖ్యలో 8 శాతం పెరుగుదల నమోదైంది. మధ్యప్రదేశ్‌తో సహా పలు రాష్ట్రాల్లో వాటి సంఖ్య బాగా పెరిగింది. కాకపోతే తెలంగాణతో పాటు కొన్ని రాష్ట్రాల్లో చిరుతలు తగ్గుతుండటం కాస్త కలవరపెట్టే అంశమేనని కేంద్ర పర్యావరణ, అటవీ వాతావరణ మార్పుల శాఖ పేర్కొంది. ఈ నేపథ్యంలో వాటి సంరక్షణకు తీసుకుంటున్న చర్యలను మరింతగా పెంచాల్సిన అవసరం చాలా ఉందని పేర్కొంది.

8% పెరిగిన చిరుతల సంఖ్య ● 12,852 నుంచి 13,874కు పెరుగుదల ● తాజా నివేదికలో వెల్లడించిన కేంద్రం ● మధ్యప్రదేశ్‌లో అత్యధిక పెరుగుదల ● తెలంగాణ తదితర రాష్ట్రాల్లో తగ్గుదల

2018లో భారత్‌లో 12,852గా ఉన్న చిరుతపులుల సంఖ్య 2022 నాటికి 13,874కు పెరిగిందని కేంద్రం వెల్లడించింది. 'భారత్‌లో చిరుతల స్థితిగతులు–2022' పేరిట తాజాగా విడుదల చేసిన నివేదికలో ఈ మేరకు పేర్కొంది. చిరుతల సంఖ్యలో మధ్యప్రదేశ్ టాప్‌లో నిలిచింది. అక్కడ 3,907 చిరుతలున్నట్టు తేలింది. తర్వాతి స్థానాల్లో మహారాష్ట్ర (1,985), కర్ణాటక (1,879) నిలిచాయి. ప్రపంచవ్యాప్తంగా మాత్రం చిరుతల సంఖ్యలో గత నాలుగేళ్లలో తగ్గుదలే నమోదైంది. ఆవాస ప్రాంతాలతో పాటు ఆహార లభ్యత కూడా తగ్గిపోవడం, చిరుతల వేట విచ్చలవిడిగా పెరగడం వంటివి ఇందుకు ప్రధాన కారణాలు. ''ఫలితంగా చిరుతలు నివాస ప్రాంతాలపైకి వచ్చిపడుతున్నాయి. దాంతో జనం వాటిని హతమారుస్తున్నారు. ఈ ధోరణి కొంతకాలంగా పెరుగుతుండటం ఆందోళనకరం'' అని నివేదిక ఆవేదన వెలిబుచ్చింది. ఇన్ని ప్రతికూలతల మధ్య కూడా చిరుతల సంఖ్య కాస్తో కూస్తో స్థిరంగానే కొనసాగినట్టు తెలిపింది. మొత్తమ్మీద వాటి సంరక్షణకు చేపడుతున్న చర్యలను మరింతగా పెంచాల్సిన అవసరాన్ని సర్వే వెలుగులోకి తెచ్చిందని పేర్కొంది. వన్యప్రాణుల పట్ల భారతీయుల సహన ధోరణి ప్రపంచానికి ఆదర్శం కావాలని కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ సహాయ మంత్రి అశ్వనీకుమార్ చౌబే అభిప్రాయపడ్డారు.

– సాక్షి, నేషనల్‌డెస్క్

సంఖ్య పెరిగినా...

- గత నాలుగేళ్లలో దేశవ్యాప్తంగా 1,022 చిరుతలు పెరిగాయి.
- మధ్యప్రదేశ్‌లో అత్యధికంగా 486 చిరుతలు పెరిగాయి. పలు ఇతర రాష్ట్రాల్లోనూ పెరుగుదల నమోదైంది.
- శాతాలపరంగా చూసుకుంటే ఏకంగా 282 శాతం పెరుగుదలతో అరుణాచల్‌ప్రదేశ్ టాప్‌లో నిలిచింది.
- కానీ తెలంగాణతో పాటు గోవా, బిహార్, కేరళ, ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్, ఒడిశాల్లో చిరుతల సంఖ్య తగ్గింది.
- ఒడిశాలోనైతే ఏకంగా నాలుగో వంతు, అంటే 192 చిరుతలు తగ్గాయి.

సర్వే ఇలా...

- దేశవ్యాప్తంగా 20 రాష్ట్రాల పరిధిలో 6.4 లక్షల చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించిన పులుల సంరక్షణ కేంద్రాలు, అభయారణ్యాల పరిధిలో సమగ్ర సర్వే జరిపారు.
- ఇందుకు ఏకంగా 6.4 లక్షల పనిదినాలు పట్టింది! దీన్ని ప్రపంచంలోకెల్లా అతి విస్తారమైన వన్యప్రాణి సర్వేగా కేంద్రం అభివర్ణించింది.
- చిరుతలను గుర్తించేందుకు 32,803 వ్యూహాత్మక స్థానాల్లో కెమెరా ట్రాప్‌లు ఏర్పాటు చేశారు.
- అలా సమకూరిన 4 కోట్ల పై చిలుకు ఫొటోలను విశ్లేషించారు. వాటిలో చిరుతలకు సంబంధించిన 85 వేల ఫొటోలను గుర్తించారు.
- తద్వారా చిరుతల మొత్తం సంఖ్యను 13,874గా నిర్ధారించారు
- అయితే సర్వేలో దేశంలోని చిరుతల ఆవాస ప్రాంతాల్లో 70 శాతాన్ని మాత్రమే కవర్ చేయగలిగినట్టు కేంద్రం పేర్కొంది.
- హిమాలయాలు, అటవేతర ఆవాసాలు, మెట్ట ప్రాంతాలను సర్వే పరిధి నుంచి మినహాయించారు.
- ఆ లెక్కన భారత్‌లో చిరుతల వాస్తవ సంఖ్య 13,874 కంటే ఇంకా ఎక్కువగా ఉంటుందని వివరించింది.

విశేషాలు ఇవీ...

మధ్య భారతంతో పాటు తూర్పు కనుమల్లో నాలుగేళ్లలో చిరుతలు 8,071 నుంచి 8,820కి పెరిగాయి. అంటే 1.5 శాతం పెరుగుదల నమోదైంది. పశ్చిమ కనుమల్లో 3,387 నుంచి 3,596కు పెరిగాయి. ఈశాన్య కొండప్రాంతాలు, బ్రహ్మపుత్ర వరద మైదానాల్లోనూ అవి 141 నుంచి 349కి పెరిగాయి. 2018లో శివాలిక్ కొండలు, గంగా మైదాన ప్రాంతాల్లో మాత్రం చిరుతలు 1,253 నుంచి 1,109కి, అంటే 3.4 శాతం తగ్గాయి. అయితే, ఉత్తరాఖండ్‌లోని రామ్‌నగర్ అటవీ డివిజన్లో గత నాలుగేళ్లలో చిరుతలు తగ్గగా పులుల సంఖ్య మాత్రం అనూహ్యంగా పెరగడం విశేషం!

బెంగాల్‌లో స్కీములన్నీ స్కాములే

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధ్వజం

కృష్ణనగర్: పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ ప్రభుత్వంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విరుచుకుపడ్డారు. స్కీములను స్కాములుగా మార్చడంలో తృణమూల్ కాంగ్రెస్ పార్టీ(టీఎంసీ) ప్రభుత్వం మాస్టర్ డిగ్రీ సాధించిందని మండిపడ్డారు. రాష్ట్రంలో పథకాలన్నీ కుంభకోణాలుగా మారాయని ఆరోపించారు. అణచివేత, వారసత్వ రాజకీయాలు, మోసాలు, ద్రోహానికి మమత సర్కారు మారుపేరుగా మారిందని ఆరోపించారు. మోదీ శనివారం పశ్చిమ బెంగాల్‌లో పర్యటించారు. నాడియా జిల్లాలోని కృష్ణనగర్‌లో రూ.15,000 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. రూ.940 కోట్లకు పైగా విలువైన నాలుగు రైల్వే ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. బెంగాల్‌ను అభివృద్ధి చెందిన రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా చర్యలు చేపట్టామని చెప్పారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి, నూతన ఉద్యోగాల సృష్టికి ఈ ప్రాజెక్టులు దోహదపడతాయని అన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బెంగాల్‌లోని మొత్తం 42 స్థానాలను బీజేపీ గెలుచుకుంటుందన్నారు.

టీఎంసీ అంటే తూ, మై, ఔర్ కరప్షన్

బెంగాల్‌లోని సందేశ్‌ఖాలీలో మహిళలపై అధికార తృణమూల్ కాంగ్రెస్ నాయకులు సాగించిన అకృత్యాల పట్ల ప్రధాని మోదీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మమతా బెనర్జీ ప్రభుత్వం బాధిత మహిళలను గోడు వినిపించుకోవడం లేదని, నిందితులను అరెస్టు చేయకుండా కాపాడుతోందని ధ్వజమెత్తారు. ప్రజలు ఎన్నో ఆశలతో నమ్మి అధికారం అప్పగిస్తే ప్రభుత్వం వారి సంక్షేమం కోసం చేసిందేమీ లేదని అన్నారు. ఎన్నికల్లో లబ్ధి కోసం 'మా, మాటీ, మనుష్' అంటూ నినాదాలు చేసే తృణమూల్ కాంగ్రెస్ మన అక్కచెల్లెమ్మలకు రక్షణ కల్పించడం లేదని మండిపడ్డారు. ఎవరిని ఎప్పుడు అరెస్టు చేయాలో నేరగాళ్లే నిర్ణయిస్తున్నారని, పోలీసులు చేతులెత్తేస్తున్నారని చెప్పారు. తృణమూల్ కాంగ్రెస్‌కు అవినీతి, బంధుప్రీతి తప్ప అభివృద్ధి అంటే ఏమిటో తెలియని ఎద్దేవా చేశారు. టీఎంసీ అంటే తూ, మై, ఔర్ కరప్షన్(నువ్వు, నేను, అవినీతి) దుయ్యబట్టారు.

బిహార్‌లో అరాచక పాలన మళ్లీ రానివ్వం

ఔరంగాబాద్: ప్రధాని మోదీ శనివారం బిహార్‌లో పర్యటించారు. రూ.34,800 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను లాంఛనంగా ప్రారంభించారు. మరికొన్ని ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఔరంగాబాద్, బెగుసరాయ్ జిల్లాల్లో బహిరంగ సభల్లో మాట్లాడారు. వారసత్వ రాజకీయాలను నమ్ముకున్న నాయకులు లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే ధైర్యం చేయలేకపోతున్నారని, రాజ్యసభ మార్గం ద్వారా పార్లమెంట్‌లోకి అడుగుపెట్టాలని చూస్తున్నారని చెప్పారు. బిహార్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని అన్నారు.


ఔరంగాబాద్ సభా వేదికపై ప్రధాని మోదీ, సీఎం నితీశ్ సరదా ముచ్చట్లు

ఇక ఎప్పటికీ ఎన్డీయేలోనే ఉంటా: నితీశ్ కుమార్

తన ప్రయాణం ఇకపై ఎప్పటికీ బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేతోనే అని బిహార్ ముఖ్యమంత్రి, జేడీ(యూ) నేత నితీశ్ కుమార్ స్పష్టం చేశారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీయే 400కుపైగా స్థానాలు కచ్చితంగా గెలుచుకుంటుందని అన్నారు. ఔరంగాబాద్, బెగుసరాయ్ జిల్లాల్లో జరిగిన సభల్లో ఆయన ప్రసంగించారు. అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభించడానికి తమ రాష్టానికి వచ్చిన ప్రధాని మోదీకి సాదరంగా స్వాగతం పలుకుతున్నానని చెప్పారు. కొంతకాలం ఎన్డీయేకు దూరమయ్యానని, మళ్లీ తిరిగివచ్చానని, ఇకపై ఇదే కూటమిలో కొనసాగుతానంటూ ప్రధాని నరేంద్ర మోదీకి హామీ ఇస్తున్నానని చెప్పారు. ఈ సందర్భంగా నితీశ్‌ను చూస్తూ ప్రధాని మోదీ చిరునవ్వులు చిందించడం విశేషం.

స్పెయిన్ మహిళపై గ్యాంగ్ రేప్

జార్ఖండ్‌లో దారుణం ● ముగ్గురి అరెస్ట్

దుమ్కా: స్పెయిన్‌కు చెందిన ఓ మహిళపై జార్ఖండ్‌లోని దుమ్కా జిల్లాలో సామూహిక అత్యాచారం జరిగింది. ఘటనకు సంబంధించి పోలీసులు ముగ్గురిని అరెస్ట్ చేసి మిగతా వారి కోసం గాలింపు చేపట్టారు. స్పెయిన్‌కు చెందిన ఓ మహిళ(28), ఆమె భర్త(64) మోటారు సైకిళ్లపై బంగ్లాదేశ్ నుంచి బిహార్ వెళ్తున్నారు. వారు శుక్రవారం రాత్రి మార్గమధ్యంలోని కురుమాహాట్ వద్ద రోడ్డు పక్కన టెంట్ ఏర్పాటు చేసుకుని, విశ్రాంతి తీసుకుంటున్నారు. రాత్రి సమయంలో కొందరు దుండగులు వారిపై దాడి చేశారు. మహిళపై అత్యాచారానికి పాల్పడ్డారు. అర్ధరాత్రి సమయంలో అటుగా పెట్రోలింగ్ కోసం వచ్చిన పోలీసులు వారిని వెంటనే ఆస్పత్రికి తరలించారు. వారికెలాంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు. ఘటనకు సంబంధించి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. మరికొందరి కోసం గాలింపు ముమ్మరం చేశారు. బాధిత మహిళపై కనీసం ఎనిమిది స్థానిక యువకులు అత్యాచారానికి పాల్పడి ఉంటారని భావిస్తున్నట్లు ఓ అధికారి చెప్పారు. కాగా, దుమ్కాకు విదేశీయులు వచ్చినట్లు తమకు సమాచారం లేదని ఎస్పీ చెప్పారు. ఈ ఘటనపై ప్రతిపక్షాలు తీవ్రంగా మండిపడ్డాయి. శనివారం జార్ఖండ్‌లో పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ కూడా ఈ ఘటనను ప్రస్తావిస్తూ.. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించడంపై ఆందోళన వ్యక్తం చేశారు.


అమెరికాలోని ఓహియోలో శనివారం మూడు వాహనాలు ఢీకొని ఓ ట్రక్కు ఇలా వంతెనపై నుంచి ఒరిగిపోయింది

అమెరికాలో భారతీయుని దారుణ హత్య

వాషింగ్టన్ వర్సిటీ విద్యార్థిని కాల్చి చంపిన దుండగులు



న్యూయార్క్: అమెరికాలో భారతీయులు, భారతీయ అమెరికన్లపై దాడులు కొనసాగుతున్నాయి. పశ్చిమబెంగాల్‌కు చెందిన శాస్త్రీయ నృత్య కళాకారుడొకరిని దుండగులు కాల్చి చంపిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మిస్సోరిలోని సెంట్ లూయిస్‌లో మంగళవారం ఈ దారుణం చోటుచేసుకుంది. బీర్భూమ్ జిల్లా సూరికి చెందిన అమర్నాథ్ ఘోష్(34) పీహెచ్‌డీ కోసం అమెరికాలోని వెళ్లారు. వాషింగ్టన్ వర్సిటీలో చేరారు. మంగళవారం ఉదయం 7.15 గంటల సమయంలో నడిచి వెళ్తుండగా సెంట్ లూయిస్ అకాడమీ సమీపంలో దుండగులు కాల్పులు జరిపారు. తీవ్రంగా గాయపడి ఆయన అక్కడికక్కడే చనిపోయారు. అమర్నాథ్‌కు తల్లిదండ్రులు, తోబుట్టువులు లేరు. ఆయన మృతి విషయం బంధువులకు ఆలస్యంగా చేరింది. కూచిపూడి, భరతనాట్యాల్లో నిపుణుడైన ఆయన బాలె నేర్చుకుంటూ పిల్లలకు డ్యాన్స్ నేర్పిస్తున్నట్లు ఆయన స్నేహితులు హిమా కుప్ప, రవి కుప్ప తెలిపారు. ఘోష్ మృతిపై షికాగోలోని భారత కాన్సులేట్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. దీనిపై స్థానిక పోలీసులు, యూనివర్సిటీ అధికారులతో చర్చించింది. ఆయనను పొట్టన బెట్టుకున్న దుండగులను తక్షణమే పట్టుకోవాలని కోరింది.

హిమాచల్ కాంగ్రెస్‌లో రగులుతున్న అసమ్మతి

మరో 9 మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారన్న కాంగ్రెస్ రెబల్ రాణా

సిమ్లా/చండీగఢ్: హిమాచల్ ప్రదేశ్‌లోని అధికార కాంగ్రెస్‌లో అసమ్మతి రోజురోజుకీ ముదురుతోంది. ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు రాజిందర్ రాణా సారథ్యంలో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన విషయం తెలిసిందే. అనంతరం అసెంబ్లీలో జరిగిన ఓటింగ్‌కు గైర్హాజరైన వీరిని కాంగ్రెస్ పార్టీ అనర్హులుగా ప్రకటించింది. అదే ఎమ్మెల్యే రాజిందర్ రాణా శనివారం మరో బాంబు పేల్చారు. సీఎం సుఖ్‌వీందర్ సింగ్ సుక్కూ వైఖరితో విసుగుచెందిన మరో తొమ్మిది మంది ఎమ్మెల్యేలు తనతో టచ్‌లో ఉన్నట్లు చెప్పుకున్నారు. రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీకి ఓటేసిన ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ముగ్గురు స్వతంత్రులతోపాటు మరో తొమ్మిది మంది తనతో టచ్‌లో ఉన్నట్లు ఓ ఇంటర్వ్యూలో రాణా చెప్పారు. సీఎం సుక్కూను అబద్ధాల కోరుగా ఆయన అభివర్ణించారు. ఇలా ఉండగా, హిమాచ్ కేబినెట్ సమావేశంలో విధానపర అంశాలపై వాడీవేడి చర్చ అనంతరం మంత్రులు జగత్ నేగి, రోహిత్ ఠాకూర్ అర్ధంతరంగా బయటకు వెళ్లిపోయినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

గౌతమ్ గంభీర్ అస్త్ర సన్యాసం

ఎన్నికల్లో పోటీ చేయలేనంటూ బీజేపీ అధిష్టానానికి సమాచారం

న్యూఢిల్లీ: మాజీ క్రికెటర్, తూర్పు ఢిల్లీ నియోజకవర్గం ఎంపీ గౌతమ్ గంభీర్ వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయబోనంటూ సంకేతాలిచ్చారు. క్రికెట్‌కు సంబంధించిన కార్యక్రమాల్లో బిజీ కానున్నందున తనను రాజకీయ బాధ్యతల నుంచి తప్పించాలంటూ శనివారం ఆయన బీజేపీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. గంభీర్ శనివారం 'ఎక్స్'లో.. 'నాకు రాజకీయ బాధ్యతల నుంచి విరామం ఇవ్వాలంటూ గౌరవ పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డాకు విజ్ఞప్తి చేశాను. దీనివల్ల రానున్న క్రికెట్ సీజన్‌లో ముందుగా ఒప్పుకున్న కార్యక్రమాలపై దృష్టి పెట్టేందుకు వీలుంటుంది. ప్రజలకు సేవ చేసేందుకు అవకాశం కల్పించిన గౌరవ ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా జీలకు కృతజ్ఞతలు' అని పేర్కొన్నారు. గంభీర్‌ను ఈసారి ఎన్నికల్లో తూర్పు ఢిల్లీ నియోజకవర్గం నుంచి మార్చొచ్చంటూ వస్తున్న ఊహాగానాల నేపథ్యంలో ఈ నిర్ణయం వెలువడటం గమనార్హం. జార్ఖండ్‌లోని హజారీబాగ్ బీజేపీ ఎంపీ జయంత్ సిన్హా కూడా గౌతమ్ గంభీర్ బాటలోనే నడుస్తున్నారు. తనకు క్రియాశీల రాజకీయాల నుంచి విముక్తి కల్పించాలంటూ పార్టీ చీఫ్ జేపీ నడ్డాకు విజ్ఞప్తి చేశారు.

వచ్చే వారంలో కాంగ్రెస్ కీలక భేటీలు


సాక్షి, న్యూఢిల్లీ: రానున్న లోక్‌సభ న్నికల్లో అధికార బీజేపీని ఎదుర్కొనే వ్యూహాలకు పదునుపెట్టి, వాటిని అమలు పరిచే చర్యల్లో భాగంగా వచ్చే వారం రోజుల్లో కాంగ్రెస్ కీలక భేటీలు నిర్వహించనుంది. దేశ వ్యాప్తంగా పార్టీకి తన లక్ష్యాలను వివరించేందుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ), ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపికకు స్క్రీనింగ్ కమిటీ, ప్రచారాస్త్రాల ఖరారుకు మేనిఫెస్టో కమిటీలు వారం రోజుల్లో భేటీ అయ్యే అవకాశం ఉంది. పార్టీ అత్యున్నత నిర్ణయాధికార సంస్థ అయిన సీడబ్ల్యూసీ సమావేశంలో అభ్యర్థుల జాబితా, ఎన్నికల వ్యూహంపై చర్చించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఆయా రాష్ట్రాల్లో ఇండియా కూటమి పక్షాలతో పొత్తులు, సీట్ల సర్దుబాటు అంశాలపై నేతలకు వివరించే అవకాశాలున్నాయి. రానున్న వారం రోజుల్లో కనీసం 100 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాలని కాంగ్రెస్ భావిస్తోంది.

పాక్ వెళ్తున్న ఓడ ముంబైలో నిలిపివేత

అణు, క్షిపణి కార్యక్రమానికి వాడే కీలక యంత్రం ఉన్నట్లు గుర్తింపు

ముంబై: చైనా నుంచి పాకిస్తాన్ వైపు వెళ్తున్న ఓ అనుమానాస్పద ఓడను భారత భద్రతా అధికారులు ముంబైలోని నావసేవ పోర్టులో నిలిపివేశారు. అందులో ఉన్న సామగ్రి పాక్ అణు, బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమాలకు సైతం ఉపయోగపడుతుందని గుర్తించారు. మాల్టాకు చెందిన సీఎంఏ సీజీఎం అత్తిలా అనే ఓడ పాక్‌లోని కరాచీ రేవు పట్టణానికి వెళ్తుండగా జనవరి 23వ తేదీన కస్టమ్స్ అధికారులు తనిఖీలు జరిపారు. మొత్తం 22 టన్నుల బరువున్న ఈ సామగ్రిలో ఇటలీ తయారీ కంప్యూటర్ న్యూమెరికల్ కంట్రోల్(సీఎన్‌సీ)అనే యంత్రం ఉన్నట్లు గుర్తించారు. అత్యంత కచ్చితత్వంతో పనిచేసే ఈ యంత్రాన్ని కంప్యూటర్‌తో ఆపరేట్ చేయొచ్చు. అనంతరం దీనిని పరిశీలించిన రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ(డీఆర్‌డీవో)అధికారులు సైతం ఇదే విషయాన్ని ధ్రువీకరించారు.

నా జీవితం పూలపాన్పు కాదు


కుమారుడు అనంత్‌ను ముద్దాడుతున్న ముకేశ్ అంబానీ

ప్రీ వెడ్డింగ్ వేడుకల్లో అనంత్

- ఆరోగ్య సమస్యల ప్రస్తావన
- ముకేశ్ దంపతుల కంటతడి
- ఆహూతుల్లో భావోద్వేగం

జామ్‌నగర్: అక్షరాలా ఆకాశమంత పందిరి. అంగరంగ వైభవంగా జరుగుతున్న ప్రీ వెడ్డింగ్ వేడుక. ఆహూతులుగా ప్రపంచ స్థాయి సినీ, వ్యాపార, పారిశ్రామిక దిగ్గజాలు. అంతటా ఆనందం వెల్లివిరుస్తున్న వేళ. పెళ్లికొడుకు కాబోతున్న తన చిన్న కుమారుడు అనంత్ మాట్లాడిన మాటలు రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీని కంటతడి పెట్టించాయి. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో ఏర్పాటైన సువిశాలమైన ప్రాంగణం ఇందుకు వేదికైంది. మూడు రోజుల వేడుకల్లో తొలి రోజు శుక్రవారం అనంత్ మాట్లాడుతూ చిన్ననాటి నుంచీ తనను వేధిస్తూ వస్తున్న ఆరోగ్య సమస్యలను ప్రస్తావించారు. ''అంతా అనుకుంటున్నట్టు నా జీవితం పూలపాన్పేమీ కాదు. భరించలేని బాధల వాడిముళ్లు చిన్ననాటి నుంచీ విపరీతంగా వేధించాయి. ఒకదాని తర్వాత ఒకటిగా ఆరోగ్య సమస్యలు! కానీ అన్ని బాధలను అధిగమిస్తూ వచ్చానంటే మా అమ్మానాన్నే కారణం! నన్నెంతో అపురూపంగా చూసుకున్నారు. నిరంతరం నా వెన్నంటి నిలిచారు. నా జీవితంలో వారి పాత్ర గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ పెళ్లి వేడుకను నాకు అత్యంత స్పెషల్‌గా మలచేందుకు వాళ్లు, నా కుటుంబ సభ్యులు ఎంతగా కష్టపడ్డారో నాకు మాత్రమే తెలుసు. వాళ్లెవరూ కొద్ది నెలలుగా రోజుకు 3 గంటల కంటే నిద్రే పోలేదు. వేడుకలను ఇంత గొప్పగా తీర్చిదిద్ది నన్ను సంతోషపెట్టేందుకు రోజుకు కనీసం 20 గంటల పాటు కఠోరంగా శ్రమిస్తూ వచ్చారు'' అంటూ ఆద్యంతం ఎమోషనల్‌గా మాట్లాడారు. అనంత్ మాటలను ఆహూతులతో పాటు ఆసాంతం వింటూ, ఆ క్రమంలో ముప్పిరిగొన్న రకరకాల భావోద్వేగాల నడుమ ముకేశ్, నీతా అంబానీ దంపతులు తడి నిండిన కళ్లతో కుమారున్ని ఆప్యాయంగా చూసుకుంటూ ఉండిపోయారు. దాంతో అందరి మనసులూ భారమయ్యాయి.

దిగ్గజాల సందడి

అనంత్, రాధికా మర్చంట్ ప్రీ వెడ్డింగ్ వేడుకలకు ప్రపంచ నలుమూలల నుంచీ ప్రముఖులంతా తరలివచ్చారు. పారిశ్రామిక, సినీ, క్రికెట్ దిగ్గజాలంతా వేడుకల్లో పాల్గొన్నారు. మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్, మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్, పారిశ్రామిక దిగ్గజాలు గౌతం అదానీ, కుమార మంగళం బిర్లా, బిగ్ బీ అమితాబ్ బచ్చన్, బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్, సల్మాన్‌ఖాన్, దీపికా పదుకొణె, క్రికెట్ దిగ్గజాలు సచిన్ టెండూల్కర్, మహేంద్రసింగ్ ధోని, విరాట్ కోహ్లితో పాటు పలు దేశాలకు చెందిన రాజకీయ ప్రముఖులు కూడా వీరిలో ఉన్నారు. 1,000 మందికి పైగా వీఐపీలు పాల్గొన్న ఈ వేడుకల్లో ప్రముఖ పాప్ సింగర్ రిహానా ప్రధానాకర్షణగా నిలిచారు. డైమండ్స్, రూడ్‌బోయ్, పోరిటప్ వంటి తన ఆల్‌టైం హిట్ నంబర్స్‌కు ఆడి పాడి ఆహూతులను ఉర్రూతలూగించారు. ప్రఖ్యాత బాలీవుడ్ గాయకుడు అరిజిత్‌సింగ్ తదితరులు ఆహూతులను తమ గానంతో అలరించారు.

గాజాకు అమెరికా మానవతా సాయం

38 వేల ఆహార ప్యాకెట్లు జారవిడిచిన అమెరికా సైన్యం

వాషింగ్టన్: ఒకవైపు ఇజ్రాయెల్ భీకర దాడులు.. మరోవైపు ఆహారం దొరక్క ఆకలి కేకలు.. గాజాలో లక్షలాది మంది పాలస్తీనియన్ల దుస్థితి ఇది. వారికి సాయం అందించేందుకు అగ్రరాజ్యం అమెరికా ముందుకొచ్చింది. బాధితులకు మానవతా సాయం పంపిణీని ప్రారంభించింది. ఆకలి తీర్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అమెరికా సైన్యానికి చెందిన సి–130 సరుకు రవాణా విమానాల ద్వారా శనివారం ఉదయం గాజాలో 38 వేల ఆహార ప్యాకెట్లను జారవిడిచారు. 66 పెద్ద బండిళ్లలో ఈ ప్యాకెట్లను భద్రపర్చి, బాధితులకు చేరేలా కిందికి జారవిడిచారు. ఇందు కోసం జోర్డాన్ సహకారంతో మూడు విమానాలను ఉపయోగించినట్లు అమెరికా సైనికాధికారులు తెలిపారు. గాజాలో విమానం ద్వారా ఆహార పదార్థాలు అందించిన అనుభవం జోర్డాన్‌కు ఉంది.

త్వరలో కొప్పర్తిలో కొరియన్ ఆటోమొబైల్ కంపెనీ



కొరియా కంపెనీ ప్రతినిధులతో ఏపీ పరిశ్రమల శాఖ సలహాదారు రాజోలి వీరారెడ్డి

కడప కల్చరల్ : వైఎస్సార్ జిల్లా కేంద్రమైన కడప సమీపంలోగల కొప్పర్తి పారిశ్రామికవాడలో త్వరలో కొరియన్ కంపెనీ కర్మాగారాన్ని ఏర్పాటు చేయనుంది. శనివారం కొరియాకు చెందిన సీజాంగ్ ఆటోమొబైల్ కంపెనీ ప్రతినిధులు మేనేజింగ్ డైరెక్టర్ శ్యాంగ్‌హోకిమ్, సీనియర్ మేనేజర్ శాంగ్ డూ కెవిమ్ జిన్ ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలశాఖ సలహాదారులు రాజోలి వీరారెడ్డితో కలిసి కొప్పర్తి పారిశ్రామికవాడను సందర్శించి, స్థలాన్ని పరిశీలించారు. ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటు, అభివృద్ధికి ఇస్తున్న రాయితీలు, కల్పిస్తున్న వసతుల గురించి వీరారెడ్డి వారికి వివరించారు. దీంతో కొప్పర్తి పారిశ్రామికవాడలో రూ.200 కోట్లతో కర్మాగారం ఏర్పాటుకు కంపెనీ ప్రతినిధులు సుముఖత వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఈ-కాట్ గ్రూప్ ప్రతినిధులు అలోక్ ట్రిగ్గి నాయట్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.పట్నాయక్, సీనియర్ మేనేజర్, కొరియా దేశపు సిజాంగ్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

కార్గో హ్యాండ్లింగ్‌లో విశాఖ పోర్టు సరికొత్త రికార్డు

- 2023–24లో ఇప్పటివరకు 73.78 ఎంఎంటీ సరకు రవాణా
- పోర్టు ఆవిర్భావం తర్వాత ఇదే అత్యధికం



సాక్షి, విశాఖపట్నం: దేశంలోనే నంబర్ వన్ ల్యాండ్ లార్డ్ పోర్టుగా అవతరించేందుకు విశాఖపట్నం పోర్టు అథారిటీ(వీపీఏ) ఒక్కో లక్ష్యాన్ని దాటుకుంటూ ముందుకెళ్తోంది. తాజాగా పోర్టు చరిత్రలోనే ఒక వార్షిక సంవత్సరంలో అత్యధిక సరకు రవాణా చేసిన రికార్డును నెలకొల్పింది. 2023–24 ఆర్థిక సంవత్సరం ముగియకుండానే పోర్టు ఈ ఏడాది 73.78 మిలియన్ మెట్రిక్ టన్నుల సరకును రవాణా చేసి గతేడాది రికార్డును తిరగరాసింది. 2022–23 ఆర్థిక సంవత్సరంలో పోర్టు చేసిన 73.73 మిలియన్ మెట్రిక్ టన్నుల సరకు రవాణానే ఇప్పటి వరకూ అనగా 90 ఏళ్ల పోర్టు చరిత్రలో అత్యధిక సరకు రవాణా రికార్డుగా ఉండేది. ఐతే శనివారం నాడు పోర్టు ఆ రికార్డును కూడా బద్దలు కొట్టింది. ఈ ఏడాది పోర్టు 80 మిలియన్ మెట్రిక్ టన్నుల లక్ష్యాన్ని నిర్దేశించుకుందనీ.. ఆ దిశగా అడుగులు వేస్తున్నామని పోర్టు చైర్మన్ డాక్టర్ అంగముత్తు తెలిపారు. ఈ ఘనత సాధించిన ట్రాఫిక్ మేనేజర్ రత్నశేఖర్, సెక్రటరీ వేణుగోపాల్, డిప్యూటీ చైర్మన్ దూబేతో పాటు డిప్యూటీ కన్జర్వేటర్, ట్రాఫిక్ సిబ్బందిని ఈ సందర్భంగా చైర్మన్ అభినందించారు.

90% పింఛన్ల పంపిణీ పూర్తి

ఇప్పటి వరకు 59,31,768 మందికి రూ.1,761.43 కోట్ల పంపిణీ

సాక్షి, అమరావతి/వీరఘట్టం: రాష్ట్రవ్యాప్తంగా శనివారం కూడా వలంటీర్లు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛను డబ్బులు పంపిణీ చేశారు. మార్చి ఒకటో తేదీ నుంచి పింఛన్లు పంపిణీ చేసేందుకు మొత్తం 65,92,463 మంది లబ్ధిదారుల కోసం ప్రభుత్వం రూ.1,958.51 కోట్లను విడుదల చేయగా... శనివారం సాయంత్రం వరకు మొత్తం 59,31,768 మందికి రూ.1,761.43 కోట్ల పంపిణీ పూర్తయింది. ఇప్పటికే 90శాతం లబ్ధిదారులకు వారి ఇళ్ల వద్దకే వలంటీర్లు వెళ్లి పింఛను డబ్బులు అందజేశారని సెర్ప్ అధికారులు తెలిపారు. మిగిలిన లబ్ధిదారులకు వారి ఇళ్ల వద్దే పింఛన్లు పంపిణీ చేసే ప్రక్రియ మరో మూడు రోజులు కొనసాగుతుందని వెల్లడించారు.

పెళ్లిపీటల నుంచి పింఛను లబ్ధిదారుని ఇంటికి...

ప్రతి అవ్వాతాతకు ఇబ్బంది కలగకుండా ఠంచన్‌గా పింఛన్ అందించాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిన మాటను ఓ వలంటీరు తూచా తప్పకుండా పాటించి గ్రామస్తుల మన్ననలు పొందారు. పార్వతీపురం మన్యం జిల్లా వీరఘట్టం మండలంలోని హుస్సేనుపురం గ్రామానికి చెందిన సీర ప్రవళిక వలంటీరుగా సేవలు అందిస్తున్నారు. ఆమెకు శనివారం ఉదయం వివాహమైంది. ఆమె పెళ్లి కుమార్తె అయినప్పటికీ శుక్రవారం తన పరిధిలోని లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. అయితే ఓ వృద్ధుడు అందుబాటులో లేకపోవడంతో పింఛను ఇవ్వలేదు. ఆయన శనివారం గ్రామంలోకి వచ్చాడని తెలుసుకుని ఉదయం వివాహం అయిన తర్వాత ప్రవళిక పెళ్లి దుస్తుల్లోనే ఆ వృద్ధుని ఇంటికి వచ్చి రూ.3,000 వృద్ధాప్య పింఛను అందజేశారు. పెళ్లిపీటల నుంచి ప్రవళిక నేరుగా వృద్ధుని వద్దకు వచ్చి పింఛను పంపిణీ చేయడంపై గ్రామస్తులు ఆమెను అభినందించారు.



పార్వతీపురం మన్యం జిల్లా, వీరఘట్టం మండలం, హుస్సేనుపురంలో పెళ్లి దుస్తులతో వెళ్లి వృద్ధునికి పింఛను అందజేస్తున్న నవవధువు ప్రవళిక



కాకినాడ జీజీహెచ్‌లో రాజారత్నానికి పింఛన్ అందజేస్తున్న వలంటీర్ సుబ్బలక్ష్మి



విశాఖలో లక్ష్మికి వృద్ధాప్య పింఛన్ అందజేస్తున్న వలంటీర్ సీత



విజయవాడలో ఓబులమ్మకు వితంతు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ మేఘన



గుంటూరులో మల్లయ్యకు దివ్యాంగ పింఛన్ అందజేస్తున్న వలంటీర్ నాగమణి



ఎస్‌పీఎస్‌ఆర్ నెల్లూరులో చెంచమ్మకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ రాజేశ్వరి



ఒంగోలులో వెంకటరత్నంకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ సంపూర్ణ



శ్రీసత్యసాయిజిల్లాలో చంటిబిడ్డతో వృద్ధురాలికి పింఛన్ అందజేస్తున్న వలంటీర్ సంజీవమ్మ



వైఎస్సార్ జిల్లాలో మహబూబ్‌బాషాకు పింఛను అందజేస్తున్న వలంటీర్ షెహనాజ్



కర్నూలులో షేక్ ఉసేన్‌సాహెబ్‌కు వృద్ధాప్య పింఛన్ అందజేస్తున్న వలంటీర్ గఫూర్

కలుషితమైంది మీ బుర్రలే..

గత నెలలో వాంతులు, విరేచనాల కేసులొస్తే ఇప్పుడొచ్చినట్లుగా రామోజీ రంకెలు

- వాస్తవాలు తెలుసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోందంటూ అచ్చెన్నాయుడు లేఖ
- వాతావరణంలో మార్పులు వచ్చే సమయం, వేసవి ప్రారంభమయ్యే రోజుల్లో ఇలాంటివి సర్వసాధారణం
- పైగా తాజా ఘటనలో కేసుల తీవ్రత పెద్దగా లేదు
- పూర్తిస్థాయిలో రక్షిత నీరు సరఫరా చేస్తున్నట్లు అధికారుల స్పష్టీకరణ
- పరీక్షల్లోనూ కాలుష్య కారకాలు లేవని కూడా వెల్లడి
- అయినా, ప్రభుత్వం వెంటనే స్పందించి హుటాహుటిన చర్యలు
- చంద్రబాబు పాలనలో నిర్వాకాలన్నీ సరిచేసిన సీఎం జగన్ సర్కార్
- టీడీపీ హయాంలో అయితే 24 మంది మృత్యువాత.. వందలాది మంది ఆసుపత్రిపాలు
- ఇవన్నీ మరుగునపర్చి యథావిధిగా పేట్రేగిపోయిన పచ్చముఠా

సాక్షి ప్రతినిధి, గుంటూరు : దున్నపోతు ఈనిందంటే దూడను కట్టేయమన్నట్లుగా ఉంది రాష్ట్రంలో ఈనాడు రామోజీ.. తెలుగుదేశం పార్టీ తీరు. రాష్ట్ర ప్రభుత్వంపై బురదజల్లడమే పనిగా పెట్టుకున్న ఈ పచ్చముఠా నిజాలతో పనిలేకుండా అవాస్తవాలను వండి వార్చడంలో తమకు తామే సాటి అని నిరూపించుకుంటున్నాయి. గుంటూరులో గతనెలలో చోటుచేసుకున్న ఓ చిన్న సంఘటన జరిగితే ఈనాడు రామోజీ.. టీడీపీ ఆలస్యంగా నిద్రలేచి ఆ ఘటనను మసిపూసి మారేడుకాయ చేసేశాయి. అలా తమ అక్కసునంతా తీర్చుకుని ఈ పూటకు పబ్బం గడుపుకుంది. గుంటూరులో కలరా కలకలం అంటూ అభూతకల్పనలతో ఈనాడు అచ్చోసిన కథనం వెనకున్న వాస్తవాలు ఏమిటంటే..

గుంటూరు నగరంలో గతనెల మొదటి వారంలో వాంతులు, విరేచనాలతో కేసులు వెలుగుచూశాయి. కార్పొరేషన్, జిల్లా యంత్రాంగాలు వెంటనే స్పందించి నివారణ చర్యలు చేపట్టాయి. కేసులు ఆగిపోయి కూడా రెండు వారాలు అవుతోంది. కానీ, ఇప్పుడు తాజాగా గుంటూరులో కలరా కలకలం అంటూ ఈనాడు రామోజీ పెడబొబ్బలు పెట్టారు. అంతే.. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వెంటనే రెచ్చిపోయారు. కలుషిత నీరు సరఫరా అవుతుంటే ఏం చేస్తున్నారంటూ రాష్ట్ర ప్రభుత్వానికి ఒక లేఖ రాసిపారేశారు. వాస్తవానికి.. వాతావరణంలో మార్పులు వచ్చే సమయం, వేసవి ప్రారంభం అయ్యే రోజుల్లో ఇలాంటి సమస్య తలెత్తడం సర్వసాధారణం. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కూడా డయేరియాతో ఏకంగా 24 మంది చనిపోగా వందలాది మంది ఆసుపత్రిపాలయ్యారు. కానీ, తాజా ఘటనలో కేసుల తీవ్రత పెద్దగాలేదు. పైగా కలుషిత నీటి జాడలు ఉన్నట్లు పరీక్షల్లో కూడా కనపడలేదు. అయినా, ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకుంది. కానీ, పచ్చ ముఠా మాత్రం ఇవన్నీ పట్టించుకోకుండా ఎప్పటిలాగే తన సహజ లక్షణంతో పేట్రేగిపోయింది.



కలరా కలకలం

కలుషితం కాలేదన్నా కల్పిత కథనమే..

ఇదిలా ఉంటే.. నగరంలో తాగునీటి సరఫరా పూర్తిస్థాయి రక్షణ చర్యలతో జరుగుతోందని, ఎక్కడా కలుషిత నీటి సరఫరా జరగడంలేదని మున్సిపల్ కమిషనర్ కీర్తి చేకూరి కూడా స్పష్టంచేశారు. గత నెలలో నగరంలోని కొన్ని ప్రాంతాల్లో తలెత్తిన అనారోగ్య సమస్యలతో అధికార యంత్రాంగం హుటాహుటిన ఆయా ప్రాంతాల్లో స్పెషల్ యాక్షన్ ప్లాన్ ద్వారా తాగునీటి రిజర్వాయర్ల శుభ్రం, పైప్‌లైన్ల లీకేజీలకు మరమత్తులు, కాల్వలకు సమాంతరంగా ఉన్న పైప్‌లైన్లను మార్చే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. నిజానికి.. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఏపీఎండీపీ నేతృత్వంలో నగరంలో జరిగిన మంచినీటి పైపులైన్ల ఏర్పాటు ప్రక్రియ సగంలో వదిలేశారు. కొత్తగా పైపులైన్లు వేసినా పాతవాటితో అనుసంధానం చేయలేదు. కొన్నిచోట్ల కొత్తలైన్లకు కనెక్షన్లు ఇచ్చినా పాతలైన్లు డిస్‌కనెక్ట్ చేయలేదు. భూగర్భ డ్రైనేజీ కోసం తవ్వినప్పుడు మంచినీటి పైపులైన్లు దెబ్బతింటే వాటిని మార్చలేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వీటన్నింటినీ సరిచేసే పనిని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. ఇవన్నీ తెలిసినా తెలీనట్లు నటించి కల్పిత కథనాలు వండడంలో రామోజీ స్టైలే వేరు.

కార్పొరేషన్ చేపట్టిన చర్యలివీ..

- నగరవ్యాప్తంగా మురుగునీటి డ్రెయిన్లకు సమాంతరంగా ఉన్న 328 ట్యాప్‌లను షిఫ్ట్ చేశారు.
- 171 చోట్ల లీకేజీలకు మరమత్తులు చేసి, 73 స్కవర్‌లను ఏర్పాటుచేశారు.
- అన్ని వార్డుల్లో మురుగునీటి కాల్వలకు సమాంతరంగా, కాలువలో నుంచి వెళ్లే కుళాయిలన్నీ మార్చేందుకు చర్యలు తీసుకున్నారు.
- నగరంలో రిజర్వాయర్ల వారీగా ఉన్న 329 వాల్‌పిట్‌లను కూడా శుభ్రంచేసి నీరునిల్వ ఉండకుండా చర్యలు తీసుకున్నారు.
- తక్కెళ్లపాడు హెడ్‌వాటర్ వర్క్స్‌లోని 42, 45 ఎంఎల్‌డీ రిజర్వాయర్లు, అక్కడున్న 12 సంప్‌లను శుభ్రం చేశారు. అలాగే, నగరంలోని 62 రిజర్వాయర్లను కూడా శుభ్రం చేయించారు.
- ప్రతిరోజు 12 వందలకు పైగా నమూనాలను సేకరించి పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఎక్కడా కూడా మున్సిపల్ నీరు కలుషితం అయినట్లుగా నివేదికలు రాలేదు.
- అదే సమయంలో ప్రైవేటు వాటర్‌ప్లాంట్లపై ఫిర్యాదులు వస్తే తనిఖీలు నిర్వహించారు. అందులో ప్రమాదకర బ్యాక్టీరియా ఉందని రీజినల్ ల్యాబ్ నిర్ధారణ చేసిన ఆరు మినరల్ వాటర్ ప్లాంట్లను సీజ్ చేయగా, మరో 192 ప్లాంట్లకు నోటీసులు జారీచేశారు.
- నగరంలో ప్రజలు అనారోగ్య బారిన పడటానికి అపరిశుభ్ర వాతావరణంలో నిర్వహిస్తున్న పానీపూరి బండ్లు కూడా కారణమవుతున్నాయని రీజినల్ ల్యాబ్ చేసిన సూచన మేరకు నగరంలో 127 పానీపూరి బండ్ల నిర్వహకులకు, 265 మాంస విక్రయ దుకాణాలకు నోటీసులిచ్చారు.

ఇవన్నీ పట్టించుకోకుండా కేవలం బురదజల్లడమే పనిగా పెట్టుకున్న ఈనాడు, తెలుగుదేశం పార్టీ ప్రజల్లో రోజూ నవ్వులపాలవుతున్నా నవ్విపోదురుగాక నాకేమిటి సిగ్గు అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయి.

పేదలను అసహ్యించుకునే మీరు మా ఓట్లెలా అడుగుతారు?

1,252వ రోజు రిలే దీక్షలో చంద్రబాబుకు బహుజన నేతల ప్రశ్న



రిలే దీక్షలో పాల్గొన్న బహుజన నేతలు

తాడికొండ: రాజధాని ప్రాంతంలో పేదలకు ఇళ్లు నిర్మిస్తుంటే సామాజిక అసమతుల్యత ఏర్పడుతుందంటూ.. కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకున్న చంద్రబాబు అండ్‌కో పార్టీల నేతలు తమను ఎలా ఓట్లడుగుతారని బహుజన పరిరక్షణ సమితి నాయకులు ప్రశ్నించారు. పేదలకు మేలు జరగడం ఇష్టంలేని పార్టీలు తమ ఓట్లు అడిగేందుకు వస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం 1,252వ రోజుకు చేరాయి. పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదలకు ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం విద్య అందితే బహుజనులు ఎక్కడ సామాజికంగా, ఆర్థికంగా ఎదిగి ఉన్నతంగా స్థిరపడతారో అనే దుగ్ధతో చంద్రబాబు అండ్ కో కోర్టుల్లో తప్పుడు కేసులు వేశారని మండిపడ్డారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాజధాని ప్రాంతంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారనేందుకు రైతు కూలీలకు రూ.2,500 జీవనభృతిని రూ.5వేలకు పెంచడమే నిదర్శనమన్నారు. దళితుడిగా పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా అన్న చంద్రబాబును గత ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించామన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు.. కులోన్మాదులు, ప్యాకేజీ పార్టీలను తీసుకొచ్చి ఓట్లు వేయమని ఎలా అడుగుతాడో చెప్పాలన్నారు. నాయకులు మాదిగాని గురునాథం, కారుమూరి పుష్పరాజు, బొలిమేర శ్యామ్యూల్, పల్లె బాబు, నూతక్కి జోషి తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం

- తమ జీతాలు పెంచినందుకు జీవీఎంసీ ఉద్యోగుల హర్షం
- జగన్ పాలనలో రూ.9వేలు పెంచారని ఉద్యోగుల ఆనందం
- టీడీపీ పాలనలో రూ.వెయ్యి పెంచడానికి ఇబ్బందులు పెట్టారని ఆగ్రహం



సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న వైవీ సుబ్బారెడ్డి తదితరులు

గోపాలపట్నం(విశాఖ పశ్చిమ): గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగులకు జీతాలు పెంచినందుకు గాను పద్మనాభనగర్ టిడ్కో ఇళ్ల సముదాయాల వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి జీవీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు ఎం.ఆనందరావు నేతృత్వంలో వైఎస్సార్‌సీపీ రీజనల్ కో–ఆర్డినేటర్, రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి చేతుల మీదుగా క్షీరాభిషేకం చేశారు. ఆనందరావు మాట్లాడుతూ జీవో నంబర్ 36 ద్వారా పారిశుద్ధ్య కార్మికులకు రూ.21వేలు, యూజీడీ, పీహెచ్ డ్రైవర్లకు రూ.24,500లకు వేతనాలు పెంచారని తెలిపారు. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఔట్‌సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులు, యూజీడీ కార్మికులు, పీహెచ్ డ్రైవర్లకు జీతాలు పెంచిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందని చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వంలో పారిశుద్ధ్య కార్మికులకు రూ.వెయ్యి పెంచడానికి అనేక ఇబ్బందులు పెట్టారని, కానీ ఈ ప్రభుత్వంలో రూ.9వేలు పెంచారని, అందుకు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రికి రుణపడి ఉంటారని తెలిపారు. వైఎస్సార్‌సీపీ విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్, విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకుడు మళ్ల విజయప్రసాద్, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, యూనియన్ నాయకులు ఆర్.సత్యం, కనకరాజు, రామకృష్ణ, శ్రీను, ప్రసాద్, రఘు తదితరులు పాల్గొన్నారు.

నేడు పల్స్ పోలియో

రాష్ట్రమంతటా విజయవంతంగా నిర్వహించాలి

- కలెక్టర్లు, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులకు సీఎస్ జవహర్‌రెడ్డి ఆదేశం
- రాష్ట్రంలో ఐదేళ్లలోపు చిన్నారులు 53,35,519 మంది
- 37,465 పోలియో బూత్‌లు 1,693 మొబైల్, 1,087 ట్రాన్సిట్ టీమ్‌లు సిద్ధం
- బస్టాండ్‌లు, రైల్వేస్టేషన్లలోనూ పోలియో చుక్కలు వేసేలా ఏర్పాట్లు
- మిగిలినవారికి 4, 5, 6 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు



సాక్షి, అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం నేషనల్ ఇమ్యునైజేషన్ డే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్‌రెడ్డి జిల్లా కలెక్టర్లు, వైద్య, ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. సీఎస్ తన క్యాంపు కార్యాలయం నుంచి శనివారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పల్స్ పోలియో ఇమ్యునైజేషన్‌పై సమీక్షించారు. సీఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదేళ్లలోపు చిన్నారులు 53,35,519 మంది ఉన్నారని తెలిపారు. వారికి పోలియో చుక్కలు వేసేందుకు 37,465 పోలియో బూత్‌లను, 1,693 మొబైల్ టీమ్‌లను, 1,087 ట్రాన్సిట్ టీమ్‌లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆదివారం బూత్‌ల వారీగా పోలియో చుక్కలు వేస్తారని పేర్కొన్నారు. ఇంకా ఎవరైనా మిగిలితే వారి కోసం గ్రామీణ ప్రాంతాల్లో 4, 5 తేదీల్లో, పట్టణాల్లో 4 ,5, 6 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయాలని సీఎస్ ఆదేశించారు. ముఖ్యంగా పట్టణాల్లోని మురికివాడలు, సంచార జాతులు నివసించే ప్రాంతాలు, ఇటుక బట్టీలు, నిర్మాణ పనులు జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు, ఇతర రద్దీ ప్రాంతాల్లో మొబైల్ టీమ్‌ల ద్వారా పోలియో చుక్కలు వేయించాలన్నారు. వైద్య, ఆరోగ్యశాఖతోపాటు విద్యా, స్త్రీ శిశు సంక్షేమ, మున్సిపల్, పంచాయతీరాజ్, ఆర్టీసీ తదితర శాఖలు సమన్వయంతో పని చేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా ఐదేళ్లలోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసేందుకు వైద్య, ఆరోగ్య శాఖ అన్ని ఏర్పాట్లు చేసింది. రాష్ట్రంలోని ఐదేళ్ల పిల్లల సంఖ్య ఆధారంగా 67,76,100 డోస్‌ల వ్యాక్సిన్‌ను అన్ని జిల్లాలకు పంపిణీ చేసింది.

తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు

పల్స్ పోలియోతోపాటు మూడవ దశ భూముల రీ సర్వే, ఈనాం, అసైన్డ్ భూములు, ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్, కరువు మండలాల్లో ఉపాధి హామీ పనులు, తాగునీరు, ఎంఎస్ఎంఈ క్లస్టర్లు, పరిశ్రమలకు భూముల కేటాయింపు, పప్పు దినుసులు, ఆయిల్ సీడ్స్ సేకరణ, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీపై కూడా కలెక్టర్లతో సీఎస్ సమీక్షించారు. కరువు మండలాల్లో ఉపాధి హామీ పథకం కింద 100 రోజులు పని దినాలను తప్పనిసరిగా కల్పించాలని కలెక్టర్లను సీఎస్ ఆదేశించారు. ఎక్కడా తాగునీటి ఇబ్బంది రాకుండా ముందుజాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. కనీస మద్దతు ధరకు రైతుల నుంచి మినుములు, పెసలు, వేరుశెనగ వంటివి కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడాలని, ధరలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. వివిధ పరిశ్రమలు సకాలంలో ఏర్పాటయ్యేందుకు వీలుగా భూములు కేటాయించాలని చెప్పారు.

కొత్త చట్టాలతో పేదలకు న్యాయం

న్యాయ సంహిత సెమినార్‌లో మాజీ సీజేఐ యూయూ లలిత్

సాక్షి, హైదరాబాద్: కొత్త చట్టాలతో పేదలకు న్యాయం మరింత త్వరితగతిన దక్కుతుందని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యూయూ లలిత్ పేర్కొన్నారు. దీనిపై సెమినార్ నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు. ఈ విషయంలో న్యాయమూర్తులు, న్యాయవాదులే కాకుండా అధికారులు, ప్రజలు కూడా అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ముంబై పేలుళ్ల లాంటి కీలక కేసులను ఆధారాలతో సహా నిరూపించడంలో, నేరపూరిత కుట్రను బహిర్గతం చేయడంలో కొత్త చట్టాలు ఉపయోగపడతాయని జస్టిస్ లలిత్ చెప్పారు. ఇండియా ఫౌండేషన్, నల్సార్ యూనివర్సిటీ సంయుక్తంగా శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన భారతీయ న్యాయ సంహిత–2023 సెమినార్‌కు హాజరైన ఆయన కీలకోపన్యాసం చేశారు. జూలై నుంచి కొత్త ఇండియన్ పీనల్ కోడ్ భారతీయ న్యాయ సంహిత అమల్లోకి రానుందని నల్సార్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ శ్రీకృష్ణదేవరావు తెలిపారు. బ్రిటీష్ కాలం నుంచి ఇండియన్ పీనల్ కోడ్ అమల్లో ఉందని... కాలానుగుణంగా పలు కొత్త చట్టాలతో న్యాయ సంహిత రూపొందిందన్నారు. స్వాతంత్య్రం రాకముందు చట్టాలైన ఇండియన్ పీనల్ కోడ్, ఎవిడెన్స్ యాక్ట్, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లను మారుస్తూ భారతీయ న్యాయ సంహిత, భారతీయ సాక్ష్య, భారతీయ నాగరిక్ సురక్షా సంహితను కేంద్రం అమల్లోకి తీసుకురానుందని మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు చెప్పారు.

తెలంగాణ

సీనియర్లు.. ఎదురు'తన్నులు'

టీడీపీ రెండవ జాబితా కోసం పడిగాపులు

- దేవినేని ఉమకు సీటు కష్టమేనంటున్న బాబు
- ఇరకాటంలో యరపతినేని, పొత్తు పోటులో బండారు సత్యనారాయణ
- స్థానిక నేతల వ్యతిరేకతతో చింతమనేనికి ఎసరు
- ఇరకాటంలో జేసీ బ్రదర్స్
- ఎంపీ సీట్లపైనా చంద్రబాబు దోబూచులాట
- బీజేపీతో పొత్తుపై స్పష్టత వచ్చేదాకా ఏమీ చెప్పలేనంటున్న బాబు









సాక్షి, అమరావతి: తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకులకు అవమానాలే తప్ప సీట్లు దక్కే పరిస్థితి లేదు. సమీకరణలు, పొత్తుల పేరుతో సుదీర్ఘకాలం పార్టీ కోసం పని చేసిన వారిని చంద్రబాబు పక్కనపెడుతున్నారు. తొలి జాబితాలో చాలామందికి సీటు నిరాకరించగా వారికి దాదాపు అవకాశం దక్కే పరిస్థితి కనిపించడం లేదు. దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కు సీటు నిరాకరించిన చంద్రబాబు ఆయన కుటుంబంలో ఒకరికి సీటు ఇచ్చే యోచనలో ఉన్నారు. నియోజకవర్గంలో సొంత పార్టీ నేతల నుంచి వ్యతిరేకత వస్తుందనే సాకుతో చింతమనేనిని పక్కనపెట్టారు. చంద్రబాబుకు గట్టి మద్దతుదారుగా ఉన్న తనకు తగిన గుణపాఠం చెప్పారని ఆయన రగిలిపోతున్నారు. చింతమనేని స్థానంలో ఆయన కుమార్తెకి సీటు ఇచ్చే ఆలోచన చేస్తున్నారు. దీంతో తనను అవమానిస్తున్నారని, పార్టీ కోసం ఇన్నాళ్లూ పని చేయించుకుని ఇప్పుడు పక్కనపెడితే సహించేది లేదని హెచ్చరిస్తున్నారు. మరోవైపు ఉత్తరాంధ్ర కీలక నేత, మాజీ మంత్రి కళా వెంకట్రావుకు సీటు ఖరారు చేయని చంద్రబాబు ఆయన మద్దతుదారులను సైతం పక్కన పెట్టారు. యువకులకు ప్రాధాన్యత ఇవ్వాలనే కోణంలో ఆయనకు సీటు ఇవ్వకూడదని భావిస్తున్నట్లు చెబుతున్నారు. అయ్యన్నపాత్రుడు వంటి వారికి సీటిచ్చి తనను కాదనడం అవమానించడమేనని ఆయన భావిస్తున్నారు. అధికారంలోకి వస్తే ఎమ్మెల్సీ ఇస్తామని కళాకు సర్దిచెబుతున్నా ఆయన మాత్రం ఒప్పుకోకుండా తన సంగతి తేల్చాలని పట్టుబడుతున్నారు.

లాబీయింగ్ వదలని గంటా.. చంద్రబాబు ససేమిరా !

మరో సీనియర్ నేత గంటా శ్రీనివాసరావు పరిస్థితి మరీ ఇరకాటంగా మారింది. ఆయన్ను విజయనగరం జిల్లా చీపురుపల్లి ఎమ్మెల్యే స్థానం నుంచి పోటీ చేయించాలని ఒత్తిడి చేస్తుండడంతో ఆయన ధన బలం, తన సామాజికవర్గ బలాన్ని చూపిస్తూ అధిష్టానాన్ని బెదిరించే ప్రయత్నం చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. కానీ చంద్రబాబు మాత్రం గంటాను విజయనగరం పంపించడానికి నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. గంటా మాత్రం భీమిలి స్థానం కోసం అన్ని రకాలుగా లాబీయింగ్ చేస్తూనే ఉన్నారు. జనసేన పొత్తులో విశాఖ జిల్లా పెందుర్తిలో తన సీటు ఎగిరిపోతుండడంతో అక్కడి మాజీ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి అగ్గిమీద గుగ్గిలమవుతున్నారు. తనకు సీటు ఇవ్వకపోతే తన తడాఖా చూపిస్తానని హెచ్చరిస్తున్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు స్థానంలో వలస నేత వసంత కృష్ణప్రసాద్‌కు మైలవరంలో అవకాశం ఇస్తుండడంతో ఆ పార్టీలో గందరగోళం నెలకొంది. తనకు చంద్రబాబు సీటు ఖరారు చేశారని కృష్ణప్రసాద్ అందరికీ చెబుతూ మద్దతు కోరుతున్నారు. దేవినేని ఉమా మాత్రం చివరి నిమిషంలో అయినా తనకే సీటు ఖరారు చేస్తారనే ఆశతో తిరుగుతున్నారు. కానీ చంద్రబాబు మాత్రం ఉమాను పక్కన పెట్టినట్లు ప్రచారం జరుగుతోంది.

యరపతినేనికి ఎసరే!

ఉమ్మడి గుంటూరు జిల్లాలో సీనియర్ నాయకుడు యరపతినేని శ్రీనివాసరావును గురజాల నుంచి తప్పించాలనే నిర్ణయంతో పల్నాడు ప్రాంత టీడీపీలో అయోమయం నెలకొంది. యరపతినేని స్థానంలో వలస నేత జంగా కృష్ణమూర్తిని పోటీకి దించేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఆయనకు మింగుడుపడడంలేదు. ఆయన్ను నర్సరావుపేట ఎమ్మెల్యే స్థానం నుంచి పోటీ చేయించాలనే ఆలోచన చేస్తున్నా దానిపైనా స్థానికంగా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. దీంతో ప్రస్తుతం యరపతినేని గాల్లో ఉన్నారు. మరోవైపు పొత్తులో తెనాలి సీటు జనసేకు పోవడంతో మాజీ మంత్రి ఆలపాటి రాజా తన పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నా ఆయన్ను పట్టించుకున్న వారే లేరు.

టీడీపీలో తిరుగుబావుటా

- బాబు నమ్మించి గొంతుకోశారని డోన్ ఇన్‌చార్జి ధర్మవరం ధ్వజం
- పెనుకొండలో బీకే పార్థసారథి ఇంటి వద్ద నాయకుల ఘెరావ్
- అనకాపల్లి ఎంపీ టికెట్ స్థానికులకే ఇవ్వాలని ఆదారి డిమాండ్
- రాజమండ్రి రూరల్ సీటు ప్రకటనపై వేచి చూస్తానన్న గోరంట్ల



డోన్ పాతబస్టాండ్‌లో ధర్మవరం సుబ్బారెడ్డి వర్గీయుల ప్రదర్శన

డోన్/పెనుకొండ/అనకాపల్లి/రాజమహేంద్రవరం రూరల్: టికెట్ల ప్రకటనపై టీడీపీలో నిరసన సెగలు ఎగసిపడుతున్నాయి. అసంతృప్త నేతలు తిరుగుబావుటా ఎగరవేస్తున్నారు. చంద్రబాబు తీరుపై ధ్వజమెత్తుతున్నారు. చంద్రబాబు తనను నమ్మించి గొంతు కోశారని టీడీపీ నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గ ఇన్‌చార్జి ధర్మవరం సుబ్బారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గత శుక్రవారం టీడీపీ డోన్ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి వర్గీయులు డోన్‌లో పోటాపోటీ బలప్రదర్శన నిర్వహించగా, సీటు దక్కని ధర్మవరం సుబ్బారెడ్డి శనివారం భవిష్యత్ కార్యచరణ పేరుతో వేలాది మందితో ప్రదర్శన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మూడేళ్ల పాటు పార్టీ బలోపేతానికి కష్టపడ్డానని వివరించారు. 40 ఏళ్లుగా కోట్ల, కేఈ వర్గాలకు విధేయునిగా ఉన్నానే తప్ప వారికి ఏనాడూ వెన్నుపోటు పొడవలేదని పేర్కొన్నారు. ఆ రెండు కుటుంబాలు పార్టీ ఇన్‌చార్జిగా ఉండేందుకు ఇష్టపడకపోవడంతోనే బాబు తనకు బాధ్యత అప్పగించారని గుర్తుచేశారు. ఇప్పుడు మూడేళ్ల తర్వాత తనతో మాట మాత్రమైనా చెప్పకుండా అభ్యర్థిగా కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డిని ప్రకటించడం దారుణమన్నారు. బాబు తన గొంతు కోశారని కన్నీటి పర్యంతమయ్యారు. తన రెక్కల కష్టంతో పార్టీని బతికించానని, ఇప్పుడు ఎవరో వచ్చి ఫలాలు పొందాలనుకుంటే తాను చూస్తూ ఊరుకోబోనన్నారు.

బీకే ఇంటి వద్ద ఉద్రిక్తత

శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ టీడీపీ మాజీ ఎమ్మెల్యే బీకే పార్థసారథి ఇంటి వద్ద శనివారం ఉద్రిక్తత నెలకొంది. బీకేకు టికెట్ ఇవ్వకపోవడంతో ఆగ్రహంగా ఉన్న ఆయన వర్గీయులు పార్టీ పరిశీలకుడితోపాటు ఇతర నేతలను ఘెరావ్ చేశారు. పార్థసారథికి సర్దిచెప్పేందుకు శనివారం ఉమ్మడి అనంతపురం జిల్లా టీడీపీ పరిశీలకుడు కోవెలమూడి రవీంద్ర, మరికొందరు నాయకులు పెనుకొండలోని బీకే ఇంటికి వచ్చారు. అప్పటికే అక్కడికి చేరుకున్న బీకే మద్దతుదారులు తమ నేతకే టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎంపీ టికెట్ ఇచ్చే ఆలోచనలో చంద్రబాబు ఉన్నారని వారు సర్దిచెప్పబోగా.. ఎంపీ టికెట్‌కు ఒప్పుకోబోమని, ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి తీరాలని పట్టుబట్టారు. రవీంద్రతోపాటు ఇతర నాయకులను చుట్టుముట్టారు. దీంతో రవీంద్ర, ఇతర నాయకులు వెనుదిరిగేందుకు యత్నించారు. అయినా వదలని బీకే వర్గీయులు వారి వెంట పడ్డారు. వాహనాలను చుట్టుముట్టి ముందుకు వెళ్లనీయకుండా ఘెరావ్ చేశారు. లోకేష్, చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో రవీంద్ర, ఇతరులు అక్కడి నుంచి జారుకున్నారు.

దిలీప్‌చక్రవర్తి అభ్యర్థిత్వాన్ని అంగీకరించబోం

టీడీపీ అనకాపల్లి ఎంపీ టికెట్‌ను స్థానికులకే ఇవ్వాలని, బైరా దిలీప్ చక్రవర్తి అభ్యర్థిత్వాన్ని తాము అంగీకరించబోమని ఆ పార్టీ సీనియర్ నాయకుడు, సమైక్య ఉద్యమ నేత ఆదారి కిషోర్ కుమార్ స్పష్టం చేశారు. అనకాపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. టీడీపీ అధిష్టానం స్థానికులకే టికెట్ ఇవ్వాలి, లేకుంటే తాను తన భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని పేర్కొన్నారు. చంద్రబాబు, లోకేష్ సభలకు, పాదయాత్రలకు వారు ఇక్కడికి వచ్చినప్పుడు తన సొంత డబ్బులతో మూడు బస్సులు తిప్పానని, ప్రస్తుతం జరుగుతున్న టీడీపీ సమావేశాలకూ బస్సులు తిప్పుతున్నానని చెప్పారు. ఆరు నెలల క్రితం చంద్రబాబుతో అనకాపల్లి ఎంపీ టిక్కెట్ కోసం చర్చించానని, ఈసారి టికెట్ తనకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొణత్యాన అప్పలరాజు, దాడి అప్పలనాయుడు, ఎ.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రకటించే వరకూ వేచి చూస్తా: గోరంట్ల

టీడీపీ, జనసేన కలిసి ప్రయాణం చేస్తేనే రాష్ట్రం మళ్లీ బాగు పడుతుందని ప్రజలు భావిస్తున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. నగరంలోని తన నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019లో ఏం జరిగింది, ఇప్పుడు తన బలమేమిటనే విషయాలను పవన్ కళ్యాణ్ జెండా సభలో వివరించారని, పవన్ తన పార్టీని నెమ్మదిగా బలోపేతం చేసుకుందామని చెప్పారని, ముద్రగడ, జోగయ్యల గురించి తానేమీ చెప్పలేనని పేర్కొన్నారు. రాజమహేంద్రవరం రూరల్ సీటుపై అధినేతలు ప్రకటించే వరకూ వేచి చూస్తానని చెప్పారు. చంద్రబాబు, పవన్‌లను విడదీసేందుకు కొందరు తీవ్ర ప్రయత్నాలు చేశారని ఆరోపించారు.

ఇచ్చుకో.. దండుకో

▶ మొదటి పేజీ తరువాయి

మరికొందరికి భరోసా కల్పిస్తున్నారు. విభజన తర్వాత 2014 ఎన్నికల్లో భారీగా నిధులు సమకూర్చిన నారాయణ విద్యా సంస్థల అధినేత పొంగూరు నారాయణను ఎమ్మెల్సీని చేసి, రాజధాని నిర్మాణంతో ముడిపడిన కీలకమైన పురపాలక పట్టణాభివృద్ధి శాఖ అప్పగించానని గుర్తు చేస్తున్నారు. రాజధాని ప్రాంతంలో ఇన్‌సైడర్ ట్రేడింగ్‌కు పాల్పడిన భారీ ఎత్తున భూములు కాజేసిన నారాయణ.. ఇన్నర్ రింగ్ అలైన్‌మెంట్ మార్చేసి, రాజధానిలో తాత్కాలిక నిర్మాణాలతోపాటు స్టార్టప్ ఏరియా ప్రాజెక్టు, శాశ్వత నిర్మాణల పనుల టెండర్లు, టిడ్కో గృహాల టెండర్లలో భారీ ఎత్తున అవినీతికి పాల్పడి వేలాది కోట్ల రూపాయాలను కొల్లగొట్టాడు.. అవన్నీ ఇపుడు కేసులై మెడకు చుట్టుకున్నాయనుకోండి.. అది వేరే సంగతి...



పెమ్మసాని నుంచి అమిలినేని దాకా..



కేశినేని చిన్ని



పెమ్మసాని

గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ రాజకీయాల నుంచి నిష్క్రమించడంతో ఆ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసేందుకు టీడీపీ సీనియర్ నేత, ట్రాన్స్‌ట్రాయ్ అధినేత రాయపాటి సాంబశివరావు ఆసక్తి చూపారు. పోలవరం హెడ్ వర్క్స్ పనులను 2013లో దక్కించుకున్న రాయపాటి మొబిలైజేషన్ అడ్వాన్సుగా ప్రభుత్వం నుంచి తీసుకున్న సొమ్ములో రూ.150 కోట్లు 2014 ఎన్నికల్లో చంద్రబాబుకు ఇవ్వడం వల్లే నరసరావుపేట లోక్‌సభ స్థానం అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారని రాయపాటి తనయుడు రాయపాటి రంగరావు ఇటీవల అంగీకరించారు. ట్రాన్స్‌ట్రాయ్ దివాలా తీయడం, రాయపాటి ఆర్థికంగా కుదేలవడంతో ఈసారి టికెట్ ఇచ్చేది లేదని చంద్రబాబు కుండ బద్దలు కొట్టేశారట. తెనాలికి చెందిన ఎన్నారై పెమ్మసాని చంద్రశేఖర్ భారీ ఎత్తున పెట్టుబడి పెడుతుండడంతో ఆయనను గుంటూరు లోక్‌సభ అభ్యర్థిగా ఖరారు చేశారు. ఇదే రీతిలో పెట్టుబడి పెట్టడంతో గుడివాడ నియోజకవర్గంలో సీనియర్ నేత రావి వెంకటేశ్వరరావును పక్కన పెట్టి టీడీపీ అభ్యర్థిగా ఎన్నారై వెనిగండ్ల రామును.. విజయవాడ లోక్‌సభ అభ్యర్థిగా కేశినేని చిన్నిలను చంద్రబాబు ఎంపిక చేశారు. నెల్లూరు జిల్లాలో ఉదయగిరి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావును పక్కన పెట్టి.. పెట్టుబడి పెట్టిన ఎన్నారై కాకర్ల సురేష్‌ను చంద్రబాబు ఎంపిక చేశారు. రాష్ట్రంలో 2014–19 మధ్య అధికారంలో ఉన్నప్పుడు హంద్రీ–నీవా రెండో దశ పనుల్లో పాత కాంట్రాక్టర్లపై 60–సీ నిబంధన కింద తొలగించి.. మిగిలిన పనుల అంచనా వ్యయాన్ని భారీగా పెంచేసి అమిలినేని సురేంద్రబాబుకు చెందిన ఎస్సార్ కన్‌స్ట్రక్షన్స్‌కు కట్టబెట్టిన చంద్రబాబు.. భారీ ఎత్తున కమీషన్లు వసూలు చేసుకున్నారు. ఇప్పుడు కాంట్రాక్టర్ అమిలినేని సురేంద్రబాబు పెట్టుబడి పెట్టడంతో అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గం నియోజకవర్గంలో సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరికి మొండి చేయిచూపారు. అమిలినేని సురేంద్రబాబును అభ్యర్థిగా ఖరారు చేశారు.

ఈసారి నారాయణ వాటా రూ.900 కోట్లు..



నారాయణ విద్యాసంస్థల అధినేత పొంగూరు నారాయణ 2014 వరకూ చంద్రబాబు ఆర్థిక వ్యవహారాలను పరోక్షంగా చూశారు.. ఆ ఎన్నికల్లో టీడీపీకి భారీ ఎత్తున నిధులు సమకూర్చారు. భారీ ఎత్తున ధనం వెదజల్లడంతో 2014 ఎన్నికల్లో కేవలం 5 లక్షల ఓట్ల తేడాతో టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి అధికారంలోకి వచ్చింది. మంత్రివర్గంలో నారాయణకు కీలకమైన పురపాలక పట్టణాభివృద్ధి శాఖను కేటాయించిన చంద్రబాబు.. ఆ తర్వాత ఎమ్మెల్సీని చేశారు. ఐదేళ్ల పాటు ఆకాశమే హద్దుగా చెలరేగిన నారాయణ భారీ ఎత్తున ప్రభుత్వ ఖజానాను.. ప్రజల ఆస్తులను దోచేశారు. గత ఎన్నికల్లో నెల్లూరు అర్బన్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఘోరంగా ఓడిపోయిన నారాయణ.. వచ్చే ఎన్నికల్లో అదే స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. టీడీపీకి ఎన్నికల ఖర్చుల కోసం ఇప్పటికే ప్రజల నుంచి మార్వాడీలు, వ్యాపారుల నుంచి రూ.650 కోట్లను సమీకరించిన నారాయణ చేర్చాల్సిన చోటకు చేర్చారు. వారం క్రితం మార్కాపురం, కందుకూరు, గిద్దలూరు నియోజకవర్గాల్లో వ్యాపారుల నుంచి రూ.2 నుంచి రూ.3ల వడ్డీకి మరో రూ.250 కోట్లను సమీకరించిన నారాయణ టీడీపీకి ఎన్నికల నిధి కింద అందజేశారు. మొత్తమ్మీద ఈసారి తన వాటాగా నారాయణ రూ.900 కోట్లు సమకూర్చారని టీడీపీ వర్గాలే చెబుతున్నాయి.

హైదరాబాద్‌లో మకాం వేసి రాయ'బేరాలు'..

హైదరాబాద్‌లో మకాం వేసిన తండ్రీకొడుకులు చంద్రబాబు, లోకేష్‌లు పెట్టుబడిదారులతో రాయబారాలు.. బేరసారాలు జరుపుతున్నారు. ఇప్పుడు పెట్టుబడి పెట్టండి.. కోరుకున్న స్థానం నుంచి పోటీ చేయండి.. అధికారంలోకి వస్తే దొరికినంత దోచుకోవడానికి వెసులుబాటు కల్పిస్తా అంటూ ఎన్నారైలు, రియల్టర్లు, కాంట్రాక్టర్లు, వ్యాపారులతో చంద్రబాబు రాయబారాలు నడుపుతున్నారు. ఎన్నికల్లో పోటీ చేయకపోయినా ఫర్వాలేదు.. పెట్టుబడి పెడితే అధికారంలోకి వచ్చాక భారీ ఎత్తున దోచుకోవడానికి అవకాశం కల్పిస్తానంటూ రాజకీయాల నుంచి నిష్క్రమించిన ఆపార్టీ ప్రజాప్రతినిధితోనూ చంద్రబాబు బేరసారాలు జరిపినా ఫలితం రాలేదని టీడీపీ సీనియర్ నేత ఒకరు తెలిపారు.

ఓటమి భయంతో పెట్టుబడిదారులు వెనుకంజ..

ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ శ్రేణులను సన్నద్ధం చేయడానికి జనవరి 27న భీమిలి.. గత నెల 3న దెందులూరు.. గత నెల 18న రాప్తాడులో నిర్వహించిన సిద్ధం సభలకు సముద్రంతో పోటీ పడుతూ జనం పోటెత్తడంతో ఒకదానికి మించి మరొకటి గ్రాండ్ సక్సెస్ అయ్యాయి. ఉమ్మడి, తెలుగు రాష్ట్రాల చరిత్రలో రాప్తాడు సభ అతి పెద్ద ప్రజా సభగా నిలిచింది. సార్వత్రిక ఎన్నికలక ముందే వైఎస్సార్‌సీపీ సునామీ సృష్టించడం ఖాయమని రాప్తాడు 'సిద్ధం' సభతో తేలిపోయిందని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. టైమ్స్ నౌ, జీన్యూస్, రిపబ్లిక్ టీవీ, జన్‌మత్, జనాధార్ ఇండియా వంటి జాతీయ మీడియా సంస్థలు నిర్వహించిన ప్రీపోల్ సర్వేల్లో ఫ్యాన్ ప్రభంజనం సృష్టించడం ఖాయమని.. మళ్లీ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావడం తథ్యమని వెల్లడించాయి. టీడీపీ–జనసేన పొత్తులో సీట్ల పంపకాల 'లెక్క' తేలాక ఇరు పక్షాలు తొలి సారిగా ఉమ్మడిగా పశ్చిమగోదావరి జిల్లాలో తాడేపల్లిగూడెంలో గత నెల 28న 'తెలుగుజన విజయకేతన జెండా' సభకు జనం మొహం చాటేయడంతో అట్టర్ ఫ్లాప్ అయ్యింది. అవకాశవాదంతో పొత్తు పెట్టుకోవడం వల్లే ఆ రెండు పక్షాలు ఉమ్మడిగా నిర్వహించిన తొలి సభలోనే జనం ఛీకొట్టారని.. ఎన్నికల్లో టీడీపీ–జనసేన కూటమి ఘోరంగా ఓడిపోతుందనడానికి ఇది సంకేతమని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ప్రజాక్షేత్రంలో వాస్తవ పరిస్థితిని పసిగట్టిన పెట్టుబడిదారులు ఓటమి భయంతో టీడీపీలో చేరేందుకు ఇప్పుడు వెనుకంజ వేస్తున్నారు.

వైఎస్సార్‌సీపీలో సీట్లు దక్కని వారితో చేరికల డ్రామాలు..

వ్యక్తిగత కారణాలతో.. టికెట్లు దక్కక వైఎస్సార్‌సీపీని వీడిన వారిని చేర్చుకోవడం ద్వారా టీడీపీకి క్రేజ్ ఉందని చూపి పెట్టుబడిదారులను సమ్మోహనపరిచేందుకు చంద్రబాబు ఎత్తులు వేస్తున్నారు. ఈ క్రమంలోనే వ్యక్తిగత కారణాలతో.. టిక్కెట్లు దక్కక వైఎస్సార్‌సీపీని వీడిన లావు కృష్ణదేవరాయలు, వసంత కృష్ణప్రసాద్, జంగా కృష్ణమూర్తి వేమిరెడ్డి ప్రభాకరరెడ్డిలకు చంద్రబాబు టీడీపీ తీర్థం ఇచ్చారు. ఇందులో పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపిన వేమిరెడ్డి ప్రభాకరరెడ్డిని నెల్లూరు లోక్‌సభ అభ్యర్థిగా, ఆయన భార్య ప్రశాంతిని కోవూరు అభ్యర్థిగా.. లావు కృష్ణదేవరాయలును నరసరావుపేట లోక్‌సభ అభ్యర్థిగా.. వసంత కృష్ణప్రసాద్‌ను మైలవరం అభ్యర్థిగా చంద్రబాబు ఖరారు చేశారని టీడీపీ వర్గాలు వెల్లడించాయి.

జగన్‌ను గెలిపించాలి.. జనం గెలవాలి

▶ మొదటి పేజీ తరువాయి

ఇంతకాలం కొట్లాడామని, అయితే సీఎం వైఎస్ జగన్ బీసీలకు ఏకంగా 70 శాతం పదవులు ఇచ్చి సంఘ సంస్కర్తగా నిలిచారని అన్నారు. ఇటీవల తాను కర్ణాటక, తమిళనాడు ముఖ్యమంత్రులను కలిసినప్పుడు.. బీసీలైన మీరు బీసీలకు 50 శాతం పదవులు ఎందుకివ్వలేకపోతున్నారు? అని అడిగితే వాళ్లు ఇచ్చిన సమాధానం ఆశ్చర్యం కలిగించిందన్నారు. మేము 40 శాతం పదవులు ఇవ్వడానికే ఇబ్బందులు పడ్డామని, మీ ముఖ్యమంత్రిలాగా మేము బీసీలకు పదవులు ఇస్తే మా రాష్ట్రాల్లో సంపన్న వర్గాలు మమ్మల్ని సీఎం సీటులో కూర్చోనీయవని చెప్పారన్నారు. సీఎం వైఎస్ జగన్ మాదిరిగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఆర్థిక, రాజకీయ, సామాజిక ప్రాధాన్యత ఇవ్వాలంటే ఎంతో ధైర్యం, సాహసం ఉండాలన్నారు. సీఎం వైఎస్ జగన్ అమలు చేస్తున్న సామాజిక న్యాయాన్ని దేశం మొత్తం కీర్తిస్తోందన్నారు.

మానవ వనరుల అభివృద్ధే అసలైన అభివృద్ధి

విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్(నాని) మాట్లాడుతూ.. మానవ వనరుల అభివృద్ధే అసలైన అభివృద్ధి అని నమ్మి దానిని రాష్ట్రంలో అమలు చేసి చూపించిన గొప్ప నాయకుడు సీఎం వైఎస్ జగన్ అని కొనియాడారు. సీఎం జగన్ రాష్ట్రంలో విద్యార్థులకు ఇంగ్లిష్ మీడియంతో కూడిన నాణ్యమైన విద్య, ప్రజలకు ఆరోగ్యం, పేదలకు సంక్షేమం అందిస్తున్న తీరు భారతదేశ చరిత్రలోనే ఒక సరికొత్త అధ్యాయం అన్నారు. చంద్రబాబు పోకడలతో విసిగిపోయిన తాను సీఎం జగన్ విధానాలు నచ్చి ఆయన వెంట నడుస్తున్నానని తెలిపారు. రాష్ట్రంలో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న సీఎం జగన్ సామాజిక న్యాయ విధాతగా పేరొందారని చెప్పారు. రాష్ట్రంలో సంక్షేమం తప్ప అభివృద్ధి లేదనే విమర్శల్లో నిజం లేదన్నారు. ఈ విషయంలో తాను కూడా మొదట అపోహ పడ్డానని, సీఎం జగన్ పాలనలో అభివృద్ధి బాగా జరిగిందనే విషయం తాను ప్రత్యక్షంగా చూసి తెలుసుకున్నానని చెప్పారు. తన లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో పర్యటించినపుడు గ్రామాల్లో ఆర్బీకేలు, గ్రామ సచివాలయాలు, డిజిటల్ లైబ్రరీలు, నాడు నేడు ద్వారా మారిన స్కూల్స్ కనిపించాయన్నారు. వాటి కోసం రూ.30 వేల కోట్లకు పైగా ఖర్చు చేసినట్టు గణాంకాలు స్పష్టంగా కన్పిస్తున్నాయని, ఇది కాదా అభివృద్ధి? అని నాని ప్రశ్నించారు. చంద్రబాబు ఐదేళ్ల కాలంలో రాష్ట్రానికి తాత్కాలిక సచివాలయం కడితే.. అదే సీఎం వైఎస్ జగన్ ప్రతి రెండు వేల మందికి ఒక సచివాలయాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. చంద్రబాబు ఓసీలకు ఇచ్చే ఎంపీ, ఎమ్మెల్యే సీట్లను బీసీలకు ఇచ్చి గెలిపించిన దాఖలాలు లేవన్నారు. సీఎం జగన్ మాత్రం ఓసీలకే పరిమితం అనుకున్న సీట్లు సైతం బీసీలకు కేటాయించి సోషల్ ఇంజనీరింగ్‌లో సరికొత్త భాష్యం చెప్పారని అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు, విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, విజయవాడ పశ్చిమ, మైలవరం నియోజకవర్గాల వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జిలు షేక్ ఆసీఫ్, సర్నాల తిరుపతిరావు, ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.మారేష్, ప్రధాన కార్యదర్శి రావులకొల్లు వెంకట మల్లేశ్వరరావు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వేముల బేబీరాణి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ జక్కా శ్రీనివాసరావు మాట్లాడారు. రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడిగా నియమితుడైన ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.మారేష్‌ను ఈ సందర్భంగా సన్మానించారు.



విజయవాడలో బీసీ కుల సంఘాల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ కేశినేని నాని

ఏపీలో కలుస్తామంటున్నారు..

ఏపీలో ప్రభుత్వ విద్యా సంస్థల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు వంటి అనేక కార్యక్రమాలు పట్ల పొరుగు రాష్ట్రాల్లోని సరిహద్దు జిల్లాల ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారని కృష్ణయ్య తెలిపారు. ఈ కార్యక్రమాలు చూసి తమిళనాడులోని కృష్ణగిరి జిల్లా, కర్ణాటకలోని బళ్లారి ప్రాంత వాసులు తమను ఆంధ్రాలో కలపాలని దీక్షలు చేశారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలను చంద్రబాబు ఓటు బ్యాంకుగా చూస్తే.. సీఎం జగన్ మాత్రం తన కుటుంబ సభ్యులుగా చూస్తున్నారని చెప్పారు. సీఎం జగన్ మరో 20 ఏళ్లపాటు ఏపీ ముఖ్యమంత్రిగా కొనసాగితే పేద వర్గాలు ధనవంతులుగా మారడం ఖాయమన్నారు. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు జరిగిన మంచిని ప్రతి ఇంటికి తిరిగి వివరించాలన్నారు. ఇది సీఎం జగన్ ఒక్కడి గెలుపుకోసం మాత్రమే కాదని, రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల గెలుపు కోసమే అని కృష్ణయ్య చెప్పారు.

టీడీపీ నేతలపై కిడ్నాప్ కేసు

- ఓ వ్యక్తిని తీవ్రంగా కొట్టి..రూ.14లక్షల బాండ్ రాయించుకున్న వైనం
- నిందితులను అరెస్టు చేసిన పోలీసులు

పులివెందుల: ఓ వ్యక్తిని కిడ్నాప్ చేసి తీవ్రంగా హింసించి.. అతనిచేత బలవంతంగా రూ.14 లక్షలకు బాండ్ రాయించుకున్న ఘటనలో పులివెందుల పోలీసులు శనివారం టీడీపీ నేతలను అరెస్టు చేశారు. వైఎస్సార్ జిల్లా పులివెందుల పోలీసుల కథనం మేరకు గుంటూరుకు చెందిన లంకపల్లి సాంబయ్య ఏపీ సెక్రటేరియట్‌లో ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌లో అటెండర్‌గా ఔట్‌సోర్సింగ్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. ఇతనిని 2022 మార్చిలో పులివెందుల బ్రాహ్మణపల్లికి చెందిన గోకనపల్లి హరివర్ధన్‌రెడ్డి అనే యువకుడు కలిసి తనకు ఉద్యోగం ఇప్పించాలని కోరాడు. దీంతో సాంబయ్య హైదరాబాద్‌లోని జాబ్ కన్సల్టెన్సీ నడుపుతున్న స్వప్నను కలవమని సలహా ఇచ్చాడు. హరివర్ధన్‌రెడ్డి, అతనిబావ వెంకటరెడ్డి, సాంబయ్య హైదరాబాద్ వెళ్లి స్వప్నను కలిశారు. స్వప్న హరివర్ధన్‌రెడ్డికి రైల్వే డిపార్ట్‌మెంట్‌లో టీటీఈ ఉద్యోగం ఇప్పిస్తానని, రూ.14లక్షలు డబ్బులు ఖర్చవుతుందని చెప్పి అందులో రూ.1.50 లక్షలు అడ్వాన్స్ రూపంలో తీసుకుంది. 45 నుంచి 120 రోజుల్లో ఉద్యోగం ఇస్తామని అగ్రిమెంట్ రాసుకున్నారు. రూ.14లక్షలను పలుదశల్లో హరివర్ధన్‌రెడ్డి, బావ వెంకటరెడ్డి స్వప్నకు చెల్లించారు. కొద్దిరోజుల తర్వాత స్వప్న గుంతకల్లు రైల్వేస్టేషన్ డిపార్ట్‌మెంట్‌లో హరివర్ధన్‌రెడ్డికి ఉద్యోగం ఇచ్చినట్లు నకిలీ పేపర్లు సృష్టించి ఇచ్చింది. ఆ పేపర్లు తీసుకుని గుంతకల్లు వెళ్లిన హరివర్ధన్‌రెడ్డి తాను మోసపోయినట్లు తెలుసుకున్నాడు. పులివెందులకు చెందిన టీడీపీ నేత అక్కులుగారి విజయ్‌కుమార్ రెడ్డి, హరివర్ధన్‌రెడ్డి, సాంబయ్య హైదరాబాద్ వెళ్లి స్వప్నను కలిశారు. ఆమె డబ్బులు కొద్ది రోజుల్లో ఏర్పాటు చేస్తానని చెప్పింది. డబ్బులు వెంటనే కావాలంటూ విజయ్‌కుమార్‌రెడ్డి సాంబయ్యను హైదరాబాద్ నుంచి పులివెందుల తీసుకొచ్చి తన ఇంట్లో నిర్బంధించాడు. టీడీపీ నేతలు వెంకటరమణారెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి కత్తులతో చంపుతామని బెదిరించి సాంబయ్యను తీవ్రంగా కొట్టారు. సాంబయ్యతో రూ.14లక్షల బాండ్లు రాయించుకుని మరికొన్ని ఖాళీ అగ్రిమెంట్ కాగితాలపై సంతకాలు చేయించుకుని వదిలేశారు. దీంతో సాంబయ్య పులివెందుల పోలీసులను ఆశ్రయించగా పోలీసులు విజయ్ కుమార్ రెడ్డి, అన్నారెడ్డి ప్రసాద్‌రెడ్డి, వెంకటరమణారెడ్డిపై కిడ్నాప్ కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

నేను పోటీలో లేను

- పి.గన్నవరం బరి నుంచి తప్పుకున్న మహాసేన రాజేష్



సాక్షి, అమలాపురం: పి.గన్నవరం టీడీపీ అభ్యర్థి సరిపెల్ల రాజేష్ కుమార్ (మహాసేన రాజేష్) అభ్యర్థిత్వంపై వెల్లువెత్తుతున్న విమర్శలకు టీడీపీ అధిష్టానం తలొగ్గింది. అభ్యర్థిని మార్చేందుకు సిద్ధమైంది. మార్పు విషయాన్ని రాజేష్ ద్వారానే సోషల్ మీడియా వేదికగా చెప్పించింది. మరోవైపు కొత్త అభ్యర్థి వేటలో పడింది. సొంత పార్టీ టీడీపీ, మిత్రపక్షం జనసేనతో పాటు హిందూ పరిరక్షణ సమితి మూకుమ్మడి విమర్శలు, తీవ్ర వ్యతిరేకతలు వ్యక్తం చేసిన నేపథ్యంలో తాను పోటీ నుంచి వైదొలుగుతున్నట్లు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి మహాసేన రాజేష్ శనివారం ప్రకటించారు. మరోవైపు ఏ సమయాన ఆయన్ను పి.గన్నవరం అభ్యర్థిగా టీడీపీ ప్రకటించిందో కానీ.. అప్పుడు రాజుకున్న చిచ్చు చల్లారలేదు. సొంత పార్టీ కేడర్ సైతం ఆయనను తీవ్రంగా వ్యతిరేకించింది. జనసేన కేడర్ అయితే విధ్వంసానికి దిగింది. అమలాపురం టీడీపీ పార్లమెంటరీ ఇన్‌చార్జి గంటి హరీష్ కుమార్ కారు అద్దాలను ధ్వంసం చేసింది.

● తెలంగాణ

వాయుసేన ఎన్‌టీఎస్‌కు 75 ఏళ్లు

సాక్షి, హైదరాబాద్: భారత వాయుసేనలో అత్యంత కీలకమైన నేవిగేషన్ ట్రైనింగ్ స్కూల్ (ఎన్‌టీఎస్) 75 ఏళ్ల పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా బేగంపేటలోని ఎయిర్‌ఫోర్స్‌స్టేషన్ పరిధిలోని ఎన్‌టీఎస్ లో నిర్వహించిన వేడుకల్లో కమాండింగ్ ఆఫీసర్ గ్రూప్ కెప్టెన్ మనోరంజన్‌దాస్, ట్రైనింగ్ కమాండ్ చీఫ్ ఎయిర్ ఆఫీసర్ ఎయిర్ మార్షల్ ఆర్.రాధిష్‌లు పాల్గొన్నారు. 1946లో రాయల్ ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో తొలిసారిగా నేవిగేషన్ యూనిట్‌ను ప్రారంభించినట్టు గుర్తు చేసుకున్నారు. తొలుత జోధ్‌పూర్‌లో, తర్వాత 1967లో బేగంపేట్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ ప్రాంతంలోకి నేవిగేషన్ అండ్ సిగ్నల్స్ స్కూల్‌ను తరలించినట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎయిర్‌ఫోర్స్ సిబ్బంది, మాజీ ఉద్యోగులు పాల్గొన్నారు.

రెచ్చిపోయిన మావోయిస్టులు

ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ నేత హత్య

చర్ల: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మావోయిస్టులు మరోమారు రెచ్చిపోయారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణాన ఆ రాష్ట్రంలో అధికార బీజేపీ నేతను హతమార్చారు. బీజాపూర్ జిల్లా కేంద్రానికి చెందిన బీజేపీ నేత కట్ల తిరుపతి (49) శుక్రవారం రాత్రి అదే జిల్లాలోని తోయినార్‌లో జరిగిన ఓ వివాహానికి హాజరై తిరిగి బీజాపూర్ బయల్దేరారు. మార్గమధ్యలో మావోయిస్టు పార్టీ యాక్షన్ టీమ్‌కు చెందిన నలుగురు సభ్యులు ఆయనను అడ్డగించి కత్తులతో పొడిచి పారిపోయారు. అపస్మారక స్థితిలో ఉన్న తిరుపతిని గుర్తించిన తోయినార్ గ్రామస్తులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు అంబులెన్స్‌లో బీజాపూర్ జిల్లా కేంద్రానికి తరలించారు. అక్కడ ఆయన చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందారు. ఈ ఘటనను బీజాపూర్ ఎస్పీ జితేంద్రయాదవ్ ధ్రువీకరించారు.

నిజామాబాద్ పీఎఫ్‌ఐ కేసులో మరో అరెస్టు

సాక్షి, హైదరాబాద్/జగిత్యాల క్రైం/మైదుకూరు: పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పీఎఫ్‌ఐ) నిజామాబాద్ కేసులో ఎన్‌ఐఏ అధికారులు మరో కీలక నిందితుడిని శనివారం అరెస్టు చేశారు. పీఎఫ్‌ఐ నార్త్ తెలంగాణ స్టేట్ సెక్రటరీగా పనిచేసిన జగిత్యాల జిల్లావాసి అబ్దుల్ సలీంను ఏపీలోని వైఎస్సార్ కడప జిల్లా మైదుకూరులో అదుపులోకి తీసుకున్నారు. అబ్దుల్ సలీంను పట్టిస్తే రూ. 2 లక్షల నగదు బహుమతి ఇస్తామని ఎన్‌ఐఏ గతంలో ప్రకటించింది. అబ్దుల్ సలీం పట్టుబడటంతో ఈ కేసులో అరెస్టుల సంఖ్య 15కు చేరిందని ఎన్‌ఐఏ శనివారం ఓ ప్రకటనలో వెల్లడించింది. దేశాన్ని 2047లోగా ఇస్లామిక్ దేశంగా మార్చాలన్న లక్ష్యంతో పీఎఫ్‌ఐని స్థాపించి దేశవ్యాప్తంగా ముస్లిం యువత హింసాత్మక ఘటనలకు పాల్పడేలా శిక్షణ ఇస్తున్నారు. ఈ సంస్థకు సంబంధించి తొలిసారిగా 2022 జూలైలో నిజామాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. దేశవ్యాప్తంగా ఈ నెట్‌వర్క్ విస్తరించి ఉండటం, ముస్లిం యువతకు శిక్షణ కొనసాగుతుండటంపై ఎన్‌ఐఏ అదే ఏడాది ఆగస్టులో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించింది. ఇప్పటికే ఈ కేసులో 2022 డిసెంబర్‌లో నమోదు చేసిన చార్జిషీట్‌లో అబ్దుల్ సలీం సహా మొత్తం 11 మంది నిందితుల పేర్లు చేర్చింది. ఆ తర్వాత 2023 మార్చిలో వేసిన అనుబంధ చార్జిషీట్‌లో మరో ఐదుగురు నిందితులను, డిసెంబర్‌లో వేసిన ఇంకో చార్జిషీట్‌లో మరో నిందితుడిని పేర్కొంది.

‘ఫ్యామిలీ’ డ్రామా!

కుటుంబానికి ఒక్క సీటే పేరుతో బాబు రాజకీయం

- అదే సూత్రంతో జేసీ, పరిటాల, అయ్యన్నలకు చెక్
- తమతోపాటు తమ వారసులకు సీట్లు ఇవ్వాలని కోరుతున్న ఆ కుటుంబాల సీనియర్లు
- పనబాకకు కూడా చెప్పిందొకటి, చేసేదొకటి
- ఒక కుటుంబంలో ఒకరికి మాత్రమే సీటిస్తానని చంద్రబాబు పట్టు
- కానీ, తన కుటుంబంలో మాత్రం నలుగురికి కేటాయింపు
- తనతో సహా తన కుమారుడు, బావమరిది, బావమరిది అల్లుడికి సీట్లు
- అలాగే, కింజరాపు కుటుంబంలోనూ ఇద్దరికి..
- మాకో నిబంధన, చంద్రబాబుకో నిబంధనా అంటూ సీనియర్ల రుసరుస

సాక్షి, అమరావతి: వచ్చే ఎన్నికల్లో సీట్ల కేటాయించడానికి చంద్రబాబు అనుసరిస్తున్న విధానంపై టీడీపీలో అసంతృప్తి పెల్లుబికుతోంది. ఒక కుటుంబంలో ఒకరికే సీటు ఇస్తానని ఆయన పెట్టిన నిబంధనతో పలువురు సీనియర్ నేతలు రగిలిపోతున్నారు. ఆ కుటుంబాల్లో ఒకరికే సీటు ఇచ్చేందుకు చంద్రబాబు ఈ సాకు చూపుతున్నా తాను కావాలనుకుంటే మాత్రం దానికి సడలింపు ఇచ్చేస్తున్నారు. దీనిపై సీనియర్లు తీవ్ర అసహనం వ్యక్తంచేస్తున్నారు. చంద్రబాబు తన కుటుంబంలో కావాల్సిన వారందరికీ సీట్లు ఇచ్చుకుంటూ పార్టీలోని సీనియర్లకు మాత్రమే ఈ రూలు పెడుతుండడాన్ని వారు జీర్ణించుకోలేకపోతున్నారు. నిజానికి.. చంద్రబాబు ఇప్పటికే తన కుటుంబంలో ముగ్గురికి సీట్లు ప్రకటించుకోగా, ఇంకో సీటు మలి జాబితాలో ప్రకటించనున్నారు. తనకు కుప్పం, తన కుమారుడు లోకేశ్‌కు మంగళగిరి, తన బావమరిది–వియ్యంకుడు బాలకృష్ణకి హిందూపురం సీట్లను కేటాయించుకున్నారు. మరో సీటును లోకేశ్ తోడల్లుడు, బాలకృష్ణ రెండో అల్లుడు భరత్‌కి ఎక్కడో ఒకచోట ఇవ్వడం ఖాయమైంది. ఇలా నాలుగు సీట్లు చంద్రబాబు తన కుటుంబానికి కేటాయించుకున్నారు. సీనియర్ల విషయానికి వచ్చేసరికి ఒకరికే సీటు ఇవ్వగలమని, కుటుంబంలో ఇద్దరికి ఇవ్వడం సాధ్యంకాదని తెగేసి చెబుతున్నారు. అదేమంటే పొత్తుల్లో సీట్లు తగ్గిపోయాయని వంకలు చెబుతున్నా సొంత కుటుంబానికి నాలుగు సీట్లు ఎలా ఇచ్చుకున్నారనే ప్రశ్నకు సమాధానంలేదు.



పరిటాల సునీత



శ్రీరామ్



జేసీ దివాకర్‌రెడ్డి



పవన్



అయ్యన్నపాత్రుడు



విజయ్

అయ్యన్నకు సీటు.. కొడుక్కి మొండిచేయి..

అనకాపల్లి జిల్లాలో మాజీమంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడికి నర్సీపట్నం సీటును ప్రకటించగా ఆయన కుమారుడు విజయ్‌కి సీటు ఇవ్వలేదు. అయ్యన్న తన కుమారుడికి అనకాపల్లి ఎంపీ సీటు ఇవ్వాలని ఎంత ఒత్తిడి చేసినా చంద్రబాబు పట్టించుకోలేదు. ఒక దశలో తనకు కాకుండా తన కుమారుడికి సీటు ఇవ్వాలని అయ్యన్న గట్టిగా కోరినా ఆయన మాట పెడచెవిన పెట్టారు. దీంతో కష్టకాలంలో పార్టీకి అండగా ఉండి, తీవ్ర ప్రతికూల పరిస్థితుల్లో టీడీపీకి కాపు కాసిన తమకు ఈ పరిస్థితి ఏమిటని ఆవేదనతో ఆయన కొద్దిరోజులు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. ఇప్పుడు తనకు నర్సీపట్నం సీటు ఇచ్చినా అయ్యన్న సంతృప్తిగా లేరు. తనకో నిబంధన, చంద్రబాబుకి మరో నిబంధనా అని అంటూ అంతర్గతంగా రగిలిపోతున్నట్లు ప్రచారం జరుగుతోంది.

జేసీ బ్రదర్స్‌కి ఝలక్..

ఇక ఉమ్మడి అనంతపురం జిల్లాలో జేసీ సోదరులకు కూడా చంద్రబాబు ఇదే తరహా ఝలక్ ఇచ్చారు. జేసీ సోదరులు గత ఎన్నికల్లోనూ తాము పక్కకు తప్పుకుని తమ కుమారులను బరిలోకి దింపారు. అనంతపురం ఎంపీ స్థానంలో దివాకర్ కుమారుడు పవన్, తాడిపత్రి ఎమ్మెల్యే స్థానంలో ప్రభాకర్‌రెడ్డి కుమారుడు అస్మిత్‌ని పోటీ చేయించారు. ఈ ఎన్నికల్లో అలాగే సీట్లు ఇవ్వాలని ఎంత లాబీయింగ్ చేసినా అస్మిత్ ఒక్కడికే సీటిచ్చి పవన్‌కి సీటు నిరాకరించారు. దీంతో జేసీ సోదరులు పైకి మామూలుగానే మాట్లాడుతున్నా లోలోన మాత్రం రగిలిపోతూ చంద్రబాబుపై మండిపడుతున్నారు.

పరిటాల కుటుంబానికి చెక్..

ఈ జిల్లాలోనే మరో సీనియర్ నేత పరిటాల సునీత కుటుంబానికి చంద్రబాబు షాకిచ్చారు. సునీతకు రాప్తాడు సీటు ప్రకటించి ఆమె కుమారుడు శ్రీరామ్‌కి సీటు నిరాకరించారు. ధర్మవరం సీటు తన కుమారుడికివ్వాలని పట్టుబట్టినా ఒక కుటుంబానికి ఒకే సీటు పేరుతో అతన్ని పక్కనపెట్టారు. దీంతో పరిటాల కుటుంబం కక్కలేక మింగలేక ఉండిపోయింది. ఇలా సీనియర్ల కుటుంబాలను కట్టడి చేసిన చంద్రబాబు తన కుటుంబానికి మాత్రం నిబంధనలేవీ వర్తించవనేలా వ్యవహరిస్తుండడం సీనియర్లకు మింగుడుపడడంలేదు. ఇక తన కుటుంబానికే కాకుండా కింజరాపు అచ్చెన్నాయుడికి టెక్కలి సీటు ఇవ్వగా, ఆయన అన్న కుమారుడు రామ్మోహన్‌నాయుడికి శ్రీకాకుళం ఎంపీ సీటు ఖరారు చేశారు.

పనబాక విషయంలోనూ గందరగోళమే..



మరోవైపు.. కేంద్ర మాజీమంత్రి పనబాక లక్ష్మి కుటుంబాన్నీ చంద్రబాబు గాల్లో పెట్టారు. పార్టీలో చేరే ముందు ఆమెతో పాటు ఆమె భర్త కృష్ణయ్యకు సీటిస్తామని చెప్పి తీసుకొచ్చినా ఇప్పుడు ఏ విషయం తేల్చడంలేదు. ఆమెకు మొదట తిరుపతి ఎంపీ సీటు ఇస్తామని చెప్పినా ప్రస్తుతం దానిపైన స్పష్టత ఇవ్వలేదు. బీజేపీతో పొత్తు ఉంటే ఎంపీ సీటు కాకుండా ఎమ్మెల్యే సీటు ఇచ్చేందుకు ఆమె పేరు పరిశీలిస్తున్నట్లు తెలిసింది. దీంతో పనబాక కుటుంబం చంద్రబాబు తమను మోసం చేశారని ఆవేదన వ్యక్తంచేస్తోంది. దీన్నిబట్టి చంద్రబాబు ఒక కుటుంబానికి ఒక సీటనే రూలును తన రెండుకళ్ల సిద్ధాంతం మాదిరిగానే తనకు అవసరమైన చోట మాత్రమే ప్రయోగిస్తున్నట్లు స్పష్టమవుతోంది.

నాగబాబు ప్యాకప్!

- అచ్యుతాపురం ఇంటిని ఖాళీచేసేసిన పవన్ సోదరుడు
- సర్వేల్లో వ్యతిరేక ఫలితాలు రావడమే కారణమంటూ జనసేనలో చర్చ



సాక్షి, విశాఖపట్నం: జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ సోదరుడు, పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు అచ్యుతాపురంలో నివాసం ముణ్నాళ్ల ముచ్చటే అయింది. దాదాపు నెలరోజులుగా అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గంలో ఆయన కలియతిరిగారు. అనకాపల్లి లోక్‌సభ స్థానం నుంచి జనసేన అభ్యర్థిగా తాను పోటీచేస్తున్నానంటూ తెగ హడావిడి చేశారు. కొన్నిచోట్ల జనసేన కేడర్‌తో సమావేశాలు నిర్వహించారు. తాను, యలమంచిలి నియోజకవర్గంలో నివాసం ఉంటున్నానని విశాఖలో ఇటీవలే ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే.. ఆయనకు ఆర్థికంగా అండగా నిలుస్తున్నారనే ప్రచారం ఉన్న సుందరపు బ్రదర్స్ అచ్యుతాపురంలో తమ నివాసాన్ని నాగబాబుకు కేటాయించారు. అప్పటి నుంచి నాగబాబు అడపాదడపా ఆ ఇంటికి వచ్చి వెళ్తున్నారు. ఆ ఇంట్లో నాగబాబు గృహప్రవేశం జరిగి పక్షంరోజులైనా కాకముందే ఆ ఇంటిని అనూహ్యంగా శనివారం ఖాళీ చేసేశారు. అందులో ఉన్న లక్షలాది రూపాయలు విలువ చేసే ఫర్నిచర్, మంచాలు, ఎలక్ట్రానిక్స్ తదితర సామగ్రిని తరలించేశారు.

ఓటమి తప్పదని సర్వేలో తేలడంతో..

అనకాపల్లి అసెంబ్లీ స్థానాన్ని టీడీపీతో పొత్తులో భాగంగా మాజీమంత్రి కొణతాలకు జనసేన నుంచి కేటాయించారు. దీంతో ఆ స్థానం ఆశిస్తున్న టీడీపీ మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్ సత్యనారాయణ వర్గీయులు కొణతాల అభ్యర్థిత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ నేపథ్యంలో అనకాపల్లి లోక్‌సభ స్థానాన్ని టీడీపీ నుంచి పీలాకు కేటాయిస్తారన్న ప్రచారం జరుగుతోంది. అలాగే, దిలీప్ చక్రవర్తి పేరు వినిపిస్తోంది. మరోవైపు.. అనకాపల్లి ఎంపీ స్థానం నుంచి పోటీచేస్తే, నాగబాబుకు ఓటమి తప్పదని సర్వేలో తేలిందని.. అందుకే ఆయన ఇక్కడ నుంచి సర్దుకున్నారని జనసేన నేతలు, కార్యకర్తలు చర్చించుకుంటున్నారు.

ప్రమాద ఘటనపైనా పైత్యపు రాతలే

- ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడి మరణించిన ఎస్టీ మహిళ
- డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఘటన జరిగినట్టు ప్రత్యక్ష సాక్షి స్పష్టీకరణ
- అయినా వైఎస్సార్‌సీపీ కాదని చంపేశారంటూ ఈనాడు దుష్ప్రచారం
- ప్రభుత్వంపై బురదజల్లడమే పనిగా పెట్టుకున్నారా రామోజీ...
- రెంటచింతల మండలం మల్లవరం ఘటనలో వాస్తవాల వక్రీకరణ



తాగునీళ్లడిగితే.. ట్రాక్టరుతో తొక్కించి చంపాడు

సాక్షి, నరసరావుపేట: ప్రమాదవశాత్తూ జరిగిన సంఘటనకూ రాజకీయాలు అంటగడుతున్నారు. లేనిపోని ఆరోపణలతో నిస్సిగ్గుగా కట్టుకథలు అల్లేస్తున్నారు. తమ కళ్లముందే సంఘటన జరిగినట్టు తప్పుడు సమాచారంతో అడ్డగోలు వార్తలు వండివార్చేస్తున్నారు. తాజాగా పల్నాడు జిల్లా రెంటచింతల మండలం మల్లవరం గ్రామంలో జరిగిన ఓ ప్రమాద ఘటనను కావాలనే వైఎస్సార్‌సీపీ సర్పంచ్ దగ్గరుండి చేయించినట్టు ఓ అబద్ధాన్ని ఈనాడులో అచ్చేశారు. ప్రతి చిన్న సంఘటన ద్వారా పచ్చనేతలకు మేలు చేసేలా ‘తాగు నీరు అడిగితే... తొక్కించి చంపాడు ’ అంటూ రామోజీ పైత్యపు రాతకు తెగబడ్డారు.

అసలేం జరిగిందంటే...

మల్లవరం గ్రామంలో నీటి ఎద్దడి ఉండటంతో ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆదేశాలతో సర్పంచ్ షేక్ నన్నే సాహెబ్ నీళ్ల ట్యాంకర్లను ఏర్పాటు చేసి తాగునీటి సరఫరా చేయిస్తున్నారు. రోజూ వాటర్ ట్యాంకర్ నడిపే ట్రాక్టర్ డ్రైవర్ శుక్రవారం సెలవు పెట్టాడు. అయినా నీటికోసం ప్రజలు ఇబ్బంది పడతారేమోనన్న ఉద్దేశంతో సర్పంచ్ సాహెబ్ శుక్రవారం ట్యాంకర్ బాధ్యత మణికంఠ నాయక్ అనే వేరే డ్రైవర్‌కు అప్పగించారు. ట్రాక్టర్ డ్రైవింగ్‌లో అంత నైపుణ్యంలేని మణికంఠ పొలం నుంచి గ్రామంలోకి వచ్చే క్రమంలో రివర్స్ చేస్తూ వెనుక ఉన్న సామునిబాయి అనే మహిళను చూసుకోకుండా ఢీకొట్టడంతో టైర్ కింద కాలు పడి విలవిలలాడింది. అది చూసి స్థానికులు కేకలు వేశారు. కంగారు పడిన డ్రైవర్ కాపాడుదామనే తొందరలో ట్రాక్టర్ మళ్లీ ముందుకు వెనక్కి నడిపారు దీంతో మరోసారి ఆమెపైకి ట్రాక్టర్ ఎక్కింది. తీవ్రమైన రక్తస్రావం కావడంతో మాచర్ల ఆస్పత్రికి తీసుకెళ్లే సమయంలో ఆ మహిళ చనిపోయింది. సమాచారం అందిన వెంటనే ఎస్‌ఐ కె.వెంకట నారాయణరెడ్డి మల్లవరం గ్రామంలో సంఘటన స్థలానికి చేరుకుని విచారించారు. ప్రత్యక్ష సాక్షి, మృతురాలి చెల్లి కొడుకు బాణావత్ కృష్ణనాయక్ మాట్లాడుతూ.. మృతురాలు తనకు స్వయానా పెద్దమ్మని ట్రాక్టర్ నడుపుతున్న యువకుడికి డ్రైవింగ్‌లో అనుభవం లేకపోవడంవల్లే ఈ ప్రమాదం జరిగిందని ఎస్‌ఐ వెంకటనారాయణరెడ్డికి వివరించారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. డ్రైవర్‌కు సరిగా ట్రాక్టర్‌ను నడపడం రాకపోవడమే కారణమని పోలీసుల ప్రాథమిక విచారణలోనూ తేలింది.

పచ్చరాతలతో రాజకీయం...

ప్రతి సంఘటననూ పచ్చనేతలకు అనుకూలంగా మలచుకోవాలన్న రామోజీ దురాలోచనవల్ల వాస్తవాన్ని దాచేసి అబద్ధాన్ని అచ్చేశారు. సామునిబాయి తాగునీరు అడిగితే ఇవి కేవలం వైఎస్సార్‌సీపీ వారికే ఇస్తామని డ్రైవర్ మణికంఠ చెప్పినట్లు, అక్కడ గొడవ జరిగి ట్రాక్టర్‌తో తొక్కించి చంపినట్టు వండి వార్చారు. దీన్ని పట్టుకొని చంద్రబాబు, లోకేశ్‌లు సిగ్గులేకుండా విషప్రచారాలు మొదలుపెట్టేశారు. ఈనాడు రాతలు చూసి మల్లవరం గ్రామ ప్రజలు మాత్రం విస్తుపోతున్నారు. రాజకీయాల కోసం ప్రమాదంలో మహిళ మృతి చెందితే ఇలా విషపురాతలు రాస్తారా అంటూ ఛీత్కరించుకుంటున్నారు.

గెలిచాక వైఎస్సార్‌సీపీ నేతల అంతు చూస్తా

- దాచేపల్లి సభలో చంద్రబాబు
- అధికారంలోకి రాగానే అమరావతి పూర్తి
- కార్యకర్తలు భయపడకుండా పోరాడాలి



సభ ప్రారంభంకాగానే వెనుదిరుగుతున్న టీడీపీ కార్యకర్తలు

సాక్షి, నరసరావుపేట/సాక్షి, అమరావతి/దాచేపల్లి/నెల్లూరు సిటీ: రాబోయే ఎన్నికల్లో టీడీపీ–జనసేన కూటమి విజయం సాధిస్తుందని, అధికారంలోకి రాగానే అమరావతి నిర్మాణాలు పూర్తి చేస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. పల్నాడు జిల్లా దాచేపల్లిలో శనివారం టీడీపీ నిర్వహించిన రా.. కదలిరా కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు సంక్షేమపాలన అందిస్తామన్నారు. ఈనెల 5న బీసీ డిక్లరేషన్‌ను ప్రకటిస్తామని, అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు న్యాయం చేస్తామని అన్నారు. పల్నాడు రైతులకు గిట్టుబాటు ధర, సాగునీరు, సోలార్ పంపుసెట్లు అందుబాటులోకి తెస్తామన్నారు. వైఎస్సార్‌సీపీ నేతల పాపాలను చిత్రగుప్తుడిలా లెక్కిస్తున్నానన్నారు. అధికారంలోకి వస్తే వైఎస్సార్‌సీపీ నేతల అంతుచూస్తానని, వారికి భయపడకుండా 45 రోజులు పోరాడాలని కార్యకర్తలను రెచ్చగొట్టారు. పోలీసులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

టీడీపీలో చేరిన వసంత, లావు, వేమిరెడ్డి

మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ టీడీపీలో చేరారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో చంద్రబాబు ఆయనకు టీడీపీ జెండా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దాచేపల్లిలో జరిగిన రా కదలిరా సభలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, నూజెండ్ల జెడ్పీటీసీ రామయ్య టీడీపీలో చేరారు. రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు నెల్లూరులో జరిగిన కార్యక్రమంలో చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. వేమిరెడ్డి మాట్లాడుతూ.. సేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చానని, నెల్లూరు ఎంపీగా పోటీ చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమానికి ప్రజలను తరలించేందుకు వేమిరెడ్డి వర్గం నానాతంటాలు పడింది. మనిషికి రూ. 500, మందుసీసా ఇచ్చినా కూడా అరకొరగానే వచ్చారు. వేమిరెడ్డి చేరిక సమయంలో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ వర్గీయుల మధ్య గొడవ జరిగింది.

తుస్సుమన్న చంద్రబాబు బహిరంగ సభ

చంద్రబాబు బహిరంగ సభ తుస్సుమంది. సభలో ఖాళీ కుర్చీలకు చంద్రబాబు ప్రసంగం వినిపించారు. టీడీపీ, జనసేన పొత్తులో జనసేనకి కేవలం 24 సీట్లు మాత్రమే కేటాయించటంతో జనసైనికులు ఈ సభకు వచ్చేందుకు ఆసక్తి చూపలేదు. సాయంత్రం 4.10 గంటలకు దాచేపల్లికి బాబు వచ్చినా సభలో జనం లేకపోవడంతో అరగంటల పాటు హెలిప్యాడ్ వద్దనే వేచి చూశారు. చంద్రబాబు ప్రసంగిస్తుండగానే కార్యకర్తలు తిరుగుముఖం పట్టారు.

● తెలంగాణ

తెలంగాణలో 9 లోక్‌సభ స్థానాల్లో బీజేపీ అభ్యర్థుల ఖరారు

సిట్టింగ్ స్థానాల నుంచే కిషన్‌రెడ్డి, సంజయ్, అర్వింద్ పోటీ

- ఈటలకు మల్కాజిగిరి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి చేవెళ్ల..
- పెండింగ్ సీట్లలో బలమైన నేతల కోసం వెతుకులాట



సాక్షి, హైదరాబాద్: తెలంగాణలోని మొత్తం 17 లోక్‌సభ సీట్లకుగాను 9 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించి లోక్‌సభ ఎన్నికలకు బీజేపీ సైరన్ మోగించింది. ఇందులో ముగ్గురు సిట్టింగ్ ఎంపీలు కిషన్‌రెడ్డి (సికింద్రాబాద్), బండి సంజయ్ (కరీంనగర్), ధర్మపురి అర్వింద్ (నిజామాబాద్)లకు తిరిగి అవే స్థానాలు ఇచ్చారు. తాజాగా పార్టీలో చేరిన ఇద్దరు బీఆర్‌ఎస్ సిట్టింగ్ ఎంపీల్లో బీబీ పాటిల్‌కు జహీరాబాద్, పి.రాములు కుమారుడు భరత్‌కు నాగర్‌కర్నూల్ సీటు దక్కాయి. పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్‌కు మల్కాజిగిరి, మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి చేవెళ్ల, బూర నర్సయ్యగౌడ్‌కు భువనగిరి, పార్టీ నేత మాధవీలతకు హైదరాబాద్ టికెట్లను ప్రకటించారు. తొలి జాబితాలో ప్రకటించిన 9 సీట్లలో ఐదు బీసీలకు కేటాయించారు. పెండింగ్‌లో పెట్టిన సీట్లలో 4 జనరల్, 4 రిజర్వ్‌డ్ (రెండేసి చొప్పున ఎస్సీ,ఎస్టీ) స్థానాలు ఉన్నాయి. ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, మెదక్ సీట్లలో అభ్యర్థులపై ఏకాభిప్రాయం కుదరకపోవడంతో పెండింగ్‌లో పెట్టాలని జాతీయ నాయకత్వం నిర్ణయించింది. ఈ స్థానాలతోపాటు ఖమ్మం, నల్లగొండ, వరంగల్, పెద్దపల్లి, మహబూబాబాద్ సీట్లకు సంబంధించి.. పార్టీలో ప్రస్తుతమున్న వారిలో కంటే బలమైన నేతలెవరైనా ఇతర పార్టీల నుంచి వస్తారా? అని వేచిచూస్తున్నట్టుగా తెలిసింది. ఈ క్రమంలో టికెట్ ఇస్తే బీజేపీలో చేరేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ఓ ఎంపీతోపాటు బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌ల నుంచి నలుగురు మాజీ ఎమ్మెల్యేలు సంప్రదింపులు జరుపుతున్నట్టు సమాచారం. మల్కాజ్‌గిరీ సీటు ఆశించిన సీనియర్ నేత, మధ్యప్రదేశ్ రాష్ట్రపార్టీ ఇన్‌చార్జి పి.మురళీధర్‌రావుకు ఈ జాబితాలో చోటు దక్కలేదు. ఆదిలాబాద్ సీటు కోసం సిట్టింగ్ ఎంపీ సోయం బాపురావుతో పాటు రమేశ్ రాథోడ్, మాజీ ఎంపీ గోడం నగేశ్ పేర్లను పరిశీలించినట్టు తెలిసింది. మహబూబ్‌నగర్ నుంచి డీకే అరుణ పేరు దాదాపు ఖరారైనా.. మాజీ ఎంపీ ఏపీ జితేందర్‌రెడ్డి కూడా ఇక్కడ పోటీకి గట్టిగా ప్రయత్నిస్తుండటంతో పీటముడి పడినట్టు సమాచారం. మెదక్ నుంచి పోటీకి మాజీ ఎమ్మెల్యే ఎం.రఘునందన్‌రావు వైపు జాతీయ నాయకత్వం కొంత మొగ్గినా.. రాష్ట్ర నేతలు అంజిరెడ్డి పేరును ముందుకు తెచ్చినట్టు తెలిసింది. పెండింగ్‌లో ఉన్న ఎనిమిది సీట్లకుగాను రెండో జాబితాలో మరో మూడు, నాలుగు పేర్లను ప్రకటిస్తారని.. మిగతా వాటికి చివర్లో ఖరారు చేయనున్నారని బీజేపీ నేతలు చెప్తున్నారు.

పవన్‌ను నమ్ముకుంటే గోదారే!

- తాడేపల్లిగూడెం సభ అనంతరం గోదావరి జిల్లాల్లో జనసైనికుల డీలా
- చంద్రబాబు మాయలో పడి తమను కించపర్చడంపై కేడర్‌లో తీవ్ర అసంతృప్తి
- తాను పోటీ చేసే స్థానంపై స్పష్టత ఇవ్వకపోవడంతో పవన్‌పై సన్నగిల్లుతున్న నమ్మకం
- జారుకుంటున్న ఆశావహులు.. గోదావరి జిల్లాల్లో పడిపోతున్న గ్రాఫ్
- తణుకులో స్తబ్దుగా విడివాడ.. కొత్తపల్లి చేరికతో నరసాపురంలో గ్రూపు రాజకీయాలు
- వైఎస్సార్‌సీపీలోకి చేగొండి చేరికతో పాలకొల్లు, ఆచంటలో ప్రభావం

సాక్షి ప్రతినిధి, కాకినాడ/సాక్షి, భీమవరం: ఎన్నికలు నెలన్నర ఉండగా జనసేనాని అస్త్రసన్యాసంతో గోదావరి జిల్లాల్లో జనసైనికులు, నేతలు డీలా పడ్డారు. వారాహి యాత్రలో ఊగిపోయే ప్రసంగాలు చేసి తమను ఎన్నికల రణరంగంలోకి దూకమని చెప్పి ఇప్పుడు చంద్రబాబుకు దాసోహమని కాడి వదిలేయడంపై ఆ పార్టీ కేడర్ రగిలిపోతుంది. ఉభయ గోదావరి జిల్లాల్లో దున్నేస్తామంటూ హడావుడి చేసిన తమ అధినేత ఎన్నికల సమరం దగ్గర పడుతున్న తరుణంలో పార్టీ నేతలను, కేడర్‌ను డీగ్రేడ్ చేస్తూ మాట్లాడడం, కార్యకర్తల్ని ప్రశ్నించవద్దంటూ ఆదేశించడాన్ని ఆ పార్టీ నాయకులు, పవన్ అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. ప్రశ్నించడానికే రాజకీయాల్లోకి వచ్చానని చెప్పి ఇప్పుడు పార్టీ శ్రేణులను అవమానించడంతో తమ మనసుల్లో ఆయన పట్ల ఉన్న ప్రతిష్టను దిగజార్చుకున్నారని స్పష్టం చేస్తున్నారు. జనసైనికులు, కార్యకర్తలు తీవ్ర నిస్పృహలో ఉంటే పవన్ మాత్రం హైదరాబాద్‌లో ఉండి తమాషా చూడడంపై ఆవేదనలో మునిగిపోయారు. తమ అధినేత తీరు ఇలాగే కొనసాగితే పార్టీని, తమను గోదాట్లోకి నెట్టేసినట్లేనని, ఆ పరిస్థితి రాకముందే తట్టాబుట్టా సర్దుకుని జాగ్రత్తపడడం మంచిదని భావిస్తున్నారు. ఇప్పటికే జనసేన నేతలు పార్టీ మారుతుండగా.. మరికొందరు ఆ దారిలో ఉన్నారు.

పవన్ ప్రసంగంతో పార్టీలో పెనుదుమారం

ఇటీవల టీడీపీ, జనసేన ఉమ్మడిగా తాడేపల్లిగూడెం వద్ద నిర్వహించిన జెండా సభలో పార్టీ శ్రేణులను చిన్నబుచ్చుతూ పవన్ చేసిన వ్యాఖ్యలు పార్టీలో పెను దుమారాన్నే రేపాయి. ఆయన ప్రసంగాన్ని ఎలా అర్థం చేసుకోవాలో తెలియక కేడర్ అయోమయంలో పడిపోయింది. మరోవైపు ఎన్నికలు తరుముకొస్తున్నా పార్టీ అధ్యక్షుడిగా తాను ఎక్కడి నుంచి పోటీ చేస్తాడనే అంశంపై స్పష్టత ఇవ్వకపోవడంతో జన సైనికులకు ఎటూ పాలుపోవడం లేదు. 24 స్థానాల్లో పోటీ చేస్తామని ప్రకటించిన పవన్.. ఇంత వరకూ ఐదు స్థానాల్లో అభ్యర్థులపై స్పష్టత ఇచ్చారు. ఇది జరిగి దాదాపు పదిరోజులవుతున్నా మిగిలిన 19 స్థానాలకూ అభ్యర్థులను ప్రకటించలేని దయనీయ స్థితిలో పవన్ ఉన్నారు.

ఇలాగైతే టీడీపీ ఖాతాలోకి భీమవరం..

ఎన్నికల ప్రచారం మొదలైన తొలినాళ్లలో పవన్ భీమవరం నుంచి పోటీ చేస్తారనే ప్రచారం బలంగా వినిపించింది. తాజాగా పిఠాపురం పేరు కూడా తెర మీదకు వచ్చింది. ఈ రెండింటిలో ఏ స్థానం నుంచి బరిలోకి దిగుతారనేది తేల్చుకోలేని పరిస్థితుల్లోకి పవన్‌కళ్యాణ్‌ను చంద్రబాబు నెట్టేశారని జనసేన నేతలు అభిప్రాయపడుతున్నారు. భీమవరం నుంచి స్థానికేతరుడిగా ప్రతికూలత ఎదురవుతుందని పవన్‌ను బురిడీ కొట్టించిన చంద్రబాబు భీమవరాన్ని సైతం తన ఖాతాలో వేసుకునే ఎత్తుగడ వేశారని మండిపడుతున్నారు. అక్కడ టీడీపీ మాజీ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులును జనసేనలోకి తీసుకుని పోటీ చేయించాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయి. పేరుకు జనసేన అయినా టీడీపీ నాయకుడినే పోటీ చేయించడం చంద్రబాబు వ్యూహమంటున్నారు. ఎక్కడి నుంచి పోటీ అన్నదానిపై పవన్ ఇప్పటికీ స్పష్టత ఇవ్వకపోతే.. తమ పరిస్థితి ఏంటని వివిధ నియోజకవర్గాల్లో సీట్లు ఆశించిన ఆశావహులు ఆవేదన చెందుతున్నారు. ఇంకా ఆ పార్టీలో కొనసాగితే తమకు రాజకీయ భవిష్యత్తు ఉండదనే ముందుచూపుతో ఆ పార్టీలోని ముఖ్యమైన నేతలు ప్రత్యామ్నాయదారులు వెదుక్కుంటున్నారు. జనసేన ఆచంట నియోజకవర్గ ఇన్‌చార్జి చేగొండి సూర్యప్రకాష్ పార్టీకి రాజీనామా చేసి వైఎస్సార్‌సీపీలో చేరిపోయారు. తాజా పరిణామాల నేపథ్యంలో గోదావరి జిల్లాల్లో జనసేన గ్రాఫ్ రోజురోజుకూ పడిపోతోందని, పూర్తిస్థాయిలో సీట్ల ప్రకటన జరిగితే ఆ పార్టీకి మరిన్ని తలనొప్పులు తప్పవంటున్నారు.

పార్టీలో నెంబర్ 3కే సీటు లేకపోతే ఎలా?

రాజమహేంద్రవరం రూరల్ నుంచి పార్టీలో నెంబర్ 3గా ఉన్న దుర్గేష్‌కే సీటని ఇటీవల రాజమహేంద్రవరం పర్యటనలో పవన్ స్వయంగా ప్రకటించారు. చంద్రబాబు ట్రాప్‌లో పడి ఇప్పుడు దుర్గేష్‌ను నిడదవోలుకు సాగనంపి, రాజమహేంద్రవరం రూరల్ సీటును టీడీపీ నేత గోరంట్లకు కట్టబెట్టేందుకు ప్రయత్నించడంపై జనసేన శ్రేణులు మండిపడుతున్నాయి. పవన్ ఇలా చేస్తారనుకోలేదని దుర్గేష్ వర్గీయులు ఆవేదన చెందుతున్నారు. జగ్గంపేటలో పాటంశెట్టి సూర్యచంద్రరావు తన భార్యతో సహా ఆమరణ దీక్ష చేస్తే పవన్ నుంచి కనీస స్పందన రాలేదు.

ఒక్క సీటూ ప్రకటించరా?

పశ్చిమ గోదావరి జిల్లాలో మొత్తం ఏడు నియోజకవర్గాలకు గాను తణుకు, ఉండి, పాలకొల్లు, ఆచంట నియోజకవర్గాలకు ఇప్పటికే టీడీపీ అభ్యర్థులను ప్రకటించేయగా.. వారు క్షేత్రస్థాయిలో ప్రచారం ప్రారంభించేశారు. మిగిలిన మూడు సీట్లలో ఎన్ని జనసేనకు ఇస్తారో ఇంతవరకూ స్పష్టత లేదు. సొంత సామాజిక వర్గం ప్రాబల్యం అధికంగా ఉన్న ఆ మూడు స్థానాల్లో ఒక్క సీటు కూడా జనసేనాని ప్రకటించకపోవడం కేడర్‌ను తీవ్ర నిరాశకు గురిచేసింది. 2014 ఎన్నికల్లో తాడేపల్లిగూడెం నుంచి బీజేపీ అభ్యర్థి గెలుపొందగా.. పొత్తులో భాగంగా ఈసారి ఆ సీటును బీజేపీ అడిగే అవకాశం ఉందంటున్నారు. ఇక టీడీపీ అభ్యర్థుల్ని ప్రకటించిన సీట్లలో అవమానంతో జనసేన శ్రేణులు రగిలిపోతున్నాయి. తణుకులో టికెట్ ఆశించి భంగపడ్డ జనసేన నేత విడివాడ రామచంద్రరావు, ఆయన వర్గీయులు తాడేపల్లిగూడెం బహిరంగ సభను బహిష్కరించారు. ఇంతవరకూ ఆయనతో ఎవరూ మాట్లాడలేదు. మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు చేరికతో నరసాపురం జనసేనలో ముసలం రేగింది. నరసాపురం సీటు మత్స్యకార వర్గానికి చెందిన బొమ్మిడి నాయకర్‌కు ఇస్తారని భావించగా.. ఆ సీటు తమదేనంటూ సుబ్బారాయుడు వర్గం ప్రచారం చేసుకుంటోంది.


పవన్‌కు నాయకత్వ పటిమ లేదు



సినిమా డైలాగులే తప్ప పవన్‌కళ్యాణ్ వల్ల ఏమీ కాదని అర్థమైంది. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేటంతటి నాయకత్వ పటిమ, గుండెధైర్యం ఉన్నట్లు అనిపించడం లేదు. ముందు భీమవరం అన్నారు. ఇప్పుడు పిఠాపురం అంటున్నారు. అక్కడి నుండి పోటీ చేస్తే మాత్రం పవన్‌కు పరాభవం తప్పదు. ఈ పరిస్థితులు చూస్తుంటే అసలు పవన్ పోటీలో ఉంటారో లేదో కూడా అనుమానంగా ఉంది. అందుకే భీమవరంలో పులపర్తి అంజిబాబు ఇంటికి వెళ్లి నేను పోటీ చేయకపోతే మీరు చేస్తారా? అని పవన్ బతిమాలారు. ఇవన్నీ చూస్తుంటే పవన్ నాయకత్వ పటిమ, గుండె ధైర్యం ఏపాటివో అర్థమవుతోంది.

– చేగొండి సూర్యప్రకాష్, వైఎస్సార్ సీపీ నాయకుడు, పాలకొల్లు

జాప్యంతో మరింత చిచ్చు



పొత్తులో జనసేనకు టీడీపీ కేటాయించిన 24 సీట్లలో అభ్యర్థులను ప్రకటించడంలో పవన్‌కళ్యాణ్ జాప్యం చేయడం సరి కాదు. ఈ జాప్యం వల్లే పలు నియోజకవర్గాల్లో పార్టీ శ్రేణుల మధ్య విభేదాలు పెరిగిపోయి, కొందరు బయటకు పోతున్నారు. పవన్ ఎక్కడి నుంచి పోటీ చేస్తారో ప్రకటించకుండా జాప్యం చేయడం మంచిది కాదు. ఓ కాపు నాయకుడిగా ఈ పరిణామాలు నన్ను కొంత బాధిస్తున్నాయి.

– పత్తి దత్తుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి, కాపు సంక్షేమ సేన, అంబాజీపేట



అంకిత రైనా జోడీకి టైటిల్

అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్ – డబ్ల్యూ35) మహిళల ఓపెన్ టోర్నమెంట్ డబుల్స్ విభాగంలో భారత క్రీడాకారిణి అంకిత రైనా తన భాగస్వామితో కలిసి విజేతగా నిలిచింది. కజకిస్తాన్‌కు చెందిన జిబెక్ కులంబయేవాతో కలిసి అంకిత డబుల్స్ బరిలోకి దిగింది. శనివారం జరిగిన ఫైనల్లో అంకిత – జిబెక్ ద్వయం 6–4, 6–2 స్కోరుతో జాక్‌లిన్ కబాజ్ (స్వీడన్) – జస్టినా మికుల్‌స్కైట్ (లిథువేనియా)పై విజయం సాధించింది. అయితే సింగిల్స్ విభాగంలో అంకితకు సెమీ ఫైనల్లోనే చుక్కెదురైంది. సెమీస్‌లో కొరియాకు చెందిన యెన్ వూ కూ 7–6 (7/4), 6–3 తేడాతో అంకితను ఓడించింది. మరో సెమీస్‌లో దలిలా జకుపోవిక్ (స్లొవేకియా)ను 6–4, 2–6, 7–6 (7/0)తో ఓడించి ఫైనల్‌కు అర్హత సాధించిన జస్టినా మికుల్‌స్కైట్ (లిథువేనియా) టైటిల్ పోరులో యెన్ వూ కూతో తలపడేందుకు సిద్ధమైంది.

తమిళనాడు 146 ఆలౌట్

- ముంబై 45/2
- రంజీ ట్రోఫీ సెమీ ఫైనల్


మైదానంలో పృథ్వీ షాతో శ్రేయస్

ముంబై: రంజీ ట్రోఫీ సెమీ ఫైనల్లో ముంబై సమష్టి బౌలింగ్ ప్రదర్శనతో తమిళనాడును పడగొట్టింది. మ్యాచ్ తొలి రోజు టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన తమిళనాడు తొలి ఇన్నింగ్స్‌లో 64.1 ఓవర్లలో 146 పరుగులకే ఆలౌటైంది. విజయ్ శంకర్ (44), వాషింగ్టన్ సుందర్ (43) కొంత పోరాడినా... మిగతావారంతా విఫలమయ్యారు. ముంబై బౌలర్లలో తుషార్ పాండే 24 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టగా... తనుష్ కొటియాన్, ముషీర్ ఖాన్, శార్దుల్ ఠాకూర్ తలా 2 వికెట్లు తీశారు. అనంతరం ముంబై బ్యాటింగ్ కూడా తడబడింది. శనివారం ఆట ముగిసే సమయానికి ముంబై తమ తొలి ఇన్నింగ్స్‌లో 2 వికెట్లు కోల్పోయి 45 పరుగులు చేసింది. పృథ్వీ షా (5) విఫలం కాగా... ముషీర్ ఖాన్ (24 బ్యాటింగ్) క్రీజులో ఉన్నాడు. రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో ఆడని కారణంగా బీసీసీఐ కాంట్రాక్ట్‌ను కోల్పోయిన భారత బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ ఈ సెమీ ఫైనల్ మ్యాచ్‌లో బరిలోకి దిగాడు.

విదర్భ 170 ఆలౌట్...

నాగ్‌పూర్: మధ్యప్రదేశ్ పేస్ బౌలర్ ఆవేశ్ ఖాన్ (4/49) పదునైన బౌలింగ్ ముందు విదర్భ బ్యాటర్లు విఫలం య్యారు.


ఆవేశ్

రంజీ ట్రోఫీ రెండో సెమీస్ మ్యాచ్‌లో విదర్భ తమ తొలి ఇన్నింగ్స్‌లో 56.4 ఓవర్లలో 170 పరుగులకు ఆలౌటైంది. కరుణ్ నాయర్ (63) అర్ధ సెంచరీ సాధించగా, అథర్వ తైడే (39) ఫర్వాలేదనిపించాడు. ఒక దశలో 101/2తో మెరుగైన స్థితిలో కనిపించిన విదర్భ 36 పరుగుల వ్యవధిలో తర్వాతి 6 వికెట్లు కోల్పోయింది. వెంకటేశ్ అయ్యర్, కుల్వంత్ ఖెజ్రోలియా చెరో 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం ఆట ముగిసే సరికి మధ్యప్రదేశ్ వికెట్ నష్టానికి 47 పరుగులు చేసింది.

ముంబై ఇండియన్స్ జోరు

- మూడో విజయం సాధించిన టీమ్
- 7 వికెట్లతో బెంగళూరు చిత్తు


బెంగళూరు: డిఫెండింగ్ చాంపియన్ ముంబై ఇండియన్స్ దూకుడు ముందు సొంతగడ్డపై రాయల్ చాలెంజర్స్ బెంగళూరు నిలవలేకపోయింది. ఫలితంగా స్మృతి సేనకు వరుసగా రెండో పరాజయం ఎదురైంది. శనివారం జరిగిన ఉమెన్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) మ్యాచ్‌లో ముంబై 7 వికెట్ల తేడాతో బెంగళూరుపై ఘన విజయం సాధించింది. టోర్నీలో మూడో మ్యాచ్ నెగ్గిన ముంబై ఈ మూడింటినీ ఛేదనలోనే గెలుచుకోవడం విశేషం. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 131 పరుగులకే పరిమితం కాగా... ముంబై 15.1 ఓవర్లలో 3 వికెట్లకు 133 పరుగులు చేసి మరో 29 బంతులు మిగిలి ఉండగానే సునాయాస విజయాన్ని అందుకుంది. అనారోగ్యం నుంచి కోలుకోని కారణంగా ముంబై కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ ఈ మ్యాచ్‌లో కూడా ఆడలేదు.

బెంగళూరు ఇన్నింగ్స్‌లో తొలి 6 ఓవర్లు ముగిసే సరికి ఓపెనర్లు స్మృతి మంధాన (9), ఎస్.మేఘన (11), సోఫీ డివైన్ (9) వెనుదిరిగారు. రిచా ఘోష్ (7), సోఫీ మోలినెక్స్ (12) కూడా విఫలం కావడంతో స్కోరు 71/5 వద్ద నిలిచింది. ఈ దశలో ఎలిస్ పెరీ (38 బంతుల్లో 44 నాటౌట్; 5 ఫోర్లు) జట్టును ఆదుకుంది. పెరీ, జార్జ్ వేర్‌హామ్ (20 బంతుల్లో 27; 3 ఫోర్లు) ఆరో వికెట్‌కు 40 బంతుల్లో 52 పరుగులు జోడించడంతో ఆర్‌సీబీ కాస్త గౌరవప్రదమైన స్కోరుకు చేరుకుంది. ఒక్క సిక్సర్ కూడా లేకుండా బెంగళూరు ఇన్నింగ్స్ ముగిసింది. ముంబై బౌలర్లలో పూజ వస్త్రకర్, నాట్ సివర్ బ్రంట్ చెరో 2 వికెట్లు తీశారు. అనంతరం స్వల్ప ఛేదనను ముంబై దూకుడుగా మొదలు పెట్టింది. యస్తిక భాటియా (15 బంతుల్లో 31; 4 ఫోర్లు, 2 సిక్స్‌లు), హేలీ మాథ్యూస్ (21 బంతుల్లో 26; 3 ఫోర్లు, 1 సిక్స్) తొలి వికెట్‌కు 23 బంతుల్లో 45 పరుగులు జోడించి శుభారంభం అందించారు. మూడో స్థానంలో వచ్చిన తాత్కాలిక కెప్టెన్ నాట్ సివర్ బ్రంట్ (25 బంతుల్లో 27; 4 ఫోర్లు) కూడా కీలక ఇన్నింగ్స్ ఆడింది. అయితే 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అమేలియా కెర్ (24 బంతుల్లో 40 నాటౌట్; 7 ఫోర్లు) ధాటైన ఆట ముంబై పని సులువు చేసింది. పూజ వస్త్రకర్ (8 నాటౌట్)తో కలిసి కెర్ వేగంగా మ్యాచ్‌ను ముగించింది. నేడు జరిగే మ్యాచ్‌లో గుజరాత్ జెయింట్స్‌తో ఢిల్లీ క్యాపిటల్స్ తలపడుతుంది.


'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అమేలియా కెర్

వెర్‌స్టాపెన్ షో షురూ

బహ్రెయిన్ గ్రాండ్ ప్రి సొంతం



బహ్రెయిన్: వరుసగా గత మూడు సీజన్ల పాటు ఫార్ములా వన్ సర్క్యూట్‌ను శాసించిన రెడ్‌బుల్ డ్రైవర్ మ్యాక్స్ వెర్‌స్టాపెన్ కొత్త సీజన్‌ను మళ్లీ అదే జోరుతో మొదలు పెట్టాడు. 2024లో తొలి ఎఫ్1 రేస్ అయిన బహ్రెయిన్ గ్రాండ్‌ప్రిలో వెర్‌స్టాపెన్ విజేతగా నిలిచాడు. సమీప ప్రత్యర్థికంటే ఏకంగా 22.457 సెకన్ల తేడాతో రేస్‌ను ముగించడం అతని ఆధిపత్యాన్ని చూపిస్తోంది. శనివారం జరిగిన రేస్‌ను వెర్‌స్టాపెన్ 1 గంటా 31 నిమిషాల 44.472 సెకన్లలో పూర్తి చేశాడు. రెడ్‌బుల్‌కే చెందిన సెర్జియో పెరెజ్ రెండో స్థానంలో నిలవగా, ఫెరారీ డ్రైవర్ కార్లోస్ సెయింజ్‌కి మూడో స్థానం దక్కింది. స్టార్ మెర్సిడెజ్ డ్రైవర్ లూయిస్ హామిల్టన్ ఏడో స్థానంతో సరిపెట్టుకున్నాడు. ఫేవరెట్‌గా బరిలోకి దిగిన వెర్‌స్టాపెన్ అంచనాలను అందుకున్నాడు. 57 ల్యాప్‌ల ఈ రేస్‌లో ముందంజలో నిలిచిన అతను తన కెరీర్‌లో 55వ విజయాన్ని నమోదు చేశాడు. సీజన్‌లో రెండో రేసు ఈ నెల 9న సౌదీ అరేబియాలో జరుగుతుంది.

న్యూజిలాండ్ విజయలక్ష్యం 369

ఆస్ట్రేలియాతో తొలి టెస్టు

వెల్లింగ్టన్: ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ మధ్య తొలి టెస్టు మూడో రోజు కీలక దశకు చేరింది. 369 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో శనివారం ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్ తమ రెండో ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 111 పరుగులు చేసింది. లాథమ్ (8), యంగ్ (15), విలియమ్సన్ (9) పెవిలియన్ చేరగా... రచిన్ రవీంద్ర (56 బ్యాటింగ్), డరైల్ మిచెల్ (12 బ్యాటింగ్) ప్రస్తుతం క్రీజులో ఉన్నారు. రవీంద్ర, మిచెల్ నాలుగో వికెట్‌కు అభేద్యంగా 52 పరుగులు జోడించారు. అంతకు ముందు ఓవర్‌నైట్ స్కోరు 13/2తో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఆస్ట్రేలియా 164 పరుగులకే కుప్పకూలింది. నైట్ వాచ్‌మన్ నాథన్ లయన్ (41) టాప్ స్కోరర్‌గా నిలవగా... కామెరాన్ గ్రీన్ (34), ట్రవిస్ హెడ్ (29) ప్రతిఘటించారు. కివీస్ ఆఫ్‌స్పిన్నర్ గ్లెన్ ఫిలిప్స్ (5/45) ఐదు వికెట్లతో ప్రత్యర్థిని దెబ్బ తీయగా... హెన్రీకి 3, సౌతీకి 2 వికెట్లు దక్కాయి. గెలుపు కోసం న్యూజిలాండ్ మరో 258 పరుగులు చేయాల్సి ఉంది. స్పిన్‌కు అనుకూలిస్తున్న పిచ్‌పై లయన్‌ను ఎదుర్కొని ఇది సాధించడం అంత సులువు కాదు. ఇక్కడి బేసిన్ రిజర్వ్ మైదానంలో గతంలో అత్యధిక ఛేదన 277 పరుగులు (2008లో) మాత్రమే.


గ్లెన్ ఫిలిప్స్

సన్‌రైజర్స్ బౌలింగ్ కోచ్‌గా ఫ్రాంక్లిన్

హైదరాబాద్: ఐపీఎల్–2024 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్ బౌలింగ్ కోచ్‌గా న్యూజిలాండ్ మాజీ పేస్ బౌలర్ జేమ్స్ ఫ్రాంక్లిన్ వ్యవహరిస్తాడు. గత రెండు సీజన్లుగా బౌలింగ్ కోచ్‌గా పని చేసిన దక్షిణాఫ్రికా దిగ్గజం డేల్ స్టెయిన్ స్థానంలో ఫ్రాంక్లిన్‌ను కోచ్‌గా టీమ్ యాజమాన్యం ఎంపిక చేసింది. వ్యక్తిగత కారణాలతో స్టెయిన్ ఈ సీజన్‌నుంచి తప్పుకోవడంతో ఫ్రాంక్లిన్‌కు అవకాశం దక్కింది. 2010, 2011 సీజన్లలో ముంబై ఇండియన్స్ తరఫున ఐపీఎల్‌లో ఆడిన ఫ్రాంక్లిన్‌కు ఈ లీగ్‌లో కోచ్‌గా ఇదే మొదటి అవకాశం. సన్‌రైజర్స్ హెడ్ కోచ్ డానియెల్ వెటోరితో ఉన్న సాన్నిహిత్యం కారణంగా ఈ మాజీ కివీ పేసర్ బౌలింగ్ కోచ్‌గా వస్తున్నాడు. వీరిద్దరు గతంలో కౌంటీ జట్టు మిడిల్‌సెక్స్, హండ్రెడ్ టీమ్ బర్మింగ్‌హామ్ ఫోనిక్స్‌లకు కలిసి పని చేశారు. డర్హమ్ కౌంటీ టీమ్‌కు హెడ్ కోచ్‌గా కూడా పని చేసిన ఫ్రాంక్లిన్ ప్రస్తుతం పాకిస్తాన్ సూపర్ లీగ్‌లో ఇస్లామాబాద్ యునైటెడ్ టీమ్‌కు అసిస్టెంట్ కోచ్‌గా వ్యవహరిస్తున్నాడు. 43 ఏళ్ల ఫ్రాంక్లిన్ న్యూజిలాండ్ తరఫున 31 టెస్టుల్లో 82, 110 వన్డేల్లో 81, 38 టి20ల్లో 20 వికెట్లు తీశాడు.



పార్లమెంట్ ఎన్నికల బరిలో దేవేంద్ర ఝఝరియా

న్యూఢిల్లీ: క్రీడారంగంలో సత్తా చాటి రాజకీయ రంగంలో తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్న ఆటగాళ్ల జాబితాలో మరొకరు చేరారు. అయితే ఈ సారి దీనికి మరింత 'ప్రత్యేకత' ఉండటం విశేషం. పారాలింపిక్స్ జావెలిన్ త్రోయర్ దేవేంద్ర ఝఝరియాకు బీజేపీ పార్టీ తరఫున రాజస్తాన్‌లోని 'చురు' నియోజకవర్గం నుంచి ఎన్నికల బరిలోకి దిగుతున్నాడు. పారాలింపిక్స్‌లో 2 స్వర్ణాలు సాధించిన తొలి భారత ఆటగాడైన అతను గుర్తింపు తెచ్చుకున్నాడు. 2004 ఏథెన్స్, 2016 రియో ఒలింపిక్స్‌లో స్వర్ణాలు గెలిచిన 42 ఏళ్ల దేవేంద్ర 2020 టోక్యో ఒలింపిక్స్‌లో రజతం గెలుచుకున్నాడు. 'చురు'లోనే పుట్టిన అతను ఎనిమిదేళ్ల వయసులో చెట్టు ఎక్కే క్రమంలో విద్యుత్ తీగలు తగలడంతో ఎడమ మోచేయి భాగం వరకు పోగొట్టుకున్నాడు. భారత ప్రభుత్వ క్రీడా పురస్కారాలు అర్జున, ఖేల్‌రత్నలతో పాటు పౌర పురస్కారాలు పద్మశ్రీ, పద్మభూషణ్ కూడా ఝఝరియా అందుకున్నాడు.



అర్జున్‌కు కీలక విజయం


షెంజెన్ (చైనా): భారత ఆటగాడు అర్జున్ ఇరిగేశి షెంజెన్ మాస్టర్స్ చెస్ టోర్నమెంట్ మూడో రౌండ్‌లో కీలక విజయాన్ని సొంతం చేసుకున్నాడు. గ్రాండ్‌మాస్టర్ అనీశ్ గిరి (నెదర్లాండ్స్)తో జరిగిన ఈ రౌండ్ గేమ్‌లో అర్జున్ 39 ఎత్తుల్లో గెలుపొందాడు. ఈ టోర్నీ తొలి రౌండ్‌లో గ్వియాంగ్యూ (చైనా)పై గెలిచిన అర్జున్ రెండో రౌండ్‌లో బ్యూ గ్వియాంగ్ (చైనా) చేతిలో ఓటమిపాలయ్యాడు. అర్జున్ ఖాతాలో 2 పాయింట్లు ఉండగా మరో 4 రౌండ్లు జరగాల్సి ఉంది. మరో వైపు చెక్ రిపబ్లిక్‌లో జరుగుతున్న ప్రేగ్ మాస్టర్స్ చెస్ టోర్నీలో భారత ఆటగాళ్లకు తమ నాలుగో రౌండ్ గేమ్‌లను 'డ్రా'గా ముగించారు. ఎస్‌ఎల్ (చెక్ రిపబ్లిక్)తో ప్రజ్ఞానంద, నాదిర్‌బెక్ అబ్దుసత్తరోవ్ (ఉజ్బెకిస్తాన్)తో డి. గుకేశ్, మటీజ్ బర్టెల్ (పోలండ్)తో విదిత్ గుజరాతీ గేమ్‌లు డ్రా అయ్యాయి.

సినిమా


శ్రుతీహాసన్

ప్రేమించటానికి సమయం లేదు!

'ప్రేమించటానికి సమయం లేదు' అంటూ పాట రూపంలో చెబుతున్నారు హీరోయిన్ శ్రుతీహాసన్. ఈ బ్యూటీ నటి మాత్రమే కాదు... మంచి గాయని అనే సంగతి కూడా తెలిసిందే. తండ్రి కమల్‌హాసన్ నటించిన 'క్షత్రియ పుత్రుడు' సినిమాలో 'పోట్రి పాడడి పెన్నే..' అనే పాట పాడే తొలి అవకాశం శ్రుతికి ఇద్దారు సంగీత దర్శకుడు ఇళయరాజా. ఆ తర్వాత ఆమె పలు మ్యూజిక్ ఆల్బమ్స్ చేశారు. కమల్‌హాసన్ నటించిన 'ఉన్నైపోల ఒరువన్' సినిమాతో సంగీత దర్శకురాలిగా మారారు శ్రుతీహాసన్. అలాగే 'ఈనాడు' సినిమాలో 'నింగికి హద్దు..', 'ఓ మై ఫ్రెండ్'లో 'శ్రీ చైతన్య జూనియర్ కాలేజీలో..', 'ఆగడు'లో 'జంక్షన్‌లో..', 'రేసు గుర్రం' మూవీలో 'డౌన్ డౌన్...' ఇలా పలు సినిమాల్లో చాలా పాటలు పాడారామె. తాజాగా మరోసారి గాయనిగా మారారు శ్రుతీహాసన్. 'జయం' రవి, నిత్యా మీనన్ కీలక పాత్రల్లో నటిస్తున్న ఓ తమిళ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమాలో 'కాదలిక్క నేరమిల్లై..' ('ప్రేమించటానికి సమయం లేదు) పాటని శ్రుతి పాడనున్నారు.


రజనీకాంత్

గంగూలీ బయోపిక్‌లో?

రజనీకాంత్‌తో బాలీవుడ్ దర్శక–నిర్మాత సాజిద్ నడియాడ్‌వాలా చేయనున్న సినిమా గురించి ఇటీవల అధికారిక ప్రకటన వెలువడిన విషయం తెలిసిందే. అయితే ఈ చిత్రంలో రజనీకాంత్ హీరోగా చేయడం లేదని టాక్. ఓ కీలక పాత్ర కోసమే రజనీని సంప్రదించారట సాజిద్. అది కూడా గంగూలీ బయోపిక్ కోసమని భోగట్టా. భారత మాజీ ప్రముఖ క్రికెటర్ సౌరవ్ గంగూలీ బయోపిక్ వెండితెరకెక్కించనున్నారనే వార్త కొంతకాలంగా ప్రచారంలో ఉంది. గంగూలీగా నటించే హీరోల జాబితాలో రణ్‌బీర్ కపూర్, హృతిక్ రోషన్, ఆయుష్మాన్ ఖురానా వంటివారి పేర్లు వినిపించాయి. అయితే ఇంకా ఎవర్నీ ఫిక్స్ చేయలేదు. కాగా ఈ సినిమాకు రజనీకాంత్ కుమార్తె సౌందర్య రజనీకాంత్ దర్శకత్వం వహిస్తారని తాజా ఖబర్. ఈ బయోపిక్‌ను సాజిద్ నడియాడ్‌వాలా నిర్మిస్తారని, ఈ సినిమాలోని ఓ కీలక పాత్ర కోసమే రజనీకాంత్‌ను కలిశారని సమాచారం. మరి.. గంగూలీ బయోపిక్‌కు సౌందర్య దర్శకత్వం వహిస్తారా? ఇందులో రజనీ గెస్ట్ రోల్ చేస్తారా? అనే విషయాలు తెలియాలంటే కొన్నాళ్లు ఆగాల్సిందే.

అన్‌ఫాలో.. ఫాలో!

స్టార్ హీరోయిన్ నయనతార, ప్రముఖ దర్శకుడు విఘ్నేశ్ శివన్ ప్రేమ వివాహం చేసుకున్న విషయం, కవల పిల్లలు (కుమారులు) ఉన్న విషయం తెలిసిందే. కాగా ఈ దంపతులు అన్యోన్యంగా కనిపిస్తారు. అలాంటిది తాజాగా తన భర్త విఘ్నేశ్ శివన్‌ను నయనతార ఇన్‌స్టాగ్రామ్‌లో అన్‌ఫాలో చేయడం చర్చనీయాంశంగా మారింది. గత ఏడాది ఇన్‌స్టాగ్రామ్ ఖాతాని ప్రారంభించిన నయనతార తక్కువ సమయంలోనే 78 లక్షల మంది ఫాలోవర్స్‌ని సొంతం చేసుకున్నారు. ఇన్‌స్టాలో విఘ్నేశ్‌ను ఫాలో అవుతూ వచ్చిన నయనతార అకస్మాత్తుగా అన్‌ఫాలో అయ్యారు. గత నెల ఫిబ్రవరి 14న ప్రేమికుల రోజున కూడా 'మా ప్రేమ బంధానికి పదేళ్లు' అంటూ భర్తతో ఉన్న ఫొటోలు షేర్ చేసిన నయనతార ఇప్పుడు ఇలా అన్‌ఫాలో కావడం చాలామందిని ఆశ్చర్యపరిచింది. అయితే సాంకేతిక కారణాల వల్ల ఇలా జరిగి ఉండొచ్చని కొందరు అభిప్రాయపడ్డారు. కాగా అన్‌ఫాలో వార్త వైరల్ అయిన కొంత సమయానికి తిరిగి విఘ్నేశ్‌ని ఫాలో అయ్యారు నయనతార.


నయనతార

జై హనుమాన్ తో ప్రేక్షకుల రుణం తీర్చుకుంటాను

– డైరెక్టర్ ప్రశాంత్ వర్మ

''చిత్ర పరిశ్రమలో 50 రోజుల పండగ చూసి చాలా కాలమైంది. అది మా 'హనుమాన్' సినిమాకి జరగడం హ్యాపీగా ఉంది. 'హనుమాన్'కి సీక్వెల్‌గా 'జై హనుమాన్' వర్క్ ఆరంభమైంది. 'హనుమాన్'కి ప్రేక్షకులు ఇచ్చిన విజయాన్ని బాధ్యతగా తీసుకొని 'జై హనుమాన్'తో వారి రుణం తీర్చుకుంటాను'' అని డైరెక్టర్ ప్రశాంత్ వర్మ అన్నారు. తేజ సజ్జా, అమృతా అయ్యర్ జంటగా ప్రశాంత్ వర్మ దర్శకత్వం వహించిన చిత్రం 'హనుమాన్'. కె. నిరంజన్ రెడ్డి నిర్మించిన ఈ సినిమా జనవరి 12న విడుదలై, 50 రోజులు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా యూనిట్ 'హిస్టారిక్ 50 డేస్ సెలబ్రేషన్స్'ని హైదరాబాద్‌లో నిర్వహించింది. ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ– ''నిర్మాతలు, దర్శకులు, నటీనటులు, వంటివే దొరకాలి. థియేటర్స్... ఇలా చాలామంది జీవితాలను ఒక సక్సెస్‌ఫుల్ సినిమా మారుస్తుంది. అది సెలబ్రేట్ చేసుకోవడం చాలా ముఖ్యం. 'హనుమాన్' లాంటి సినిమా 150 థియేటర్స్‌లో 50 రోజులు ఆడిందనే విషయం చాలామందికి మంచి సినిమాపై నమ్మకాన్ని కలిగిస్తుంది. అందుకే ఈ వేడుక చాలా ముఖ్యం. ఈ సినిమాని తెలుగుతో పాటు అంతర్జాతీయ స్థాయిలో రిలీజ్ చేయనున్నాం. ఈ సినిమా ప్రపంచ దేశాల్లో కూడా తెలుగు సినిమా గొప్పతనం చాటుతుంది. దీనికి కారణం మా నిర్మాత నిరంజన్‌గారి విజన్'' అన్నారు. ''మా సినిమాని ఆదరించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు'' అన్నారు తేజ సజ్జా. ''ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వచ్చిన మొదటి సినిమానే 'హనుమాన్' ఇంత పెద్ద విజయం సాధించడం హ్యాపీగా ఉంది. 'హనుమాన్'కి పని చేసిన నటీనటులు, సాంకేతిక నిపుణులందరికీ ధన్యవాదాలు'' అన్నారు నిరంజన్ రెడ్డి.


ప్రశాంత్ వర్మ, తేజ సజ్జా, నిరంజన్ రెడ్డి, చైతన్య

ప్రాణాలు పణంగా పెట్టి గామి చేశాం

– విశ్వక్ సేన్



''గామి' సినిమాలో ఫైట్స్, ఛేజ్స్, సాంగ్స్ వంటి కమర్షియల్ అంశాలు ఏవీ లేవని ముందే చెప్పి, ఆడియన్స్‌ని ప్రిపేర్ చేశాం. అయినా ఓ సినిమాకు పెద్ద కమర్షియల్ పాయింట్ భావోద్వేగం. 'గామి'లో ఉన్న భావోద్వేగాలకి ప్రేక్షకులు కనెక్ట్ అవుతారని అనుకుంటున్నా'' అని విశ్వక్ సేన్ అన్నారు. విశ్వక్ సేన్, చాందిని చౌదరి హీరో హీరోయిన్లుగా విద్యాధర్ కాగిత దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'గామి'. వి సెల్యులాయిడ్ సమర్పణలో కార్తీక్ శబరీష్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 8న విడుదల కానుంది. ఈ సందర్భంగా శనివారం విలేకర్ల సమావేశంలో విశ్వక్ సేన్ చెప్పిన విశేషాలు.

● 'వెళ్లిపోమాకే' (2017) సినిమా విడుదలైన తర్వాత 'గామి' కథ విన్నాను. అప్పటికి 'ఈ నగరానికి ఏమైంది?' సినిమా కూడా విడుదల కాలేదు. 'గామి' కథ విన్నప్పుడే ఈ సినిమా చేయడానికి ఐదేళ్లు పడుతుందని ఊహించలేదు. ఓ ఏడాదిలో పూర్తి చేయాలనుకుని వంద కోట్ల బడ్జెట్ కావాలి. ఈ సినిమా మొదలైనప్పటితో పోలిస్తే ఇప్పుడు నా ఇమేజ్ పెరిగింది కదా అని కథలో మార్పులు, చేర్పులు చేసి లెక్కలు వేసుకుంటే సినిమా పాడైపోయే ప్రమాదం ఉంది. దర్శకుడు విద్యాధర్ 'గామి' కోసం చాలా పరిశోధన చేశాడు. తొమ్మిదేళ్ల ఈ సినిమాపై వర్క్ చేశాడు.

● ఈ ఐదేళ్లు నా లుక్‌ను ఒకేలా మెయిన్‌టైన్ చేయడం కోసం జాగ్రత్తలు తీసుకున్నా. ఆహారంగా నా మేకప్ కోసం రెండు గంటలకు పైగా సమయం పట్టేది. ఈ సినిమాకు నేనింకా పారితో షికం తీసుకోలేదు.

● 'గామి' చిత్రీకరణ కోసం ఐదో రోజే వారణాసి వెళ్లాం. అక్కడ ఆఘోరాలను గమనించాను. ఈ సినిమాలో నాకున్నవి మొత్తం రెండు పేజీల డైలాగ్స్ మాత్రమే. ఎక్కువగా నా బాడీ లాంగ్వేజ్‌తో కూడిన యాక్షన్ ఉంటుంది. వీఎఫ్‌ఎక్స్ పార్టులో మా సినిమాను రిలీజ్ చేస్తున్నాం. ఈ పార్టులో వస్తున్న తొలి తెలుగు చిత్రం 'గామి'నే అని అనుకుంటున్నా.

● ఈ సినిమా కోసం మా టీమ్ అంతా హిమాలయాల్లో ప్రాణాలకు తెగించి చిత్రీకరణ జరిపాం. మైనస్ 25 డిగ్రీల చలిలో షూట్ చేశాం. సినిమా కోసం ప్రాణాలు పణంగా పెట్టాం సరే.. అసలు మన మంటూ ఉంటేనే కదా.. నెక్ట్స్ సినిమాలు చేయడానికి? అని తర్వాత అనిపించింది. ఇప్పుడైతే 'గామి' సినిమా చేయనేమో!

● నటుడిగా నా కెరీర్‌లో విభిన్నమైన సినిమాలు ఉండాలనుకుంటాను. 'ఫలక్‌నుమాదాస్' సినిమా చేసిందీ నేనే. 'అశోకవనంలో అర్జునకళ్యాణం' చేసింది నేనే. ఇప్పుడు 'గామి' చేసింది నేనే. నా తదుపరి చిత్రం 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఆ తర్వాత 'మెకానిక్ రాకీ' చేస్తున్నాను. 'లైలా' అనే లవ్‌స్టోరీ ఉంది. ఈ సినిమా సెకండాఫ్‌లో అమ్మాయి పాత్రలో కనిపిస్తా. మరోవైపు 'హ్యాపెనింగ్ కల్ట్', 'ఫలక్‌నుమాదాస్ 2' కథలు రాస్తున్నాను. ఈ సినిమాలు దర్శకత్వం ఎప్పుడో ఇప్పుడే చెప్పలేను. నిర్మాత సుధాకర్ చెరుకూరిగారితో ఓ సినిమా కమిట్‌మెంట్ ఉంది.

వ్యూహం వంద శాతం కనెక్ట్ అయ్యింది

– రామ్‌గోపాల్ వర్మ


రామ్‌గోపాల్ వర్మ, దాసరి కిరణ్ కుమార్

''వ్యూహం' సినిమాకి ప్రేక్షకుల నుంచి అద్భుతమైన ఆదరణ వస్తోంది. ఈ మూవీ వంద శాతం ఆడియన్స్‌కి కనెక్ట్ అయ్యింది. ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'శపథం' మూవీ విడుదల కానుంది. ఈ సినిమాకు 'వ్యూహం' ట్రైలర్ లాంటిది. అసలు కథ 'శపథం'లో ఉంటుంది. 'వ్యూహం'ని చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్‌లకు అంకితం ఇస్తున్నాను'' అని రామ్‌గోపాల్ వర్మ అన్నారు. అజ్మల్, మానస ప్రధాన పాత్రల్లో రామ్‌గోపాల్ వర్మ తెరకెక్కించిన చిత్రం 'వ్యూహం'. దాసరి కిరణ్ కుమార్ నిర్మించిన ఈ చిత్రం శనివారం రిలీజైంది. ఈ సందర్భంగా నిర్వహించిన సక్సెస్‌మీట్‌లో రామ్‌గోపాల్ వర్మ మాట్లాడుతూ– ''వ్యూహం' సినిమా ఈ సమయంలో విడుదలవడం వల్ల మాకు మంచి జరిగిందని నేను, కిరణ్‌గారు భావిస్తున్నాం. ఈ క్రెడిట్ మొత్తం లోకేష్‌కి ఇస్తున్నా. మా సినిమా విడుదలను 53రోజులు ఆపారు. సరిగ్గా చంద్రబాబు నాయుడుగారు కూడా 53 రోజులు జైల్లో ఉన్నారు. దానికి ప్రతీకారంగా మా సినిమా రిలీజ్ కాకుండా లోకేష్ 53 రోజులు అడ్డుకున్నారు. ఫైనల్‌గా ఆయన (చంద్రబాబు) ఎలా జైలు నుంచి బయటకు వచ్చారో అలానే మా సినిమా కూడా వారం రిలీజ్ అయింది. 'వ్యూహం' హిట్ అయింది.. మరి రఘురామ కృష్ణంరాజుగారు తన మాట మీద (నగ్న మీసం తీయించుకుంటానని సవాల్ విసిరారు) నిలబడతారో లేదో చూడాలి'' అన్నారు. దాసరి కిరణ్ మాట్లాడుతూ– ''ఆరు నెలల నుంచి 'వ్యూహం' విడుదలని ఆపడమే పనిగా పెట్టుకుని కష్టపడ్డారు లోకేష్. చివరికి మా చిత్రం విడుదలై, పెద్ద హిట్ అయ్యింది. ఈ విజయంలో లోకేష్ ఘోరంగా ఓడిపోయినట్లే. మా మూవీని ఆదరిస్తున్న ప్రేక్షకులకు థ్యాంక్స్'' అన్నారు.

ఘనంగా వరలక్ష్మి నిశ్చితార్థం


వరలక్ష్మి, నికోలాయ్

నటి వరలక్ష్మీ శరత్‌కుమార్ పెళ్లి నిశ్చయమైంది. ముంబైకి చెందిన ఆర్ట్ గ్యాలరీ అధినేత నికోలాయ్ సచ్‌దేవ్‌తో వరలక్ష్మి నిశ్చితార్థం మార్చి 1న ముంబైలో జరిగింది. రెండు కుటుంబాల బంధువులు, అత్యంత సన్నిహితులు, స్నేహితుల సమక్షంలో నికోలాయ్–వరలక్ష్మిల నిశ్చితార్థం ఘనంగా జరిగింది. వివాహం ఈ ఏడాదే జరుగుతుందని కోలీవుడ్ టాక్. ఇక పద్నాలుగేళ్లుగా వరలక్ష్మి, నికోలాయ్ స్నేహితులని సమాచారం. ఆ స్నేహం ప్రేమకు దారి తీసి, పెళ్లి దాకా వచ్చిందని భోగట్టా.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

● తెలంగాణ

రాడిసన్ హోటల్‌కు నోటీసులు సిద్ధం

డైరెక్టర్ క్రిష్, చరణ్‌ల మూత్ర పరీక్షలో నెగెటివ్ రిజల్ట్

గచ్చిబౌలి (హైదరాబాద్): డ్రగ్స్ పార్టీ కేసులో రాడిసన్ బ్లూ హోటల్ మేనేజ్‌మెంట్‌కు నోటీసులు ఇచ్చేందుకు గచ్చిబౌలి పోలీసులు సిద్ధమయ్యారు. త్వరలో నో టీసులు జారీ చేసి మేనేజ్‌మెంట్‌పై కేసు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు. మంజీరా గ్రూప్ డైరెక్టర్ గజ్జల వివేకానంద రాడిసన్ హోటల్‌లో విచ్చలవిడిగా డ్రగ్ పార్టీలు నిర్వహించిన నేపథ్యంలో మేనేజ్‌మెంట్‌కు నోటీసులు ఇవ్వాలని పోలీసులు నిర్ణయించారు. కొకైన్ సేవించారన్న అభియోగంలో డైరెక్టర్ క్రిష్, చరణ్ మూత్ర నమూనాల పరీక్షలలో నెగెటివ్ వచ్చిందని పోలీసులు తెలిపారు. బ్లడ్ శాంపిల్స్‌ను కోర్టు అనుమతితో ఎఫ్ఎస్ఎల్‌కు పంపనున్నారు. ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ వస్తేనే వారు కొకైన్ సేవించారా లేదా అనేది స్పష్టమవుతుందని చెప్పారు. గోవాలో ఉండే అబ్దుల్ నుంచి హైదరాబాద్‌కు చెందిన రెహ్మాన్‌కు కొకైన్ చేరినట్లు పోలీసులు గుర్తించారు. విజయవాడకు చెందిన శ్వేత విచారణకు వస్తానని పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. అలాగే లిషీ తల్లి పోలీసులను కలవగా విచారణకు తీసుకురావాలని ఆమెతో చెప్పినట్లు తెలిపారు.

నువ్వు కాదు.. నేనే చనిపోతున్నా

మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్న తల్లి

ఫెర్టిలైజర్‌సిటీ (రామగుండం): జల్సాలకు అలవాటు పడిన తన కుమారుడు తరచూ డబ్బు కావాలని ఒత్తిడి తేవడంతోపాటు, డబ్బు ఇవ్వకుంటే చనిపోతానని బెదిరించడంతో మనస్తాపం చెందిన తల్లి పైండ్ల శ్రీలత (40) ఆత్మహత్య చేసుకుంది. పెద్దపల్లి జిల్లా రామగుండంలో ఈ ఘటన జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ప్రగతినగర్‌కు చెందిన పైండ్ల శ్రీలత, రవి భార్యాభర్తలు. వీరికి రాజ్‌కుమార్, రక్షిత సంతానం. ఇందులో రాజ్‌కుమార్ హనుమకొండలోని ఓ కాలేజీలో డిప్లొమా కోర్సు చదువుతున్నాడు. జల్సాలకు అలవాటుపడి డబ్బు పంపించాలని తరచూ తల్లికి ఫోన్‌చేస్తూ వేధి స్తున్నాడు. శుక్రవారం కూడా డబ్బు పంపించాలని తల్లిని విసిగించాడు. డబ్బులు ఇవ్వకుంటే చనిపోతానని బెదిరించాడు. దీంతో మనస్తాపం చెందిన శ్రీలత.. తానే చనిపోతున్నానంటూ ఒంటిపై డీజిల్ పోసుకుని నిప్పంటించుకుంది. తీవ్రంగా గాయపడిన ఆమె కేకలు వేయడంతో ఇరుగుపొరుగువారు వచ్చి మంటలను ఆర్పివేశారు. వెంటనే ఆమెను గోదావరిఖని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మరణించిందని ధ్రువీకరించారు.

హాట్.. హాట్ సమ్మర్



ఈ వేసవిలో తీవ్ర వడగాడ్పుల రోజులు ఎక్కువ ఉండే ఛాన్స్

- వడదెబ్బ తీవ్రత కూడా పెరిగే అవకాశం
- సాధారణంకంటే 5–8 డిగ్రీలకు మించి ఉష్ణోగ్రతలు
- మార్చి మూడో వారం నుంచే హీట్ వేవ్స్ ప్రతాపం
- భారత వాతావరణ శాఖ అంచనా

సాక్షి, విశాఖపట్నం:ఈ ఏడాది వేసవి దడ పుట్టించనుంది. అసాధారణ ఉష్ణోగ్రతలతో అల్లాడించనుంది. ఎక్కువ రోజులు వడగాడ్పులు వీస్తూ హాట్‌హాట్‌గా ఉండనుంది. రానున్న వేసవి తీవ్రంగానే ఉంటుందని జాతీయ, అంతర్జాతీయ వాతావరణ సంస్థలు అంచనా వేస్తున్నాయి. తాజాగా భారత వాతావరణ శాఖ (ఐఎండీ) కూడా అదే అంచనాకు వచ్చింది. దక్షిణాది రాష్ట్రాలతోపాటు ఏపీలోనూ ఉష్ణతాపం తీవ్రంగానే ఉంటుందని పేర్కొంది. మార్చి నుంచి మే వరకు మూడు నెలలు వేసవి సీజన్‌గా పరిగణిస్తారు. ఈ మూడు నెలల్లోకెల్లా మే నెలలో ఉష్ణతీవ్రత అధికంగా ఉంటుంది. ఈ వేసవిలో ఉష్ణోగ్రతలు సాధారణంకంటే 5–8 డిగ్రీల వరకు ఎక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్నాయి. పైగా ఇవి ఎక్కువ రోజులు కొనసాగనున్నాయి. అందువల్ల వడగాడ్పులు, తీవ్ర వడగాడ్పుల ప్రభావం అధికంగా ఉండనుంది. ఆంధ్రప్రదేశ్‌లో వేసవికాలంలో సగటున 5–6 రోజులు వడగాడ్పులు వీస్తాయి. కానీ.. గత ఏడాది జూన్ నాలుగో వారం వరకు సుదీర్ఘంగా వేసవి తీవ్రత కొనసాగింది. దీంతో 17 రోజులు వడగాడ్పులు వీచాయి. ఈ వేసవిలో 2019 నాటి ఉష్ణోగ్రతలు పునరావృతం కావచ్చని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఈ ఎండాకాలంలో ఉష్ణతీవ్రత కోస్తాంధ్రలో ఎక్కువగా ఉంటుందని ఐఎండీ సీనియర్ శాస్త్రవేత్త కరుణాసాగర్ 'సాక్షి'కి చెప్పారు. వేసవిలో రెండు రోజులకు మించి సాధారణం కంటే 4–5 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదైతే హీట్ వేవ్స్ గాను, 45 డిగ్రీలు, అంతకంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు రికార్డయితే తీవ్ర వడగాడ్పులు గాను పరిగణిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో మార్చి మూడో వారం నుంచే ఉష్ణోగ్రతల తీవ్రత పెరుగుతూ వడగాడ్పుల (హీట్ వేవ్స్)కు ఆస్కారం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం డైరెక్టర్ ఎస్.స్టెల్లా చెప్పారు.

రాత్రి ఉష్ణోగ్రతలు సైతం..

మరోవైపు రాత్రి ఉష్ణోగ్రతలు కూడా సాధారణం కంటే ఎక్కువగా రికార్డవుతాయని ఐఎండీ అంచనా వేస్తోంది. సాధారణంగా పగటి పూట అధిక ఉష్ణోగ్రతలు నమోదైనా రాత్రి ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదైతే వాతావరణం కాస్త చల్లబడి ఉపశమనం కలిగిస్తుంది. కానీ.. ఈ ఏడాది అందుకు భిన్నంగా రాత్రి ఉష్ణోగ్రతలు కూడా పెరుగుతాయని ఐఎండీ తెలిపింది. దీంతో పగలు (గరిష్ట), రాత్రి (కనిష్ట) ఉష్ణోగ్రతల పెరుగుదలతో ఎక్కువ ఉష్ణతాపం అనుభూతి కలగనుంది. ఇటీవల ముగిసిన శీతాకాలం సీజన్ కూడా అంతగా చల్లదనం లేదు. సీజన్ మొత్తమ్మీద ఒక్క రోజు కూడా కోల్డ్ వేవ్స్ (అతి శీతల పవనాలు) వీయలేదు. రాష్ట్రంలో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2–3 డిగ్రీలకు మించి తక్కువగా నమోదు కాకపోవడంతో శీతల ప్రభావం చూపలేదు. దీని ప్రభావం కూడా ఈ వేసవిపై పడుతుందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. కాగా.. ఎల్‌నినో పరిస్థితులు కూడా జూన్ ఆరంభం వరకు కొనసాగే అవకాశం ఉన్నందున అప్పటివరకు అధిక ఉష్ణతాపం, వడగాడ్పులు కొనసాగనున్నాయి. నైరుతి రుతు పవనాలు ప్రవేశించే వరకు ఎల్‌నినో ఉంటుంది. ఆ తర్వాత లానినా పరిస్థితులతో సముద్ర ఉష్ణోగ్రతలు అనుకూలంగా మారనున్నాయి.

అనంతపురంతో ఆరంభం

రాష్ట్రంలో ఉష్ణోగ్రతల పెరుగుదల అప్పుడే మొదలైంది. వేసవి సీజన్ ఆరంభంలోనే అనంతపురంలో శనివారం 41.1 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఇది సాధారణం కంటే 4.6 డిగ్రీలు అధికం. కర్నూలు, నంద్యాల, నందిగామ తదితర ప్రాంతాల్లో 40 డిగ్రీలకు చేరువలో ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. మరికొద్ది రోజుల్లోనే రాష్ట్రంలో పలుచోట్ల 40 డిగ్రీలకు చేరుకుంటాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు.

ఐదేళ్లుగా వడగాడ్పులు ఇలా..

సంవత్సరం	రోజులు
2019	25
2020	3
2021	3
2022	1
2023	17

విద్యుత్ నాణ్యతలో ఏపీ నంబర్ 1

- స్టేట్ ఎనర్జీ ఎఫిషియెన్సీ ఇండెక్స్ –2023ను విడుదల చేసిన బీఈఈ
- ఇంధన సామర్థ్యంలో గ్రూప్–2లో మొదటిస్థానం దక్కించుకున్న ఆంధ్రప్రదేశ్
- 36 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో అత్యధికంగా ఏపీకి 83.25 పాయింట్లు



సాక్షి, అమరావతి: ఇంధన సామర్థ్యం.. విద్యుత్ పొదుపు.. పర్యావరణ పరిరక్షణ చర్యల్లో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్ర స్థానంలో దూసుకుపోతోంది. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (బీఈఈ) శనివారం విడుదల చేసిన స్టేట్ ఎనర్జీ ఎఫిషియెన్సీ ఇండెక్స్ (ఎస్ఈఈఐ)–2023లో ఏపీ ప్రథమ స్థానం (గ్రూప్–2లో) దక్కించుకుంది. దేశంలోని అనేక పెద్ద రాష్ట్రాలను సైతం వెనక్కి నెట్టి ఏపీ ముందువరుసలో నిలిచింది. అలయన్స్ ఫర్ ఎనర్జీ ఎఫిషియెంట్ ఎకానమీ (ఏఈఈఈ) సహకారంతో రూపొందిన ఈ ఇండెక్స్‌లో 5 మిలియన్ టన్నుల నుంచి 15 మిలియన్ టన్నుల చమురుకు సమానం (ఎంటీఓఈ) అయిన ఇంధనాన్ని ఆదా చేసిన రాష్ట్రాలను గ్రూప్–2గా విభజించగా, వాటిలో ఏపీ 83.25 పాయింట్లు తెచ్చుకుని ఈ ఘనత సాధించింది. 2022లో ఇదే ఇండెక్స్‌లో ఏపీ టాప్–5లో నిలిచింది. ఏడాదిలోనే వేగంగా మెరుగుపడి టాప్–1కి చేరుకుంది. 36 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో భవనాలు, పరిశ్రమలు, మునిసిపల్, రవాణా, వ్యవసాయం, విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)లలో ఇంధన సామర్థ్య విధానాలు, కార్యక్రమాలు, పెట్టుబడులు వంటి దాదాపు 65 అంశాలను పరిగణలోకి తీసుకుని నిర్వాహకులు ఈ పాయింట్లను నిర్ధారించారు.

ఏపీ విధానాల కారణంగానే అగ్రస్థానం

100కి 60 కంటే ఎక్కువ పాయింట్లు సాధించిన రాష్ట్రాలను ఫ్రంట్ రన్నర్, 50 నుంచి 59.75 పాయింట్లు వచ్చిన వాటిని అచీవర్, 30 నుంచి 49.75 పాయింట్లు వస్తే కంటెండర్, 30 కంటే తక్కువ పాయింట్లు వస్తే ఆస్పిరెంట్ రాష్ట్రాలుగా బీఈఈ విభజించింది. ఇందులో మన రాష్ట్రం అత్యధిక ప్రదర్శన కనబరిచింది. రాష్ట్రంలో ఇంధన సామర్థ్యానికి ప్రత్యేక విధానాలను రూపొందించడం ద్వారా అనేక విధానాలను అవలంబించడం, ఆర్థిక ప్రోత్సాహకాలు, సామర్థ్యాన్ని పెంపొందించడం, వివిధ సహకార కార్యక్రమాలను చేపట్టడం ద్వారా ఏపీ ముందంజలో నిలిచింది. భవన నిర్మాణ రంగంలో ఎనర్జీ కన్జర్వేషన్ బిల్డింగ్ కోడ్‌ను రాష్ట్రం తప్పనిసరి చేసింది. పట్టణ/స్థానిక సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంధన సామర్థ్య ఉపకరణాలపై దృష్టి పెట్టింది. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లో ఎనర్జీ ఆడిట్‌ను తప్పనిసరి చేసింది. రవాణా రంగంలో ఎలక్ట్రిక్ మొబిలిటీ పాలసీ తీసుకువచ్చింది. విద్యుత్ వాహనాలు, చార్జింగ్ స్టేషన్లను ప్రోత్సహిస్తోంది. మునిసిపాలిటీల్లో విద్యుత్ ఆదా చేసే వీధి దీపాలు, నీటి పంపింగ్(ఎనర్జీ ఎఫిషియెన్సీ పంపుసెట్లు) సరఫరా వ్యవస్థలను ఏర్పాటు చేసింది. ప్రసార, పంపిణీ నష్టాలను తగ్గించే చర్యలు తీసుకుంది. వ్యవసాయంలో సమీకృత నీరు, విద్యుత్ పొదుపు, పద్ధతులను ప్రోత్సహిస్తోంది. ఇలాంటి విప్లవాత్మక చర్యలు కారణంగా ఎనర్జీ ఇండెక్స్‌లో దేశంలోనే ఏపీ అగ్రస్థానంలో నిలిచింది.

పాంచ్ పటాక..

● తెలంగాణ

- విద్యార్థిని మృణాళిని అద్వితీయ ప్రతిభ
- అయిదు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక

గజ్వేల్: సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన అమరవాది మృణాళిని ఒకేసారి ఐదు ప్రభుత్వ ఉద్యోగాలను సాధించి అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. గతేడాది ఆగస్టులో తెలంగాణ రెసిడెన్షియల్ ఇనిస్టిట్యూషన్స్ రిక్రూట్‌మెంట్ బోర్డు (టీఆర్ఈఐఆర్‌బీ) నిర్వహించిన డిగ్రీ కళాశాల లెక్చరర్, జూనియర్ లెక్చరర్, పీజీటీ, టీజీటీతోపాటు టీజీటీ (సోషల్) ఉద్యోగాల నియామకపు పరీక్షలు రాసింది. తాజాగా ఈ పరీక్షల ఫలితాలు వెలువడగా.. నియామకపు ప్రక్రియ కూడా మొదలైంది. మృణాళిని ఈ ఐదు ఉద్యోగాలకు అర్హత సాధించింది. అయిదింటిలో డిగ్రీ కళాశాల లెక్చరర్ పోస్టును ఎంపిక చేసుకోవాలని నిర్ణయించుకుంది. మృణాళిని ప్రస్తుతం హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో రావి సీతాదేవి రామాయణం పద్యకావ్యంపై పీహెచ్‌డీ చేస్తోంది. ఈమె తండ్రి అమరవాది రాజశేఖరశర్మ ప్రభుత్వ తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. మృణాళిని ప్రతిభపై గజ్వేల్ పట్టణంలో అభినందనలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా మృణాళిని 'సాక్షి'తో మాట్లాడుతూ మూడేళ్లుగా ప్రణాళికాబద్ధంగా పోటీ పరీక్షలకు తయారవడం వల్లే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలిగానని పేర్కొంది. తన లక్ష్య సాధనలో తల్లిదండ్రులు పావని–రాజశేఖరశర్మలతోపాటు గురువు వెల్దెండె నిత్యానందరావుల కృషి ఉందని వెల్లడించింది.



తెరపైకి మరికొన్ని కొత్త పేర్లు?

గొర్రెల కొనుగోలు కుంభకోణంలో ముగిసిన నిందితుల కస్టడీ

సాక్షి, హైదరాబాద్: గొర్రెల పంపిణీ పథకం నిధుల గోల్‌మాల్ కేసులో మరికొన్ని కొత్త పేర్లు తెరపైకి వచ్చినట్టు తెలుస్తోంది. ఇప్పటికే ఈ కేసులో అరెస్టు అయిన కామారెడ్డి జిల్లా ఏరియా వెటర్నరీ హాస్పిటల్ అసిస్టెంట్ డైరెక్టర్ ధర్మపురి రవి, మేడ్చల్ పశుసంవర్థక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ముంత ఆదిత్య కేశవ సాయి, రంగారెడ్డి జిల్లా గ్రౌండ్‌వాటర్ ఆఫీసర్ రఘుపతిరెడ్డి, వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ సంగు గణేశ్‌ను మూడు రోజుల కస్టడీకి తీసుకున్న ఏసీబీ అధికారులు, వారి నుంచి కీలక వివరాలు సేకరించినట్టు సమాచారం. చివరి రోజు కస్టడీలో భాగంగా శనివారం ఉదయం చంచల్‌గూడ జైలు నుంచి నలుగురిని కస్టడీకి తీసున్న ఏసీబీ అధికా రులు బంజారాహిల్స్‌లోని ఏసీబీ ప్రధాన కార్యాల యానికి తీసుకెళ్లి ప్రశ్నించారు. ప్రధాన నిందితుల తో ఆర్థిక సంబంధాలు, ప్రభుత్వం నుంచి కొల్ల గొట్టిన సొమ్మును ఎలా బినామీ ఖాతాల్లోకి మళ్లించారు.

విద్యా 'దీక్ష'లో ఏపీ ఫస్ట్

విద్యార్థులు, ఉపాధ్యాయులకు అనువుగా 'దీక్ష' పోర్టల్

- పాఠ్య పుస్తకాల నుంచి టోఫెల్ మెటీరియల్ వరకు అన్నీ అందుబాటులో..
- రాష్ట్రం నుంచి 67 లక్షల మంది వినియోగం
- ఆ తర్వాతి స్థానాల్లో రాజస్థాన్, ఉత్తరప్రదేశ్

సాక్షి, అమరావతి: విద్యా సంబంధిత విజ్ఞానాన్ని తెలుసుకోవడంలో ఆంధ్రప్రదేశ్ టాప్‌లో నిలిచింది. కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన 'డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్ నాలెడ్జ్ షేరింగ్(దీక్ష)' పోర్టల్ వినియోగంలో ఏపీ మొదటి స్థానంలో నిలిచింది. రాష్ట్రంలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మొత్తంగా 67 లక్షల మంది ఈ పోర్టల్‌ను వినియోగించారు. అలాగే 66 లక్షల మందితో రాజస్థాన్ రెండో స్థానంలో నిలవగా, 58 లక్షల మందితో ఉత్తరప్రదేశ్ మూడో స్థానంలో నిలిచింది. జాతీయ స్థాయిలో విద్యా సంబంధిత అంశాలను అందించేందుకు 'ఒకే దేశం-ఒకే వేదిక' లక్ష్యంగా నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్(ఎన్‌సీటీఈ), కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ సంయుక్తంగా దీక్ష పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చాయి. దీనికి అనుసంధానంగా మన రాష్ట్ర ఉపాధ్యాయులు ఈ-కంటెంట్ తయారీ కోసం ఆంధ్రప్రదేశ్ ఈ-నాలెడ్జ్ ఎక్స్ఛేంజ్(అపెక్స్) వేదికగా పనిచేస్తున్నారు. ఇందులో ఉపాధ్యాయులు, విద్యార్థులకు అవసరమైన పాఠ్యాంశాలను వీడియో, ఆడియోలతో పాటు పీడీఎఫ్ రూపంలో అందుబాటులో ఉంచారు. అలాగే ఉపాధ్యాయుల వృత్తిపరమైన అభివృద్ధి కోసం ఆన్‌లైన్ కోర్సులు, ఇంటరాక్టివ్ అసెస్‌మెంట్ తదితరాలు కూడా ఉన్నాయి. వైఎస్ జగన్ సర్కార్.. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల కోసం బైలింగ్వల్ టెక్ట్స్ బుక్స్‌ను అందుబాటులోకి తెచ్చిన సంగతి తెలిసిందే. ఆయా పాఠాలకు జత చేసిన 'క్యూఆర్ కోడ్'ను స్కాన్ చేసి నేరుగా సంబంధిత పాఠాలను విజువల్, ఆడియో రూపంలో పొందవచ్చు. అనంతరం ఈ నూతన విధానాన్ని ఎన్సీఈఆర్టీ అనుసరిస్తోంది. అంతేగాక దీక్ష ప్లాట్‌ఫామ్ ద్వారా ఉపాధ్యాయులకు ఆన్‌లైన్ శిక్షణను ప్రారంభించిన మొట్టమొదటి రాష్ట్రం కూడా ఏపీయేనని సమగ్ర శిక్ష ఎస్పీడీ శ్రీనివాసరావు 'సాక్షి'కి తెలిపారు.


పాఠ్య పుస్తకంలోని క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తున్న విద్యార్థులు

ఏపీకి చెందిన 20 వేలకు పైగా అంశాలు నిక్షిప్తం..

ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు ఏపీలో బోధిస్తున్న అన్ని సబ్జెక్టుల పాఠ్య పుస్తకాలను పీడీఎఫ్ రూపంలో దీక్ష పోర్టల్‌లో ఉంచారు. అలాగే అన్ని తరగతుల పాఠ్యాంశాలను ఆడియో, వీడియోల రూపంలో అప్‌లోడ్ చేశారు. ఇటీవల ఏపీ ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులోకి తెచ్చిన టోఫెల్ ప్రైమరీ, టోఫెల్ జూనియర్ శిక్షణకు అవసరమైన మెటీరియల్ కూడా ఇందులో అందుబాటులో ఉంచారు. మొత్తం 20,758 అంశాలను పోర్టల్‌లో అప్‌లోడ్ చేశారు. అత్యధిక అంశాలను అప్‌లోడ్ చేసిన రాష్ట్రాల్లో ఏపీ మూడో స్థానంలో నిలిచింది. ప్రభుత్వ పాఠశాలలకు అందించిన ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్‌ను దీక్ష పోర్టల్‌తో అనుసంధానం చేసి బోధనలో కొత్తదనాన్ని కూడా అవలంబించారు. ఈ పోర్టల్‌లో కేవలం ఏపీకి చెందిన బోధనాంశాలే కాకుండా, ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విద్యా బోధన, శిక్షణ తదితర అంశాలను కూడా ఉపాధ్యాయులు తెలుసుకోవచ్చు. విద్యార్థులు కూడా ఆయా సబ్జెక్టులపై ఆన్‌లైన్‌లోనే పరీక్ష రాసి, తమ ప్రతిభను పరీక్షించుకోవచ్చు. 2 లక్షల మందికి పైగా ఉపాధ్యాయులు, విద్యా శాఖ అధికారులు దీక్ష పోర్టల్ ద్వారా తమ సామర్థ్యాలను మెరుగుపరచుకుంటున్నారు. రాష్ట్రం నుంచి గత వారం రోజుల్లో ఫోన్, కంప్యూటర్ వంటి 1,31,421 డివైజ్‌ల ద్వారా ఈ-కంటెంట్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు. అలాగే 43,841 క్యూఆర్ కోడ్‌లు స్కాన్ చేసి విద్యార్థులు పాఠాలు నేర్చుకున్నారు.

ఎడెక్స్‌తో ఒప్పందం రాష్ట్ర విద్యార్థులకు వరం

సీఎం వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఏయూ విద్యార్థులు

- థ్యాంక్యూ సీఎం సార్... అంటూ ప్లకార్డుల ప్రదర్శన



ఏయూక్యాంపస్: ప్రతిష్టాత్మకమైన ఎడెక్స్‌తో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం రాష్ట్ర యువతకు వరంగా నిలుస్తుందని ఆంధ్రా యూనివర్సిటీ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి అన్నారు. ప్రభుత్వం రాష్ట్రంలోని యువతకు ఎడెక్స్ కోర్సులు అందుబాటులోకి తీసుకురావడంపై హర్షం వ్యక్తంచేస్తూ ఏయూ విద్యా విభాగం ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులు 'థాంక్యూ సీఎం సార్..' అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ తమ సంతోషాన్ని వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో ఏపీ యువత పోటీపడాలని, ఇందుకనుగుణంగా విద్య ప్రమాణాలు, సామర్థ్యాలను పెంపొందించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. అందరికీ సమాన అవకాశాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, వాటిని యువత సద్వినియోగం చేసుకుంటూ నూతన అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. విద్యా విభాగాధిపతి ఆచార్య టి.షారోన్‌రాజు మాట్లాడుతూ మన విద్యార్థులు ఆక్స్‌ఫర్డ్, స్టాన్‌ఫర్డ్ వంటి ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల నుంచి నేరుగా కోర్సులు చదివి సర్టిఫికేషన్ పొందే అవకాశం నేడు లభించిందన్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేద విద్యార్థులకు సైతం అంతర్జాతీయ విశ్వవిద్యాలయాల్లో కోర్సులు పూర్తిచేసే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్‌స్టీఫెన్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎ.నరసింహారావు, విద్య విభాగం ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటర్ రెండో ఏడాది పరీక్షలు ఆరంభం

10,621 మంది విద్యార్థుల గైర్హాజరు

సాక్షి, అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం పరీక్షలు శనివారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. జనరల్ విభాగంలో సెకండ్ లాంగ్వేజ్ పరీక్షలకు 4,16,918 మంది విద్యార్థులకుగాను 4,05,925 మంది, ఒకేషనల్ జీఎఫ్‌సీ పరీక్షకు 37,389 మందికిగాను 34,894 మంది హాజరయ్యారు. నాలుగు మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదైనట్టు ఇంటర్మీడియట్ బోర్డు శనివారం ఓ ప్రకటనలో తెలిపింది. జనరల్ విభాగంలో 10,621 మంది, ఒకేషనల్ విభాగంలో 2,350 మంది గైర్హాజరయ్యారు.

ఎన్‌ఎస్‌యూలో పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షకు నోటిఫికేషన్

తిరుపతి సిటీ: జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం(ఎన్‌ఎస్‌యూ)లో పీహెచ్‌డీలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు రిజిస్ట్రార్ రమాశ్రీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో ఈ నెల 11లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు వర్సిటీ వెబ్‌సైట్ https://nsktu.ac.in నందు సంప్రదించాలని కోరారు.

పారిశ్రామిక రాజధానిగా ఏపీ

ఏపీఐటీఏ సీఈవో డాక్టర్ డీవీ రామకోటిరెడ్డి

తిరుపతి సిటీ: పారిశ్రామిక రంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో ప్రోత్సహిస్తోందని.. అందువల్లే పారిశ్రామిక దిగ్గజాలు ఏపీలో భారీగా పెట్టుబడులు పెడుతున్నారని ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ(ఏపీఐటీఏ) సీఈవో డాక్టర్ డీవీ రామకోటిరెడ్డి చెప్పారు. మరో ఐదేళ్లలో పారిశ్రామిక రాజధానిగా ఏపీ గుర్తింపు పొందుతుందన్నారు. శనివారం తిరుపతిలోని ఎస్వీయూలో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధి అవకాశాలే ప్రధాన లక్ష్యంగా సీఎం జగన్ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని వివరించారు. రాష్ట్రంలో ఏటా దాదాపు లక్ష మంది విద్యార్థులు కోర్సు పూర్తి చేస్తే అందులో 60 వేల మంది క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఉద్యోగాలు సాధిస్తున్నారని చెప్పారు. అలాగే కొందరు విదేశీ చదువులకు వెళ్తుంటే.. మరికొందరు వృత్తి నైపుణ్య శిక్షణ తీసుకొని ఉద్యోగాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు. ఏ విద్యార్థి కూడా నిరుద్యోగిగా ఉండకూడదనే లక్ష్యంతో సీఎం జగన్ రాష్ట్రంలో పారిశ్రామిక రంగానికి పెద్దపీట వేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో ఏర్పాటవుతున్న పారిశ్రామిక పార్కులు, పోర్టులు, ఫిషింగ్ యార్డుల వల్ల వేలాది మందికి ఉద్యోగాలు లభిస్తాయన్నారు. 2019 నుంచి ఇప్పటివరకు 78 పేరొందిన ఐటీ అండ్ ఎలక్ట్రానిక్స్ కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టి ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 20 లక్షల మందికి ఉపాధి కల్పించాయన్నారు. మరో ఐదేళ్లలో రాష్ట్రానికి 50 అంతర్జాతీయ స్థాయి పరిశ్రమలు వస్తాయని.. మరో 5 లక్షల మందికి ఉపాధి లభిస్తుందన్నారు. త్వరలో ఏపీ మరో ఐటీ హబ్‌గా తయారవుతుందన్నారు. ఈ సదస్సులో వర్సిటీ వీసీ శ్రీకాంత్‌రెడ్డి, పలు కంపెనీల సీఈవోలు, ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.


సదస్సులో మాట్లాడుతున్న ఏపీఐటీఏ సీఈవో డాక్టర్ డీవీ రామకోటి రెడ్డి

డ్రోన్లను సమర్థంగా ఉపయోగించాలి

- అన్ని ట్రిపుల్ ఐటీల్లో డ్రోన్ క్లబ్‌లను నెలకొల్పడమే లక్ష్యం
- ఆర్జీయూకేటీ వైస్ చాన్సలర్ ఆచార్య ఎం.విజయ్‌కుమార్

నూజివీడు: ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, విపత్తు నిర్వహణ, రవాణా తదితర రంగాల్లో డ్రోన్‌లను సమర్థంగా ఉపయోగించాలని ఆర్జీయూకేటీ వైస్ చాన్సలర్ ఆచార్య ఎం.విజయకుమార్ సూచించారు. ఏలూరు జిల్లా నూజివీడులోని ట్రిపుల్ ఐటీలో శనివారం 'డ్రోన్ ఆవిష్కరణలను కనుగొనడం' అనే అంశంపై ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ట్రిపుల్ ఐటీల్లో డ్రోన్ క్లబ్‌లను నెలకొల్పడమే ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్ ఆన్ అటానమస్ నావిగేషన్ (టీఐహెచ్‌ఏఎన్), ఐఐటీ హైదరాబాద్ సహకారంతో ఈ వర్క్‌షాప్‌ను ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని రెండు దశల్లో నిర్వహిస్తున్నామని, మొదటి దశలో 50 మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తామన్నారు. ఆ తరువాత 45 రోజుల పాటు 950 మందికి శిక్షణ ఉంటుందన్నారు. వీరందరికీ టీఐహెచ్‌ఏఎన్ ఐఐటీ హైదరాబాద్‌కు చెందిన నిపుణులు ఆన్‌లైన్ ద్వారా శిక్షణ ఇస్తూ, పర్యవేక్షిస్తారని చెప్పారు. ఈ వర్క్‌షాప్‌లో డ్రోన్ టెక్నాలజీని పరిచయం, హార్డ్‌వేర్ భాగాలు, అసెంబుల్, క్యాలిబ్రేషన్, ఇండోర్ ప్రాక్టీస్, అవుట్‌డోర్ ఫ్లయింగ్ సెషన్ తదితర అంశాలపై శిక్షణనిస్తారని వివరించారు. ఈ వర్క్‌షాప్ కోసం టీఐహెచ్‌ఏఎన్ ఐఐటీ హైదరాబాద్ ప్రాజెక్టు డైరెక్టర్ ఆచార్య పి.రాజ్యలక్ష్మి రూ.2 లక్షల విలువైన ఏడు డ్రోన్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో నూజివీడు, శ్రీకాకుళం ట్రిపుల్‌ఐటీ డైరెక్టర్లు ఆచార్య ఎం.చంద్రశేఖర్, ఆచార్య కేవీజీడీ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.


డ్రోన్ టెక్నాలజీపై వర్క్‌షాప్‌ను ప్రారంభిస్తున్న వైస్ చాన్సలర్ ఆచార్య ఎం.విజయ్‌కుమార్

జేఎల్, డీఎల్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



సాక్షి, అమరావతి: తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన జూనియర్ కళాశాలల్లో జూనియర్ లెక్చరర్ల పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఏపీపీఎస్సీ శనివారం ఓ ప్రకటనలో తెలిపింది. అర్హులైన అభ్యర్థులు ఈనెల 5వ తేదీ నుంచి 25లోగా https://psc.ap.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. అలాగే టీటీడీ డిగ్రీ, ఓరియంట్ కాలేజీల్లో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌లో భాగంగా లెక్చరర్ల (డీఎల్) పోస్టులకు సైతం ఈనెల 7వ తేదీ నుంచి 27లోగా ఆన్‌లైన్‌లోనే దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొంది.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijayawada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0866-2547436 Fax: No. 0866-2547433. RNI Reg No. APTEL/2008/23794.

సాక్షి విజయవాడ సిటీ

ఎన్టీఆర్ జిల్లా

ఆదివారం । 3 । మార్చి । 2024



సుబ్రహ్మణ్యేశ్వరుడి సన్నిధిలో..

మోపిదేవి: స్థానిక శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని డీజీపీ కార్యాలయ ఏఐజీ అడ్మిన్ జి.శ్రీకాంత్ దంపతులు శనివారం దర్శించుకున్నారు.



దుర్గమ్మ సేవలో మాడుగుల

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపైదుర్గమ్మను ప్రముఖ అవధాని మాడుగుల నాగ ఫణిశర్మ కుటుంబ సమేతంగా శనివారం దర్శించుకున్నారు.

ఈవీఎం గోడౌన్ తనిఖీ



చిలకలపూడి(మచిలీపట్నం): కలెక్టరేట్‌లోని ఈవీఎం గోడౌన్‌ను కృష్ణా జిల్లా కలెక్టర్ రాజాబాబు శనివారం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు.

న్యూస్‌రీల్

శివరాత్రి బందోబస్తు ఏర్పాట్లపై సమీక్ష



పెనమలూరు: యనమలకుదురు శ్రీపార్వతీ సమేత శ్రీ రామలింగేశ్వరస్వామివారి దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లపై డీఎస్పీ జయసూర్య శనివారం సమీక్షించారు. గ్రామంలో ఈ నెల 7 నుంచి 10వ తేదీ వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా బందోబస్తు ఏర్పాట్లు చేయడానికి డీఎస్పీతో పాటు పలువురు ఎస్సైలు, సిబ్బంది వచ్చారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రభ ప్రదర్శన, స్వామివారి గ్రామోత్సవం, వసంతోత్సవంలో బందోబస్తు ఏర్పాటుపై సమీక్షించారు.

- ఆలయంలో శనివారం మాఘ షష్టి సందర్భంగా సూర్యభగవానుడిని అభిషేకించారు.

పారదర్శకంగా రైతుల జాబితా

కంకిపాడు: ఈ క్రాప్, ఈ కేవైసీ జాబితాను పారదర్శకంగా తయారు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని కృష్ణా జిల్లా వ్యవసాయాధికారి ఎస్.పద్మావతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 25 మండలాల్లో 3,00,481 ఎకరాల్లో 2023–24 రబీ సీజన్‌లో సాగు జరిగిందని పేర్కొన్నారు. ఉద్యాన పంటలకు సంబంధించి 2,119 ఎకరాల్లో పంటలు సాగయ్యాయని తెలిపారు. ఈ క్రాప్ నమోదు ప్రక్రియ నూరుశాతం పూర్తైందని పేర్కొన్నారు. ఈకేవైసీ ప్రక్రియ 88,665 మంది రైతులకు సంబంధించి 2,67,985 ఎకరాలకు పూర్తైందని తెలిపారు. ఇంకా 33,777మంది రైతుల వేలిముద్రలు సేకరించాల్సి ఉందని పేర్కొన్నారు. సాగు వివరాలు, ఈకేవైసీ జాబితాలను ఆయా రైతుభరోసా కేంద్రాల్లో సామాజిక తనిఖీ నిమిత్తం ప్రదర్శించామని తెలిపారు. జాబితాపై అభ్యంతరాలు ఉంటే ఈనెల 3వ తేదీ లోపు తెలపాలని, అభ్యంతరాలను 5వ తేదీ లోపు పరిష్కరిస్తామని వివరించారు. తుది జాబితాను ఈ నెల 8వ తేదీ నాటికి ప్రకటిస్తామని తెలిపారు.

ఇగ్నోతో ఉన్నత విద్య మరింత చేరువ



వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం ద్వారా దేశంలో ఉన్నత విద్య మరింత చేరువైందని ఇగ్నో ఉపకులపతి ఆచార్య నాగేశ్వరరావు అన్నారు. ఆయన ఇగ్నో విజయవాడ ప్రాంతీయ కేంద్రాన్ని శనివారం సందర్శించారు. ఢిల్లీ నుంచి నగరానికి వచ్చిన ఆయన ఈ కేంద్రానికి సంబంధించి అమరావతి పరిధిలోని రాయపూడిలో జరుగుతున్న శాశ్వత భవన నిర్మాణాలను శనివారం ఇగ్నో, కేంద్ర ప్రజా పనుల శాఖ అధికారులతో కలిసి సందర్శించారు. అనంతరం ఇగ్నో ప్రాంతీయ కేంద్రానికి చేరుకున్న ఆయన మాట్లాడుతూ పల్నాడు, బాపట్ల, ప్రకాశం, చిత్తూరు, అన్నమయ్య, శ్రీ సత్యసాయి జిల్లాల్లో త్వరలో నూతన అధ్యయన కేంద్రాలను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. విజయవాడ ప్రాంతీయ కేంద్రం పరిధిలో మరిన్ని కొత్త కోర్సులను ఆయా అధ్యయన కేంద్రాల్లో ప్రవేశపెట్టనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ కేంద్ర సంచాలకులు డాక్టర్ దోనేపూడి రామాంజనేయ శర్మ, డాక్టర్ సుమలత, ప్రసాద్ బాబు, బాల చందర్, ఉదయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ గుడి.. జూపూడి

అభివృద్ధి పథంలో జూపూడి పంచాయతీ

- ఎల్‌ఆర్‌ఎం రాష్ట్ర పైలెట్ ప్రాజెక్ట్‌కు ఎంపిక
- రూ.43 కోట్లతో అభివృద్ధి, సంక్షేమం



జూపూడిలో ఒకేప్రాంతంలో సచివాలయం, ఆర్బీకే, వెల్‌నెస్ కార్యాలయాలు

జూపూడి(ఇబ్రహీంపట్నం): ఎన్టీఆర్ జిల్లాలో ఇబ్రహీంపట్నం మండలంలోని 'జూపూడి' స్వచ్ఛ సంపద గ్రామంగా ఖ్యాతి గడిస్తోంది. ఇక్కడ అభివృద్ధితోపాటు, డ్రెయిన్లలో మొక్కలు పెంచి కూరగాయలు, ఆకుకూరలు తదితరాలతో పంచాయతీ ఆదాయం పెంపునకు చర్యలు తీసుకుంటున్నారు. స్వచ్ఛ సంపద, అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుతో జూపూడి పంచాయతీ ప్రథమ స్థానంలో ఉంది. క్లీన్ ఏపీ మిషన్ 2025లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసిన ఘన ద్రవ వ్యర్థాల నిర్వహణలో (డ్రైనేజీ టు డైమండ్) రాష్ట్ర పైలెట్ ప్రాజెక్ట్‌గా గ్రామాన్ని ఎంపిక చేశారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో చేపట్టే ఈ ప్రాజెక్ట్ స్థానిక ఎంపీపీ స్కూల్ రోడ్డులో విజయవంతమైతే గ్రామంలో పూర్తి స్థాయిలో అమలుచేయడానికి సుమారు రూ.5 కోట్లను ప్రభుత్వం మంజూరు చేస్తుంది. తర్వాత రాష్ట్రంలో అన్ని గ్రామాల్లో ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్ అమలు చేయనుంది.

ఎల్‌ఆర్‌ఎంతో ఆదాయం, ఆరోగ్యం

లిక్విడ్ రిసోర్స్ మేనేజ్‌మెంట్(ఎల్‌ఆర్‌ఎం) పైలెట్ ప్రాజెక్ట్‌తో గ్రామంలో స్వచ్ఛమైన పారిశుద్ధ్యం అమలు జరగనుంది. ఈ పద్ధతిలో డ్రెయినేజీల అడుగు భాగంలో మురుగు ప్రవహించేలా రూపకల్పన చేశారు. డ్రెయిన్‌లో కంకర, మట్టి, మాగిన వరిగడ్డి, సేంద్రియ ఎరువు నింపారు. వాటిపై మెట్టతామర, అరటి మొక్కలు, సూపర్ నేపియర్ గ్రాస్ (పశుగ్రాసం), కొబ్బరి మొక్కలు. వివిధ కూరగాయలు, ఆకుకూరలు, దొండ, కాకర వంటి తీగజాతి మొక్కలు డ్రెయినేజీల్లో నాటారు. మురుగు కంటికి కనిపించకపోవడంతో వ్యాధులు ప్రబలే అవకాశం లేదు. డ్రెయిన్ల పైన కూరగాయలు, అరటి, పశుగ్రాసంతో గ్రామ పంచాయతీకి ఏడాదికి సుమారు రూ.50లక్షల ఆదాయం సమకూరే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఈ ప్రాజెక్ట్ నిర్వహణ తీరుపై ఉన్నతాధికారులు అనేక సూచనలు చేశారు. ఇప్పటికే వర్మీ కంపోస్ట్ తయారీ, అమ్మకాల్లో జిల్లాలో జూపూడి గ్రామం గుర్తింపు కలిగి ఉంది.



ఎల్‌ఆర్‌ఎం పైలెట్ ప్రాజెక్ట్‌లోని డ్రైనేజీ మెస్‌లో పెరుగుతున్న తీగజాతి కూరగాయల మొక్కలు



సంక్షేమ పథకాలకు రూ.34.05కోట్లు

ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్న పథకాలతో గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు లబ్ధి పొందారు. ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా 6,869 మంది పార్టీలు, కులాలకు అతీతంగా రూ.21,94,54,248 నగదు లబ్ధి పొందారు. మరో 2,827మంది నాన్ డీబీటీ ద్వారా రూ.12,14,15,847 నగదు పొందగలిగారు.

గ్రామంలో అభివృద్ధి, సంక్షేమం బాగుంది



గ్రామంలో ఒకే చోట సచివాలయం, ఆర్బీకే, వెల్‌నెస్ సెంటర్, చెత్త సంపద కేంద్రం ఏర్పాటుతో ప్రజలకు ప్రభుత్వ పాలన అందుబాటులో ఉంది. మండలానికి వెళ్లాల్సిన అవసరం లేదు. అన్ని పనులు సచివాలయాల్లో తీరుతున్నాయి. గ్రామంలో పారిశుద్ధ్యం, స్వచ్ఛ సంపద అమలు బాగుంది.

–బాణావత్ నాగబాలమ్మ, వైస్ ఎంపీపీ, జూపూడి

గ్రామ జనాభా 5,452 మంది ఉంటే 9,696 మంది ప్రభుత్వ లబ్ధి అందుకున్నారు. ఒక్కొక్క కుటుంబంలో రెండు నుంచి మూడు పథకాలు అందుకున్నారు.

రూ.9 కోట్లతో అభివృద్ధి పనులు

గ్రామంలో నూతన సచివాలయ వ్యవస్థ ద్వారా సుమారు రూ.9 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. భవనాల నిర్మాణం, రోడ్లు, డ్రెయినేజీలు, తాగునీటి సరఫరా, తదితర అభివృద్ధి పనులకు ఈ ఐదేళ్లలో సుమారు రూ.6.50 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసింది. మరో రూ.2.50 కోట్ల పనులు నిర్మాణ దశలో ఉన్నాయి.

రెండు చుక్కలతో వైకల్యాన్ని అరికడదాం

- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు
- విజయవాడలో అవగాహన ర్యాలీ



ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు, మేయర్ భాగ్యలక్ష్మి, కమిషనర్ స్వప్నిల్ దినకర్

లబ్బీపేట(విజయవాడతూర్పు): రెండు పోలియో చుక్కలతో అంగవైకల్యాన్ని అరికట్టవచ్చని కలెక్టర్ ఢిల్లీరావు అన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్ల వయస్సులోపు చిన్నారులకు ఆదివారం తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. జిల్లాలో ఆదివారం నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాత ప్రభుత్వాస్పత్రి వద్ద ర్యాలీని మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్‌పుండ్కర్, మేయర్ రాయన భాగ్యలక్ష్మితో కలిసి కలెక్టర్ ఢిల్లీరావు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో 2.48 లక్షల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం పోలియో కేసులు నమోదు కాకపోయినా పోలియో బారిన పడకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

అందులో భాగంగా ఈ నెల 3వ తేదీ ఆదివారం జిల్లాలో 1,008 పల్స్ పోలియో కేంద్రాల ద్వారా పోలియో చుక్కలు వేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 611 కేంద్రాలు, పట్టణ ప్రాంతాల్లో 397 కేంద్రాలతో పాటు బస్‌స్టాండ్లు, రైల్వే స్టేషన్లలో 35 కేంద్రాలతో పాటు మరో 71 మొబైల్ వాహనాల ద్వారా చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు 4,244 మంది వ్యాక్సినేటర్లను నియమించామన్నారు. తొలుత అంగవైకల్యంతో బాలిక పడే ఇబ్బందులను కళ్లకు కట్టినట్లు నర్సింగ్ విద్యార్థినిలు ప్రదర్శించిన వీధి నాటిక ఆకట్టుకుంది. కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ అధ్యక్షుడు డాక్టర్ జి.సమరం, డీఎంహెచ్ఓ డాక్టర్ మాచర్ల సుహాసిని, ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డి.వెంకటేష్, డీఐఓ డాక్టర్ అమృత, డాక్టర్ జె.ఉషారాణి, డాక్టర్ ఇందుమతి, డాక్టర్ మోతీబాబు తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో సంక్షేమ రాజ్యం

ఎంపీ కేశినేని నాని



రెడ్డిగూడెంలో మాట్లాడుతున్న ఎంపీ నాని

రెడ్డిగూడెం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 57 నెలల పాలనలో రాష్ట్రంలో సంక్షేమ రాజ్యం స్థాపించారని విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్(నాని) అన్నారు. రెడ్డిగూడెం మండలం వైఎస్సార్ సీపీ ఆత్మీయ సమావేశం శనివారం ఆ పార్టీ కార్యాలయంలో జరిగింది. మండలంలోని పాతనాగులూరు గ్రామం నుంచి రెడ్డిగూడెం పార్టీ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. రాజ్యసభ సభ్యులు అయోధ్య రామిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం నాగులూరు గ్రామంలోని ఆరేటమ్మ తల్లి ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఎంపీ కేశినేని నాని మాట్లాడుతూ నియోజకవర్గంలో బీసీ వర్గానికి చెందిన ఒక సామాన్యుడిని వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా ప్రకటించారన్నారు. సీఎం జగనన్న పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నింటినీ నిలబెట్టుకుంటూ వచ్చారని తెలిపారు. టీడీపీలోకి వెళ్లిన వసంత కృష్ణప్రసాద్‌పై ఫైర్ అయ్యారు. పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సమన్వయకర్త సర్నాల తిరుపతిరావు, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు అప్పిడి కిరణ్‌కుమార్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు విజయభాస్కర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలు ప్రారంభం

444 మంది గైర్హాజరు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ఎన్టీఆర్ జిల్లాలో 99 కేంద్రాల్లో ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. ఆయా కేంద్రాల్లో 35,068 మంది విద్యార్థులకు 34,624 మంది హాజరయ్యారు. 444 మంది గైర్హాజరైనట్లు అధికారులు ప్రకటించారు. ఒకేషనల్ పరీక్షలకు 824 మంది విద్యార్థులు రావాల్సి ఉండగా 776 మంది హాజరయ్యారు. 48 మంది గైర్హాజరయ్యారు. ఐదు ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు, 35 సిట్టింగ్ స్క్వాడ్‌లు పరీక్షలను పరిశీలించాయి. ఇప్పటివరకు ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని అధికారులు పేర్కొన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం గదిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో ఉన్నతాధికారులు నేరుగా పరీక్షలను పర్యవేక్షిస్తున్నారు.



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు

ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు

లబ్బీపేటలోని ఫ్రిడ్జి కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ ఢిల్లీరావు సందర్శించారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నామని వివరించారు.



ఉయ్యూరులో ప్రభ బండి ఊరేగింపు ప్రారంభిస్తున్న మంత్రి జోగి రమేష్

వీరమ్మతల్లికి భక్త నీరాజనం

కోలాహలంగా ప్రభ బండ్ల ఊరేగింపు

ఉయ్యూరు: వీరమ్మతల్లికి భక్త నీరాజనంతో తిరునాళ్లలో సందడి నెలకొంది. తిరునాళ్ల రెండు రోజుల్లో ముగుస్తున్న నేపథ్యంలో అమ్మను దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తున్నారు. డప్పు వాయిద్యాల హోరు, జోడు పొట్టేళ్ల ప్రభ బండ్ల ఊరేగింపుతో ఉయ్యూరు కోలాహలంగా మారింది. పట్టణంలో శనివారం పలు చోట్ల జోడు పొట్టేళ్ల ప్రభ బండ్లు ఊరేగింపును రాష్ట్ర గృహ నిర్మాణ శాఖమంత్రి జోగి రమేష్ ప్రారంభించారు. కూరగాయల మార్కెట్ ఆధ్వర్యంలో పొట్టేళ్ల ప్రభ బండి ఊరేగింపు ఘనంగా జరిగింది. వైఎస్సార్ సీపీ నాయకుడు కడవకొల్లు నవీన్, సుందరంపేటకు చెందిన త్రిపురం జాలేశ్వర రావు ఆధ్వర్యంలో వేర్వేరుగా జరిగిన ప్రభ బండ్ల ఊరేగింపులో మంత్రి రమేష్ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ రాజులపాటి రామచంద్రరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ అబు కలాం, ప్రభుత్వాసుపత్రి చైర్మన్ జంపాన కొండలరావు, కౌన్సిలర్లు డాక్టర్ జంపాన పూర్ణిమ, రాజులపాటి చిన్ని, కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు దాసు శ్రీనివాసరావు, మైనార్టీ విభాగం అధ్యక్షుడు సలీంబేగ్, పీఏసీఎస్ చైర్మన్ జంపాన స్వామి, నాయకులు జంపాన రవి, తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ హుండీ ఆదాయం రూ. 4.65 కోట్లు



దుర్గమ్మ కానుకలను లెక్కిస్తున్న ఆలయ, సేవా సిబ్బంది

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మకు భక్తులు హుండీల ద్వారా రూ.4.65 కోట్ల కానుకలు, మొక్కుబడులు సమర్పించారు. ఆది దంపతులకు భక్తులు సమర్పించిన కానుకలు, మొక్కుబడులను శనివారం మహా మండపం ఆరో అంతస్తులో లెక్కించారు. 32 రోజులకు రూ.4,65,65,102 నగదు, 848 గ్రాముల బంగారం, 11 కిలోల వెండి లభ్యమైనట్లు ఆలయ ఈఓ కె.ఎస్.రామారావు తెలిపారు. కానుకల లెక్కింపును చైర్మన్ కర్నాటి రాంబాబు, పాలక మండలి సభ్యులు పర్యవేక్షించారు. కానుకల్లో విదేశీ కరెన్సీ భారీగా లభించినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

3,298 యూఎస్ఏ డాలర్లు, 4.5 ఓమన్ రియాల్స్, 70 యూకే పౌండ్లు, 145 కెనడా డాలర్లు, 110 ఆస్ట్రేలియా డాలర్లు, 66 సింగపూర్ డాలర్లు, 130 యూఏఈ దిర్హమ్స్ లభించాయి. ఈ–హుండీ ద్వారా రూ.53,502 కానుకలను దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అమ్మవారికి సమర్పించారు. కానుకల లెక్కింపులో ఆలయ సిబ్బంది, సేవా సిబ్బంది పాల్గొనగా, వన్‌టౌన్ ఎస్‌పీఎఫ్ సిబ్బంది బందోబస్తును పర్యవేక్షించారు.

మరో కలికితురాయి రివర్ ఫ్రంట్ పార్క్

కృష్ణలంక(విజయవాడతూర్పు): విజయవాడ కీర్తి కిరీటంలో మరో కలికితురాయిగా రివర్ ఫ్రంట్ పార్క్ రానుందని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి అన్నారు. కృష్ణానదీ తీరాన రిటైనింగ్ వాల్ వెంట కనకదుర్గ వారధి నుంచి పోలీస్ కాలనీ డీపీ స్టేషన్ వరకు విజయవాడ రివర్ ఫ్రంట్ పార్క్ సుందరంగా నిర్మిస్తున్నారన్నారు. ఆమె వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి శనివారం రివర్ ఫ్రంట్ పార్క్‌లో జరుగుతున్న నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి మాట్లాడుతూ నగర ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటున్న ట్రీ కెనాపి పెయింటింగ్ అత్యంత సుందరంగా ఉండాలని, కాలుష్యం లేకుండా మొక్కలు పెట్టే పనులను తక్షణమే ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో వీఎంసీ అడిషనల్ కమిషనర్ (జనరల్) ఎ.మహేష్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి.రత్నావళి, ఎ.డి.హెచ్. రామ్మోహన్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (పార్క్స్) ఏఎస్ఎన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ కానుక 91.16 శాతం పంపిణీ

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఎన్టీఆర్ జిల్లాలో వైఎస్సార్ పెన్షన్ 91.16 శాతం పంపిణీ జరిగింది. జిల్లాలో మొత్తం 2,38,157 మంది పెన్షనర్లకు 2,17,165 మంది పెన్షన్ అందుకున్నారు. అత్యధికంగా జి.కొండూరు మండలంలో 96.26 శాతం, విస్సన్నపేట మండలంలో 93.83 శాతం, విజయవాడ రూరల్‌లో 93.52 శాతం, తిరువూరులో 93.17 శాతం, ఇబ్రహీంపట్నంలో 93.11 శాతం పంపిణీ పూర్తైంది.



విజయవాడలో పింఛన్ ఇస్తున్న వెంకటకుమారి

తాగునీటి సమస్యలు తెలియజేయండి

చిలకలపూడి(మచిలీపట్నం): జిల్లాలోని గ్రామీణ ప్రాంత ప్రజలు తాగునీటి సరఫరాలో సమస్యలు ఉంటే తెలియజేయాలని జిల్లా గ్రామీణ నీటి సరఫరా ఇంజినీరింగ్ అధికారి బి.వెంకటరమణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమస్యలను తెలియజేసేందుకు కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. 08672–250095 నంబర్‌కు ఉదయం 8 నుంచి రాత్రి 8 గంటల వరకు సంప్రదించవచ్చని సూచించారు. ఎవరైనా సమస్యలు తెలిపితే వెంటనే పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

క్లుప్తంగా

జెడ్పీ పాఠశాలను సందర్శించిన ఐబీ ప్రతినిధులు



రామవరప్పాడు: విజయవాడరూరల్ మండలం నిడమానూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్‌ను శనివారం బాకలారియట్ (ఐబీ) కరిక్యులం రూపకల్పన అంతర్జాతీయ ప్రతినిధులు సందర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో 2025–26 విద్యా సంవత్సరంలో ఒకటో తరగతి నుంచి ఐబీ సిలబస్ అమల్లోకి రానున్న దృష్ట్యా జెన్నిఫర్ ప్లెజ్ కోచ్ (సీనియర్ లెర్నింగ్ ఆర్కిటెక్ట్, ప్రొఫెషనల్ లెర్నింగ్, యుఎస్ఏ), డాక్టర్ ఎల్లెన్ వీవర్స్ (కరిక్యులం స్పెషలిస్ట్, యు.కె), కల్పన (ట్రైనింగ్ అధికారి, ఎస్ఏఎంవోఎస్ఎస్) బృందం అమలవుతున్న పలు విద్యా విధానాలను పరిశీలించారు. నాడు– నేడు ద్వారా నిర్మాణమైన తరగతి గదులు, పాఠశాలలో అమలవుతున్న విద్యా విధానం, విద్యార్థుల అభ్యాసన విధానంలో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్, ట్యాబ్స్ ఏ విధంగా దోహదపడుతున్నాయనేది పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు. జగనన్న విద్యా కానుక, అమ్మ ఒడి, జగనన్న గోరు ముద్ద పథకాల ద్వారా తాము ఏ విధంగా ప్రయోజనం పొందుతున్నామో విద్యార్థులు వీరికి వివరించారు. పాఠశాలలో డిజిటల్ విద్య, ద్విభాష పాఠ్య పుస్తకాలు, లైబ్రరీ, యూనిఫామ్, భౌతిక, జీవనశాస్త్ర ల్యాబ్‌లను పరిశీలించి ఉపాధ్యాయులను అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నెప్పల్లిలో అగ్ని ప్రమాదం



ప్రమాదంలో కాలిబూడిదైన పూరిళ్లు



దగ్ధమైన కరెన్సీ నోట్లు

- ఆరు పూరిళ్లు, రెండు పాకలు దగ్ధం
- ప్రమాదంలో కాలిబూడిదైన రూ.5 లక్షలు నగదు
- రూ.4 లక్షలు విలువ చేసే బంగారు ఆభరణాలు మసి
- సర్వం కోల్పోయిన కుటుంబాలు

కంకిపాడు: అగ్ని ప్రమాదం ఆ కుటుంబాలకు నిలువ నీడ లేకుండా చేసింది. కష్టాలు తీర్చుకోవటానికి తెచ్చి జాగ్రత్త చేసుకున్న సొమ్ము, కడుపు కట్టుకుని మిగుల్చుకున్న రెక్కల కష్టం అంతా కాలిబూడిదైంది. సర్వం కోల్పోయి అగ్ని ప్రమాద బాధితుల రోదనలు నెప్పల్లిలో మిన్నంటాయి. మండలంలోని నెప్పల్లి గ్రామంలో శనివారం సాయంత్రం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో ఆరు ఇళ్లు రెండు పశువుల పాకలు కాలి బూడిదయ్యాయి. గ్రామ ప్రధాన మలుపు వద్ద గోగం నాగమల్లేశ్వరి, పల్లపోతు దుర్గారావు, కుక్కల తాతయ్య, షేక్ ప్యారిమా, గంపా శ్రీనివాసరావు, పల్లపోతు శ్రీనివాసరావు కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఆ నివాసాల్లో ఒకరిద్దరు మినహా మిగిలిన కుటుంబాల సభ్యులు అంతా పనులకు వెళ్లారు. సాయంత్రం ఒక్కసారిగా ఇళ్లకు మంటలు వ్యాపించాయి. స్థానికులు ప్రమాదాన్ని గుర్తించి మంటలు అదుపు చేసే యత్నం చేశారు. అయితే అప్పటికే ఇళ్లను పూర్తిగా పొగ కమ్మేసి, మంటలు వ్యాపించటంతో అదుపు చేయటం వల్ల కాలేదు. ఓ ఇంట్లో ఉన్న యువతిని స్థానికులు సకాలంలో స్పందించి బయటకు తీసుకొచ్చారు. ఓ ఇంట్లోని గ్యాస్ సిలిండరు పేలటంతో స్థానికులు భయాందోళన చెందారు. సమాచారం అందుకున్న ఆటోనగర్ అగ్ని మాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పారు. అయితే అప్పటికే ఆరు పూరిళ్లతో పాటుగా నాగమల్లేశ్వరి, దుర్గారావుకు చెందిన పశువుల పాకలు కూడా దగ్ధమయ్యాయి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం సంభవించిందని స్థానికులు చెబుతున్నారు.

రూ.18 లక్షలు ఆస్తినష్టం...

ప్రమాదం కారణంగా రూ.18 లక్షలు ఆస్తినష్టం వాటిల్లినట్లు అంచనా. ఇళ్లల్లో ఉన్న సామగ్రి పూర్తిగా కాలిపోయింది. నాగమల్లేశ్వరి, శ్రీనివాసరావుల ఇళ్లల్లో ఇంటి అవసరాలు కోసం తెచ్చిన అప్పు, డ్వాక్రా సొమ్ము రూ.5 లక్షలు, రూ.4 లక్షలు విలువ చేసే బంగారు ఆభరణాలు అగ్నికి ఆహుతయ్యాయి. పశువుల మేతకు నిల్వ చేసిన ఐదెకరాల వరి గడ్డి వామి కూడా పూర్తిగా కాలిపోయింది. కళ్లముందే ఇళ్లు కాలిపోయి, సామగ్రి, డబ్బులు, బంగారు ఆభరణాలు బూడిదవ్వటంతో ఆయా కుటుంబాలు కన్నీరుమున్నీరుగా విలపించాయి. బాధితుల రోదనలతో చూపరుల కళ్లు చెమర్చాయి. జెడ్పీటీసీ సభ్యుడు బాకీ బాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ మాదు వసంతరావు, స్థానిక నేతలు గుజ్జుల కోటేశ్వరరావు తదితరులు బాధిత కుటుంబాలను పరామర్శించారు.

లారీ ఢీకొని మహిళ దుర్మరణం

వత్సవాయి : రోడ్డు ప్రమాదంలో భార్య దుర్మరణం చెందగా భర్తకు స్వల్పగాయాలయిన ఘటన మండల శివారులో శనివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. ఎస్ఐ అభిమన్యు తెలిపిన వివరాల మేరకు... ఖమ్మం జిల్లా బోనకల్ మండలం ముష్టిగుంట గ్రామానికి చెందిన షేక్ మీరాబీ (40) భర్త షేక్ యాకుబ్‌తో కలసి పెనుగంచిప్రోలు మండలం అనిగండ్లపాడు గ్రామంలో జరిగే వివాహానికి హాజరయ్యారు. తిరిగి బైక్‌పై వెళుతుండగా వత్సవాయి సమీపంలోకి రాగానే వెనుకనుంచి వేగంగా వస్తున్న లారీ బైక్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో మీరాబీ అక్కడికక్కడే మృతి చెందగా భర్తకు స్వల్పగాయాలయ్యాయి. 108లో బాధితుడిని బోనకల్ ఆసుపత్రికి తరలించారు. లారీతో సహా డ్రైవర్ పరారయ్యాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గుర్తు తెలియని వృద్ధుడి మృతి

కంకిపాడు: బస్టాండులో వృద్ధుడు మృతి చెందిన ఘటన శనివారం కంకిపాడులో చోటుచేసుకుంది. ఎస్ఐ డి.సందీప్ తెలిపిన వివరాల మేరకు... బస్టాండు ప్రాంగణంలో ఓ వృద్ధుడు (60) కూర్చున్న చోటే కుప్పకూలి చనిపోయాడు. పోలీసులు మృతదేహాన్ని విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆచూకీ తెలిసిన వారు 9440627044, 0866–2822233 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.

ఐవోసీ అధికారులపై ఎంపీ కేశినేని ఆగ్రహం

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): కొండపల్లి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థ అధికారులపై ఎంపీ కేశినేని నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐవోసీలో లక్ష కిలో లీటర్ల కెపాసిటీ గల ఉత్పత్తులను భారత ప్రధాని వర్చువల్‌గా జాతికి అంకితం చేసిన కార్యక్రమంలో శనివారం ఎంపీ నాని పాల్గొన్నారు. కార్యక్రమం ముగిసిన అనంతరం ఎంపీ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కాలుష్యం నివారణకు తీసుకుంటున్న చర్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎస్ఆర్ నిధులు ఏమవుతున్నాయని ప్రశ్నించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులు మా ప్రాంతంలో ఖర్చు చేయాలన్నారు. అంతకు ముందు సంస్థ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ లక్ష కిలో లీటర్ల స్టోరేజీ అభివృద్ధికి రూ.300 కోట్లు ఖర్చుచేసినట్లు తెలిపారు.



ట్యాంకు ప్రారంభోత్సవంలో ఎంపీ కేశినేని నాని, సంస్థ అధికారులు

ఎన్నికల ప్రవర్తనా నియమావళి కీలకం



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఎన్నికలను స్వేచ్ఛగా, నిజాయితీగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఎంతో కీలకమని ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు అన్నారు. కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో శనివారం ఎంపీడీవోలు, మున్సిపల్, జోనల్ కమిషనర్లకు ప్రవర్తనా నియమావళిపై అవగాహన, శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఢిల్లీరావు మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తేదీ నుంచి ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు ప్రవర్తనా నియమావళి అమల్లో ఉంటుందని చెప్పారు. అధికారులు ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నియమ నిబంధనలు, చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీలు నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం నమోదు చేయాల్సిన సెక్షన్లపై అవగాహన ఉండాలని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం ప్రకటన ద్వారా నిర్ణయించిన వ్యయానికి మించి పోటీ చేసే అభ్యర్థి ఎన్నికల్లో ఖర్చు చేయరాదన్నారు. అభ్యర్థి నిర్దిష్ట నమూనాలో రోజువారీ ఎన్నికల వ్యయాన్ని తెలిపే రికార్డును నిర్వహించాలని తెలిపారు. సాధారణ ప్రవర్తనా నియమావళిలో భాగంగా రాజకీయ పార్టీగాని, అభ్యర్థిగాని ఎన్నికల ప్రచారానికి దేవాలయం, మసీదు, చర్చి వంటి ప్రార్థనా మందిరాలను వేదికలుగా ఉపయోగించకూడదని స్పష్టం చేశారు. యజమానుల లిఖిత పూర్వక అనుమతి లేకుండా ప్రైవేట్ భవనాలపై పార్టీ, అభ్యర్థులు, అనుచరులు జెండాలను, పోస్టర్లను, స్లోగన్లు రాయడం నిషేధమన్నారు. పార్టీ ప్రచారానికి ముద్రించే కరపత్రాలు, పోస్టర్లపై ముద్రించే వారి వివరాలు, ప్రచురణ కర్త పేరు, చిరునామా తప్పనిసరిగా ఉండాలన్నారు. ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో అభ్యర్థులు ప్రచారానికి మీడియా సర్టిఫికేషన్ అండ్ మోనిటరింగ్ కమిటీ (ఎంసిఎంసి) నుంచి అనుమతి పత్రం పొందాలన్నారు. వార్తా పత్రికలలో ప్రచురితమయ్యే పెయిడ్ న్యూస్‌ను గుర్తించాలన్నారు. స్థానిక అధికారుల నుంచి అనుమతి లేకుండా పార్టీగానీ, అభ్యర్థిగానీ బహిరంగ సమావేశాలు నిర్వహించరాదన్నారు. వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డీఆర్వో వి. శ్రీనివాసరావు, ఆర్డీవోలు బీహెచ్. భవానిశంకర్, మాధవి, రవీంద్రరావు తదితరులున్నారు.

GOVERNMENT OF ANDHRA PRADESH
MUNICIPAL ADMINISTRATION DEPARTMENT
YSR TADIGADAPA MUNICIPALITY
E-PROCUREMENT TENDER NOTICE

Roc No.1299/E1/2024, Dt. 02.03.2024

Sl. No	Name of the Grant	No of Works	Estimate Amount (Rs. In Lakhs)	Bid downloading Date & Time	Bid Closing Date & Time
1.	General Funds	8	160.40	04.03.2024 11:00 AM	11.03.2024 4:00 PM
2.	General Funds	2	71.50	04.03.2024 11:00 AM	07.03.2024 4:00 PM

Note: All rights are reserved to the Commissioner to cancel or Reject the tenders without any reasons (As per G.O.Ms. No. 94, Dt. 01.07.2003 I&CAD) Further details can be seen @ 'e'procurement market place @ https://tender.apeprocurement.gov.in

Contact No. 9154690506

COMMISSIONER
YSR Tadigadapa Municipality

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

- శ్రీనివాస టిప్స్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, M.Com, MBA, MCA ✆ 99493 08940
- అడ్మిషన్స్: 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, PG/B.Tech/M.Tech/MBA/MCA/MS/MBBS/D/B/M ఫార్మసీ, FAST TRACK (ఫెయిల్ స్టూడెంట్) WT'S app: PH: 7993080835

DISTANCE EDUCATION

- పారామెడికల్ ఆల్, సిద్ధ, నేచురోపతి, యోగా పంచకర్మ, యునాని ELe.Homeo ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్, ఫైర్ & సేఫ్టీ, హోటల్ మేనేజ్‌మెంట్, గోల్డ్ ఎప్రైజర్, ఫిషరీ. www.bssve.in అన్ని కోర్సులకు. ఫోన్: 99639 76632

REAL ESTATE

- గొల్లపూడి, రాయనపాడు, భవానీపురం పరిసర ప్రాంతాలలో RK, జనచైతన్య, కల్పతరువు మరియేతర వెంచర్లలోనైనా ప్లాట్లు, పొలాలు అమ్మదలచినవారు సంప్రదించండి ✆ 83096 51864
- రాజధాని రైతులకి కేటాయించిన కమర్షియల్/రెసిడెన్షియల్ ప్లాట్స్ అమరావతిరోడ్ CRDA అప్రూవల్ ప్లాట్స్ 11000 నుండి 15000 & కన్వర్షన్ ప్లాట్స్ 7500 మాత్రమే. ఫోన్: 98490 98989

R/E COMMERCIAL

- Rent For Individual 2 Room with Attached Bathroom, Big Verandah, Open Balcony on 1st Floor @ Bhadrayyanagar, Patamata, Nr. N.T.R Statue Ideal for Boutiques. Ph : 98490 29977

FLAT FOR SALE

- విజయవాడ గురునానక్ కాలనీ నందు 3 BHK లగ్జరీ ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. సంప్రదించండి. ✆ 98482 99038, 94914 46627
- 3 BHK (1936 చ॥గ॥) లగ్జరీ ఫ్లాట్స్ విజయవాడ భవానీపురం (ప్రైమ్ లొకాలిటీ) నందు అమ్మకమునకు కలవు. ✆ 98482 99038, 94914 46627
- విజయవాడ ప్రైమ్ ఏరియా మాచవరం SRR కాలేజ్ ప్రక్క సందులో 4 BHK (2550 చ॥అ॥) లగ్జరీ ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. ✆ 98482 99038, 94914 46627
- కానూరు కెవిఆర్ స్కూల్ ఎదురుగా 3 BHK ఫ్లోర్ వైజ్ ఫ్లాట్స్ మరియు తాడిగడపలో లే-అవుట్ నందు నిర్మాణంలో ఉన్న 155 గ॥ల G+1, G+2 ఇండిపెండెంట్ హౌస్‌లు కలవు. ✆ 70750 17255
- కానూరు, కల్పనానగర్, స్కాటిష్ ఇంటర్నేషనల్ స్కూల్ దగ్గర, AP CRDA వార్డు ప్రకారం నిర్మించిన 10 Flats (2 BHK) మొత్తంగా లేదా విడిగా అమ్మకం. ✆ 98668 82470
- 38 లక్షలకే పాయకాపురం ఉడా కాలనీలో గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 1200 Sft. 2 BHK ఫ్లాట్ కారు పార్కింగ్, లిఫ్ట్, 80% బ్యాంక్ లోన్‌తో అమ్మకం. ✆ 70364 67999
- సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీ, మారుతి కార్ల షోరూం వెనుక, శ్రీసాయి హైట్స్‌లో, 4th ఫ్లోర్ E/F, W/F ఫుల్లీ ఫర్నిష్డ్ 3 BHK-2 ఫ్లాట్స్ (టోటల్ ప్లింత్ 1431 చ.అ.), Ready to Occupy. price-53 lacks ✆ 98492 42413
- గన్నవరం, 3 BHK ఫ్లాట్స్ 2200 S.ft. మరియు 1650 S.ft. ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు ✆ 98666 69123
- 4250 Sq feet, 4 BHHK Dy+3 Cars Parking, Flats for Sale. Near Kanakadurgamma Vaaradhi, Tadepalli. Ph: 9246495788/99
- Luxury 3 BHK Flats for Sale with 2 Cars Parking, in Labbipeta, Opp.: Sidhardha Women's College, KBS Greens. Cont : 93999 99247, 93585 55999
- మాచవరం డౌన్ ఏలూరు రోడ్డు నుండి 2వ బిట్ తూర్పు - ఉత్తరం గుమ్మాలతో Proposed 4 BHK (2440 Sft.) మారుతీ నగర్, ప్రకాశరావు వీధిలో 4 BHK (3300 Sft.) ఫ్లాట్స్ సేల్. ఫోన్: 98953 01959, 98943 24991

HOUSE FOR SALE

- ఊర్మిళ సుబ్బారావునగర్, బ్రహ్మంగారి గుడి ఎదురు సందులో 3వ అడ్డ రోడ్డు నందు 72 చ.గ. రెండు పోర్షన్ల హౌస్ అమ్మకం (35 లక్షలు) నో బ్రోకర్స్. ✆ 79014 93291
- రోజుకు 10 వేలు ఆదాయం తెచ్చే గెస్ట్ హౌస్ లు , ఎక్కువ అద్దెలు వచ్చే క్రొత్త ఇళ్లు/అపార్ట్ మెంట్స్ అమ్మకం. సంప్రదించండి ✆ 93462 07177
- అజిత్‌సింగ్‌నగర్, రాధానగర్‌లో తూర్పు ఫేసింగ్‌తో 72 చ॥గ॥లో నిర్మించిన G+1 ఇండిపెండెంట్ హౌస్ అమ్మకం, ప్రశాంతి నగర్‌లో 188 చ॥గ॥ల ఖాళీ స్థలం అమ్మకం ✆ 95024 05777

PLOT FOR SALE

- ఊర్మిళ సుబ్బారావునగర్, గొల్లపూడి బైపాస్ రోడ్డులో శక్తి గ్రీన్స్ వెనుక 30x60= 200 చ.గ. ప్లాటు ఉత్తరం ఫేస్ అమ్మకం. నో బ్రోకర్స్ (గజం 21 వేలు) సంప్ర: ✆ 99857 65599

SITE FOR SALE

Cont : 9246418585 (or) 9246408585

- VJA, బందరు రోడ్డు హైవేకి 2వ ప్రాపర్టీ కంకిపాడు టోల్గేట్ దగ్గర 10ఎకరాలు 40, 33అ. రోడ్లతో 13, 15, 20, 30, 40, 50, 80 సెంట్లు అమ్మకము సెంటు 4 లక్షలు. ✆ 94413 08887
- VJA, మంగళగిరి, బెంజిసర్కిల్‌కి 6 కి.మీ. బందరురోడ్డు, గన్నవరం, నున్న నూజివీడు రోడ్డులో కండిషన్ల దగ్గర ఇళ్ళ ప్లాట్స్ చ॥గ॥ 1,900/- నుండి 16,500/- సంప్ర ✆ 93906 65999
- Plot for sale. House site plot with LRS 209 Square Yards. Near: Ganguru, Vijaywada. Contact: ✆ 94419 80827
- కానూరు & తాడిగడపలో 303 చ॥గజాలు, 254 చ॥గ॥ గల తూర్పు మరియు పడమర ముఖముతో 33 అడుగుల గల రెసిడెన్షియల్ ప్లాట్లు అమ్మకమునకు కలవు. ✆ 88869 43303
- VJA సిటీ, రామవరప్పాడు రింగ్ దగ్గర అప్రూవ్డ్ లే అవుట్ LP RERA గేటెడ్ కమ్యూనిటీలో విల్లాస్, ఓపెన్ ప్లాట్స్ (5 ని॥లో నోవాటెల్, స్కూల్, ఆయూష్ హాస్పిటల్) ఆఫర్ రేటు చ॥గ॥ 24,000 to 29,000. బ్యాంక్ లోన్ 20,000/- వస్తును. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్ : 78938 00789
- Commercial Plot For Sale / Lease for Godown. 1083 గజాలు, దక్షిణం వైపుకు 40 అడుగుల రోడ్, ఐరన్ యార్డ్ భవానీ పురం, విజయవాడ. Owner : 93999 38797

LEASE OR SALE

- కృష్ణలంక నటేనే దగ్గర 5184 S.ft. G+3 ఫ్లోర్స్, న్యూ కమర్షియల్ బిల్డింగ్ (Each 1296) & 3 BHK ఫ్లాట్ కార్ పార్కింగ్, లిఫ్ట్‌తో లీజు లేదా అమ్మకం ✆ 95736 66757, 98856 92302

FOR SALE

- విజయవాడ, కృష్ణలంకలో 3,00,000/- అద్దెలు వచ్చు బిల్డింగ్, 60,000/- అద్దెలు వచ్చు బిల్డింగ్ అమ్మకమునకు కలవు ✆ 99637 22999, 92464 77699

TO-LET

- పాయకాపురం, రాజీవ్‌నగర్ మెయిన్ రోడ్డులో 10,000 S.ft గల G+3 (Each 2,500 S.ft) బిల్డింగ్ అద్దెకు. బ్యాంక్స్, షోరూమ్స్, హాస్పిటల్స్, స్కూల్స్ & గోడౌన్‌లకు ✆ 76720 24124
- To-let for Students / Batchelors, Enamadala, 5 KM From Nuzvid ✆ 95158 77494
- Indp House 2BHk Flat Rent, 1200sft, E/F, Ground Floor, 24hr Water, Per Month 11000/- At Prasadampadu. Ph:7901065755.

COMMERCIAL

- Commercial Building For Sale 300 sq.y, 9600 sft, C+G+1+2, N/E Corner, Suitable For Hospitals / Shops / Offices at Vijayawada. PH: 9491756458 / 9494959855.

TO-LET COMMERCIAL

- Office / Godown for Rent G+2, Bldg. 5500 S.ft. approx. with Cargo lift @ Bhavani Puram, Jojinagar Road, Vijayawada-12 ✆ 98855 62867, 98850 66994
- VJA, గంగూరులో శ్రీ సీతారామ గార్డెన్స్ A/c ఫంక్షన్ హాల్ ఎదురుగా, నలంద విద్యానికేతన్ ప్రక్కన, రోడ్ ప్రక్కనే, ఉత్తరం వైపు, 7800 చ.అ బిల్డింగ్ గోడౌన్లకు అద్దెకు ఇవ్వబడును. 94413 35555

SERVICES

BUSINESS OFFER

- Carvan for Sales and Election champing Lease. For more details. Contact Ph: 76759 50509 / 98858 84213
- రెస్టారెంట్ బిజినెస్ పెట్టాలని ఉందా? ఫ్రాంచైజ్ కొరకు మా వద్ద 4 బ్రాండ్లు ఉన్నాయి. వివరాలకై సంప్రదించండి: 8328433913.

WANTED

- విద్యా సంస్థల అభివృద్ధి కొరకు స్థిరాస్తి హామీ (Deposit of Title Deed of Memorandum) పై దీర్ఘకాలిక లోన్ 9% సాలుసరి చక్ర వడ్డీకి కావలెను. సంప్ర. బెజవాడ రాజారావు. బెజవాడ రాజారావు హైస్కూల్, అరవిందవీధి, విద్యాధరపురం, VJA-12. ✆ 89859 17897, 94402 80263

జ్యోతిష్యం

- అదృష్ట మంత్రం దురదృష్ట మంత్రం దైవ శక్తిని మానవ శరీరం మీద ప్రాణ ప్రతిష్ఠ చేసే అదృష్ట మతం. నవగ్రహాలు మాత్రమే దేవుళ్ళు అని చెప్పే జ్యోతిష్యం వాస్తు. బర్త్ టైం మస్ట్.10-11AM ✆ 86880 66126

PEST CONTROL

- Dr. Pest Management Solutions చెదల నివారణలో అనుభవం కలిగిన సంస్థ: ఏలూరు రోడ్డు, కొత్తవంతెన సెంటర్, విజయవాడ. సంప్ర॥ ✆ 99480 93509, 92917 01348

MARRIAGE BUREAU

- మాల క్రిష్టియన్స్, 2nd మ్యారేజ్ B.Tech., వయస్సు 41, 5-3H, వధువుకి వరుడు ఎంప్లాయి కావలెను ✆ : 86395 64503

HEALTH CARE

- త్రాగుడు సమస్య: మీరు/మీ ఆత్మీయులు త్రాగుడుకు బానిసలయ్యారా? మేము ఒకప్పుడు త్రాగుబోతులమే, ఇప్పుడు బయటపడ్డాం. ఒక్క పైసా ఖర్చులేకుండా మీరూ బయటపడాలనుకుంటే ఆల్కహాలిక్స్ ఎనానిమస్ రండి ✆ 8688034636

ALCOHOL

- త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా, మానండి, మాన్పించండి త్రాగే వారికి తెలియకుండా మా ఆయుర్వేదిక మందుతో మాన్పించవచ్చు సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్ 9652899899.

WANTED

- నేను వ్రాసి పంపించు దేవుని పద్యములలోని దోషములను సవరించి పంపుట యందు ఆసక్తి గల వారు సంప్రదించండి. ✆ 94901 93893.
- ప్రముఖ లిఫ్ట్ కంపెనీ నందు పని చేయుటకు టెక్నీషియన్స్ కావలెను. Qly: 10th, ITI, Polytechnic, Diploma. Contact: ✆ 9949 550 100
- ఇంటివద్ద నుండి పని చేయండి. అదనపు ఆదాయం పొందండి. గృహిణులు, విద్యార్థులు, ఉద్యోగులు, Retd పర్సన్స్, వ్యాపారస్తులు సంప్రదించండి. ✆ 90631 31132
- Wanted Telecallers (M/F) for Overseas Education / Placement Consultancy @ Penamaluru. Night shifts (6 PM - 5 AM) ✆ 99514 43111
- VIPల ఇళ్ళ వద్దనే ఉండి పెద్దవారిని, వృద్ధులను చూసుకొనుటకు సర్టిఫైడ్ నర్సులు, కేర్ టేకర్స్ (M/F), ఆయాలు విజయవాడకి కావలెను. మంచి జీతం + వసతి + భోజనం. ✆ 91608 35559, 98850 25559
- మెకానిక్ ఫీల్డ్‌లో అనుభవం ఉన్న వారు / అనుభవం లేని కొత్త ITI / Diploma అభ్యర్థులు ఒక ప్రముఖ ఎయిర్ కంప్రెషర్ కంపెనీకి కావలెను. ✆ 98481 13083, Mail: coastguru@gmail.com
- ఆటోనగర్‌లోని జూట్ బ్యాగ్ సంస్థలో విజయవాడలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్రదించండి. ✆ 98485 40577.
- 2 B/R, 3 B/R, విల్లాస్, శ్రీగంధం & ఎర్రచందనం మొక్కలతో స్థలాలు అమ్మాలన్నా, కొనాలన్నా & అన్ని కంపెనీల ఇన్సూరెన్స్‌లు చేయుటకు ఏజెంట్స్ కావలెను. ✆ 9866362839.
- Wanted Telecallers, Receptionist, Class Incharge, Marketing Executives, Workers (No Need Any Education) ANM, GNM, MPHW. ✆ 9110 700 589
- ఎలక్ట్రీషియన్స్ మరియు హెల్పర్స్ కావలెను. వయస్సు: 18-30 సం॥లోపు. హౌస్ వైరింగ్‌లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర: ✆ 83329 45498
- బాలాజీ గ్రూపు, (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, టీటీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. భో+వ.జీ. 15-21 వేలు, ఏజెంట్లకు 5 వేలు కమీషన్ ✆ 63010 53690, 92814 52843
- ఫెడరల్ బ్యాంక్ ఉచిత స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌తో మీ భవిష్యత్తును పెంచుకోండి! మా సర్టిఫైడ్ టాలీ ప్రోగ్రామ్‌లో చేరండి – ఫీజు లేదు, విజయం మీదే! ✆ 87146 92748
- విజయవాడ దబ్బావాలాకు లోకల్‌గా పనిచేయుటకు ఉత్సాహవంతులైన 2 వీలర్ కలిగిన పార్ట్‌టైం డెలివరీ బాయ్స్ కావలెను. సంప్ర॥ ✆ 99487 06094, 78936 40640
- ప్రముఖ ట్రైనింగ్ సంస్థలో పనిచేయుటకు అనుభవజ్ఞులైన లేడీ టెలీకాలర్స్ కావలెను. Any డిగ్రీ. Fixed Salary + Incentives. Mogalrajpuram, VJA ✆ 92814 06790, 76720 16790
- ప్రముఖ NBFC శ్రీరామ్ ఫైనాన్స్ నందు మార్కెటింగ్, రికవరీ & లీగల్ విభాగాలలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను. అర్హత, డిగ్రీ, వ : 28 సం॥ల లోపు ✆ 91606 22232, 98499 05012
- VJA, ప్రముఖ ఆఫ్‌సెట్ ప్రింటింగ్ సంస్థలో మిషన్ సెక్షన్ నందు హెల్పర్స్ (10th/ Inter) కావలెను. 8 గం॥ డ్యూటీ మరియు OT కలవు. ✆ 88025 19999
- రామవరప్పాడు రింగ్ మరియు ఆటోనగర్ ఏరియాలో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12 గం. డ్యూటీ, డే షిఫ్ట్, జీతం: 13,000/-, 4 వీక్లీ ఆఫ్స్. ✆ 99896 93408, 83098 07283
- డైరెక్ట్ జాయినింగ్: మా సంస్థ యందు సూపర్‌వైజర్స్, స్టోర్ ఇన్‌ఛార్జి, డ్రైవర్స్, Asts, ITI, Dip All, Ex-army కావలెను. PF, ESI. (రూం+భో) జీ: 18-32 వేలు. విజయవాడ. ✆ 77992 99617
- మేనేజర్స్, టీమ్ లీడర్స్, ఎగ్జిక్యూటివ్స్. బ్యాంక్ అనుబంధ సంస్థలో కావలెను. Sal+Inc 40 వేలు, వ : 30-70 Yrs. Q : 10th + రిటైర్డ్, వ్యాపారస్తులు, గృహిణులు, మార్కెటింగ్, ఇన్సూరెన్స్ ఏజెంట్స్, RMP డాక్టర్స్ ప్రాధాన్యత. ✆ 90524 70111

కావలెను
విజయవాడ రూరల్ నున్న గ్రామములో తెలుగు మరియు ఇంగ్లీష్ టైపిస్టులు కావలెను. సంప్రదించండి:
✆ 9177595727, 9912254442

- ప్రముఖ MNC కంపెనీలో మేనేజర్స్‌గా జాబ్ చేయుటకు M/F కావలెను. Q : ఏదైనా డిగ్రీ. జాబ్ లొకేషన్ విజయవాడ. వ : 28 yrs + ఫిక్స్‌డ్ Sal + Inc. ✆ 88862 49308
- BPCL కంపెనీ పెట్రోల్ బంక్ వెస్ట్ ఇబ్రహీంపట్నం నందు పని చేయుటకు Male / Female కావలెను. 8 గంటల డ్యూటీ, శాలరీ: 13,100/- + PF + ESI. Contact: 63014 31078
- గుంటూరు వద్ద అడ్వకేట్ ఆఫీసులో ఉండి పని చేయుటకు అనుభవమున్న డ్రైవరు మరియు జూనియర్ లాయరు కావలెను. రూము సౌకర్యం+జీతం 20-25వేలు ✆ 8106719134 / 9346928964
- Wanted Telecallers, Receptionist, Class incharges & Hostel Wardens to work in Sri Medha CA Academy in Labbipet. Only Female. Age: 24-35. ✆ 9154210069
- విజయవాడ సిటీ, కానూరు, గన్నవరం, హనుమాన్‌జంక్షన్ లలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, సూపర్ వైజర్స్ అర్జంటుగా కా॥ భోజనం + రూమ్ ఫ్రీ. ✆ 63046 04536, 83283 64242
- ఆంధ్రప్రదేశ్‌లోని క్లాసిక్ హోమ్‌కేర్ సర్వీసెస్‌లో పని చేయుటకు Patient Care, నర్సులు (స్త్రీ/పు) కావలెను. అర్హత : ANM's, GNM's & B.SC ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సెల్ ✆ 99080 05720, 90006 62799
- ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్ కలవు. మీ పేరు, అడ్రస్ కాల్/ వాట్సాప్ చేయగలరు. 90596 63584
- ప్రముఖ కంపెనీలో వర్క్ ఫ్రమ్ హోం స్త్రీ/పు కావలెను. జీతం : 15-25 వేలు. మీ పేరు, అడ్రస్ కాల్ / వాట్సాప్ చేయగలరు. సంప్ర. 95027 12418, 90306 12463
- గురుకుల్ CA కాలేజ్ వారికి విద్యా రంగంలో అనుభవం గల క్లాస్ ఇన్‌ఛార్జెస్ (M), వార్డెన్స్ (M) కావలెను. లబ్బీపేట, విజయవాడ ✆ 99499 30394
- NEVEREND ICE POPS కంపెనీకి MALE మార్కెటింగ్ మేనేజర్స్ / ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఏదైనా కంపెనీలో పనిచేసిన అనుభవం గల వారికి, ఆకర్షణీయమైన శాలరీ ఇవ్వబడును. సెల్ : 73489 98929
- విజయవాడ కార్ల కంపెనీలో టెలికాలింగ్ చేయుటకు అనుభవం గల యువతి కావలెను. వివరాలకు సంప్రదించండి ✆ 90598 86996
- Wanted Teachers for all subjects from LKG to X in E.M and PET, Computer, Communication skills. 99080 83054. Attractive Salary & prompt payment
- ప్రముఖ స్కూల్‌లో వర్క్ చేయుటకు డేటా ఎంట్రీ & కంప్యూటర్ ఫ్యాకల్టీ ఎంప్లాయిస్ కావలెను. జీతం: 18,000, విద్యార్హత: ఇంటర్ /డిగ్రీ. సెల్: 63013 32360
- త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K. ఫోన్: 9160900024 / 9640400073.
- కన్యక్షిప్ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు / పురుషులు ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15000-40000, ఫ్రీ రూమ్ + భోజనం, HYD. ఫోన్: 8317512135
- TANMAYEE ఓల్డేజ్ హోమ్, పైపుల రోడ్, విజయవాడ నూతనంగా ప్రారంభించిన హోమ్‌లో పనిచేయుటకు అనుభవం గల ఆడా, మగ ఆయాలు, వంటమనిషి కావలెను. వయసు: 20-50 సం॥. 9652423559 / 7093911010
- సత్యం హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ / పురుషులు / నర్సులు కావలెను. జీతం: 18000/- నుండి 20000/- వరకు ఇవ్వబడును. HYD. ఫోన్: 8019117633, 6302532832.
- శిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీ సూపర్‌వైజర్స్, నర్సులు, ఆయాలు, వాచ్‌మెన్‌లు, భార్యాభర్తలు కావలెను. ఫోన్: 9391038831, 9248585801.
- అంజన్న హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవ చేయుటకు Exp. స్త్రీ/ పురుషులు/ నర్సులు కావలెను. జీతం: 18,000/– నుండి 25,000/– వరకు ఇవ్వబడును. Hydలో. ఫోన్: 9966568882, 9963489881

క్లుప్తంగా

ఆకట్టుకున్న సైన్స్ ఎగ్జిబిషన్



మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): సైన్స్‌పై విద్యార్థులు మక్కువ పెంచుకోవాలని నారాయణ పాఠశాల ఏజీఎం మురళీకిషోర్ చెప్పారు. స్థానిక మొగల్రాజపురంలోని నారాయణ స్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్ శనివారం జరిగింది. విద్యార్థులు పలు అంశాలపై తయారు చేసిన వివిధ ప్రాజెక్టు నమూనాలు ప్రదర్శించి తోటి విద్యార్థులకు వివరించారు. నారాయణ పాఠశాలల ఆర్‌వి.రామారావు, కో–ఆర్డినేటర్ ముత్తారెడ్డి, ప్రిన్సిపాల్ రవిప్రసాద్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ధర్మరాజు హాజరై విద్యార్థులను అభినందించారు. సైన్స్ ఎగ్జిబిషన్‌లోని అంశాలను విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పరిశీలించారు.

20 నుంచి కూచిపూడి నృత్యనీరాజనం



విజయవాడకల్చరల్: కూచిపూడి గ్రామ అధిస్థాన దేవత బాలా త్రిపుర సుందరి రామలింగేశ్వరస్వామి 261 వార్షిక కల్యాణ మహోత్సవం సందర్భంగా కూచిపూడి గ్రామంలో ఈ నెల 20వ తేదీ నుంచి వారం రోజుల పాటు అంతర్జాతీయ కూచిపూడి నృత్యోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహక సంఘం అధ్యక్షుడు డాక్టర్ వేదాంతం రాధేశ్యాం తెలిపారు. గాంధీనగర్‌లోని హనుమంతరాయ గ్రంథాలయంలో నిర్వహించిన సమావేశంలో శనివారం ఆయన వివరాలను వెల్లడించారు. కార్యక్రమంలో కూచిపూడి, భరతనాట్యం, కథక్, కథకళి లాంటి భారతీయ నృత్య సంప్రదాయ కార్యక్రమాలను కళాకారులు ప్రదర్శించాలని తెలిపారు. ముందుగా పేర్లు వారు ప్రదర్శించే అంశాలను తెలియజేయాలన్నారు. కార్యక్రమలతో పాటు దేవాలయంలో నిత్యపూజలు, హోమాలు జరుగుతాయని తెలిపారు. సమావేశంలో నాట్యాచార్యులు సప్తా శివకుమార్, విజయశేఖర్ పాల్గొన్నారు. వివరాలకు 98491 38166 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

దాసాంజనేయునికి ప్రత్యేక పూజలు

మధురానగర్(విజయవాడసెంట్రల్): సుప్రసిద్ధ స్వయంభూ శ్రీ దాసాంజనేయస్వామివారి దేవాలయంలో శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు జరిగాయి. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ఇంటర్మీడియెట్ విద్యార్థులు హాల్‌టికెట్‌లను స్వామివారి వద్ద ఉంచి పూజలు చేసి ప్రదక్షిణలు చేశారు. వాహనచోదకులు వాహన పూజలు చేయించుకున్నారు. కార్యక్రమాలను ఆలయ కార్యనిర్వహణాధికారి నాగినేని భవాని పర్యవేక్షించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

పెనమలూరు: పోరంకిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు అవ్వడంతో పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పోరంకి మహాలక్ష్మినగర్ ప్రాంతానికి చెందిన డి.సుబ్బారావు వ్యవసాయ పనులు చేస్తాడు. అతను బైక్‌పై పొలానికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా నిడమానూరు రోడ్డులో ఎదురుగా వచ్చిన కారు అతనిని ఢీ కొట్టింది. ఈ ఘటనలో అతనికి గాయాలయ్యాయి. బాధితుడి భార్య వరలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

చురుగ్గా కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు

- రూ.80 లక్షలతో సిద్దెం కృష్ణారెడ్డి కమ్యూనిటీ హాల్ అభివృద్ధి
- దేవినేని అవినాష్ చొరవతో నిధుల మంజూరు
- 17వ డివిజన్‌లో అందుబాటులోకి రానున్న కమ్యూనిటీ హాల్



ఆధునికీకరించిన కమ్యూనిటీ హాల్



కమ్యూనిటీ హాల్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులు

కృష్ణలంక(విజయవాడతూర్పు): రాణిగారితోట, 17వ డివిజన్‌లో వీఎంసీ ఆధ్వర్యంలో రూ.80 లక్షలతో చేపట్టిన సిద్దెం కృష్ణారెడ్డి కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. దాదాపు 80 శాతానికి పైగా పనులు పూర్తయ్యాయి. ఆధునిక హంగులతో కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనులు ముమ్మరంగా కొనసాగుతూ చివరి దశకు చేరుకోవడం, త్వరలో అందుబాటులోకి రానుండడంతో స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రాణిగారితోట ప్రాంతంలోని 17 డివిజన్‌లో పేద, మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా నివసిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంతంలోని ప్రజలు చిన్నచిన్న శుభకార్యాలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు సరైన కల్యాణ మండపం లేక ఇబ్బంది పడుతున్నారు. ఏ శుభకార్యాలు చేసుకోవాలన్నా వేలాది రూపాయలు వెచ్చించే స్తోమత లేదు.

ఆధునిక హంగులతో కమ్యూనిటీ హాల్

ఈ ప్రాంత ప్రజలు అవసరాలను గుర్తించి సుమారు 30 ఏళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం సిద్దెం కృష్ణారెడ్డి పేరుతో శాంపిల్ బిల్డింగ్ ఆవరణంలో ఒక కమ్యూనిటీ హాల్‌ను నిర్మించింది. 100 మంది వరకు కూర్చునే విధంగా అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో అప్పటి నుంచి ఈ హాల్ శుభకార్యాలకు వేదికగా మారింది. కాలక్రమేణా కమ్యూనిటీ హాల్ గోడలు, స్లాబ్ పెచ్చులూడడంతో పాటు ఫ్లోరింగ్ కుంగిపోయి మరమ్మతులకు గురైంది. ఈ హాల్‌లో శుభకార్యాలు చేసుకునేందుకు వీలులేకుండా పోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానికులు ఈ సమస్యను స్థానిక కార్పొరేటర్ తంగిరాల రామిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ చొరవతో కార్పొరేషన్ ఉన్నతాధికారులతో మాట్లాడి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించారు. హాల్ ఆధునికీకరణ పనులకు రూ.20 లక్షలు, ప్రహరీ నిర్మాణానికి రూ.20 లక్షలు, హాల్ ముందు రేకుల షెడ్డు నిర్మాణానికి రూ.20 లక్షలు, ఇతర మౌలిక సదుపాయాలకు రూ.20 లక్షలు నిధులు మంజూరవడంతో పనులు చకచకా జరుగుతూ చివర దశకు చేరుకున్నాయి. సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా హాల్‌లో 200 కూర్చునే విధంగా ఆధునిక హంగులతో కమ్యూనిటీ హాల్‌ను విస్తరించారు. త్వరలో అందుబాటులోకి రానుండడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

చాలా సంతోషంగా ఉంది..



అన్ని వసతులతో కమ్యూనిటీ హాల్ అందుబాటులోకి వస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. ఇక్కడ ప్రజలకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. గతంలో సరైన సదుపాయాలు లేక శుభకార్యాలు చేసుకునేందుకు ఎన్నో ఇబ్బందులు పడేవారు. హాల్ అభివృద్ధికి సహకరించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి, వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్‌కు, కార్పొరేటర్ రామిరెడ్డికి కృతజ్ఞతలు.

– ముదుగోటి కాశిం, 17వ డివిజన్, రాణిగారితోట

త్వరలో అందుబాటులోకి..



రాణిగారితోట ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అద్దె నిర్ణయిస్తాం. ఇప్పటి వరకు హాల్‌లో 100 మంది వరకు మాత్రమే కూర్చునే అవకాశం ఉంది, దానిని 200 మంది వరకు కూర్చునే విధంగా ఆధునీకరించాం. హాల్ ముందు ఉన్న ఖాళీ స్థలంలో భోజనాలు చేసేందుకు వీలుగా షెడ్డును నిర్మిస్తున్నాం. అన్ని పనులను పూర్తి చేసి త్వరలో కమ్యూనిటీ హాల్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం.

– తంగిరాల రామిరెడ్డి, 17వ డివిజన్ కార్పొరేటర్

దేవినేని నెహ్రూ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు

వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్



దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందజేస్తున్న అవినాష్, నాయకులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): పేద, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ప్రజా నాయకుడు దేవినేని నెహ్రూ స్ఫూర్తితో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తనయుడు, వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. నియోజకవర్గంలోని 14వ డివిజన్ దర్శిపేటలో శనివారం దేవినేని నెహ్రూ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బడ్డీ కొట్టు, ట్రై సైకిల్, వీల్ చైర్‌లతో పాటు ముగ్గురికి ఆర్థిక సహాయం, చర్చికి కుర్చీలను అందజేశారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ.. పేదలకు అండగా నిలుస్తూ, తన తండ్రి పేరిట ఏర్పాటు చేసిన ట్రస్ట్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ఏడేళ్లుగా విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో అవసరం ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఇదే విధంగా మరిన్ని సేవా కార్యక్రమాలతో మరింత మందికి అండగా నిలుస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చింతల సాంబయ్య, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ వెంకటేశ్వరరావు, డివిజన్ పార్టీ అధ్యక్షుడు శెటికల దుర్గాప్రసాద్, మునగ మల్లేశ్వరరావు, రామాయణపు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా కూచిపూడి నృత్యాలు



విజయశేఖర్‌ను సన్మానిస్తున్న నిర్వాహకులు

విజయవాడకల్చరల్: వాగ్దేవీ కూచిపూడి నృత్యాలయ ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని హనుమంతరాయ గ్రంథాలయంలో శనివారం ప్రదర్శించిన కూచిపూడి నృత్య కార్యక్రమాలు మనోహరంగా సాగాయి. నాట్యాచార్యుడు సప్పా శివకుమార్ బృందం ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన నాట్యాచార్యుల బృందాలు మాగలూరి త్రినాథాచారి, యడం సురేంద్రకుమార్, టి.వెంకట నిర్మల, చెన్నా తన్మయి, యల్లాజోస్యుల అనూరాధ, బి.అనితారావు, గోలి తేజశ్రీ బృందాలు సోలోగానూ, గ్రూప్ నృత్యాలను ప్రదర్శించారు. కూచిపూడి, భరతనాట్యం, జానపద నృత్యాలను ప్రదర్శించారు. కార్యక్రమాలను ప్రారంభించిన శివకుమార్ మాట్లాడుతూ.. సంప్రదాయ నృత్య సంప్రదాయాలను పరిరక్షించుకోవాలని సూచించారు. ప్రతిభ కనపరిచిన చిన్నారులకు నాట్యదీపిక, బసవ నంది పురస్కారాలను ప్రదానం చేశారు.

పురస్కారాల అందజేత

కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత వేదాంతం రాధేశ్యాం మాట్లాడుతూ కూచిపూడి గ్రామం పేరుతో ఏర్పాటైన నాట్యం నేడు ప్రపంచం దృష్టిని ఆకర్షించిందన్నారు. కూచిపూడి నాట్యానికి విశేషసేవలను అందించిన నాట్యాచార్యుడు కే విజయశేఖర్‌కు నాట్య విజ్ఞాన్ పురస్కారం ప్రదానం చేశారు. కార్యక్రమంలో గాత్ర సంగీత విద్వాంసురాలు శాంతి, వాణిజ్య పన్నుల శాఖ అధికారి వీజీవీవీడీస్ కుమార్, తటవర్తి సూర్యనారాయణ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని నాట్యాచార్యుడు ఘంటసాల పవన్‌కుమార్ నిర్వహించారు. చిన్నారులకు నాట్య దీపిక, బసవ నంది పురస్కారాలను ప్రదానం చేశారు.

నేడు ఎంఎస్ మూర్తి చిత్రకళ ప్రదర్శన

మధురానగర్(విజయవాడసెంట్రల్): ఆంధ్ర అకాడమీ ఆఫ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఎంఎస్ మూర్తి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ముత్యాలంపాడులోని ఎంఎస్ మూర్తి ఆర్ట్ గ్యాలరీలో ఎంఎస్ మూర్తి చిత్రకళా ప్రదర్శన, దృశ్య శ్రవణ చిత్రం ఏర్పాటు చేసినట్లు అకాడమీ కార్యదర్శి ఎంవీ సాయిబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. చిత్రకళా ప్రదర్శనను ఉదయం 10 గంటలకు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి వినిశ్చిలానంద, శ్రీ దుర్గా మల్లేశ్వర దేవస్థానం పరిపాలన అధికారి కె.ఎస్.రామారావు చేతుల మీదుగా ప్రారంభిస్తారన్నారు. ఎంఎస్ మూర్తి చిత్రకళా రంగానికి చేసిన నిస్వార్థ సేవలకు, విజయవాడ నగరంలో ఆర్ట్ గ్యాలరీ నిర్మాణానికి వారు చేసిన సేవలకు గుర్తింపుగా గతేడాది నవంబర్ నుంచి శతజయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చిత్రకళా ప్రదర్శనను చిత్రకారులు, కళాభిమానులు, ప్రజలు సందర్శించాలని కోరారు. కార్యక్రమంలో ప్రముఖ చిత్రకారులను సత్కరిస్తామని తెలిపారు. అలాగే పలు కళాశాలలో నిర్వహించిన చిత్ర కళా పోటీల్లో విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతుల ప్రదానం చేస్తామని తెలిపారు.

బీఎస్ఆర్కే మున్సిపల్ పాఠశాలకు ఫర్నిచర్ అందజేత



మాట్లాడుతున్న వైవీ రమణారావు

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి చేరడానికి విద్య ద్వారానే సాధ్యమని క్రెడాయ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు వైవీ రమణారావు అన్నారు. క్రెడాయ్ నేషనల్ సిల్వర్ జూబ్లీ సందర్భంగా క్రెడాయ్ విజయవాడ చాప్టర్ ఆధ్వర్యంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా మొగల్రాజపురం జమ్మిచెట్టు సెంటర్‌లోని బోయపాటి శివరామకృష్ణయ్య మున్సిపల్(బీఎస్ఆర్కే) పాఠశాలలో ఉపాధ్యాయులు తరగతి గదుల్లో కూర్చోడానికి అవసరమైన 30 కుర్చీలు, విద్యుత్ బెల్‌ను శనివారం అందజేశారు. బ్రహ్మానందరెడ్డి నగర్‌లోని చలసాని వెంకటరత్నం నగర పాలక ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 60 మంది విద్యార్థులకు తెలుగు, ఇంగ్లిష్ కాపీ రైటింగ్ పుస్తకాలు, బిస్కెట్లు, చాక్‌లెట్లు, ఎలక్ట్రికల్ బెల్‌ను అందజేశారు. క్రెడాయ్ విజయవాడ అధ్యక్షుడు డి.రాంబాబు, వైస్ ప్రెసిడెంట్ సీహెచ్.సతీష్ బాబు, కార్యవర్గ సభ్యులు, కార్పొరేటర్లు వియ్యపు అమర్నాథ్, చెన్నుపాటి ఉషారాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దైవానుగ్రహానికి ఆధ్యాత్మిక చింతన అవసరం



శ్రీరామ భవన్‌ను ప్రారంభిస్తున్న మేయర్ భాగ్యలక్ష్మి, ఎమ్మెల్సీ రుహుల్లా, ఎమ్మెల్యే వెలంపల్లి, ఆసిఫ్

భవానీపురం(విజయవాడపశ్చిమ): దైవానుగ్రహానికి ఆధ్యాత్మిక చింతన అవసరమని ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు తెలిపారు. విద్యాధరపురం రావిచెట్టు సెంటర్‌లోని శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానం, శ్రీగంగా పార్వతి సమేత కాశీ విశ్వేశ్వరస్వామివార్ల దేవస్థానం ఆలయాలకు అనుబంధంగా నూతనంగా నిర్మించిన శ్రీరామ భవన్‌ను నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, వైఎస్సార్ సీపీ పశ్చిమ ఇన్‌చార్జి షేక్ ఆసిఫ్, ఎమ్మెల్సీ రుహుల్లాతో కలిసి వెలంపల్లి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శ్రీరామ భవన్ ప్రారంభం..

అనంతరం వెలంపల్లి మాట్లాడుతూ.. చంద్రబాబు పాలనలో కృష్ణా పుష్కరాల పేరుతో అనేక దేవాలయాలను నిర్లక్ష్యంగా కూల్చివేస్తే సీఎం జగన్‌మోహన్ రెడ్డి పాలనలో వాటన్నింటిని పునఃనిర్మించామని తెలిపారు. ప్రభుత్వం సాధించిన ప్రతి విజయానికి కారణం దేవుడి దయతోనే అని జగనన్న పదేపదే ఉద్ఘాటించటం ఆయనలోని దేవభక్తికి నిదర్శనమని పేర్కొన్నారు. ఆలయ ధర్మకర్త పితాని సాంబశివరావు, విజయ దంపతులు మాట్లాడుతూ ఆలయంలో జరిగే ప్రత్యేక శుభ కార్యక్రమాల్లో భాగంగా హోమాలు నిర్వహించేందుకు శ్రీరామ భవన్‌ను నిర్మించామని తెలిపారు. అలాగే పై అంతస్తులు భక్తులకు అన్న ప్రసాద వితరణ జరుగుతుందని చెప్పారు. ఇందుకు సహకరించిన ఎమ్మెల్యే వెలంపల్లి, 38వ డివిజన్ కార్పొరేటర్ షేక్ రెహమతున్నీసాలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గుడివాడ నరేంద్ర రాఘవ, పి.చైతన్యరెడ్డి, పాత శివాలయం చైర్మన్ బొమ్ము మధు, నాయకులు షేక్ హయాత్ షరీఫ్, ఎస్‌కే నజీర్, అండిమాని బాబ్జి, సూర్య, రేలంగి బుజ్జి, అండిమాని ఈశ్వర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ వాహనాలదే భవిష్యత్



గోపాలరెడ్డిని సత్కరిస్తున్న కళాశాల ప్రతినిధులు

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): ఎలక్ట్రికల్ వాహనాలదే భవిష్యత్ అని ఈవీ సొల్యూషన్స్ సీఈఓ లక్కిరెడ్డి గోపాలరెడ్డి అన్నారు. పీబీ సిద్ధార్థ కళాశాల ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలోని వెబ్‌నార్ హాల్‌లో ఎలక్ట్రికల్ వాహనాలు – భవిష్యత్ అనే అంశంపై శనివారం సదస్సు జరిగింది. గోపాలరెడ్డి అతిథిగా హాజరై మాట్లాడారు. ఎలక్ట్రికల్ వాహనాలను ఉపయోగించడం వల్ల కాలుష్యం తగ్గడమే కాకుండా మెయింటెనెన్స్ కూడా చాలా తక్కువ అవుతుందన్నారు. ప్రస్తుతం ఇతర దేశాల్లో ఎలక్ట్రానిక్స్ వాహనాల వినియోగం ఎక్కువగా ఉందని, మన దేశంలో ఇప్పుడిప్పుడే ఎలక్ట్రికల్ వాహనాల వినియోగం పెరుగుతోందని చెప్పారు. ఎలక్ట్రికల్ వాహనంలో ఉపయోగించే బ్యాటరీల తయారీ పరిశ్రమలో ఎక్కువగా ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. పరిశ్రమల స్థాపించాలనుకునే వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ప్రోత్సాహకాలు ఉన్నాయని చెప్పారు. కళాశాల ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి సాంబశివరావు మాట్లాడుతూ.. ఎలక్ట్రికల్ వాహన రంగంలో ఉన్న ఉపాధి అవకాశాల గురించి విద్యార్థులకు అవగాహన కోసం ఈ సదస్సు ఏర్పాటు చేశామన్నారు. ఈవీ సొల్యూషన్స్ సంస్థతో తమ కళాశాల ఒప్పందం కూడా కుదుర్చుకుందని చెప్పారు. సదస్సు అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రమేష్, కళాశాల డైరెక్టర్ వేమూరి బాబూరావు అధ్యాపకులు కలిసి గోపాలరెడ్డిని సత్కరించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): స్థానిక రింగ్ రోడ్డు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 8 నుంచి 10.30 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని ఏపీసీపీడీసీఎల్ గుణదల డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. వెంకటేశ్వరానగర్ 1, 2, 3 అంతర్గత రహదారులు, సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, సెంటినీ హాస్పిటల్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు.

కళాకారులు సాంస్కృతిక వారధులు



విజయవాడకల్చరల్: కళాకారులు సాంస్కృతిక వారధులని రమణ కోకిల సాంస్కృతిక సేవా సంస్థ వ్యవస్థాపకుడు సింగంపల్లి రమణ అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని హనుమంతరాయ గ్రంథాలయంలో శనివారం సినీ సంగీత విభావరి, గాయకుడు కె.డేవిడ్ రాజు, టి.శ్రీనివాసరెడ్డిలకు ఆత్మీయ సత్కార కార్యక్రమం నిర్వహించారు. రమణ మాట్లాడుతూ కళాకారుల్లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. శాతవాహన కళాశాల కరస్పాండెంట్ నిడుమోలు రమాసత్యనారాయణ మాట్లాడుతూ.. దేశంలో కళాకారులకు కొదువలేదని, మరుగున పడిన కళాకారలకు వేదిక కల్పించాల్సిన అవసరముందన్నారు. ప్రభుత్వం కళాకారుల సంక్షేమం కోసం కృషి చేస్తోందని అభినందించారు. సావిత్రి కళాపీఠం వ్యవస్థాపకురాలు పరచూరి విజయలక్ష్మి మాట్లాడుతూ.. సత్కార గ్రహీత కె.డేవిడ్‌రాజు అంబేడ్కర్ సాంస్కృతిక సేవా సంస్థ ద్వారా వందలాది కార్యక్రమాలను నిర్వహించారన్నారు. కొప్పరపు బలరామకృష్ణ మూర్తి కళాకారులను అభినందిస్తూ ప్రసంగించారు. గాయనీ గాయకులు పలు తెలుగు, హిందీ చిత్రగీతాలను ఆలపించారు.

చదువుతో పాటు నైపుణ్యాలు పెంచుకోవాలి



మాట్లాడుతున్న తరుణ్ కాకాని, వేదికపై ప్రిన్సిపాల్ అనురాధ

లబ్బీపేట(విజయవాడతూర్పు): విద్యార్థులు చదువుతో పాటు వివిధ నైపుణ్యాలు పెంచుకోవాలని అమరావతి బోటింగ్ క్లబ్ సీఈఓ తరుణ్ కాకాని అన్నారు. నలంద డిగ్రీ కళాశాల మేనేజ్‌మెంట్ మీట్ స్పార్కిల్ 2కే 24 కార్యక్రమం శనివారం ఉత్సాహ పూరితమైన వాతావరణంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తరుణ్ కాకాని మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. పోటీల్లో గెలవడం ముఖ్యం కాదని, ప్రతి పోటీలో పాల్గొనడం ద్వారా కొత్త విషయాలను నేర్చుకోవచ్చునన్నారు. విద్యార్థులు తమ కెరీర్‌ను అద్భుతంగా మలచుకోవాలని, ఎంటర్‌ప్రెన్యూర్‌గా ఎదగాలంటే క్రియేటివిటీ, ఇన్నోవేటివ్ ఆలోచనలు ఉండాలని సూచించారు. విద్యార్థుల్లో బిజినెస్ ఐడియాలు ఉంటే, వాటిని తమతో షేర్ చేసుకుంటే అలాంటి వారికి అవసరమైన ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.అనురాధ మాట్లాడుతూ విద్యార్థులు నైపుణ్యాలు ప్రదర్శించేందుకు ఇదొక చక్కటి వేదిక అన్నారు. ఈ సందర్భంగా క్విజ్, పోస్టర్ మేకింగ్, హెచ్‌ఆర్ ఎనలిస్ట్, మార్కెట్ ఎనలిస్ట్, ఫైనాన్షియల్ ఎనలిస్ట్, ట్రెజర్ హంట్, డాన్స్, స్పాట్ ఫొటోగ్రఫీ తదితర పోటీలు నిర్వహించారు. కార్యక్రమాన్ని మేనేజ్‌మెంట్ హెచ్‌ఓడీ వై.శ్రీలక్ష్మి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.

మహాశివరాత్రికి ప్రత్యేక ఏర్పాట్లు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): కొత్తపేట ఆంజనేయ వాగు సెంటర్‌లోని శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థాన ప్రాంగణంలో వేం చేసి ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి సన్నిధిలో మహాశివరాత్రికి విశేష అభిషేకాలు, అర్చనలు నిర్వహిస్తున్నట్లు ఈఓ రావూరి వెంకటేశ్వరరావు, పాలక మండలి చైర్మన్ నందిపాటి శ్రీనివాసరావు, సభ్యులు శనివారం తెలిపారు. 8వ తేదీ శుక్రవారం తెల్లవారుజాము నుంచి ఉదయం 10 గంటల వరకు స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు, అర్చనలు నిర్వహిస్తామన్నారు. ఆలయంలో ఏర్పాట్లను సమీక్షించారు.

• ఇంటర్ సెకండియర్ పరీక్షలు ప్రారంభం



జిల్లాలో ఇంటర్మీడియెట్ సెకండియర్ పరీక్షలు శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 8 గంటలకే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. దీంతో పరీక్షా కేంద్రాల వద్ద కోలాహలం నెలకొంది. అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేశారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ





మున్సిపల్ కార్మికులకు అండగా ప్రభుత్వం

పెనమలూరు: తాడిగడప మున్సిపాలిటీలో పని చేస్తున్న కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి, పెనమలూరు నియోజకవర్గ సమన్వయకర్త జోగి రమేష్ అన్నారు. పోరంకిలో శనివారం తాడిగడప మున్సిపాలిటీలో పని చేస్తున్న కార్మికులకు రూ.15 లక్షలతో యూనిఫాం, పాదరక్షలు, ఆయిల్, సబ్బులు, వాకీటాకీ ఇతర సామగ్రితో కూడిన కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ.. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల జీతాలు పెంచామన్నారు. అలాగే వారి ఉద్యోగానికి భద్రత కల్పించామని తెలిపారు. కార్మికులు ఎవరి చుట్టూ తిరగాల్సిన పని లేకుండా వారి జీతాలు నేరుగా బ్యాంకు ఖాతాలో జమ చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పాలనలో కార్మికుల పాత్ర చాలా కీలకమైందని తెలిపారు. కార్మికులు కూడా ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని మరువరాదని సూచించారు. కార్మికులకు సమస్యలు ఉంటే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు, కేడీసీసీబీ చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి, టిడ్కో డైరెక్టర్ పి.రాఘవరావు, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ ఈడే చాముండేశ్వరి, తూర్పు, పెనమలూరు నియోజకవర్గ పరిశీలకులు అన్నే వేణుగోపాలకృష్ణమూర్తి, రామసుధీర్, పట్టణ పార్టీ అధ్యక్షుడు అన్నే శ్రావణ్‌కుమార్, నేతలు వెలగపూడి వరప్రసాద్, గుమ్మడి విజయ్‌కుమార్, శ్రీనివాసరావు, కుందేటి శివరామకృష్ణ, వీరబాబు, చాంద్‌బాషా, సిద్దిక్, అద్దెపల్లి చందు, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

వైరల్



మైనస్ 25 డిగ్రీల టెంపరేచర్‌లో... మాంగల్య తంతునానేనా!

సాధారణంగా ఎవరైనా పెళ్లిమండపం ఎంపిక చేసుకోవడానికి సౌకర్యాలు, అనుకూలతలకు అధిక ప్రాధాన్యత ఇస్తారు. అయితే అన్ని పెళ్లిళ్లూ ఒకేలా ఉండవు అని చెప్పడానికి ఈ పెళ్లి ఒక ఉదాహరణ. హిమాచల్‌ప్రదేశ్‌లోని స్పితి వ్యాలీలో మైనస్ 25 డిగ్రీల ఉష్ణోగ్రతలో గుజరాతీ జంట పెళ్లి చేసుకుంది. 'ఏ మ్యారేజ్ లైక్ దిస్ టూ! ఏ లవింగ్ కపుల్ ఫ్రమ్ గుజరాత్' కాప్షన్‌తో పోస్ట్ చేసిన ఈ వీడియో వైరల్‌గా మారింది.

పెళ్లికి వచ్చిన అతిథుల సందడి కూడా వీడియోలో కనిపిస్తుంది. వరుని పక్కన కూర్చోబెట్టుకొని పూలతో అలంకరించిన ఎరుపు రంగు కారును వధువు నడపడంతో వీడియో ముగుస్తుంది.

అయితే ఈ వీడియోను చూసి ప్రశంసించిన వాళ్ల కంటే 'ఓవర్ యాక్టింగ్' అని వెక్కిరించిన వాళ్లే ఎక్కువ.

'మీ పెళ్లి సంబరం సరే, అక్కడ ఎంత చెత్త పేరుకుపోయి ఉంటుందో' అని ఒక యూజర్ స్పందించాడు.

వైరల్ ట్రెండ్ క్రియేట్ కావడానికి కొలతలు, ప్రమాణాలు అంటూ ఏవీ ఉండవు. తాజా వీడియో ఇదే విషయాన్ని మళ్లీ గుర్తు తెస్తోంది. అర్థం తెలియని ఒక పదబంధం ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది దృష్టిని ఆకర్షించి వైరల్ ట్రెండ్‌గా మారింది.

అవమానించిన వాళ్లే అభినందిస్తున్నారు!



'నువ్వేమైనా కలెక్టర్‌వా? డాక్టర్‌వా? లేకపోతే ఏమైనా కంపెనీకి ఓనర్‌వా? ఆఫ్టరాల్... సెక్యూరిటీ గార్డ్‌వి. సెక్యూరిటీ గార్డు కూతురు విదేశాల్లో చదవగలదా?' అని ఆ గార్డు ముఖం మీదే కరుకుగా మాట్లాడారు చాలా మంది. బాధ పెట్టే కామెంట్స్ ఎన్ని చెవిన పడ్డా కూతురిని విదేశాల్లో చదివించాలనే లక్ష్యం విషయంలో ఆయన ఒక్క అడుగు కూడా వెనక్కి వేయలేదు. కట్ చేస్తే... యూకే లో ఒక యూనివర్శిటీ నుంచి సెక్యూరిటీ గార్డ్ కూతురు ధనుశ్రీ గైక్వాడ్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. ధనుశ్రీని ఎయిర్‌పోర్ట్‌లో డ్రాప్ చేయడం, ఆమె తన గ్రాడ్యుయేషన్ డిగ్రీని స్వీకరించడానికి వేదిక పైకి వెళ్లడం, గ్రాడ్యుయేషన్ క్యాప్, గౌన్ ధరించిన ధనుశ్రీ తండ్రిని ఆనందంగా ఆలింగనం చేసుకోవడంలాంటి దృశ్యాలు వీడియోలో కనిపిస్తాయి.

ఆయుష్మాన్ ఖురాన, ఈశా గుప్తాలాంటి బాలీవుడ్ సెలబ్రిటీలు కూడా ఈ వీడియోపై స్పందించారు.

'నువ్వు గార్డువి మాత్రమే. నీ కూతురిని విదేశాల్లో చదివించడం అసాధ్యం' అని తండ్రితో చెప్పిన ప్రతి ఒక్కరికీ వీడియోను షేర్ చేసింది ధనుశ్రీ గైక్వాడ్. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ వీడియోకు 20 మిలియన్‌లకు పైగా వ్యూస్ వచ్చాయి.

నీ సంబడం సంతకెళ్లి పోను



'గుర్రపు స్వారీ' అనే మాట మనకు కొత్తేమీ కాదు. అయితే 'దున్నపోతు స్వారీ' అనే మాట వింటే మాత్రం 'సారీ' అంటాం. 'బుల్ రైడర్ 007' కాప్షన్‌తో ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన వీడియోలో హెల్మెట్ ధరించిన ఒక యువకుడు దున్నపోతుపై కూర్చొని రోడ్డుపై పరుగులు తీస్తుంటాడు. ఆన్‌లైన్ యూజర్‌ల తిట్లు, శాపనార్థాల సంగతి ఎలా ఉన్నా చాలా తక్కువ సమయంలోనే ఈ వీడియో వైరల్ అయింది. 8 మిలియన్‌లకు పైగా వ్యూస్‌ను దక్కించుకుంది

ఈ రైడర్‌తో సెల్ఫీలు దిగడానికి రోడ్డు పక్కన ఉన్న జనాలు పరుగెత్తుకు రావడం మరో వినోద విడ్డూరం.

'నో పెట్రోల్-నో సర్వీస్-నో లైసెన్స్' లాంటి కామెంట్స్‌తో పాటు 'ఇది జంతు హింస తప్ప మరొకటి కాదు' ... లాంటి కామెంట్స్ కనిపించాయి.



చిపి చిపీ చాపా... డుబిడుబిడు

'చిపి చిపీ చాపా' 'డుబిడుబిడు' అనే పదబంధాలను లయాత్మకంగా పలుకుతూ, ఆకట్టుకునే డ్యాన్స్ స్టెప్స్ వేస్తున్న వీడియోలు ఇంటర్నెట్‌లో వెల్లువెత్తుతున్నాయి.

అసలు ఈ 'చిపి చిపీ చాపా' 'డుబిడుబిడు అనే వింత సౌండ్స్ ఎక్కడి నుంచి వచ్చాయి అనే విషయానికి వస్తే... జనవరిలో విడుదలైన ఒక ఫిలిప్పినో పాటలోని సౌండ్స్ ఇవి. ట్రెండ్‌ను ఉన్నది ఉన్నట్లు ఫాలో కాకుండా వివిధ రూపాల్లో తమదైన సృజనాత్మకతను జోడిస్తున్నారు క్రియేటర్స్. పవర్‌ఫుల్ డ్యాన్స్ మూమెంట్స్ నుంచి నవ్వు తెప్పించే లిప్ సింక్ వరకు... వారి సృజనాత్మకతకు హద్దులు లేవు. టిక్‌టాక్‌లో పుట్టిన ఈ ట్రెండ్ ఇన్‌స్టాగ్రామ్‌లోకి ప్రవేశించి ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో విస్తరించింది.

రణ్‌వీర్ దశావతార్





తమ అభిమాన హీరో బొమ్మ గీసి ముచ్చటపడే అభిమానులు మనకు కొత్తేమీ కాదు. అయితే బాలీవుడ్ హీరో రణ్‌వీర్ సింగ్ అభిమాని పామిల్ కత్రి వినూత్న శైలితో తన అభిమానాన్ని చాటుకున్నాడు. రకరకాల స్కెచ్‌లు ఉన్న పరికరంతో కాన్వాస్‌పై ఒకే సమయంలో వివిధ సినిమాలలోని రణ్‌వీర్ క్యారెక్టర్లను గీసి నెటిజనులను ఆశ్చర్యచకితుల్ని చేశాడు. 'మేడ్ 10 స్కెచెస్ ఆఫ్ రణ్‌వీర్‌సింగ్ ఎట్ ఏ సేమ్ టైమ్' కాప్షన్‌తో పోస్ట్ చేసిన ఈ వీడియో ఎనిమిది మిలియన్‌లకు పైగా వ్యూస్‌తో దూసుకుపోతోంది. ఈ వీడియో చూసి ముచ్చటపడిన రణ్‌వీర్‌సింగ్ పామిల్‌ను ప్రశంసిస్తూ కామెంట్ పెట్టడం మరో విశేషం. ఇక టాలెంటెడ్ ఆర్టిస్ట్ పామిల్ కత్రి విషయానికి వస్తే గుజరాత్‌లోని అహ్మదాబాద్‌కు చెందిన కత్రికి ఇన్‌స్టాగ్రామ్‌లో వందలాదిమంది ఫాలోవర్స్ ఉన్నారు.

ఫ్యామిలీ వ్యాన్ లైఫ్

ఒక ఎస్‌యువి ఉంటే భ్రమణకాంక్ష ఉన్న జీవిత భాగస్వామి దొరికితే ఆ వెహికల్‌నే ఇల్లుగా మార్చుకుని దేశంలోని అందమైన ప్రకృతిని చూస్తూ గడిపేయవచ్చా?

చిక్కి, కపిల్ అనే దంపతులు తమ ఇద్దరు పిల్లలతో ప్రయాణాలకు తగ్గట్టుగా మార్చుకున్న వాహనంలో ఇలాగే తిరుగుతున్నారు. వైరల్ అయిన వారి 'ఫ్యామిలీ వ్యాన్ లైఫ్' గురించి...

తిరిగే వాళ్లు ఎలాగైనా తిరుగుతారు. కాని కొందరు స్పెషల్. సొంతగా క్రెటా, మహీంద్రా 400, ట్రైబర్... లాంటి పెద్ద బండి ఉంటే దానిని కస్టమైజ్డ్ ఇంటీరియర్స్‌తో క్యాంపర్ వ్యాన్‌గా మార్చుకుని కుటుంబం మొత్తం తిరిగే బృందాలు ఇప్పుడు ఇండియాలో పెరిగాయి. క్యాంపర్ వ్యాన్ ఉంటే రిజర్వేషన్లు అక్కర్లేదు. హోటల్ రూమ్‌లు అవసరం లేదు. సమయానికి చేరుకోకపోతే ఫ్లయిట్ మిస్ అవుతామన్న ఆందోళనా లేదు. బండే బస. బండే ప్రయాణ సాధనం.



చిక్కి, కపిల్ అనే దంపతులు తమ ఇద్దరు పిల్లలతో సొంత ఫ్యామిలీ వ్యాన్‌లో దేశమంతా తిరుగుతూ 'ఘుమ్మక్కడ్ బగ్స్' పేరుతో యూట్యూబ్ చానల్‌లో వీడియోలు పోస్ట్ చేస్తూ పాపులర్ అయ్యారు. వీరికి ఐదు లక్షల మంది ఫాలోయర్స్ ఉన్నారు. మహీంద్రా 500 వాహనం డిక్కీని వీరు పూర్తి స్థాయి కిచెన్‌గా తయారు చేయించుకున్నారు. లోపలి సీట్లను బెడ్స్‌గా మార్చుకునేలా ఆల్టర్ చేయించారు. ఇవి కాకుండా హాల్ట్ చేసిన చోట బండి మీద టాప్ టెంట్ వేసుకుంటారు. బండికి ఆనుకుని చేంజింగ్ రూమ్ ఫాలిథిన్ కవర్స్‌తో ఏర్పాటు చేసుకుంటారు. దూరంగా గుంత తవ్వి చుట్టూ పాలిథిన్ కవర్స్‌తో లావెటరీ ఏర్పాటు చేసుకుంటారు. బండిలోనే గ్యాస్, వంట దినుసులు, కూరగాయలు అన్నీ పెట్టుకునే వీలుంటుంది. కపిల్ బండి నడిపితే ఆగిన చోటల్లా చకచకా వంట ముగిస్తుంది చిక్కి. బయటి తిండి వల్ల ఆరోగ్యం పాడవడం ఒక్కటే కాదు.. సమయానికి తిండి దొరక్కపోతే ఇబ్బంది కనుక ఈ ఏర్పాటు. అందుకే వీరు దిగులూ చింతా లేకుండా తిరుగుతూ ఉంటారు. వీరి పాపులారిటీ చూసి మరికొన్ని కుటుంబాలు తమ క్యాంపర్ వ్యాన్‌లతో వీరిని కలుస్తుంటాయి. అందరూ కలిసి గ్రూప్ క్యాంపింగ్ చేసి సరదాగా వొండుకుంటూ, ప్రకృతిని చూస్తూ, అక్కడే నిద్రపోతూ హాయిగా గడిపేస్తుంటారు.

జీవితం అంటే అందమైన ప్రయాణం. చిక్కి, కపిల్ వీడియోల మీద ఆదాయం గడించడమే కాదు... గ్రూప్ క్యాంపింగ్ నిర్వహిస్తూ అలా కూడా డబ్బు గడిస్తున్నారు. టెన్ టు ఫైవ్ ఆఫీసుకు వెళుతూ సంపాదించేవారు ఎక్కువ మందైతే ఇలా రోజుకో కొత్త ప్రాంతంలో గడుపుతూ సంపాదించడం భిన్నమే కదా.

హెల్త్

మహిళలూ... ఆరోగ్యం జాగ్రత్త!



థైరాయిడ్, మూత్రసంబంధమైన ఇన్ఫెక్షన్స్ లాంటి సమస్యలు మహిళల్లోనే ఎక్కువ. ఇక గుండె జబ్బులు, అవి వ్యక్తమయ్యే తీరు, చికిత్స వంటి అంశాలు మహిళల్లో విభిన్నంగా ఉంటాయి. దీనికితోడు మెనోపాజ్ సంబంధిత సమస్యలూ, సర్వైకల్ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్‌లు వంటివి ఎలాగూ పొంచే ఉంటాయి. ఈ నెల 8వ తేదీ 'ఉమెన్స్ డే' సందర్భంగా... గుండెజబ్బులు మొదలుకొని, మహిళల్లోనే ఎక్కువగా కనిపించే కొన్ని ఆరోగ్య సమస్యలపై అవగాహన కోసం...

గుండెజబ్బులు...



ఈస్ట్రోజెన్ హార్మోన్ కారణంగా మహిళల్లో గుండె జబ్బులు, గుండెపోటు లక్షణాలు కాస్తంత వేరుగా ఉంటాయి. అందుకే తగిన జాగ్రత్తలు తీసుకుంటే మహిళల గుండెజబ్బుల్ని 80 శాతం వరకు నివారించవచ్చు.

ఏం చేస్తుందీ ఈస్ట్రోజెన్...?

మహిళల్లో సక్రమ రుతుక్రమం కోసం ప్రతినెలా విడుదల అయ్యే ఈస్ట్రోజెన్ వారి గుండెకూ, రక్తనాళాలకూ చాలావరకు ఒక సహజ రక్షణగా నిలుస్తుంది. అందుకే మెనోపాజ్‌కు చేరిన వారితో పోలిస్తే... మహిళలకు పీరియడ్స్ వస్తున్న టైమ్‌లో గుండెజబ్బుల ముప్పు తక్కువ. అయితే ఈలోపు వారికి డయాబెటిస్ వచ్చినా లేదా ఏదైనా కారణాలవల్ల గర్భాశయాన్ని, అండాశయాన్ని తొలగించినా... ఆ ముప్పు పెరుగుతుంది.

అలాగే రుతుక్రమం ఆగిన తర్వాత రక్తంలో చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్స్ వంటి కొవ్వు పదార్థాల పెరుగుదల, మంచి కొలెస్ట్రాల్ మోతాదులు తగ్గడంతోపాటు రక్తపోటు (హైబీపీ) పెరగడానికి అవకాశాలు ఎక్కువ. ఈ అంశాలు గుండెజబ్బులకు దారితీయవచ్చు. అందుకే రుతుక్రమం ఆగిన మహిళలు తరచూ గుండెజబ్బుల విషయంలో పరీక్షలు చేయించుకుంటూ జాగ్రత్త పడాలి.

మహిళల్లో గుండెపోటు లక్షణాలు ఏ విధంగా భిన్నం..?

మామూలుగా గుండెపోటులో గుండెపై ఒత్తినట్లుగా విపరీతమైన నొప్పి వచ్చి అది మెడ / భుజం / ఎడమ వీపు వైపునకు పాకుతున్నట్లుగా వెళ్లడం మామూలు లక్షణం. కొందరిలో చెమటలు పడుతూ, ఊపిరి తీసుకోవడం కష్టం అవుతుంది. అయితే 50 శాతం మందిలో ఈ లక్షణాలు కాస్త వేరుగా ఉండే అవకాశం ఉంది. ఆ లక్షణాలేమిటంటే... తీవ్రమైన అలసట, నీరసం, నిస్సత్తువ, ఊపిరి అందకపోవడం, అజీర్ణం, పొట్ట పైభాగంలో ఇబ్బంది, దవడలో నొప్పి, గొంతులో నొప్పి, భుజంలో నొప్పి వంటివి.

ఈ జాగ్రత్తలతో నివారణ తేలికే...

- రోజూ కనీసం 30 నిమిషాల చొప్పున వారంలో కనీసం 5 రోజుల పాటు నడక లేదా స్లో జాగింగ్.
- ఆహారంలో తాజా ఆకుకూరలు, తాజా పండ్లు ఎక్కువగానూ, నూనె చాలా పరిమితంగా తీసుకోవాలి.
- ఉప్పు కూడా పరిమితంగా తీసుకోవాలి.

మెనోపాజ్ విషయంలో జాగ్రత్తలు...

సాధారణంగా అమ్మాయి పదమూడు, పద్నాలుగేళ్ల వయసు రాగానే పీరియడ్స్ సైకిల్ మొదలై, 45 నుంచి 55 ఏళ్ల మధ్యకాలంలో (సగటున 51 ఏళ్లకు) ఆగిపోతాయి. రుతుక్రమం ఆగిపోవడాన్నే ఇంగ్లిష్‌లో మెనోపాజ్ అంటారు.

మెనోపాజ్ ఇబ్బందుల్లో కొన్ని...

● ఒంట్లోంచి వేడి సెగలు, వేడి ఆవిర్లు వస్తున్నట్లు అనిపించడం. ● రాత్రిళ్లు విపరీతంగా చెమటలు పట్టడం. ● యోని పొడిబారడం ● హార్మోన్ల హెచ్చుతగ్గులతో కొందరిలో నిరాశ నిస్పృహలకు లోనుకావడంతో పాటు మరికొందరు ఉద్వేగపూరితంగా మారడం, మూడ్స్ త్వర త్వరగా మారిపోతుండటం... ● కొందరిలో కీళ్ళనొప్పులు, కండరాల్లో నొప్పులు.



మెనోపాజ్ తర్వాత కనిపించే కొన్ని ఆరోగ్య సమస్యలు...

● మెనోపాజ్ తర్వాత ఈస్ట్రోజెన్ హార్మోన్ తగ్గడంతో గుండెపోటు ముప్పుతోపాటు ఎముకలు పెళుసుబారి బలహీనంగా మారడం ● కొందరిలో మూత్రసంబంధ సమస్యలు, బరువు పెరగడం వంటి సమస్యలు.

సమస్యను అధిగమించడం ఇలా

● క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ఎత్తుకు తగినట్లుగా బరువును నియంత్రించుకోవాలి. యోగా, ధ్యానం వంటి వాటితో ఉద్వేగాల్లో తీవ్రతలను (మూడ్ స్వింగ్స్‌ను) నియంత్రించుకోవాలి. వేళకు నిద్రపోవాలి. క్యాల్షియమ్ పుష్కలంగా ఉండే పెరుగు, పాల వంటివి తీసుకోవాలి. సూర్యరశ్మికి తగినంత ఎక్స్‌పోజ్ కావడం వల్ల విటమిన్-డి సమకూరి ఎముకల పటుత్వం తగ్గకుండా ఉంటుంది.

యూరినరీ సమస్యలు

మెనోపాజ్ తర్వాత మూత్రంలో ఇన్ఫెక్షన్స్ చాలా సాధారణంగా కనిపించే సమస్యే. నెలసరి ఆగిపోయిన తర్వాత వచ్చే హార్మోన్ల లోపమే దీనికి కారణం. ఈస్ట్రోజెన్ హార్మోన్ లోపం వల్ల మూత్రనాళంలోని ఇంటర్నల్ లైనింగ్‌పొర సన్నబడే అవకాశం ఉంది. ఫలితంగా బ్యాక్టీరియా పేరుకుపోయి, ఇన్ఫెక్షన్ల ముప్పు పెరుగుతుంది.

ఇవీ మహిళల్లో కనిపించే సాధారణ యూరినరీ ఇన్ఫెక్షన్స్...

మొదటిసారి వచ్చే ఇన్ఫెక్షన్స్ కోసం ప్రత్యేకమైన పరీక్షలేమీ అవసరం లేదు. కానీ మళ్లీ మళ్లీ వస్తుంటే మాత్రం అది ఏ కారణం వల్ల అన్నది తెలుసుకుని, ఆ మేరకు చికిత్స జరగాలి. మొదటిసారి అయితే సాధారణ యాంటీబయాటిక్స్ ఇస్తారుగానీ... మాటిమాటికీ ఇన్ఫెక్షన్లు వస్తుంటే, దానికి తగిన కారణాన్ని కనుగొని, చికిత్స అందించాల్సి ఉంటుంది.

క్యాన్సర్స్...



సర్వైకల్ క్యాన్సర్:... సర్వైకల్ క్యాన్సర్‌ను చాలా ముందుగానే గుర్తించవచ్చు. క్యాన్సర్ వచ్చే ముందు ఉండే లక్షణాలతో దీన్ని పసిగట్టవచ్చు. దాంతో నివారణకూ అవకాశాలు ఎక్కువే. పాప్‌స్మియర్ పరీక్షతో దీన్ని కనుగొనవచ్చు.

వ్యాక్సిన్.. సర్వైకల్ క్యాన్సర్ హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) వల్ల వస్తుంది. వ్యాక్సిన్ కూడా రూపొందింది. ఇది సర్వైకల్ క్యాన్సర్‌ను దాదాపుగా నివారిస్తుంది.

రొమ్ము క్యాన్సర్.. రక్తసంబంధీకులలో ఈ వ్యాధి వచ్చిన వారు ఉనప్పుడు లేదా తొలిగర్భం ముప్పయి ఏళ్లు దాటాక వచ్చినవారూ, ఐదేళ్లకు పైబడి హార్మోనల్ చికిత్స తీసుకుంటున్నవారిలో రొమ్ముక్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువని తేలింది. ఇలాంటివాళ్లు జాగ్రత్తగా ఉండాలి. ముఖ్యంగా మూడు పరీక్షలు చేయించుకోవాలి. ● మొదటిది ఎవరికి వారే చేసుకునే రొమ్ము పరీక్ష. ప్రతి మహిళా తమ రుతుక్రమం ముగిసిన వారంరోజుల తర్వాత ఎడమ రొమ్మును కుడి చేత్తో, కుడి రొమ్మును ఎడమ చేత్తో తాకుతూ పరీక్ష చేసుకోవాలి. ఏ చిన్న మార్పు గమనించినా వెంటనే డాక్టర్‌ను కలవాలి. రెండోది మామోగ్రఫీ. డాక్టర్ల సూచన మేరకు తరచూ చేయిస్తుండాలి. ఇక మూడోది బీఆర్‌సీఏ1, బీఆర్‌సీఏ2 అనే జన్యు పరీక్షలు. వాటి సాయంతో రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశాలను తెలుసుకోవచ్చు. ఓ చిన్న రక్తపరీక్ష ద్వారా దీన్ని కనుక్కోవడం చాలా సులభం.

మేని మెరుపు కోసం చర్మ సంరక్షణ ఇలా...



ముఖాన్ని శుభ్రం చేసుకోవడం కోసం... సరైన పీహెచ్‌తో ఉన్నదీ, మరీ ఎక్కువ తీవ్రత కూడినది కాకుండా... డర్మటాలజిస్ట్ సూచించిన జంటిల్ ఫేస్ వాష్ లేదా సోప్-ఫ్రీ క్లెన్సింగ్ లోషన్‌తో ముఖాన్ని శుభ్రం చేసుకుంటూ ఉండాలి. ● పాదాలు, మోచేతుల్లో పొడి చర్మం ఉన్నవారు చర్మానికి షియాబటర్, కోకొవా బటర్, ప్రొపిలీన్ గ్లైకాల్, గ్లిజరిన్, ఆలో బటర్ వంటి కాంబినేషన్స్‌తో ఉన్న మాయిశ్చరైజర్‌ను రాసుకోవాలి. ఇవి తగినంత తేమ ఉండేలా చూస్తాయి. ● మాయిశ్చరైజర్ రాసుకున్న తర్వాత 40 కంటే ఎక్కువ ఎస్‌పీఎఫ్ ఉన్న సన్‌స్క్రీన్‌ను చర్మానికి రాసుకోవాలి. ఇలా ప్రతి రెండు మూడు గంటలకు ఒకసారి సన్‌స్క్రీన్ రాయాలి. ● పిగ్మెంటేషన్ సమస్యలు ఉన్నవారు ప్రతిరోజూ రాత్రి కోజిక్ యాసిడ్, లికోరిక్, టెట్రాహైడ్రోకర్క్యుమిరన్, ఆర్బ్యుటిన్, విటమిన్-సి ఉన్న క్రీములు ప్రతిరోజూ రాత్రివేళ రాసుకోవాలి. ● మొటిమలు ఉన్నవారు క్రమం తప్పకుండా క్లిండామైసిన్ అండ్ ఎడాపలిన్ కాంబినేషన్ ఉన్న క్రీమును రాసుకోవాలి. ● ముఖం మీద నల్లమచ్చలు, ముడతలు వస్తున్నవారు ప్రతిరోజూ రాత్రివేళ విటమిన్-సి, రెటినాల్, హైలురానిక్ యాసిడ్ ఉన్న క్రీములు రాసుకోవాలి. ● జుట్టు రాలిపోతున్నవారు తమకు హార్మోనల్ సమతౌల్యత ఏదైనా ఉందేమోనని తెలుసుకోవాలి. పీసీఓడీ, ఒవేరియన్ సిస్ట్, ఫైబ్రాయిడ్స్ ఉన్నాయేమోనని పరీక్షలు చేసుకోవాలి. ఈ సమస్యలకు పీఆర్‌పీ మంచి పరిష్కారం.



డాక్టర్ భాను ప్రియ,
కన్సల్టెంట్ ఫిజీషియన్

థైరాయిడ్ సమస్యలు

పురుషులతో పోలిస్తే మహిళల్లో థైరాయిడ్ గ్రంథితో వచ్చే సమస్యలు కొంచెం ఎక్కువ. ఇవి ప్రధానంగా రెండు రకాలు. మొదటిది... థైరాయిడ్ గ్రంథి పనిచేయకపోవడం లేదా చాలా తక్కువగా పనిచేయడం వల్ల కలిగే హైపోథైరాయిడిజమ్. రెండోది హైపర్ థైరాయిడిజమ్.

హైపోథైరాయిడిజమ్.. తీవ్రమైన అలసట, డిప్రెషన్, బరువు పెరగడం, చర్మం పొడిగా మారడం, మలబద్ధకం, రుతుక్రమం సక్రమంగా రాకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. యుక్తవయస్కుల్లో హైపోథైరాయిడిజమ్ వచ్చినప్పుడు సక్రమంగా చికిత్స అందించకపోతే రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగి హృద్రోగాలకు దారితీయవచ్చు. ఒక్కోసారి మైక్సిడిమా కోమా అన్న కండిషన్‌కు దారితీసి ప్రాణాపాయం కూడా సంభవించే అవకాశం ఉంది. గర్భిణుల విషయంలో థైరాక్సిన్ పాళ్లు తగ్గుతున్నాయేమో జాగ్రత్తగా గమనించాల్సి ఉంటుంది.



ఆరోగ్యకరమైన బిడ్డ కోసం ఈ పరీక్షలు చాలా అవసరం.

హైపర్ థైరాయిడిజమ్.. రక్తంలో థైరాయిడ్ హార్మోన్‌లు (టీ3, టీ4) పెరగడం వల్ల వచ్చే సమస్యను హైపర్ థైరాయిడిజమ్ లేదా థైరోటాక్సికోసిస్ అంటారు.

హైపర్‌థైరాయిడిజమ్ లక్షణాలు...

● గుండెదడ, ● చేతులు వణకడం, ● బరువు తగ్గిపోవడం, ● నీరసం, ● విరేచనాలు, ● రుతుక్రమానికి సంబంధించిన సమస్యలు, ● థైరాయిడ్ గ్రంథి వాపు

చికిత్స: యాంటీ థైరాయిడ్ మందులు ఉపయోగిస్తారు. కొన్ని నెలల్లోనే ఈ సమస్య పూర్తిగా తగ్గినా... మళ్లీ థైరాయిడ్ హార్మోన్ స్రావాలు పెరిగే అవకాశం ఉంటుంది. అందుకే ముందుగా యాంటీ థైరాయిడ్ మందుల ద్వారా హార్మోన్‌ని తగ్గించి, ఆ తర్వాత ఈ సమస్య శాశ్వత పరిష్కారం కోసం రెండు పద్ధతులు అనుసరిస్తారు. మొదటి దానిలో రేడియో ఆక్టివ్ అయోడిన్ మందును ఎక్కువ మోతాదులో ఇవ్వడం ద్వారా థైరాయిడ్ గ్రంథిలో హార్మోన్ తయారు చేసే కణాలను దెబ్బతీస్తారు. ఆపరేషన్ ద్వారా థైరాయిడ్ గ్రంథిని తొలగించడం రెండో పద్ధతి అయితే థైరాక్సిన్ మాత్రలు జీవితాంతం వాడాల్సి ఉంటుంది.